# ఒక్క వాన చాలు

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

## యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

(కొత్త సీరియల్ ప్రారంభం)



**మృ**గశిర కార్తె అడుగుల సడితో నేలంతా చల్లబడాలి.

తొలకరి చినుకుల దరువులతో భూమి ఎదలు పులకరించాలి.

ఎక్కడో దూరంగా మట్టిమీద రాలిన చినుకుల వాసన అలలు అలలుగా తీసుకొచ్చి జీవుల ఎదల్ని లోతుగా స్పర్శించాలి.

ఆర్ద్రకార్తె వచ్చీరాకముందే పగడాల్లాంటి ఆర్ద్ర పురుగులు నాగటి చాళ్ళ మట్టి పొత్తిళ్ళ మీద రైతు ఆశల్లా అందంగా పారాడాలి.

వర్షం కురిసి వెలిసిన రాత్రి మండ్రగబ్బలు, తేళ్ళు, జర్లు, పాములు తమ తమ బొరియలు వదలి కళ్ళాల్లో, దిబ్బల్లో, ఇంటి ముంగిళ్ళలో యధేచ్ఛగా తిరుగుతూ జనాల్ని భయపెట్టాలి.

వాన రావాలి. ఈ సంబరమంతా జరగాలి.

తొలకరి వానలు కురవక ఎన్నాళ్ళయిందో!

అదనులో పదను వాన పడక ఎన్ని రుతువులైందో!

ఆర్ద్ర దాటి పునర్వసు కార్తె కూడా నడిగొనింది.

తొలి ఏకాదశి పండుగ సైతం చెప్పా పెట్టకుండా వెళ్ళిపోయింది.

సంక్రాంతి లాగా అది పెద్దపండుగ కాకపోవచ్చు.

రైతులకు తొలి పండుగ గదా!

ఓవైపు మిద్దె దొనల్లోంచీ, కొట్టం చూరులనుంచీ వాననీళ్ళు దూకుతూ వుంటే - మరోవైపు జొన్నల్ని పేలాలుగా వేయించి, పిండి విసిరి బెల్లపు పాకంలో కలిపి ఉండలుగా చేసి వాటిని అపురూపంగా తినటం కలగా మిగిలిపోయింది. రెండో రోజుకే రాళ్ళలా గట్టిపడిన పేలపిండి వుండల్ని జేబుల్లో దాచుకొని బర్రెల వెంట తిరుగుతూ కొరుక్కుతినటం కేవలం కలే అయ్యింది. కరువు దెబ్బకు పండుగ పారిపోయింది. తెలుగువారి తొలిపండుగ ఎటో కొట్టుకుపోయింది.

వాన రాకనే ఈ దౌర్భాగ్యమంతా!

ఒక్క వాన చాలు! నేలంతా పదునయ్యే వాన... వాగులు, వంకలు, చెరువులు, దొరువుల్ని ఏకం చేసే వాన...

నాలుగు చినుకులకే తమకు ఈకలు, తోకలు వస్తాయి గదా! అంత వాన కురిస్తే చెరువంత రెక్కలు రావూ! ఈ పాషాండాన్ని వదలి అందరూ రెక్కలూపుకుంటూ కొర్ర బువ్వలాంటి తమ పల్లెమట్టి మీదకు చేరుకోరూ!

గోడకింద పుల్లదుమ్ములో తమకు తోడుగా పడున్న నాగళ్ళను ముసలాళ్లింకా కంటికి రెప్పలా కాపాడుతూ ఉంటారు. వాటిని ఇంటి ముంగిట్లోకి చేర్చి పందకం సరిచేయాలి. సమయానికి ఎద్దులో దున్నలో దొరక్కున్నా తామే కాడికింద మెడలు వంచి అయినా పొలాన్ని దున్నాలి.

వాన రావాలి.

నిన్న మొన్నటి కంటే ఈ రోజు మేఘాల సందడి ఎక్కువైంది.

అందుకే ఈ ఆలోచనలన్నీ.

ఇనుప గోళంలో ఇటుకలు పేర్చి తలగుడ్డ సవరించుకొంటూ తలెత్తి ఆకాశం కేసి చూశాడు శివన్న.

ఎక్కణ్ణించో హడావుడిగా తోసుకొస్తూ దట్టంగా గుమిగూడుతున్నాయి కారుమబ్బులు.

వాటికేసి కన్నార్పకుండా చూశాడు.

ఎదలోపల్నుంచి ఆశలు పొటమరిస్తోండగా ఆకాంక్షగా చూశాడు.

తలగుడ్డను తీసి రెండు చేతుల్లో పట్టుకొని ఎదల


వద్దకు చేర్చుకొంటూ ''కాశి నాయనా! ఇప్పుడన్నా ఒక్క పదును వాన కురిపీ తండ్రీ'' అన్నాడు ఆర్ద్రంగా.

చుట్టూ పనిలో నిమగ్నమై వున్న కూలీలంతా ఒక్క సారిగా అతని కేసి చూశారు.

అతని చూపులవెంట ఆకాశంకేసి తలెత్తారు.

మేఘాల కదలికల్ని చూసి కొందరు గట్టిగా నిట్టూర్చారు.

వాళ్ళ కనుగుడ్ల మీదుగా బాగా బతికిన వాన కార్తెలు కలకలం చేసుకుంటూ కదలిపోయాయి.



''ఆ కాలం మల్లా వస్తదా?'' శివన్న ఎదలో మొలకెత్తిన ప్రశ్న.

ఇట్లాంటి వానమబ్బుల్ని ఎన్ని చూడలేదనీ!

ఆకాశంలో మేఘాలు కన్పిస్తే చాలు పురివిప్పిన నెమలి అయ్యేవాడు. సన్నని ఉరుము రాగాలకే ఎదలు పులకరించి ఎన్ని రాత్రిళ్ళో నిద్రను పక్కకు నెట్టి యాలపదాలతో గడిపిన జాములున్నాయి. నాలుగు చినుకులకే పరవశించి తోటి సావాసగాళ్ళతో కలిసి కులుకుడు భజనకు అడుగులు తొక్కిన రోజులున్నాయి.

''ఒక్క పదును వాన సాల్నాయనా!... నీ ఆశ్ర మానికొచ్చి అన్నదానం సేయిస్తా'' ఇంకా పైకెగజూస్తూ వేడుకొంటున్నాడు శివన్న.

ఆ దృశ్యమంతా మొదటి అంతస్తు గోడల నిర్మాణంలో తాపీ కదలిస్తూ వున్న కేశవులు కంటబడింది.

శివుని వేడుకోలుకు అనుబంధంగా చుట్టూ కూలీల స్పందనల్ని చూసి నొసలు ముడేశాడు.

తలెత్తి తనూ మేఘాలకేసి చూశాడు.

నిన్నమొన్నటినుంచి ఆకాశంలో మేఘాల రద్దీ ఎక్కువవుతూ వుంది. అవి దగ్గరగా కూడుకొని నల్లబడుతూండటం అతనికి భయాన్ని కలిగిస్తూ ఉంది.

వానొస్తే బిల్డింగ్ పని కాస్తా ఆగిపోతుంది. కాంక్రీటు పని మూలబడుతుంది.

తను రోజుకూలీకి పన్జేసే బేల్దారే అయితే ఇబ్బంది ఉండకపోను. గుత్త పనికి వొప్పుకున్నాడు. చదరపు గజానికి ఇంత రేటుతో పన్జేస్తున్నాడు. ఇదొకటే కాదు. ఇంకో నాలుగు బిల్డింగులున్నాయి చేతికింద. ఇంకొక్క పది రోజులు వానలు రాకుంటే పనయిపించుకోగలడు. వద్దంటే దొరుకుతున్నారు వలస కూలీలు. జబ్బ పట్టి చూసి మరీ కండపుష్టి వున్నవాళ్ళనే పనికి పిల్చుకుంటున్నాడు. ముసలీ ముతకను దగ్గరకు రానీయటం లేదు.

వలస కూలీల్ని నమ్ముకొనే కాంట్రాక్టు తీసుకొన్నాడు తను.

మరో మాటలో చెప్పాలంటే - కరువును నమ్ముకొనే.

ఈ ఆలోచన రెండేళ్ళ క్రితం వచ్చుంటే స్వంతానికి ఇల్లు కట్టుకొనేవాడు.

పదును వాన కురిస్తే వీళ్ళంతా ఇక్కడుంటారా! వాళ్ళ వాళ్ళ పల్లెలకు ఎగిరిపోరూ!

''వాన వొంగుతే యింగేం నాయినా! వంద టెంకాయలు కొట్టమా. ఆంజనేయ సామికి ఆకుపూజ 'సేయించమా!'' ఇసుక తట్ట మోస్తూనే అన్నాడు గుడ్డి రామిరెడ్డి.

ఆ మాటలు కూడా కేశవులు చెవిన బడ్డాయి.

తను వాన వద్దనుకుంటే వాళ్ళు కావాలని దండోరా కొడుతున్నారు... అంటే... తన నాశనాన్ని కోరుకుంటున్నట్లే గదా!

వాళ్ళకేసి ఎర్రగా చూశాడు.

''వానొస్తే నా పనంతా సెడిపోతాదని తెలిసీ నేను దుంపనాశినమైతానని తెలిసీ వాన రావాలనే కోరుకుంటారేమబ్బీ? కరువు గాలంలో మీకింత పిడస బెట్టి నోన్ని. నా సెరుపు కోరుకొంటారేమిరా మీ పాసుగుల్లారా! తాగిన రొమ్ము గుద్దడమంటే యిదేబ్బీ!'' అన్నాడు నిష్ఠూరంగా.

కూలీలంతా అతనికేసి తలెత్తారు.

వాళ్ళ కళ్ళల్లో ఆశ్చర్యం కదలాడుతోండగా అతని మొహంకేసి వింతగా చూశారు.

ఇంతలావు కరువు పరిస్థితుల్లో కూడా వాన వద్దనే



## మహేష్ సరసన ఐశ్వర్య!

ఆగండి...ఆశ్చర్యపోకండి.....ఐశ్వర్య అంటే మన మాజీ సుందరి ఐశ్వర్యారాయ్ కాదు. హీరో అర్జున్ కూతురు ఐశ్వర్య. ఇప్పటి వరకూ తమిళ సినిమాల్లో మాత్రమే కనిపించిన ఐశ్వర్యా అర్జున్ ఇప్పుడు టాలీవుడ్‌లోకి అడుగుపెట్టబోతోందట! అదీ మహేష్ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా! శీనువైట్ల దర్శకత్వంలో త్వరలో మహేష్ బాబు ఓ సినిమా చేయబోతున్నాడు. ఆ సినిమాలో మొదటి హీరోయిన్ ఎంపిక ఇంకా గందరగోళంగా వుండగా, సెకండ్ హీరోయిన్‌గా ఐశ్వర్య పేరు దాదాపు ఖరారైనట్లు తెలిస్తోంది.

మనిషి ఒకడుంటాడని వాళ్ళూహించలేదు.

''ఏందెన్నా అట్లంటవూ? వానొచ్చే దేశమంతా బాగుపడుద్దెన్నా. నీ పని యియ్యాలగాకుంటే రేపయిద్ది లేన్నా...'' శివుడన్నాడు ఉండబట్టలేక.

రవరవ మండింది కేశవులుకు.

''దేశంతో నీకేం పనోయ్? నాకాడ పన్జేస్తాండవు. నా మేలు కోరుకో...'' అన్నాడు కరుగ్గా.

''అంటే... లోకమంతా ఏ రాల్లొంకలో కొట్టక పోయినా పర్లేదు నీకు మేల్జరుగుతే సాలు...'' గొణిగినట్లుగా అన్నాడు.

అది కూడా చెవులబడింది కేశవులుకు. అసహనం బద్దలైంది. ''నీకు బుద్ధుందా లేదా! కడుపు సేత బట్టుకొని వొచ్చిన మీకు ఇన్రోజులూ పనిచ్చింది నేనా! లోకమంతానా?'' అన్నాడు అరచినట్లుగా.

''వూరికే కూలియ్యలేదు లేన్నా! సగం కూలికే ఇబ్బడి ముబ్బడి పన్జేయించుకొంటాండవు గానీ''

''కూలి గిట్టుబాటు కాకుంటే నాకాడికెందుకోయ్ పనికి రాడం?''

''మా ఖర్మ మమ్మల్ను మెట్టుతో కొట్టీ...'' టక్కున అన్నాడు శివుడు.

''వానదేవుడు కనికెరం జూపక ఇట్లా ఇటికెలు సిమెంటు పాలయినం గాని... వానొస్తే మేమెందు కుంటామన్నా యీడ? ఆ దేవుడు సల్లంగా సూడాల గాని ఒక్క నిమిసెం నీ కాడుంటామా?'' పైకెగజూస్తూ అన్నాడు.

''సూడు సూడండ్రా వాని పొగరు... నేనొక పక్క మొత్తుకుంటాన్నే మల్లా వాన రావాలనే కోరుకుంటాడు...'' శివుని కేసి వేలెత్తి చూపుతూ పక్క కూలీలతో అన్నాడు కేశవులు.

''ఒరే శివుడూ! నోర్మూసుకొని పన్జేయవోయ్'' మందలించినట్లుగా చెప్పాడు సుబ్బారెడ్డి.

''నేనేమంటాండరా బావా! వానొచ్చే బూములు దున్నొచ్చు. పైరు బెట్టొచ్చు. పంటలు పండించొచ్చు. లోకమంతా కడుపునిండా తినాలంటే మనమే గద పండించాల. మన పల్లెలోల్లమే గదా! రైతులకు మేలు కోరుకొంటే అందరికీ మేల్జరిగినట్లే గదా!'' చివరి మాటను కేశవులు కేసి చూస్తూ ముగించాడు.

కోపం నసాళానికి అంటింది కేశవులుకు.

తను నాశనమైనా పర్లేదు. పల్లెజనం బాగుపడాలి.

''మీ పల్లె రైతుల మేలెవురిగ్గావాలోయ్? – నా బొచ్చుగానిగ్గావాల్నా? నోర్మూసుకొని మర్యాదగా నా పన్జెయ్యి. కూలీ్దసుకో... లేదంటే సగం కూలిచ్చా. ఇప్పుడే దెంకెల్లు'' అన్నాడు చిర్రెత్తుకొచ్చి.

పల్లెల్ని కించపరచి మాట్లాడేసరికి శివునికి కూడా సహనం చచ్చిపోయింది. కోపం ముక్కు చివరదాకా బుసబుస పొంగింది.

రుమాలు విదిల్చి తట్టను పక్కకు తన్నుతూ ''నీ పనెవురిగ్గావాల? నా బొచ్చుగానిగ్గావాల్నా? నా కూల్లెక్క నాకీ...'' అంటూ పక్కకు సర్దుకొన్నాడు.

తోటి కూలీలంతా సముదాయించేందుకు ప్రయత్నించారు.

శివుడు రాజీ పడలేదు.

ఏమనుకొన్నాడో ఏమో – నోరెత్తకుండా కూలి డబ్బు అతని చేతబెట్టాడు కేశవులు.

శివుడు అక్కణ్నించి బైట పడ్డాడు.

కూలీలంతా అతనికేసి ఆశ్చర్యంగా చూశారు.

అతని కోపంలో సహజమైన న్యాయమే వున్నా, నోటికాడి కూడు పోగొట్టుకున్న అతని పెడసరపు గుణాన్ని గట్టిగా సమర్థించలేకపోయారు.

'కాలం కానప్పుడు వసుదేవుడంతటివాడు గాడిద కాళ్ళు పట్టుకొన్నాడట. ఊరుగాని వూరొచ్చినప్పుడు తలొంచుకుని పోవటం నేర్చుకోవాలి' అనుకున్నారు.

మరోసారి టవల్ విదిల్చి ముఖాన్నీ, మెడమీది చెమటనీ తుడుచుకుంటూ రోడ్డెక్కాడు శివుడు.

డాబా పక్కనే వున్న టీకొట్టు వద్దకెళ్ళాడు.

మనస్సంతా గజిబిజిగా వుంది. లోలోపల ఏదో అలజడిగా వుంది. పని పోగొట్టుకున్న భావన కన్నా దాని వెనక కేశవులు ప్రవర్తనే ఇంకా ఆక్రోశం కలిగిస్తూ ఉంది.

టీ తాగింతర్వాత దారిబట్టాడు.

పరధ్యానంగా నడుస్తూ ఎక్కడెక్కడో తిరిగాడు. బొగ్గువంక దాటి, జడ్.పి. దాటి ఎర్రముక్క పల్లె దారి బట్టాడు. బ్రౌన్ లైబ్రరీ అవతల వూరి శివార్లలోని ఇళ్ళ కేసి నడిచాడు. ఓ రేకుల షెడ్డు ముందాగి తాళం తీసి వాకిలి తెరుచుకొని లోనికెళ్ళాడు.

ఉస్సూరుమంటూ నిట్టూర్చుతూ చాపమీద పడకేశాడు.

శరీరం కంటే మనస్సుకే ఎక్కువ అలసటగా వుంది.

ఏవేవో ఆలోచనలు – మనస్సు నిండా.

మరేవో కలలు రెప్పల చాటు – కనుగుడ్ల నిండా.

వాన చినుకుల కలలు... చినుకులతో తడిసిన మట్టి వాసన కమ్మిన కలలు...

ఒళ్ళంతా తపన పడుతూ వుంది నేలను పగల దున్నాలనీ, విత్తాలనీ, పైరు పెంచాలనీ, పంట కోయాలనీ, గింజలు తూరుపెత్తాలనీ, పొలిగాన్ని పరామర్శించాలనీ, గాదెలు గరిసెల్ని నింపాలనీ... పల్లెకు వెళ్ళాలనీ...

ఇంటివద్ద తనకోసం ఆరాట పడుతూ వుంటుంది తల్లి... తన వెంట రమ్మంటే రాదు... ఇళ్ళంటది... దొడ్డి గోడలంటది... కోడి పిల్లలంటది... కళ్ళంలో చింత చెట్లంటది... బర్రె దూడలంటది... వాటిని వదిలి రానంటది... తనే వెళ్ళాలి... ఈ వలస తలుగులు తెంచుకొని తనే...

వలస బాట చెదరి పోవాలంటే వాన రావాలి...

ఒళ్ళంతా బురద బురదగా మారాలి...

రెండు మూడు రోజులుగా ఆకాశంలో హడావిడి చేస్తోన్న మబ్బులు కరిగి నేలకు దిగాలి.

కళ్ళు తెరచి దిగ్గున లేచి కూచున్నాడు శివుడు.

ఒక్క ఉదుటున బైటకు నడిచాడు.

ఆకాశం కేసి తలెత్తాడు.

బలపడుతోన్న నల్లమబ్బుల్ని చూస్తోంటే ఆశగానే వుంది.

ఇంట్లోకెళ్ళి తిరిగి చాపమీద పడుకొని కళ్ళు మూసుకున్నాడు.


ఆలోచనలతోనే నిద్రబట్టింది.

నిద్రలో కూడా ఏవేవో కలలు.

పల్లెల్ని చులకనగా చూస్తోన్నవారిమీద తను తిరగబడినట్లుగా కూలీలంతా తన వెనక నడిచినట్లుగా... కలలు... కలవరాలు...

ఐదు గంటల ప్రాంతంలో తన సహచరులు వచ్చి తట్టి నిద్ర లేపే దాకా కలల ప్రపంచమే.

''అది సరే గాని... నువ్వు రమ్మంటే వొస్తదా, పొమ్మంటే పోతదా వాన? ఆ మేస్త్రిగాడొక తిక్కనాకొడుకు. నువ్వంతకంటే గుబుల్నాకొడుకువు. కాలంగాక




### పార్కింగ్

ఓ ఆటోవాలా తన ఆటోకు వున్న ఓ చక్రాన్ని సీరియస్‌గా విప్పుతున్నాడు. అటుగా వెడుతున్న మరో వ్యక్తి వచ్చి ''టైరు పంక్చర యిందా?'' అని అడిగాడు.



''పంక్చరు కాలేదు. బాగానే వుందని'' చెప్పాడు ఆటోవాలా.

''మరి టైరు ఎందుకు విప్పుతున్నావు?''

''కళ్ళు కనిపించడం లేదా? పార్కింగ్ ఓన్లీ టూ వీలర్స్ అని రాసి వుంది. అందుకే విప్పేస్తున్నా'' అన్నాడు ఆటోవాలా.

**ఒక్క వాన కురవకపోబట్టే శివన్నలాంటి వాళ్ళు పల్లెలు వదిలి వలసకూలీల అవతారం ఎత్తారు. అయినా శివన్న వాన కోసమే ఎదురు చూస్తున్నాడు. వానలు లేక రైతు బతుకులు వీధిన పడ్డాయి. కూలీలుగా మారిన రైతులు ప్రతివాడికీ అలుసైపోయారు. ఈ ఆవేదనే శివన్నను పట్టి పీడిస్తోంది.**

కడుపు సేత బట్టుకొని కాని రాజ్యానికొచ్చినం... మన పని మనం జూసుకొని పోవాల...'' సుబ్బారెడ్డి అన్నాడు.

కొద్ది క్షణాల తర్వాత నోరు విప్పాడు శివుడు. ''అది కాదురా బావా! పల్లెలోల్లను తిట్టిండురా వాడు...''

''మట్టిలో పడి బతికేవాల్లను తిట్టనోడెవుడబ్బీ! పెద్దాఫీసర్లనుంచి చిల్లరంగడోల్ల దాకా అందరికీ సేద్దెగాల్లంటే వాల్ల ఎంటికతో సమానం గదా! కాలమట్లా వొచ్చింది. ఏం జెయ్యాల్నాయినా!'' గురయ్య అన్నాడు.

''నిజమేయ్యా!'' చెప్పాడు శివుడు. ''వానల్రాక బూములు బీల్లుబడి గదూ - అందరికీ మనం సులకనయ్యింది. మన అగసాట్లు తీరాలంటే మంచి వాన రావాలి... ఒక్క వాన...'' నిట్టూరుస్తూ లేచి బిందె, బక్కెట్ తీసుకొన్నాడు.

యాభై గజాల దూరంలోని బోరింగ్ వద్దకెళ్ళి నీళ్ళు తెచ్చుకొని వంట, స్నానాది కార్యక్రమాల్లో తలమునకలయ్యారు అందరూ.

కడప శివార్లులోని పల్లెను నగరం మింగుతూ వున్న ప్రాంతమది. అక్కడ ఖాళీగా వున్న రేకులషెడ్డు, పెంకుటిల్లు, పాతమిద్దెల్లాంటి ఆవాసాల్లోనే చాలా వరకు వలస కూలీలు బాడుగకు వుంటున్నారు. ఐదారు మంది కలిసి ఓ చిన్న గదిలో సర్దుకొని కాలం గడుపుతున్నారు. ఇంకొందరు బడి, పంచాయితీ ఆఫీసు లాంటి ప్రభుత్వ భవనాల్లో తలదాచుకొంటున్నారు. అందరూ పల్లెనించి వచ్చినవాళ్ళే. వ్యవసాయ జీవితం నేపథ్యంగా ఉన్నవాళ్ళే.

తొందరగా వంట పనయిపించి కొందరు ఫస్ట్ షో సినిమాకెళ్ళారు.

ఇంకొందరు టీవీలున్న ఇళ్ళముందు మెట్ల పక్కన్నో, గోడ చాటున్నో నిలబడి సీరియల్స్ తొంగి చూస్తున్నారు.

ఇళ్ళముందు చిన్న అరుగుల మీద కూచున్న ముసలాళ్ళు నిశ్శబ్దంగా బీడీలు పీలుస్తున్నారు.

వలస కూలీల్లోని నడిఙ్బాయపు వ్యక్తులు కొందరు ముసలాళ్ళ పక్కన చేరి వాళ్ళను కదిలిస్తున్నారు. టీవీలు సినిమాల్తో కూడిన యాంత్రిక జీవితాలు వాళ్ళ నిండా ఘనీభవింపజేసిన మౌనాన్ని కరిగిస్తున్నారు. సేద్యపు కబుర్లతో పటాపంచలు చేస్తున్నారు.

పడమటి వైపు ప్రధాన వీధిని నగరం మింగుతూ వస్తోంది. వాళ్ళున్న పక్కవీధి కేసి ఇంకా దాని నాలుక సాగలేదు. ఈ మధ్యనే పడమటి వీధి వెడల్పైంది. వాహనాల జోరు కూడా పెరిగింది.

ఉన్నట్టుండి పడమట వీధిలోంచి ఏవో కేకలు.. చుట్టుపట్ల ఇళ్ళల్లో జనాల చెవుల్ని, కళ్ళని తమకేసి లాక్కొనే కేకలు.

జాగ్రత్తగా వింటే - ఉత్తరం వైపు ఇరవై ఇళ్ళ అవతల్నించి విన్పిస్తోన్నట్లుగా అర్థమైంది. గొంతును పోల్చుకొని ఉస్సురని నిట్టూరుస్తూ తిరిగి అరుగుల మీద కూచున్నారు కొందరు.

బిగ్గరగా ఎగిసి వస్తూ వుంది ఓ మగ గొంతు. అసభ్య పదజాలాన్ని కూడా ప్రయోగిస్తోంది.

వలస కూలీలు ఒకరి వెంట ఒకరు కదులుతూ పడమటి వీధికి నడిచారు.

వెనగ్గా వెళుతూ వున్న శివున్ని ఆపాడు అరుగు మీద కూచుని వున్న ముసలి రంగస్వామి. ''వాని గొడవ రోజూ సూసిందే లేబ్బీ! తాగుబోతు నాయాలు. మనుసులు గుమిగూడితే వాడింకా రెచ్చిపోతాడు. పోవొద్దు రాండి...'' అన్నాడు.

ఆ గొడవేదో అర్థమైంది.

వీధిలో అందరికీ తెలిసిన తతంగమే అది.

తాను కూడా చాలాసార్లు చూసి వున్నాడు. మగ దిక్కు లేక చిల్లరంగడి పెట్టుకొని కూతురితోటి బతుకుతూ వున్న ఆ ఇంటికి వాడొక పీడకలే.

''అమ్మా బిడ్డల ఉసురుబోసుకొని పోతాడ్లే... వాని ప్రాయమేడ? ఆ పిల్ల ప్రాయమేడ?'' మరో అరుగుమీది ముసలామె అంటోంది.

తాము కూడా అడపాదడపా అంగడికి వెళుతూ ఉంటారు.

గొడవ చేసేవాడు ఆమె తమ్ముడేనట. పిల్లకు మేనమామట. పైసా సంపాదన లేకుండా జులాయిగా తిరుగుతుంటాడట. నలుగుర్ని వెంటేసుకొని రౌడీయిజం కూడా చలాయిస్తాడంట. పెళ్లాడేందుకు పిల్ల దొరక్క అక్కయింటిమీద పడ్డాడట - మేనకోడల్ని తనకిచ్చి పెళ్ళి చేయమని గొడవ పడటం... కూతురికి ఎక్కడైనా సంబంధం చూడబోతే అడ్డుకోవటం...

ఈ రాత్రి గొడవ కొంత పెద్దదిగానే విన్పిస్తూ వుంది.

కూలీలు ముందుకు సాగిపోతూనే వున్నారు.

రంగ స్వామి అడ్డుకోబోతే - ''సూస్తా యాడుంటాములే పెద్దాయనా! మనుసులం గాదూ!'' అన్నాడు శివుడు.

''ఊరికే సూడ్దమెందుకూ! మొగోల్లయితే వాన్ని తలొక తన్ను తన్ని రండి'' తన మాట వినలేదనే అక్కసుతో గట్టిగా చెప్పాడు రంగస్వామి.

అతని మాట పట్టించుకోకుండా పడమట వీధెక్కారు కూలీలు.

పెంకుటింటి కాంపౌండ్‌లో వీరంగం తొక్కుతున్నాడు రౌడీ. ''నాకేం కులం తక్కువా? సుట్టరికం తక్కువా? నాకే పిల్లనియ్యనంటావా? అది పుట్టినప్పుడే నా పెండ్లాం... అది నా సొంతం... అది నాది... ఎవుడడ్డమొస్తాడో సూస్తా... రౌడీ వీరారెడ్డిని... నా పేరు జెప్పితే యీ యేరియా అంతా ఒణికిపోవాల... తీ... వాకిల్దీ...'' కేకలేస్తూ తలుపు తడుతున్నాడు. బాగా తాగినట్టున్నాడు.

చుట్టుపట్ల ఇళ్ళల్లో వాళ్ళు గడపల్లోంచి తొంగి చూస్తున్నారే తప్ప ఒక్కరూ వీధిలోకి రావటం లేదు.

''మా పక్కయింటేనా... బర్లకు బట్టి తన్ని కట్టేసేవాల్లం...'' రంగస్వామితో చెబుతూ కదులుతున్నాడు గుడ్డి రామిరెడ్డి.

ఉస్సూరుమంటూ నిట్టూర్చాడు వెనకనించి రంగస్వామి. ''టౌనుకు దూరంగా వున్నప్పుడు మేమూ తన్నేవాల్లమేలే నాయినా! ఇప్పుడు టౌనొచ్చి వూరిని తన కడుపులో కలిపేసుకొని టౌనుతో బాటు ఉద్యోగస్తులొచ్చిరి. వ్యాపారస్తులొచ్చిరి. వాల్లతోబాటు రౌడీలొచ్చిరి... ఒకరి సంగతి మరొకరం పట్టించుకొనే కాలమెప్పుడో పాయె...'' అన్నాడు.

అంగడివద్ద రభస కొనసాగుతూనే వుంది.

రౌడీ దెబ్బకు బెదరి ఆడవాళ్లిద్దరూ లోపల్నించి బైటకు రాలేదు.

తలుపుల్ని బాదుతూ కేకలేస్తున్నాడు అతను.

''వాకిలేసుకొని ఎన్రోజులు దాపెడ్తావే కూతుర్ని?


సంతాన సాఫల్యతకు సృష్టి IVF ICSI



● 45 సం॥లు పైబడిన స్త్రీలలో & కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అయిన వారిలో సంతాన సాఫల్యత.

• IUI, IVF, ICSI

• సరోగసి & ఎగ్ డొనేషన్

log on: surrogacyindia.biz

©998943 2345, 998946 2345

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్

కె.పి.హెచ్.బి.కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-72.

జడ్.పి. జంక్షన్, మహారాణిపేట, విశాఖపట్నం-2,

లిటిల్‌కృష్ణ థియేటర్ ఎదురు, కొత్తపేట, గుంటూరు-2,

వెంకటరత్నం వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2.

## తాప్సీ సొంత డబ్బా!



ఎదుటి వారు మన గురించి చెబితే వినడానికి ఇంపుగా వుంటుంది గానీ స్వంత డబ్బా కొట్టుకుంటూంటే మాత్రం వినేవారికి తలనొప్పి వచ్చేస్తుంది. ప్రస్తుతం తాప్సీ నోరు తెరిస్తే చాలు ఎదుటి వారు పారిపోతున్నారట! ఎందుకంటే ఆమె సొంత డబ్బా వినివినీ వారికి తలనొప్పి వచ్చేస్తోందట! ఇంతకీ ఆమె చెప్పే సొంత డబ్బా దేని గురించి అంటే కామెడీ గురించట! "తాను కామెడీ అద్భుతంగా పండించగలననీ, సినిమాల్లో తాను కామెడీ సన్నివేశాలు చేస్తుంటే యూనిట్ సభ్యులందరూ భలే ఎంజాయ్ చేస్తారనీ, ప్రేక్షకులకు కూడా బాగా నచ్చిందనీ..." ఇలా నోటికొచ్చినట్టు చెబుతూ అందరినీ భయపెట్టేస్తోంది తాప్సీ!

తీ... వాకిల్దీ..." రెచ్చి పోతున్నాడు.

అప్రయత్నంగానే వలస కూలీలు ఒకరొకరుగా గొడవ జరిగే ఇంటివద్దకు చేరుకున్నారు.

కొద్దిసేపు ప్రహరీ గోడకు ఆనుకొని తతంగమంతా గమనించారు.

ఆ తర్వాత మెల్లిగా లోపలికి జొరబడ్డారు.

జనాన్ని చూసి మరింత రెచ్చిపోతూ ఉన్న రౌడీ వీరారెడ్డి దగ్గరగా వెళ్ళి "అన్నా! పోనీలేన్నా... దిక్కులేని ఆడోల్లులేన్నా!.. యీ జాంకాడ అరుపులెందుకులేన్నా... అన్నన్నా..." బ్రతిమాలాడు సుబ్బారెడ్డి.

"ఇదేందిబ్బీ! మబ్బులో వొచ్చి ఆడోల్లమీద కండ బలం చూపిస్తాండవూ. నియ్యట్టాటోడెవుడో ఆర్నెల్లు సాముజేసి మూలనున్న ముసిల్దాన్ని సై యని కొట్లాటకు పిల్చిండంట. ఓరె నీ పాసుగుల్లా..." పుల్లయ్య అన్నాడు.

వెనుదిగిరి చూశాడు వీరారెడ్డి.

"పోరా... పోంద్రా..." అన్నాడు ఈసడింపుగా. "యాన్నుంచో ఎత్తొచ్చిన కూల్నాకొడుకులు... మీకెందుకురా ఈ గొడవలు? పోండి..." అంటూ తన చేతులకు అడ్డురాబోతున్న గుడ్డిరామయ్యను విసురుగా తోశాడు.

నేలమీద పడోబోతూ వున్న రామయ్యను ఒకరిద్దరు పట్టుకొని నిలబెట్టారు.

రౌడీ మాటలు చురుక్కుమనిపించాయి శివన్నకు.

అంతమంది మనుషుల్నీ వాడు ఊపగడ్డితో సమానంగా చూస్తున్నాడు. దానిక్కారణం - కేవలం తాము బతకలేక వలస వచ్చిన కూలోల్లం కాబట్టి. కూలీలంతా కాళ్లా వేళ్లా పడుతున్నారు వీరారెడ్డి వద్ద.

విదిలించి పారేస్తున్నాడు అతను.

తలుపులు తీయమంటూ రొప్పుతున్నాడు.

"ఇద్దరం కిర్సనాయిలు పోసుకొని సావనైనా సస్తాంగాని నా కూతుర్ని నీకియ్యనో..." లోపల్నించి ఆడమనిషి గొంతు.

అతను రెచ్చిపోయాడు.

తలుపు పగలదన్నేందుకు సిద్ధమయ్యాడు.

అడ్డొచ్చిన వాళ్లమీద ప్రతాపం చూపించబోయాడు.

అతని గింజుకోవడాలూ, అరుపులూ, బెదిరింపులూ, విసుర్లూ అప్పటికే అర్థమయ్యాయి కూలీలకు. "నడుం కర్సుకోండ్రా" అని పుల్లయ్య సైగ చేయటంతో అందరూ అతన్ని చుట్టుముట్టి చేతుల్తో కరచుకొని ఎత్తుకొచ్చి వీధిలో దించారు ప్రాధేయపడుతూనే.

అతనిక్కూడా అర్థమైంది - తననీ పల్లెటూరి నాయాళ్ళు వదలరని.

అందర్నీ విదిలించుకుంటూ వీధిలో కెళ్ళాడు.

ఇంటికేసి చేయెత్తి బెదిరిస్తూ "రేప్పగులొచ్చి మీ సంగతి సూస్తా" అంటూ తలుపు వెనక ఆడాళ్లకేసి కేక లేశాడు. "నా మేనకోడలు అది... నా ఆస్తి... దాని మెడలో తాలిబొట్టు కట్టకుంటే నా పేరు మార్చుకొంటా" ప్రతిజ్ఞ చేస్తూ అక్కణ్ణించి కదిలాడు.

కూలీలు కూడా వెనుదిరిగారు.

వాకిళ్ళలోని, కిటికీలలోని ప్రేక్షక జనమంతా వాళ్ళకేసి అదోరకంగా చూడసాగారు.

"ఇట్లాంటి యవ్వారంలో మేం వేలుపెట్టం" చెప్పాడు రంగస్వామి. "వాల్లమద్యకు పోవడం... గొడవల్లో తలదూర్చడం... ఆ రౌడీనాయాలు పొద్దున్నే చిల్లరోల్లను ఎంటబెట్టుకొని యిండ్లమీదికి రావడం... ఏమన్నా జరుగుతే పోలీస్టేసెన్లా సుట్టూ తిరగడం... ఎందుకొచ్చిన తంటా నాయినా యిదెంతా?" అన్నాడు.

"సూస్నా యాడూరకుంటావులే... మనమేం తప్పు జేస్తాండవూ? మన సేతనైనంత కాడికి మంచే జెయ్యాల గదా! ఆపైన బగవంతుడుండాడు" గురయ్య అన్నాడు.

"ఒక్కరోజుతో పోయే గొడవ కాదులే ఇది" పక్కింటి వాకిట్లోంచి ప్రభుత్వ ఉద్యోగి అన్నాడు. "ఇప్పుడంటే మీరు అడ్డమొస్తిరి. రేపు పగలొస్తే ఎవరుంటారు చెప్పండి? వాన్ని తన్ని తరిమితేనే గొడవ మానేది. లేదా పోలీసు రిపోర్టిచ్చి లోపలన్నా వేయించాల..." ఆవేశంగా చెప్పాడు.

"కేసు బెడితే నువ్వు సాక్షానికుంటావా సారూ!" రంగస్వామి ప్రశ్నించాడు.

"ఎంప్లాయిని... స్టేషన్ల చుట్టూ తిరగ్గూడదనే గాని నాకేం భయమా?"

"యీ కేసులూ సాక్ష్యాలూ ఇవన్నీ వేస్ట్" పక్కింటి మరో ఉద్యోగి అందుకొన్నాడు. "అట్లాంటి వెధవల్ని నడీధిలో పడేసి కాలితో తన్నాల. ఆర్నెల్లు మంచమ్మీంచి లేవకుండా తన్నాల" అన్నాడు.

"మీరంతా 'వూ' అంటే ఆ పనేదో వీల్లు చేసేట్టున్నారు. స్టేషన్లూ, కోర్టు ఖర్చులూ అన్నీ మీరే చూసుకుంటారా సారూ?" రంగస్వామి అన్నాడు.

వెంటనే వాకిట్లోంచి అందుకొంది ఆ ఉద్యోగి భార్య. "వాల్లకేం నాయినా! కూలిమారాజులు. ఇక్కడ కుదరకుంటే ఎక్కడికయినా పోతారు. కడప కాకుంటే తిరపతి. యాడయితేనేం? కూలి దొరికితే సాలు... మేం కుదురుగా సంసారాలు చేసుకుండేటోల్లం... అంత పని మాకేడవుద్ది?" అంది. "ఇంట్లోకిరా! యీ పంచాయితీ రోజూ సూసిందేగాని" అంటూ మొగున్ని లాక్కుపోయింది.

బీడీ అంటించాడు రంగస్వామి. దమ్ము బలంగా లాగి వదులుతూ "ఎవుడన్నా ధైర్యం చేసి ఆ పిల్లను లేవదీసకపోతేగానీ ఈ గొడవ సద్దుమణగదులేబ్బీ!" అన్నాడు.

అక్కడున్నవాళ్లంతా ఎవరికి తగినట్లు వాళ్లు మాట్లాడుతున్నారు.

అవన్నీ వింటూ వీధిలోనే చాలాసేపు నిల్చున్నాడు శివన్న.

తర్వాత మెల్లిగా తమ గదిలోకి నడుస్తూ ఎందుకో తలదిప్పి పెంకుటింటికేసి చూశాడు.

వీధిలైట్ల వెలుతురులో పెరట్లోని మునగచెట్టు పక్కగా కన్పిస్తూ వుంది - ముసుగేసుకొని ఏడుస్తూ కూచుని ఉన్న ఆడమనిషిలా - ఆ యిల్లు.

గడియ పెట్టుకొని లోపలే కుమిలిపోతున్నారు కాబోలు - ఆడాళ్లిద్దరూ. తమ దిక్కులేని తనాన్ని గురించి శోకిస్తున్నారు కాబోలు.

వాళ్ళ ఆకారాల్ని కళ్ళముందుకు తెచ్చుకొనేందుకు ప్రయత్నించాడు.

తల్లి సరే... ఎప్పుడూ అంగట్లో కూచునే వుంటుంది.


కూతురి మొహమే స్పష్టంగా గోచరించటం లేదు.

ఎన్నోసార్లు అంగడికి వెళ్ళుంటాడు తను.

ఎందుకో - పరిశీలించి చూసినట్టు లేదు.

గుర్తుండిపోయేలా ఆమె మొహాన్ని గమనించినట్టు లేదు.

(ఇంకా వుంది)



# ఒక్క వాన చాలు

2

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల



రోజూ పని చూపించే మేస్త్రీని దూరం చేసుకొన్నాడు.
తెల్లారక ముందే లేచి వెంకటేశ్వర థియేటర్ వద్దకెళ్ళి అక్కడ పని కోసం గుమిగూడిన వందలాది మందిలో తనూ ఒకడుగా నిల్చుని మరో మేస్త్రీ కిందకు వెళ్లేందుకు మనస్కరించలేదు.
అలాగని సోమరిగా ఉండేందుక్కూడా ఇష్టంగా లేదు.
తమతో కలవమంటూ గోపాలయ్య ముఠా వాళ్ళు పిల్చారు గాని స్పందించలేదు.

ఎవరి వెంట వెళ్లినా అతనికి పని దొరుకుతుంది. జబ్బపుష్టి కలవాడు, ఒళ్ళొంచి పన్జేసేవాడు కాబట్టి.

ఆ ఒక్క రోజుకు తనకు తాను సెలవు ప్రకటించుకొన్నాడు శివన్న.

మేఘాల సందటి నిన్నటిలాగే ఉందిగాని వాన వంగలేదు.

బిల్డింగ్ కాంట్రాక్టర్ల బాధల్ని అర్థం చేసికొన్నంతగా రైతుల బతుకు వెతల్ని చదివేందుకు మేఘాలకు ఇష్టం లేనట్టుంది.

పల్లె జనాల పట్ల మేస్త్రీ ఒబులేసు చులకన చూపులే అతన్నింకా బాధపెడుతున్నాయి.

అట్లా టీ కొట్టు దాకా వెళ్లి ఒకటి రెండు పేపర్లు తిరగేసి వచ్చాడు.

వీధరగు మీద బీడీ దమ్ము పీకుతూ వున్న రంగస్వామి వద్దకెళ్లి పక్కన కూర్చున్నాడు.

"పనికి ఎగనామం పెట్టినావుగదూ!" రంగస్వామి అడిగాడు బీడీ నుసి రాల్చుతూ.

"ఏదోలే పెద్దయ్యా!"

"ఇంటి మీద గాలి మల్లింది గదూ?"

"అదేం లేదు గానీ..."

"పెండ్లి గాలేదు గదా! యాడుంటే యేమిరా అబ్బీ! పన్జేసి పది రూపాయలు ఎనకేసుకోక యీ గుబులెందుకురా నాయినా!"

"పెండ్లి జేసుకుంటే గుబులు పుడ్తాదా పెద్దయ్యా?"

"పెండ్లాన్ని విడిచి వస్తే.. పుట్టేది గుబులే గదా!"

"కరువు కంటే అదేమంత పెద్దది గాదులే--"

ఒక్క క్షణం నిశ్శబ్దమయ్యాడు రంగస్వామి. తర్వాత గొంతెత్తాడు. "నీకు తెల్దులేరా అబ్బీ!" అంటూ తను వయస్సులో ఉన్నప్పుడు పెండ్లాం పుట్టింటికి పోతే, తను సందెవేళ కళ్లం కాడ మంచంమ్మీద దుప్పటి బొంత పడేసి, దారి బట్టి డ్రామా పద్యాలు పాడుకుంటూ పదిమైళ్ళ దూరం నడిచి అత్తగారి ఊరికి చేరుకొని, పెళ్లాం పక్కలో రేయి గడిపి, తిరిగి తెల్లారు జామున ఎద్దులకు నీళ్ళుదాపే టయానికి కళ్లం దగ్గరకు చేరుకొని యథాప్రకారం పనిలో కలుసుకొనే పోకడల గురించి హృద్యంగా చెప్పాడు. జ్ఞాపకాల్ని విప్పటంలో అమితానందాన్ని అనుభవిస్తూ "పెండ్లాం రుసి అట్లాంటిదిరా అబ్బీ!" అన్నాడు.

"కడుపు నిండినోల్లులే పెద్దయ్యా మీరు..." శివన్న చెప్పాడు. "ఈ కరువు కాలంలో మేము ఇంటికి పోయి ఏం పెరక్కతినాల? మా ఊరిని తల్చుకొంటేనే ఆ వైపు చూడ్డానిగ్గూడా భయమేస్తాంది"

"మరెందుకబ్బీ పనెగ్గొట్టినవూ?"

విషయం చెప్పాడు శివన్న.

ఒక్క క్షణం అప్రతిభుడై అతని కేసి చూశాడు రంగస్వామి.

దగ్గరగా వెళ్లి అతని తల మీద చేయివేసి పుణుకుతూ వుండిపోయాడు.

కొద్దిసేపయ్యింతర్వాత కళ్లు తుడుచుకొంటూ "మేమిప్పుడు టౌనోళ్లం అయినాములే సిన్నోడా!" అన్నాడు.

మెల్లిగా అరుగుమించి దిగి పడమటి వీదెక్కాడు శివన్న.

సమయం పదిగంటలు దాటింది.

అంగడింటి మీదుగా వెళుతూ లోపలికి తొంగి చూశాడు.

ఎవరికో వస్తువులిస్తూ సరోజమ్మ కన్పించింది.

రాత్రి జరిగిన గొడవ గుర్తొచ్చింది.

పగటి పూట వచ్చి మళ్ళీ గొడవ పడతాడేమో అతను!

అట్లా వీధులెంట ఓ గంట తిరిగాడు.

కొన్ని భవననిర్మాణ పనుల దగ్గరగా వెళ్లాడు.

పనిలో వెనకబడుతూ ఉన్న ముసలి కూలీల్ని కసరుకొంటున్నారు మేస్త్రీలు. రేపట్నుంచి పనిలోకి రావద్దంటూ ఆంక్షలు పెడుతున్నారు.

వెనుదిరిగి తమ వీధికేసి నడిచాడు.

మధ్యాహ్నం కావొస్తూ వుంది.

కడుపు నకనకలాడుతోంది. ఉదయం ఏమీ తినలేదు. ఇప్పుడైనా తినేందుకు ఏముందని? పచ్చడి మెతుకులే!

పనికి వెళ్లుంటే ఆ తిండే అపురూపంగా ఉండేది.

సోమరిగా ఉండటం వల్ల నాలుక రుచుల్ని కోరుకొంటోంది.

సరోజమ్మ అంగడికెళ్లాడు.

"రెండు గుడ్లీక్కా!" అన్నాడు-పది రూపాయల నోటు చాస్తూ.

"పనికి పోలేదేం నాయినా?" గుడ్లు అందిస్తూ అడిగింది ఆమె.

"ఏం లేదుక్కా.... వూరకే..."

"వొల్లు బాగాలేదా?"

"అదేంలే.. పోబుద్ధిగాలే..." చెబుతూ చిల్లర అందుకొన్నాడు.

అప్పుడే ఇంట్లోంచి ఓ అమ్మాయి బైటకొస్తూ కన్పించింది. ముక్కు మొగం ఆకర్షణీయంగా, బొద్దుగా, పాకుడు పావురంలా.

ఈ అమ్మాయే కాబోలు సరోజమ్మ కూతురు. అందంగానే వుంది. రౌడీగాడు ఆశపడేది యీ అందానికేనేమో!

అతను ఆలోచనల్లో ఉండగానే ఆమె బైటకెళ్ళిపోయింది.

రాత్రి జరిగిన రౌడీ వీరారెడ్డి వీరంగం గుర్తొచ్చింది.

అయినా యీ అమ్మాయి ధైర్యంగా వీధుల్లోకి పోతుందంటే..?

"మీకు చుట్టాలు.. దాయాదులూ.. ఎవరు లేరాక్కా? " అడిగాడు.

"ఉన్నా లేనట్టే.." చెప్పింది. లోపలికి చూస్తూ "ఆ పిల్ల ఏడాది వయసులో వున్నప్పుడే వాళ్ల నాయిన పురుగు కుట్టి చచ్చిపోయిండు. మల్ల ఎన్నెన్నో అగసాట్లు పన్నెలా నాయినా! బతికేందుకు ఎన్నెన్ని వూర్లో.. కడాకు యీడ నిల్దొక్కుకొంటే.... యీ రోజుటికి నా నెత్తురు పంచుకొని పుట్టినోడే నా నెత్తురు కండ్లజూస్తానంటాండు..." ఆమె గొంతులో బాధ సుడులు తిరుగుతూ కళ్లల్లో తడితడిగా వూరింది. "ఎన్ని రోజులని రెక్కల కింద దాపెట్టుకొని కాపాడాల! రౌడీ నా కొడుకు నా కూతుర్ని ఏం జేస్తాడో ఏమోనని కంటికి నిద్దర్లేదనుకో నాయినా!"

లోపలికి చూశాడు శివన్న.

బైటకెళ్లింది ఆమె కూతురు కాదన్నమాట.

అంతలో "గౌరీ!" అంటూ ఇందాకటి అమ్మాయే బైట్నుంచి పిలుస్తూ లోపలికొచ్చింది.

ఈ లోపల ఏదో ప్యాకెట్ పట్టుకొని లోపల్నించి వచ్చి ఆమెకు అందించింది గౌరి.. మరచిపోయి వెళ్లింది కాబోలు.


అడవి పావురంలా లేదు గౌరి. సన్నగా, పొడవుగా, నాజూగ్గా, అందంగా పురివిప్పని నెమలిలా వుంది.

ఈ పిల్లతో పోల్చుకొంటే 'వాడు' నిజంగా తోడేలే. కోరగల్ల జంతువే.

మెల్లగా అక్కణ్ణుంచి కదిలాడు శివన్న.

గదికి వెళ్ళిన తర్వాత గుడ్డును ఆమ్లెట్ వేసుకొని భోంచేశాడు.

మద్యాహ్నం చాలాసేపు నిద్రబోయాడు. చాలా కాలం తర్వాత సోమరిగా నిద్రబోయాడు. నిద్రలో



## జరిగిన కథ

మేఘాలకు దయలేదు. వానకు కరుణ లేదు. వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్లల్లో శివన్న కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తతత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివన్న.

తర్వాత..



## ఇలియానాకు జాక్‌పాట్!

టాలీవుడ్‌లో ఒకప్పుడు ఈ పేరు మారు మోగిపోయింది. కోటిరూపాయలు అందుకున్న మొదటి హీరోయిన్‌గా పేరు కూడా సొంతం చేసుకుంది. కొన్ని తిక్క వేషాలు వేసి దక్షిణాది వారి ఆగ్రహానికి గురైంది. ఇలియానాను దక్షిణాది చిత్రాల నుంచి బ్యాన్ చేయాలని నిర్మాతల మండిలి ఓ దశలో నిర్ణయం కూడా తీసుకుంది. ఇంత అల్లరి అయ్యాక ఇక్కడ వుంటే మర్యాదగా వుండదనుకుందేమో బాలీవుడ్‌కి వలస వెళ్ళింది. అక్కడ మొదటి సినిమా సూపర్ డూపర్ హిట్ అయినా ఇల్లీ బేబీకి మాత్రం ఏం లాభం లేక పోయింది. అక్కడ ఇమడలేక ఇక్కడకు రాలేక సతమతమవుతున్న సమయంలో రెండో సినిమా ఛాన్స్ వచ్చింది. హమ్మయ్యా! ఇక నిల దొక్కుకోవచ్చు అనుకుంటున్న తరుణంలో ఇలియానాకు సల్మాన్ ఖాన్ మరో అవకాశం ఇచ్చాడన్న వార్తలు బాలీవుడ్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఈ వార్త చివరివరకూ నిజమే అయి ఇలియానా సల్మాన్‌తో చేయడం ఖాయమే అయితే బాలీవుడ్‌లో ఇలియానా కెరీర్ గాడిన పడినట్లేనని ఆమె సన్నిహితులు అంటున్నారు.

కూడా అక్కడక్కడా కలల మధ్య రాత్రి జరిగిన సంఘటనలు కదిలాయి. ఇప్పుడు వాళ్ల రూపాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. తనకెందుకో సరోజమ్మలో కన్పించే దైన్యం ఆ పిల్ల మొహంలో కన్పించలేదు. తోడేలు దాడి నుంచి బైటపడ్డ అనుభూతిగానీ, మరోసారి దాడికి గుర వబోతానేమో అనే అభద్రతా భావం గానీ మచ్చుకైనా లేదు.

నాలుగ్గంటల ప్రాంతంలో గదినుంచి బైట పడ్డాడు.

మరో గంటగ్గానీ తమవాళ్ళు తలచుట్టలు తొలగించరు. తర్వాత గంటగ్గాన్నీ ఇక్కడకు చేరుకోలేరు. అప్పటిదాకా తనేం చేయాలి?

మెయిన్ రోడ్డు ఎక్కాడు.

అంగడి వద్ద కొచ్చేసరికి చూపుల్ని అటుకేసి తిప్పకుండా ఉండలేకపోయాడు.

వాకిలి వద్దే కూచుని ఏదో రాసుకొంటూ వుంది గౌరి-జొన్న కంకి మీద తీరిగ్గా ముక్కుతో పొడుస్తూ వున్న రామచిలుకలా.

ఇప్పటిదాకా ఆమెనింత పరిశీలనగా చూల్లేదు. పని తప్ప మరో విషయం పట్టించుకోని తమకు అంత అవసరంగానీ, అవకాశంగానీ కలగలేదు.

ఒక్క క్షణం మనసులో ఏదో అనుమానం కదలాడింది.

రౌడీ వెధవ పగలే వస్తే ఏం చేయగలరు వీళ్ళు? అడ్డుకొనేందుకు ఎవరున్నారని?

వాళ్ల స్థితిపట్ల జాలేసింది అతనికి.

రంగస్వామి అన్నట్లు ఆ పిల్లను లేవదీసుకు పోయేవాడు కావాలి. ఎవడైన చిన్నపాటి ఉద్యోగి అయితే తప్ప శారీరక కష్టం తెలీకుండా పెరిగిన ఆ పిల్లను అదే విధంగా సాకటం సాధ్యం కాదు.

వ్యాపారం చేసికొనేవాడయినా సరి.

ఆలోచనల్లోనే కోటిరెడ్డి సర్కిల్ దాకా వెళ్లాడు.

లక్ష్మిరంగ థియేటర్ దారిలో పేవ్‌మెంట్ల మీద నిల్చుని అటు ఇటు చూస్తూ కొంత సేపు గడిపాడు.

జనంతో రద్దీగా ఉన్నాయి రోడ్లన్నీ.

జడ్‌పి ఆఫీసు దగ్గరే అవటం వల్ల ఖద్దరు చొక్కాలు గరగరలు కూడా దండిగానే విన్పిస్తున్నాయి.

ఈ దృశ్యాలన్నింటి నేపథ్యంలో పేవ్‌మెంట్ల మీద అక్కడక్కడా చిన్న చిన్న గుడ్డ సంచులు, గోనె మూటలతో దిగాలుగా కూచుని ఉన్న మనుషులు.

పల్లెల్నించి కూలిపనుల కోసం వలస వచ్చి, పనులు దొరక్క, ఎటూ వెళ్ళేందుకు అర్థం కాక, అయోమయంగా...

మొదట తామూ ఇలాగే అవస్థలు పడ్డారు.

తర్వాత ఇటకలు అందించటమో, కంకర మోయటమో, గోడలకు నీళ్ళు పట్టటమో, సెనక్కాయలు అమ్ముకోవటమో, ఏ పని దొరికితే అది చేయటం.. ఆకలి పూడ్చుకోవటం..

మహిళా కళాశాల మీదుగా పాత బస్టాండ్ కేసి వెళ్ళాడు.

బస్టాండ్‌లో మరీ ఎక్కువగా కన్పిస్తున్నారు వలస జనం.

ఏడురోడ్ల కూడలి, వైవి స్ట్రీట్, కళా క్షేత్రం వగైరాలు తిరుగుతూ వెనుతిరిగి ఆరు గంటలకంతా ఎర్రముక్క పల్లె క్రాస్ చేరుకొన్నాడు.

అక్కడ తచ్చాడుతూ వుండగానే వీధిలైట్ల కాంతి బాగా పుంజుకొంది.

పెద్ద కిరాణా షాపు ముందు నిలబడి వీధికేసి చూడసాగాడు.

జనం..జనం.. ఎక్కణ్నించి వస్తారో.. సాయంత్రమయ్యేసరికి పుట్టలు పగలకొట్టుకొన్న ఉసుర్లలా వీధులంతా వాళ్ళే .. అంగళ్లనిండా వాళ్లే.. వీధుల్లో తోపుడు బండ్ల చుట్టూ వాళ్లే.. ఒకటే కొనడం.. కొనటం.. కొంటూనే వుంటారు. అవన్నీ ఎప్పుడు తింటారో అర్థం కాదు.. వాళ్ళు కొనటం చూస్తే తినటానికే పుట్టారేమో అన్పిస్తుంది.

"తమ్ముడూ! బ్రౌన్ లైబ్రరీకి దారెటు?" ఎవరో తనను అడుగుతున్నారు.

ఉలికిపాటుగా అతనికేసి చూశాడు.

"నిన్నేమ్మా! ఇక్కడే అన్నారు... దగ్గరేనా!"

తనకు తెలీదని చెప్పేంతలో ఓ పెద్దాయన అంది పుచ్చుకొని దారి చూపించాడు.

"అబ్బాయ్! యీ చీటీలో వస్తువుల్ని కట్టిపెట్టు.." అంటూ ఆ పెద్దాయనే అంగడి మనిషికి చీటి యిచ్చి, సంచితో వచ్చిన పని కుర్రాడిని అక్కడే వదలి తను ఎదురుగా వున్న టీకొట్టు వద్దకెళ్ళాడు.

షాపు ముందే నిల్చుని రోడ్డుమీద కదిలే జన ప్రవాహాన్ని కొంతసేపూ, అంగట్లో జరిగే వ్యాపారాన్ని కొంతసేపూ చూస్తుండిపోయాడు శివన్న.

పెద్దాయన తిరిగి వచ్చాడు.

కట్టిపెట్టిన ఒక్కో వస్తువునూ పట్టి చూస్తూ, పాలిథిన్ కవర్లోంచే దాని నాణ్యతను పరిశీలిస్తూ సంచిలో వేయించుకొంటున్నవాడు కాస్తా ధనియాల వద్దకొచ్చేసరికి ఆగిపోయాడు.


"ధనియాలు నాణ్యంగా లేవుగదా నాయినా! పుల్లా పుడకా ఎక్కువగా కన్పిస్తున్నాయే.." అన్నాడు.

ప్యాకెట్ కేసి చూశాడు అంగడి మనిషి. "నిజమే సార్!" అన్నాడు ఒప్పుకొంటున్నట్లుగా. "ఏం జెయ్యాల చెప్పండి? మా సేతుల్లో ఏముంది? యీ పుల్లా పుడకా కలపాలన్నా మాకు దొరకవు గదా! పండించిన రైతులే మోసానికి దిగుతండారు. మేమేం కళ్లంలో నల్చి తయారు చేసుకురాలేము గదా! రైతులే తయారు జెయ్యాల. సంచులకెత్తాల. వాటిని మేం కొనుక్కోని రావాల. కూలి గిట్టుబాటు జేసుకొని తృణమో ఫణమో లాభానికి అమ్ముకోవాల.."

నొసలు ముడేసి అటుకేసి చూశాడు శివుడు.

"మొన్న.. బియ్యంలో రాల్లుండాయని కంప్లయింటిస్తే యిదే సమాధానం చెప్పినావంట.." ముసలాయన అన్నాడు.

"అవును సార్! నిజమే. అవి కూడా రైతులకాడ



## కాథరిన్ దశ తిరిగింది....!



సాధారణంగా మొదటి సినిమా ఫ్లాప్ అయితే ఆ సినిమా హీరోయిన్ వంక ఎవరూ కన్నెత్తి కూడా చూడరు. అలాంటిది కాథరిన్ విషయంలో సీన్ రివర్స్ అయింది. ఆమె మొదటి సినిమా 'ఛమ్మక్ ఛల్లో' ఎప్పుడు వచ్చిందో...ఎప్పుడు పోయిందో ఎవరికీ తెలియదు. అయినా ఈ అమ్మడికి 'ఇద్దరమ్మాయిలు'లో ఛాన్స్ వచ్చింది. ఆ సినిమా కూడా అంతంత మాత్రమే! ఇలాంటి పరిస్థితుల్లో ఆ హీరోయిన్ తట్టా బుట్టా సర్దేసుకుని వుండాల్సింది. కానీ కాథరిన్ విషయంలో అలా జరగలేదు. తాజాగా మహేష్ సినిమాలో నటించే అవకాశాన్ని చేజిక్కించుకుందని అంటున్నారు. ఇదే క నుక నిజమైతే ఆమె దశ తిరిగినట్టేనని అందరూ అనుకుంటున్నారు!

**పని దొరక్క పట్నం వీధుల్లో తిరుగుతున్న శివుడికి కిరాణా దుకాణంలో జరుగుతున్న సంభాషణపై దృష్టిపడింది. బియ్యంలో రాళ్ళు రావడానికీ, ధనియాల్లో పుల్లలు రావడానికీ రైతులే కారణమట. దుకాణ యజమాని ఓ పెద్దాయనతో ఆరోపణలు చేస్తుంటే సహించలేకపోయాడు. కుండబద్దలు కొట్టినట్టు అతణ్ణి నిలదీశాడు. పెద్దాయన దృష్టిలో పడ్డాడు శివన్న. అతడి ఇంట్లో విశాలమైన గార్డెన్. అక్కడే మొక్కలు పెంచే పనిలో కుదురుకున్నాడు శివుడు.**

కొన్నవే గడా!''

శివుని కళ్ళు పత్తికాయల్లా విచ్చుకుపోయాయి.

చెవులు భరించలేక లబలబలాడాయి.

ఎంత ధారాళంగా అబద్ధాలు చెప్పగలుగుతున్నాడు!

అన్ని తప్పుల్నీ.. అన్నీ మోసాల్నీ.. బియ్యంలో రాళ్లున్నా, ధనియాల్లో పుడకలున్నా, చింతపండులో పిచ్చలున్నా.. అన్ని నేరాల్నీ రైతుపైకే నెడుతున్నాడు.

''మీ కాలం రైతులు కాదుసార్ ఇప్పుడుండేది'' చెబుతున్నాడు వ్యాపారి.''అప్పటి రైతులు పండించిన పంట శుద్ధంగా తయారుచేసి యాపారస్తులకు అమ్మితే, వాల్లు అంతోయింతో కల్తీజేసి పదిరూపాయలు సంపాదించుకొనేటోల్లు. ఇప్పుడు రైతులే కల్తీ జేస్తాండరు సార్! మా దాకా రానీయడంలే.. ఆ కల్తీ సరుకు మీద పావలో అర్ధరూపాయో కూలీబాటు చూసుకొనేవాళ్ళమే మేము..'' అంటూ బిల్లు వేసిచ్చాడు.

వింటూ, చూస్తూ సహించలేకపోయాడు శివుడు.

విసురుగా కదిలి వ్యాపారి ఎదురుగా నిల్చున్నాడు. అతని దృష్టి మీద పడగానే ''ఏం గావాలన్నా?'' అని అడగకముందే ''సావుకారీ! ఇన్నిన్ని అబద్ధాలాడిన ఆ నోటితో బువ్వెట్టా తింటావు?'' అన్నాడు.

కుర్రాడి భుజానికి సంచి ఎత్తి వెనుతిరుగుతూ వున్న ముసలాయన కాస్తా ఉలిక్కిపాటుగా శివునికేసి చూశాడు.

''బియ్యంలో రాల్లు కూడా రైతులే కలిపినారా సావుకారీ?'' సూటిగా చూస్తూ అడిగాడు శివుడు.

''పండించింది వాల్లే గాదబ్బీ! ఇంకెవురు కలుపుతారు?''

''ఊరుకో పెద్దమాసీ! ఎందుకంతలావు అబద్దాలాడ్తావు?'' ఉక్రోషంగా అన్నాడు. ''రైతులెవురన్నా బియ్యం పండిస్తారా? వడ్లు.. వడ్లు పండిస్తారు. మీరొచ్చి ఆ వడ్లు కొంటారు. మిషనాడిస్తారు. మిషన్లోంచి రాల్లు రప్పల్లేకుండా బియ్యమొస్తయి. ఆ బియ్యంలో రాల్లు కలపడానికి రైతులు మల్లా మిషన్లకాడికి వస్తారా? ఎందుకు సావుకారీ రైతుల ఉసురు పోసుకొంటారు? వాన దేవుడూ పెడసూపు జూస్తాండు. సర్కారోల్లూ దిస్టి కండ్లతో సూస్తాండరు. పల్లెల్లో బతకలేక రైతులంతా కూలిమాసులై కడుపు సేతపట్టుకొని టౌన్లకొస్తాంటే... వాల్లను తప్పుడోల్లన్జేసి ఎందుకయ్యా అడ్డమాటలు మాట్లాడ్తారు?'' అన్నాడు.

''అయితే మేం తప్పుడోల్లమా? మేం మోసగాల్లమా? ఏం దెబ్బీ నువ్వు మాట్లాడేది?'' కోపంగా అన్నాడు వ్యాపారి.

''నువ్వు తప్పుడోనివని నేనన్లేదు. నువ్వు మోసగానివని నేనన్లేదు. వడ్లు మిషనాడించి బియ్యంలో రాళ్లు కలిపేవాళ్లు తప్పుడోల్లు. ధనేల్లో పుల్లాపుడకా కలిపి మల్లా సంచులకెత్తే వాల్లు మోసగాల్లు. వాల్లు సావుకారీ! తప్పున్నాకొడుకులు. వాల్లు సావుకారీ!–దొంగ నా కొడుకులు... రైతులు కాదు... రైతుల్నంటే పురుగులు బడి సస్తారు..'' అంటూ విసవిస అక్కణ్ణించి కదిలాడు.

అప్పటిదాకా శివన్నకేసి చిత్తరువులా చూస్తోన్న ముసలాయనలో అప్పుడొచ్చింది చలనం.

''ఒబ్బీ! ఓ నాయినా! '' పిల్లాడు.

వెనక వ్యాపారి ఏదో గొణుక్కొంటున్నాడు.

మరో పిలుపుకు తల వెనక్కి తిప్పాడు శివుడు.

''నిన్నేబ్బీ!'' చెయెత్తి అతని దృష్టిని ఆకర్షిస్తూ దగ్గరగా వెళ్లాడు ఆయన.

శివుని మొహంలో కోపచ్ఛాయలు ఇంకా తగ్గలేదు.

''విన్నెవు గద పెద్దాయనా! యీ అంగడోల్లు తప్పున్నాకొడుకులై పల్లె రైతుల్ని తప్పుడోల్లంటండారు. యీల్లు దొంగనాకొడుకులై బూమి దున్నుకుంటోల్లను దొంగోల్లంటంటారు. రైతులు తప్పుడోల్లో దొంగోల్లో అయ్యుంటే యీల్ల మాదిరే మిద్దెలు మేడలు కట్టుకొని పల్లెల్లోనే సుకంగా బతక్క పొట్ట సేతబట్టుకొని కూలీ పన్జేసుకొనేందుకు టౌనుకొస్తరా?'' అతని గొంతులో ఆవేదన సుడులు తిరిగింది.

ముసలాయనకు ఆశ్చర్యంగా వుంది. వ్యాపారి నిందవేసింది వ్యక్తిగతంగా తనను కాకున్నా తన వాళ్లందరి పక్షాన అతను ముందుకొచ్చి తన అసమ్మతిని బలంగా వ్యక్తీకరించటం కొత్తగా అన్పించింది.

''అంగడోల్లకే కాదు పెద్దాయనా! టౌను జనాలందరికీ పల్లెలంటే చులకనే. రైతులంటే ఎంటికెతో సమానం.'' గొంతు జీరవోయింది. కేశవులు ప్రవర్తన కూడా గుండెల్ని తొలుస్తూ వుంది.

''అందరికీ ఎందుకుంటాదిలే చిన్నోడా!..'' ముసలాయన ఏదో చెప్పబోయేంతలో ''నీకేం తెలుసయ్యా? అనుభవించే వాల్లం మాకు తెలుసు. తాపీ పట్టుకొన్నే బేల్దారిక్కూడా మేమంటే గడ్డిపోచకిందే లెఖ్ఖ''

''పొరబాటు నాయినా! పల్లెలన్నా వ్యవసాయమన్నా ప్రేమ చూపించే వాల్లు లేకపోలేదులే...''

''పై పూత మాటలు మాట్లాడగాకయ్యో! ఎవురికో ఎందుకూ.. నీ గ్గాడా రైతుల మీద చిన్నసూపే.. అంగడాయప్ప రైతుల్నట్లా మాట్లాడ్తాంటే తలాడిస్తా వింటాన్నెవు తప్ప అతన్ని తప్పన్నేవా? నీకామాటలు ఇంపింతంగా లేకుంటే విననన్నా వింటావా? మీరు మీరు ఒకటేలే పెద్దయ్యా!''


ఒక్క క్షణం తడబడి సర్దుకొని, చిన్నగా నవ్వాడు ఆయన. ''మీ వొగిసోల్ల మాదిరి మాకు ఆవేశం రాదు లేరా అబ్బీ!'' అంటూ భుజం తట్టాడు. ''వయసైపోయి నోల్లం కొట్లాడేంత శక్తి ఉండొద్దూ.. అయినా అని వుండాల్సిందేలే.. వాని మాటలు ఖండించాల్సిందేలే..'' అన్నాడు. ''ఇంతకూ ఏవూరు నాయినా మీది?'' అడిగాడు.

చెప్పాడు శివుడు.

ఇద్దరూ మాట్లాడుకుంటూ నడవసాగారు.

ముసలాయన పేరు రాజారావుట. రిటైర్ట్ ఇంజనీరుట.

తాము బతకలేక వలస వచ్చిన దైన్యస్థితిని సిగ్గుపడకుండా చెప్పుకొన్నాడు శివుడు. మట్టిని, ఆకాశాన్ని నమ్ముకొనే తాము ఇప్పుడు మనిషి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడటం భరించరానిదిగా ఉందంటూ వాపోయాడు. రైతుల్ని గురించీ, వానలు బిగదీయటాన్ని గురించీ, కరువులు, కాటకాలూ, ఎండిన బావులూ, బండబారిన పశువుల గాళ్లూ, మొండిగోడలూ, మొండి నాగళ్లూ, చావు రాక పోక కుక్కి మంచా




### చిరగదు



**సేల్స్‌మేన్:** సార్! ఈ షర్ట్ క్లాత్ తీసుకోండి. అస్సలు చిరగదు. చాలా కాలం మన్నుతుంది.

**కస్టమర్:** ఇది వద్దు మరొకటి చూపించు!

**సేల్స్‌మేన్:** ఎందుకు వద్దుంటున్నారు సార్?

**కస్టమర్:** చిరగదంటున్నావు కదా! మొత్తం నేనేం చేసుకోను?

ల్లోని మొండి ముసలాళ్లూ, వలస దారులూ... ఒకటే మిటి చాలా విషయాలు దొర్లాయి వాళ్ల మధ్య.

చివరగా తన మనసులోని మాట బైటపెట్టాడు శివుడు.

''పనిగావాల పెద్దయ్యా! రైతు పనిగావాల. భూమిని పగల దున్నాల...విత్తనాలు విత్తాల.. కలుపుల్దీయాల..మడవగట్టాల.. కోతలు కొయ్యాల.. కళ్లాలు జెయ్యాల. గింజలు ఇంటికి మొయ్యాల.. పొలం పనిగావాల.. రైతు పనిమీద మొగమాస్తాంది.. యీ యిటికెలు ఎగరెయ్యడాలూ, సిమెంటు మొయ్యడాలూ. యీ పనుల్తో సచ్చేంత యాసిరికె వస్తాంది. పన్జేస్తాంటే యింగా యింగా చెయ్యాలనిపించాల. కుశాల పుట్టాల.. పనిలో పానముండాల.. పానముండే పని గావాల పెద్దయ్యా! పానముండే పని యాడుంది? వాన కురిస్తే గాని ఆ పని దొరకదు.. వానరావాల పాన ముండే పని దొరకాలంటే వాన రావాల.. ఒక్క వాన..''

ఆశ్చర్యంగా అతనికేసే చూస్తూండిపోయాడు రాజారావు.

అతని మాటల్నే వింటూండి పోయాడు.

ఇట్లాంటి మాటల్ని అతనెప్పుడూ వినివుండలేదు.

'పని గురించి విన్నాడు గాని పానముండే పనే మిటి?'

తప్పిపోయిన రక్త సంబంధీకుల్నో, పోగొట్టుకొన్న ధనాన్ని గురించో పలవరించటం విన్నాడు గాని రైతు పని కావాలని పలవరించేవాన్ని ఎప్పుడూ చూడలేదు.

ఇట్లాంటి మనిషి తనకెప్పుడూ ఎదురుపడలేదు.

వానగాలీ, మొక్కల వేర్లవాసనా, మట్టి పొర పగుళ్ల పూపిరీ, గడ్డిపూల పరిమళపు పొగరూ, చందనపు చేవా, కొండవాగు ఆవేశమూ, పాతాళగంగ కారుణ్యమూ, మొయిలు నీడా, ఎండ వడా, సమస్త పల్లె జీవచైతన్యమూ రూపం దాల్చిన మనిషిలా కన్పించాడు ఆయనకు. శివునితో మాట్లాడుతూ ఉంటే కాలువ నీళ్లల్లో కాళ్లు కడుపుతూ నడుస్తోన్నట్లుంది...

ప్రాణమున్న పనేమిటి? పనిలో ప్రాణమేమిటి? వింతగా ...శివుని మాటలు ఎదలోపలి పొరల్ని తాకి ప్రతిధ్వనించాయి రాజారావులో. అతని ముఖంకేసి అదే పనిగా చూడాలనీ, అందులో ప్రతిఫలించే భావాల్ని రికార్డు చేయాలనీ కళ్లు తపన పడ్డాయి గాని చిరువెలుతుర్లో సాధ్యం కాలేదు.

ఈ అపురూపంతో సావాసం చేయాలనిపించింది.

వ్యవసాయం వేస్టని పెద్ద తలకాయలే సలహా యిస్తోన్న యీ కాలంలో, వ్యవసాయం మీద ఇంతగా మర్లు పెంచుకొన్న శివున్ని పరిశీలించి చూడాలనిపించింది.

వ్యవసాయాన్ని గురించే ఇంకా చెబుతున్నాడు శివుడు. పచ్చదనపు కలలకు దూరమై తామిక్కడ ఎంత నికృష్టంగా బతుకుతోందీ ఆక్రోశిస్తున్నాడు.

వీధెంట నడుస్తూవున్నవాడల్లా ఓ ఇంటి గేటు ముందు ఆగిపోయాడు రాజారావు. విశాలమైన కాంపౌండ్ వెనక అందమైన భవంతి కన్పిస్తూ వుంది.

''ఇదే మా ఇల్లు'' చెప్పాడు. ''మల్లీ పోదూరా..'' అంటూ ఆహ్వానించాడు.

గేటు తోసుకుని లోపలికి వెళ్ళేసరికి శివుని కళ్ళు విచ్చుకున్నాయి.

లోపల రకరకాల మొక్కలున్నాయి. ఏపుగా పెరిగిన చెట్లున్నాయి. ప్రహరీ గోడనించి పదిగజాల దూరం మేర విస్తరించుకొని వున్న పచ్చదనం చేయెత్తి పిలుస్తోంది.

మొక్కల కేసి వెళ్లాడు శివుడు.

కరంటు వెలుతుర్లో వాటిని పట్టి పట్టి చూశాడు. ఆకుల్ని తాకి చూశాడు. కొమ్మల్ని పరిశీలించాడు. మొదుళ్ళ దాకా వంగి లేచాడు. కొంత సేపటి తర్వాత ఉస్సురుమంటూ నిట్టూర్చాడు.

''పెద్దయ్యా! నువ్వే సాకినవా వీటిన్నిటీ?'' అడిగాడు.

''సాకటమంటే... నీళ్ళు పెడతావుంటా. అప్పుడప్పుడూ కూలీల్ని పెట్టి పాదులు చేయిస్తావుంటా. సంవత్సరానికొక్కసారి యీ టైంలో కాలువలు సరి చేయించి ఎరువులు వేయిస్తా..''

నీకూ వీటికీ సరైన సావాసం కుదిరినట్టు లేదు పెద్దయ్యా!''

ఉలికిపాటుగా చూశాడు శివునికేసి.

ఈ నగర జీవితంలో, ఇంతటి ఆర్థిక స్థితిలో, యీ వయస్సులో కూడా మొక్కల మీద ఇంతలావు మమకారం చూపించేది తనేనని అందరూ పొగడుతుంటారు. మొక్కలతో తనంతగా సావాసం చేసేవాళ్లు ఎవరూ లేరంటారు. ఈ విషయంగా తనకెన్నో గౌరవాలు కూడా దక్కాయి. ఒకటి రెండు బిరుదులు కూడా వరించాయి. ఇతనేమిటి ఇట్లా మాట్లాడుతున్నాడు?

''పగలు రావాల. చెట్లన్నిట్నీ సూసిపోవాల. వాటిని పరిచయం చేసుకోవాల. యీ గుడ్డెలుతుర్లో వాటిని సరిగ్గా గుర్తుపట్టలేకుండా..'' చెప్పాడు శివుడు. అవికూడా నన్ను కనుక్కోలేకుండాయనుకో..'' అంటూ సన్నగా గొణిగాడు.

నొసలు ముడివడింది రాజారావుకు.

''నేను పుట్టి నేలమీద పన్నెప్పట్నించి వీటితో సావాసం జేస్తాండలే. వీటి సైగలూ మూలుగుల్లూ నాకు తెలుసు. నా చేతి తాకుళ్లూ, కాలి పాకుళ్లూ, నా భాసంతా వాటికూ తెలుసు. మేం మేం మాట్లాడుకోంటాం. ఆట్లాడుకొంటాం. పాటలు కూడా పాడుకొంటాం....'' నవ్వుతూ అన్నాడు.

వింతగా అన్పించింది రాజారావుకు.

అతని భావాలు జీర్ణం కాకుండా వున్నాయి.

''వస్తా పెద్దాయనా! రేపొకసారి పొద్దుండగా వచ్చి చూసిపోతాలే..''

చెప్పి వెనుతిరగబోయాడు.

అప్పటికి తేరుకొన్నాడు రాజారావు.

''ఒక్క నిమిషం నాయినా!'' శివుని దగ్గరగా వెళ్లాడు.

''నీకెటూ పన్లేదన్నావు గదా! నాకీ గార్డెన్‌లో పనుంది. గెట్లు , గెనిమలు, కాలువలు, పాదులు... దండిగా పనుంది. రేపట్నించి ఇక్కడే పనికి వొంగు. పదిరోజుల పాటు చేతినిండా పనుంటాది.'' చెప్పాడు.

కొంత సేపయింతర్వాత పని ఖాయం చేసికొని తన వసతికి బైల్దేరాడు శివుడు.

పూర్తి స్థాయి పొలం పని కాకున్నా మొక్కలతోటి సహవాసం చేసే పనయినా దొరికినందుకు కొంత తృప్తిగా వుంది అతనికి.

తమ వీధికేసి కదిలాడు.

అప్పటికే రాత్రి ఏడుగంటలు దాటింది.


తన కోసం ఎదురుచూస్తూ వుంటారు మిత్రులు.

**(ఇంకావుంది)**

## అనుష్క లిప్ కహానీ....



*అనుష్క అంటే మన టాలీవుడ్ జేజమ్మ కాదు లెండి....బాలీవుడ్ అనుష్క శర్మ! ఇటీవల ఈ అనుష్క పెదవులకు సర్జరీ చేయించుకుందన్న వార్తలు బాగా వినిపించాయి. తన పెదవులు మరింత సెక్సీగా కనపించడానికి సర్జరీ చేయించుకుందని అందరూ అనుకున్నారు. ఈ వార్తలను చదివి అనుష్క చాలా బాధపడిందట! తన పెదవుల మీద వస్తున్న వార్తలను ఆమె చాలా తీవ్రంగానే ఖండించింది. తన ముఖంలోని భాగాలకు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకోవాల్సిన అవసరం లేదని అంటోంది. తనది సహజ సౌందర్యమట! ఆర్టిఫిషియల్ అందాల జోలికి తను చాలా దూరంగా వుంటుందట! ఇలాంటి వార్తలు రాసేముందు క్లారిఫికేషన్ అడిగితే నేనే చెప్పేదాన్ని కదా! అంటూ మీడియా మీద అంతెత్తున ఎగురుతోంది. ఆ వార్తలు అబద్ధం అయితే అనుష్క అంతగా మండిపడాల్సిన అవసరం ఏముంది? అని బాలీవుడ్ జనాలు ప్రశ్నిస్తున్నారు.*



# ఒక్క వాన చాలు

3

\- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

**పెండలాడే వచ్చి తనే అన్నం చేసి వుండవలసింది. ఖాళీగా వున్నాను గదా!**

**పక్క సందులోంచి బిరబిరా నడుస్తోంటే, పడమట వీధి నుంచి ఏవో అరుపులు విన్పించాయి.**

సరోజమ్మ అంగడి వీధి కావడం వల్ల కాబోలు అప్రయత్నంగానే చెవులు ఆసక్తి చూపాయి.

మరికొంత దూరం నడిచేసరికి ఆ అరుపులు అంగడి వద్ద నుంచే వస్తోన్నట్లుగా అన్పించి ఎదలో ఏదో ఆతృత చెలరేగుతోండగా అడుగులు అటు కేసి తిరిగాయి.

రౌడీ వీరారెడ్డి వచ్చాడు కాబోలు...

గొడవ అతనిదే అయ్యుంటుంది.

నాలుగంగల్లో పడమటి వీధి చేరుకున్నాడు.

బిరబిరా సరోజమ్మ అంగడికేసి నడిచాడు.

కాంపౌండ్ లోపల ఇద్దరు మగాళ్ళు కేకలేస్తూ... రొప్పుతూ...

పక్కనే సరోజమ్మ కూడా గొంతు పెంచి "పోండి... యిాన్నించి దాటి పోండి..." అంటూ అరుస్తూ...

వీరారెడ్డి లేడు... అనుచరుల్ని పంపించాడేమో!

కాంపౌండ్ దగ్గరకు వెళ్ళేసరికి అటు వైపు నుంచి బిలబిలమంటూ తమ వాళ్ళు వస్తూ కన్పించారు శివునికి. గొడవ వాళ్ళకూ విన్పించింది కాబోలు.

అందరూ కలిసి లోపలికి అడుగుపెట్టారు.

ఎవరో లారీ డ్రైవర్లు తాగి వచ్చిన బాపతట. సిగరెట్లు కొని ముట్టించి అంతలోనే గొడవ పడ్డారుట. కేకలేసుకోవటం మొదలు పెట్టారుట. వాళ్ళను అక్కణ్ణించి పంపించేందుకు తనూ కేకలేస్తోందట సరోజమ్మ.

### జరిగిన కథ

**మే**ఘాలకు దయలేదు. వానకు కరుణ లేదు. వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్ళల్లో శివన్న కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివన్న. తనను అర్థం చేసుకున్న ఓ పెద్ద మనిషి ఇంట్లో తోటపనికి కుదిరాడు. తర్వాత..,



తలొక చెయ్యి వేసి వాళ్ళను వీధిలోకి నెట్టుకొంటూ వెళ్ళారు.

"వీరారెడ్డి వొచ్చి గొడవ పడుతుండాడేమోనని వొచ్చినాము తల్లీ!" చెప్పాడు గుడ్డి రామయ్య.

గుండె జల్లుమంది ఆమెకు.

రౌడీ బారి నుంచి తనను రక్షించడానికి వచ్చారు వీళ్ళు.

ఏవూరి వాళ్ళో?ఎక్కడి వాళ్ళో? ఇన్నేళ్ళూ కలిసి వున్నా చుట్టుపక్కల ఇళ్ళ వాళ్ళు తలెత్తి కూడా ఇటుకేసి చూడని పరిస్థితుల్లో వీళ్ళు తామున్నామంటూ ముందుకు రావడం....? ఏమవుతారు తమకు వీళ్ళు? కనీసం ఒక్క బీడీ ముక్క అయినా ఉచితంగా ఇచ్చి వుంటుందా ఎప్పుడైనా వీళ్ళకు?

కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి ఆమెకు.

"కూచోండన్నా..." చెప్పింది.

"లేదులే అక్కా.. ఇంకా బువ్వ దిన్లేదులే..." అంటూ వెనుదిరిగారు.

ఉన్న చోటే పాతిన నంబ్రరాతిలా నిలబడి వాళ్ళకేసి తదేకంగా చూడసాగింది ఆమె.

ఏం తింటున్నారో తెలీదు. ఏం తాగుతున్నారో తెలీదు. తనకు తెలిసి ఎవరి వద్దా చేయి చాచి అడిగింది లేదు. ఎట్ల బతుకుతున్నారో కూడా తెలీదు. గుట్టు బైటకు రాకుండా కాలం వెళ్ళబుచ్చుతూ పనులు చేసి కొంటున్నారు.

ఆమె ఆలోచనల్లో వుండగానే గౌరి పిలుపు విన్పించింది. "అమ్మా!" అంటూ.

తేరుకొని గౌరిని దగ్గరకు తీసికొంది.

వెళుతోన్న కూలి దండును చూపించి "మనకెవ్వురూ చుట్టాళ్ళేరని దిగులు పడుతున్నేవు గదా! అదుగో...ఆ పొయ్యేవాళ్ళంతా మన చుట్టాలేమ్మా" అని చెబుదామనుకొంది.

నోరు పెగల్లేదు.

***

పెందలాడే లేచి ప్రయాణమై ఆరుగంటలకల్లా రాజారావు ఇంటి వద్దకు చేరుకొన్నాడు శివుడు.

బైట ఎవరూ కన్పించలేదు.

గార్డన్ కేసి చూసాడు.

రకరకాల పూల మొక్కలు, పండ్ల చెట్లతో అందంగా వున్న ఆ పచ్చని దృశ్యం వద్ద కూడా మనుషుల అలికిడి లేదు.

మంచాల మీంచి లేవలేదేమో ఇంకా!

మరెందుకు వీళ్ళకు ఈ మొక్కలు, చివుర్లు, పూలు, పిట్టల కిచకిచలు? తెల్లారేటప్పటి చల్లని సమయాన మల్లె పొద వద్దకు పోతే ఎంతటి గమ్మత్తైన గుమగుమలు ముక్కులకు సోకుతాయనీ! పక్షుల కిచకిచలతో ఒళ్ళంతా గిలిగింతలై రెమ్మరెమ్మ తుళ్ళింతలు పోయేది ఈ చల్లని పొద్దున్నే గదా! ఎండ వచ్చి లోకాన్నంతా లేవగొట్టిన తర్వాత ఈ మార్మిక సౌందర్యం ఎక్కడ మిగులుతుందనీ!

ఒక పెద్ద నిట్టూర్పుతో వెనుదిరిగి మెయిన్ రోడ్డు పైకి నడిచి, టీకొట్టు ముందుకు చేరాడు శివుడు. టీ తాగుతూ పక్క మనిషి పట్టుకొన్న పేపర్‌లోకి తొంగి చూడసాగాడు.

అంతలో వెనక నించి పిలుపు "శివా!" వొచ్చినావా?" అని.

తల తిప్పేసరికి ఎదురుగా రాజారావు. అతని చేతిలో వాకింగ్ స్టిక్. మార్నింగ్ వాక్‌కు వెళ్ళి వస్తోన్నట్లుంది.

"పేపర్ మనింట్లో చదువుదూ రా!" చెప్పాడు ఆయన.

ఇద్దరూ దారిబట్టారు.

"ఎంత వరకూ చదువుకొన్నావూ?" రాజారావు అడిగాడు.

"టెన్త్ మధ్యలో ఎగరగొట్టినా.." వెంటనే చెప్పాడు శివుడు. "సంకురాత్రి వారం రోజులుండనగా పాము కాటేసి మా నాయన చచ్చిపోయిండు. కోతల కాలం. కళ్ళాలు, గింజలు ఇంట్లోకి తెచ్చుకోవడాలు...ఏడ్చే అమ్మను ఓదార్చడాలూ... బడి దిక్కు సూడ్డానికే టైం చాలకపాయె...ఆ యేడట్టా గడిచిపామె. తొలకరింపు లొచ్చేతలికి నేన్లేకుంటే పొలం బీడు బడేట్టుండే...నా గ్గూడా సదువుకన్నా సేద్దెం మీందే మునాస. ఎక్కువ వుండెలే పెద్దయ్యా!"






## అచేతనత్వం

ఒక సుదీర్ఘ విరామం తరువాత
మృత్యువు మా ఇంటి పరిసరాల్లో
తచ్చాడుతోంది
ఇంటిచుట్టూ ఎన్ని లక్ష్మణరేఖలు గీసినా
వాకిట్లోంచో కిటికీలోంచో
తొంగి తొంగి చూస్తూనే ఉంది

***

అమ్మ
అమ్మ తరువాత అమ్మ
చిన్నమ్మ నన్ను పెంచిన నా తల్లి
ఇప్పుడు మృత్యువుతో భీకర యుద్ధం చేస్తోంది



ఎన్ని అస్త్రశస్త్రాల్ని అందించినా
పోరాడి పోరాడి అలసిపోయి
నిస్తేజంగా అలా మంచం మీద పరుండి
పోయింది

***

బిడ్డల్ని మోయాల్సిన ఆమె గర్భసంచి
ఇప్పుడొక రాచపుండును మోస్తోంది
నిర్మూలించాలని ఎన్నిసార్లు ప్రయత్నించినా
రావణాసురుని తలల్లా
తిరిగి తిరిగి తలలెత్తుతూనే ఉంది.

***

అమ్మా!
బిడ్డలు లోపల కదలాడుతుంటే
కలిగే సంతోషాన్ని అందుకోలేని నువ్వు
ఇప్పుడీ రాచపుండు కదులుతుంటే
ఎంత వేదన అనుభవిస్తున్నావో కదా!
నీ లోపలి రక్తం
నీళ్లలా మారుతున్న దృశ్యం
అది లోలోపల సృష్టిస్తున్న దావానలం
ఎలా భరిస్తున్నావో కదా!
మేమెక్కడ బాధపడతామోనని
లుంగలు చుట్టుకుపోతున్న వేదనను
పళ్ల బిగువున ఎలా ఆపుకొంటున్నావు
ఎప్పుడూ నీ గురించే దిగులుపడ్డ
అమ్మమ్మ దిగులును నిజం చేస్తూ
నిరంతరం నువ్వు పోరాటం చేస్తూనే
ఉన్నావు కదా!

***

ఒక సుదీర్ఘ జీవనయానపు సారం
దృశ్య దృశ్యాలుగా కళ్లముందు కదలాడుతుంటే
పొందినవేంటో పోగొట్టుకున్నవేంటో
సమీక్షించుకొంటూ
కనుకొలుకుల్నించి
నువ్వు రాల్చుతున్న కన్నీటి బిందువుల్ని
దోసిలిలో పట్టి
వాటికి మా కన్నీటి బిందువుల్ని
జత చేయడం తప్ప
ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నాము
నువ్వు మొక్కే దేవుళ్లలో
ఎవరైనా కరుణించి
నీ అవిశ్రాంత వేదనను మాకు పంచితే
ఎంత బాగుండు.

–బండ్ల మాధవరావు

మరేమీ మాట్లాడలేదు రాజారావు.

ఇల్లు సమీపించగానే గేటు తీసి లోనికి నడిచాడు.

వరండాలోని కుర్చీని బైటకు లాక్కొని కూచుంటూ, శివున్ని కూడా స్టూలు లాక్కోమని చెప్పేందుకు అటుకేసి చూశాడు.

తన వెనుక ఇరవై గజాల దూరం నడిచి వరండా దాకా రాలేదు శివుడు.

గేటు వరకూ చూశాడు.

గేటుకు అటున్నాడు. ఉత్తర దక్షిణాలుగా సాగిన తోట కేసి చూసాడు. నొసలు ముడేస్తూ లేచి ఇంటికి దక్షిణం వైపు వెళ్లాడు.

అక్కడ కన్పించాడు అతనికి. నైరుతి మూల నుంచి మొక్కల్ని చేత్తో తాకుతూ ఇటుగా వస్తోన్న శివుడు.

అతన్ని చూడనట్లే నటిస్తూ వెనుదిరిగి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు రాజారావు. కళ్ళను, చెవుల్ని శివుడు కేసి సారించాడు.

ప్రతి మొక్కను తాకుతూ మెల్లగా అడుగులేస్తు న్నాడు శివుడు. ఒక్కో మొక్క దగ్గర కొంత సేపు ఆగి పరి శీలిస్తున్నాడు. ఆకు ఆకునూ స్పర్శిస్తూ, రెమ్మ రెమ్మనూ తడువుతూ, కొమ్మ కొమ్మనూ పట్టి వూపుతూ, కాండం కేసి వంగి పరిశీలిస్తూ పాదుల ముందు గొంతుక్కూ ర్చుని చేతి వేళ్ళతో కెలుకుతూ, తనలో తనే ఏదో గొణు క్కుంటున్నాడు.

ముసలాయనకు ఆశ్చర్యంగా అన్పించింది అతని ప్రవర్తన.

మెల్లిగా లేచి అతని దగ్గరకు వెళ్ళాడు.

"ఎట్లుండాయి చెట్లు? నిన్ను గుర్తుబట్టినాయ్యా?" నవ్వుతూ అడిగాడు.

"కొన్ని కనుక్కోలేకుండాయి..." లో గొంతుకతో చెప్పాడు.

"అదేనా గొణుక్కొంటున్నావు?"

"గొణగడం కాదులే... పరిచయం చేసు కొంటాండా... నాకు తెలీని కొత్త కొత్త మొగాలేవో వుండాయి గదా! వాడెను గుర్తుబడ్తావుండా..." చెప్పాడు. "నాజూకైన మొక్కలే గాని నీ ఇంట్లో కాలు బెట్టినాంక మొరటుగా మారినయి. బండబారిపోయి నయి. ఒక శుచీ లేదు...శుభ్రత లేదు. పాదుల్లో సరిగ్గా కూచోడం చేతగాలేదు. వరసల్లో నిలబడ్డం కూడా రాలే... బడిపిల్లోల్ల మాదిరి నిలబెట్టాల్సుంది. ఏంది పెద్దయ్యా ఇట్లా సాకినవు?" కొమ్మల్ని విడదీస్తూ, కాండాల్ని నిల్దొక్కుతూ మాట్లాడుతున్నాడు అతను.

ఏం చెప్పాలో అర్థం కాలేదు రాజారావుకు.

తదేకంగా అతని కేసి చూస్తూండిపోయాడు.

రాజారావు సమాధానం కోసం ఎదురు చూడ కుండా తన పని తాను చేసుకుపోతున్నాడు శివుడు.

చిన్నగా నవ్వుకొన్నాడు ఆయన.

అక్కడే గడ్డిమధ్య అరుగు మీద కూచుని ఇంట్లోకి చూశాడు.

పది నిమిషాల తర్వాత పనిమనిషి కాఫీ కప్పులతో వచ్చింది.

"మొక్కలంటే మన పిల్లోల్లతో సమానం. చంటి పిల్లోల్లను సాకినట్లు సాకాల. ముద్దీ కడగాలి. నీళ్ళు బొయ్యాల. గుడ్డెలెయ్యాల, పొదరు కొట్టాల. మనమెంత బాగా సాకితే మనకంతగా మచ్చికవుతాయి. మనం చెప్పినట్లు వింటాయి."

తలెత్తి శివుని కేసి చూశాడు రాజారావు.

"మొక్కల విషయంలో నువ్వు జెప్పింది కరెక్టేలే. పిల్లోల్ల కాదుగాని. మీ అమ్మానాయన్లా మాట నువ్విం టానే లోకమంతా విన్నెట్టా? సరే సరేలే కాఫీ తాగు.." అన్నాడు.

వద్దు వద్దంటూనే కాఫీ అందుకొన్నాడు శివుడు.

కాఫీ తాగుతూ కూడా వూరుకోలేదు. తోట గురించీ, అందులో తవ్వకాల గురించీ, నీటి పారుదల గురించీ, కొమ్మల క్రమబద్ధత గురించీ చెబుతున్నాడు.

అంతలో ఇంట్లోంచి ఒక వ్యక్తి బైటకొచ్చాడు కాఫీ గ్లాసుతో.

"మావాడే....రవీంద్ర.."

"ఉద్యోగమా పెద్దయ్యా!"

"అంత చదువబ్బలే... ఏవేవో వ్యాపారాలూ... కాంట్రాక్టులూ..."

వీళ్ళకేసి తల కూడా తిప్పలేదు అతను.

"ప్రతి సంవత్సరం ఈ టైంలో ఐదుమంది కూలీల్ని పెట్టి రెండ్రోజుల్లో తోట పని చేయించడం నాకలవాటు. ఇప్పుడు నీ ఒక్కని మీదే ఆ డ్యూటీ అంతా వేస్తాండ... పదిరోజుల్లో పనయిపించు చాలు..." చెప్పాడు రాజా రావు.

శివుడు సమాధానమివ్వలేదు.

"పార...గడ్డిపార...గోళం..." అంటూ ఆయనకేసి చూశాడు.

స్టోర్ రూం వద్దకెళ్ళి తలుపు తెరిచాడు పెద్దాయన.

అక్కడ రకరకాల పనిముట్లు వున్నాయి.

తనకు అవసరమైన పరికరాలు తీసుకొని వెళ్ళాడు

**శివుడు రాజారావు ఇంట్లో పొద్దున్నే తోట పనికి వెళ్ళాడు. సాయంత్రం దాకా ఎంతో శ్రద్ధగా మొక్కల్ని తీర్చిదిద్ది తోటని ఓ కొలిక్కి తెచ్చాడు. అతడి పని విధానం, చెట్ల మధ్యలో కూర్చుని మట్టిమీద ఆకు వేసుకుని భోం చేయడం రాజారావుకు ఆశ్చర్యం కలిగించాయి. అతడు రోజూ చూసే మొక్కలతోనే కొత్త ప్రపంచాన్ని సృష్టించాడు శివుడు. మొక్కను శ్రద్ధగా పట్టుకుని చూస్తూ వాటితో అతను మాట్లాడుతుంటే రాజారావు ఆశ్చర్యపోయాడు. చాలా కాలానికి ప్రాణమున్న పని చేశానంటూ శివుడు ఎంతో సంతృప్తి చెందాడు.**

శివుడు. అక్కణ్ణించి తోటంతా పరిశీలనగా చూస్తూ వచ్చాడు.

మొక్కల మధ్య రకరకాల గడ్డి పెరిగి ఉంది. ఎండు టాకులు రాలి నేలంతా కప్పి వున్నాయి. వాటిల్లో పురుగో పుట్రో చేరి వుంటాయేమో! చొక్కా వదిలి ఓ చెట్టు కొమ్మకు తగిల్చాడు. అడ్డపంచె ఎగగట్టి తలకు రుమాలు చుట్టాడు. చెప్పులు వదిలి పొద్దు పొడుపుకు తిరిగి దండం పెట్టుకొన్నాడు. పార అందుకొని పనిలోకి వంగాడు.

పారను మట్టిలోకి దించగానే మొదటి దెబ్బకే బొటన వ్రేలి లావున్న వేర్లు తెగి మట్టితోటి పైకి లేచాయి. తెగిన భాగం తెల్లగా కన్పించి చెట్టు కూడా గాయపడి నట్లుగా అన్పించి నిట్టూర్చాడు శివన్న.

నీళ్ళు పెడుతున్నారు. ఎరువులు వేస్తున్నారు గాని పాదుల పని చేయక నెలల కాలాలయినట్టుంది. నేల పై పొరల్లో పాకిన  పిల్ల వేర్లు బలపడి ప్రధాన వేర్లుగా మారుతున్నాయి. నిరంతరంగా పాదుల పని, కాలువ పని చేస్తూ వుండుంటే పైన సాగే పిల్లవేర్లు బలపడ కుండా లోపలి వేర్లు నిలదొక్కుకొనేవి.

మరేమీ ఆలోచించలేదు శివుడు.

పారతో పని కానిస్తూ వుండిపోయాడు.

ఈలోపల స్నానము, పూజ వగైరాలు ముగించు కొని శుచిగా బైటకొచ్చి, శివుని పనికేసి చూసిన రాజా రావు ఉలిక్కిపడ్డాడు. ఒకింత తొట్రుపాటుకు గుర య్యాడు. ప్రాణం గిలగిల్లాడింది. మొక్కల మధ్య నేలను చూసి మట్టిలో పడున్న చెట్ల వేర్లను చూసి, పార ఎత్తి దించినపుడల్లా అర్ధడుగు లోతు నేల నాగలితో దున్ని నట్లు తిరగబడుతూ వుండడం చూసి.

అంత చల్ల పొద్దున కూడా ఒళ్ళంతా చెమటలు కక్కుకొంటూ అలసట లేకుండా పన్జేస్తూ వున్న శివున్ని "ఒరే నాయినా! ఆగరా!" అంటూ నిలబెట్టాడు.

పార ఓ చేత్తో పట్టుకొని, మరో చేతి మణికట్టుతో నొసటి చెమట తుడుచుకుంటూ ప్రశ్నార్థకంగా ఆయన కేసి చూశాడు శివన్న.

"ఇదేమన్నా బరక సేద్దెమనుకొన్నెవా? నాగేలితో దున్ని, గొడ్రతో ఎత్తి, గుంట పాసి పెట్టేందుకు. తోటరా ఇది...చెట్లకు సగం పానాలు తీస్తివి గదరా?" అన్నాడు ఆవేదనగా.

చెమట తుడుచుకొంటూ అలాగే నిలబడి వున్నాడు శివుడు.

"నేలపైన కన్పిస్తా రక్తనాళాల్లోగా సాగివున్న వేర్ల న్నిట్నీ నరికితివి. చెట్టుకు ఆహారమెట్లా అందుతాదిరా?"

చిన్నగా నవ్వాడు శివుడు. "చిరుతిండికి మరిపి, పిల్లోల్లను నాశినం జెయ్యడమంటే ఇదే" అన్నాడు. "నేల పైపైన ఎరువులు చల్లుతారు. పైపైన నీల్లు పార గడ్తారు. పాదులు చేసి, నాల్లు నిలబెట్టి, గద్ద నానేట్లు జేస్తే గాదూ వేర్లు లోపలికి పొయ్యేది. చెట్టు బలంగా నిలబడేది. మనం వేసే ఎరువు భూమిలోపలికి పోవాల...ఇంటి తిండితో కడుపు నిండాల. అంగడి తిండితో గాదు... నువ్వింట్లోకి పోయ్యా! పనయినంక వచ్చి చూడు.." అన్నాడు.

రాజారావు సమ్మతి పడలేక పోయాడు.

మరికొంత వివరంగా చెప్పి, ఆయన్ను ఒప్పించి, అక్కన్నించి పంపిన తర్వాత పనిలోకి దిగాడు శివుడు.

కాసేపటికల్లా టిఫిన్ తెచ్చింది పనిమనిషి.

వెనకే రాజారావు కూడా వచ్చాడు.

చేతులు కడుక్కొని పేపర్ ప్లేటు అందుకొన్నాడు శివుడు.

దోసెలున్నాయి అందులో.

చెట్ల మధ్యనే మట్టి మీద కూచుని దోసె తింటూ "నువ్వు తిన్నావా పెద్దయ్యా?" అడిగాడు.

"లేదురా అబ్బీ! ఇంకో అర్ధగంట తర్వాత..."

"తెప్పించుకో! ఈన్నే కూకొని తిందూగాని..."

"నాకంత అదృష్టమా?" నిట్టూర్చాడు ఆయనా.

ప్రశ్నార్థకంగా చూసాడు శివుడు.

"శుచి శుభ్రతరా నాయినా! మట్టిలో తినటం నాగరి కత కాదూ. ఇంట్లో టేబుల్ పైన్నీ తినాల..." అంటూ అటు ఇటూ చూసి, రహస్యం చెబుతోన్న వాడిలాగా "వేళ్ళు తాకకుండా ఫోర్క్‌లు, స్పూన్లు, ఉపయోగిస్తినే నాగరికతరా అబ్బీ!" అన్నాడు.

"సరే సరే నీ గొడవ నాకెందుకులే..." అంటూ తిన్న తర్వాత నీళ్ళు తాగి పనిలోకి దిగాడు.

అతని పనికేసి ఇంకా అపనమ్మకంగానే చూస్తూ వెనుదిరిగి ఇంట్లో కెళ్ళాడు రాజారావు. ఓ గంట తర్వాత తిరిగి వచ్చి శివుని దగ్గరగా టెంకాయ చెట్టు నీడలో కూచున్నాడు.

పనిలో నిమగ్నమై వున్నాడు శివుడు. నేలను తవ్వటం, పుల్లా,పుడకా ఏరెయ్యటం, మట్టి పెళ్ళల్ని నల పటం,చెట్టు మొదలు చుట్టూ పటిష్టంగా పాదులు చెయ్యటం...

పాదులు చుట్టబడిన చెట్టు మొదళ్ళు ఎంతందంగా వున్నాయనీ!

తవ్వుతున్న వాడల్లా వున్నట్టుండి చేతి వేళ్ళతో మట్టిలో కెలికి వేరునో, పురుగునో పట్టుకొని గొణుక్కొం టాడు శివుడు. వీపున గీరే దానిమ్మ కొమ్మల్ని జరీపాన్ లాగా వదల్చుకొంటూ మరేదో వ్యాఖ్యానిస్తాడు. మధ్య మధ్యన రాజారావును కదిలించి తన పనిలో  ఎదురవు తోన్న చిన్న చిన్న చిక్కుముడుల్ని చూపిస్తాడు. ఆయన కళ్ళ ముందే వాటిని విప్పుతాడు.

"పెద్దయ్యా! ఈ దానిమ్మ వుంది చూసినావు! అల్లరిపిల్ల. మందారం భుజాల మీద చెయ్యేస్తదది. జామచెట్టు చంకల్లో చెయ్యి మార్చి గిలిగింతలు పెడ్తది. పోనీలే చిన్నపిల్ల గదాని మనం చూసీ చూడనట్టు వది లేస్తే రవ్వంత పెద్దమనిసి అయ్యేతలికి ఇరుగుపొరుగు లను ముల్లుల్తో గిచ్చి గిచ్చి సంపుద్ది. దీన్ని యీడనే చెవి మెలిబెట్టకుంటే కుదర్దుగాని రా...ఇట్ల వొచ్చి పట్టుకో..." అంటూ కొమ్మలన్నిట్నీ ఒక చోటికి చేర్చి అందులో గుమి గట్టాడు.

"టెంకాయ చెట్టు పక్కన్నే మామిడి చెట్టెందుకు నాటినట్టు? దాని మోడె చూడు... టౌను పిల్లోల్ల మాదిరి ఎంత నిగనిగలాడతా లావెక్కుతోందో! మామిడి సెట్టు పాపం మా పల్లె పిల్లోల్ల మాదిరే..."

"పెద్దయ్యా పెద్దయ్యా...ఇట్రా..." ఉన్నట్టుండి అరుపులాంటి పిలుపు. "ఇట్టా చూడు..." అంటూ భూమిలో సాగి వున్న వేరును చూపిస్తూ "ఈ యేరు ఏ సెట్టుదనుకొన్నెవూ?" అంటూ పరీక్ష.

రాజారావు పెదవి విరవటంతో మరోసారి వేరు తునకను ముక్కు వద్ద పెట్టుకుని వాసన చూసి, "అదు గో...ఆ పక్కనుంది సూడు బాదం చెట్టు...దాని యేరు.." చెప్పాడు. "జల్లెడట్టా అల్లుకుపోయిన ఈ యేర్లు ఎక్కడ వనుకొన్నావు? అదో...ఆ మూల చిక్కుడు తీగ నాటి నట్టుండావు. దానివే..ఇదేమో జామ వేరు..ఆ పక్కనుం డేది మందార...మామిడి...సపోట...నేరేడు..ఇన్ని రకాల వేర్లన్నీ కలిసి మెలిసి వుండాయి. సూడు ఎంత బాగా బతుకుతండాయనీ! దేనికి దొరికిన తిండి అది తింటా.. దేని బతుకు అది బతుకుతా..." చెబుతూ "మనసులు కూడా ఇట్లనే వుంటే గొడవలెందుకు వస్తాయి పెద్దయ్యా?" అన్నాడు.

ఆ వాతావరణం రాజారావుకు కొత్తగా అన్పిం చింది.

తను రోజూ చూస్తూ పరామర్శించే మొక్కలతోనే అతను కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నాడు. మనుషులకు, మొక్కలకు మధ్యన ఏవో సంబంధాల్ని కలుపుతున్నాడు. గతంలో తనకెన్నడూ అనుభవానికి రాని నూతనత్వ మేదో ఇప్పుడు తన్ను పలుకరిస్తూ వుంది.

తనేమీ మాట్లాడడం లేదు.

తన్నసలు మాట్లాడనీయడం లేదు.

శివుడే మాట్లాడుతున్నాడు. మొక్కల గురించీ,

## మళ్ళీ దత్తత తీసుకుంది....



**హ**న్సిక దత్తత పరంపర కొనసాగుతూనే వుంది. ఇప్పటి వరకూ సంవత్సరానికి ఒకరిద్దరు పిల్లల చొప్పున దత్తత తీసుకునే హన్సిక ఈ సారి ఎక్కువ మొత్తంలో దత్తత తీసుకుంది. ఓ బిడ్డను, పది మంది మహిళలను దత్తత తీసుకుంది. ఆ పదిమంది మహిళలు క్యాన్సర్ బాధితులేనట! వారందరికీ చికిత్స చేయించి, మందులు ఇప్పించే బాధ్యత హన్సిక భుజానికెత్తు కుంది! ఇంత విశాల హృదయం గల హన్సికకు ఈ మధ్య కోలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయని అంటు న్నారు. ఎందుకంటే...కారణం శింబుతో ప్రేమేనట! తమిళులకి పెళ్ళి చేసుకున్న హీరోయిన్లంటే అస్సలు పడదు. శింబుతో ఆల్‌రెడీ ప్రేమలో వున్న హన్సిక ఎప్పు డైనా పెళ్ళి చేసుకోవచ్చని, హన్సికను తీసుకుంటే తమిళ తంబిలు హన్సిక సినిమాలు చూడకపోవచ్చన్న అను మానంతో కోలీవుడ్ దర్శక నిర్మాతలు హన్సికకు ఛాన్స్‌లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారట!

## సలోనికి బంపర్ ఆఫర్!



**ఎ**క్కడో గ్రూప్ డ్యాన్స్‌లో ఓ డ్యాన్సర్‌గా వున్న సలోనికి రాజమౌళి పుణ్యమా అని 'మర్యాదరామన్న'లో హీరోయిన్‌గా ఛాన్స్ వచ్చింది. ఆ సినిమా హిట్ అయినా సలోనికి మాత్రం హిట్ రాలేదు. చాలా కాలం చిన్న చిన్న పాత్రలు చేస్తూ కాలం గడి పేసింది. తాజాగా 'రేసుగుర్రం'లో సెకండ్ హీరోయిన్‌గా చేసింది! ఈ సినిమాలో సలోని ఓ ఐటెం సాంగ్ చేసిందని కూడా అంటున్నారు. ఈ సినిమా సలోనికి బంపర్ ఆఫరే! హీరోయిన్‌గా ఎటూ సక్సెస్ కాలేకపోయిన సలోని ఐటెంగర్ల్‌గానన్న సక్సెస్ కొడుతుందేమో చూడాలని ఆమె సన్నిహితులు అంటున్నారు.

వాటి అల్లరి చేష్టల గురించీ, పక్షులకు ఉయ్యాలగా మారాలని పోటీపడే రెమ్మల గురించీ, మనుషులకు దొరక్కుండా ఒక్క కాయనైనా పండుగా మార్చి ఆకుల మాటున దాచి పక్షులకు అందించే కొమ్మల గురించీ, ఇంటి యజమానుల్ని ఏమార్చి వీధెంట వెళ్ళే చిన్నారుల కోసం గాలి వాటానికి నిలబడి గోడ అవతలకి పూలు రాల్చే మల్లె తీగల గురించీ, మాట్లాడుతున్నాడు.

పూర్తిగా మొక్కల మనిషైపోయాడు శివుడు.

తను పలురించి ఏవైనా లోకాభిరామాయణాలు ఎత్తబోతే ప్రతి స్పందించడం లేదు. మొక్కల పనే చేస్తున్నాడు. మొక్కల గురించే మాట్లాడుతున్నాడు. మొక్కల సంగతులైతేనే వింటున్నాడు.

మధ్యాహ్నానికల్లా రాజారావుకు అర్థమైంది. శివున్ని పలుకరించాలంటే ఏదోక మొక్క సహాయం తీసికోక తప్పదని.

పైడేల తిండి అయినా ఇంట్లో తినమని సూచించాడు గాని శివుడు ఒప్పుకోలేదు. చెట్ల మధ్య తవ్విన మట్టి మీదే చేత్తో చదును చేసికొని విస్తరి పరిచి అన్నం వడ్డించుకున్నాడు.

ఆ దృశ్యం కొంత ఎబ్బెట్టుగా అన్పించింది రాజారావుకు. "ఇదో ఈ అరుగు మీదన్నా కూకోబ్బీ!" అన్నాడు

"ఎందుకూ?" ప్రశ్నార్థకంగా చూశాడు శివుడు. "చెట్ల వేర్ల వాసన బో కమ్మగా వుందియ్యా! ఎన్ని రోజులైంది యిట్లా చెట్ల నీడలో, గడ్డి గాదంలో దుక్కి పెళ్ళల్లో కూకొని బువ్వదినడం....నాకిప్పుడెంత కుశాలగా వుందో నీకేం తెలుసయ్యా? ఇదంతా నీ పున్నెమే పెద్దయ్యా!" అన్నాడు పరవశంగా.

మరేమీ మాట్లాడకుండా వెళ్ళిపోయాడు రాజారావు.

భోంచేసింతర్వాత నడుము వాల్చలేదు శివుడు. బీడీ ముక్క పీల్చలేదు. గుట్కా నమల్లేదు. కడుపు నిండా నీళ్ళు తాగటం తప్ప- వెంటనే పనికి వంగటం తప్ప.

సాయంత్రం దాకా చెట్ల మధ్యన్నించి బైటకు రాలేదు.

పొద్దుగుంకే సమయాన కొలాయి వద్ద పనిముట్లను శుభ్రంచేసి, తను శుభ్రపడి టవల్‌తో తేమ తుడుచుకుంటూ వచ్చి రాజారావు ముందు నిల్చున్నాడు.

పగలంతా పట్టి తొక్కి వదిలిన శ్రమ తాలూకు అలసట అతని మొహంలో స్పష్టంగా కన్పిస్తోన్నా, కళ్ళల్లో ఏదో వెలుగు! మరేదో మెరుపు.

"అయ్యా! వస్తా..." చెప్పి కదలబోతుంటే-

"రేత్రికొచ్చి అన్నం తినిపో నాయినా!" చెప్పాడు.

"మావాళ్ళు బువ్వ చేసింటారులే పెద్దయ్యా!" అన్నాడు.

"కూరా నారా లేకుండా పచ్చడి మెతుకులు ఏం తింటావు గాని..వచ్చి తినిపోరా అబ్బీ!"

ఆయన కేసి అదోలా చూశాడు శివుడు. "పచ్చడయినా పచ్చి మంచి నీల్లయినా అందరం కలిసి తినేదే అపురూపం గదా పెద్దయ్యా! కలిసి పస్తులున్నే పరమాన్నం తిన్నెట్టేగదా..." చెబుతూ గేటు దాటాడు.

గుండెల్లో ఎక్కడో జలదరించినట్లయింది రాజారావుకు.

వెనకనించి అదేపనిగా చూడసాగాడు.

శరీరం అలసినా మనస్సులో ఏదో ఉత్సాహంగా వుంది శివునికి. ఇన్ని రోజులకు పానమున్న పని చేశాననే తృప్తి. పొలం గట్ల మీద కూచుని తిండి తిన్నంత తృప్తి. చెట్ల వేర్ల సందుల్లోని మట్టితో చెమట జత కలిసిందనే తృప్తి.

ఈ ఆనందాన్ని స్నేహితులతో కలిసి పంచుకోవాలనిపించింది.

ఈలేసుకొంటూ హుషారుగా గది వద్దకు వెళ్ళే సరికి మిత్రులంతా వంట పనిలో నిమగ్నమై వున్నారు.

శివన్నలో వచ్చిన మార్పును పసిగట్టాడు సుబ్బారెడ్డి. "ఏందిరా బామర్దీ! బో కుశాలంగా వుండావు? ఏంది సంగతి? ఏదో గండెపక్కె దొరికినట్టుందే?" అన్నాడు.

"నిజమేరా బావా! గండెపక్కే...పని దొరికిందిరా... పానముండేపని..." చెప్పాడు.

ఒక్క క్షణం ఎగాదిగా చూశాడు సుబ్బారెడ్డి. "పాన ముండే పనేందిరా తిక్క నాయాలా?" అన్నాడు.

"మన పని బావా! మొక్కల పని...పొలం పని... పైరుపచ్చల పని...నీల్లు పారగట్టే పని..." అంటూ క్లుప్తంగా చెప్పాడు.

"బో సంబడంలేవోయ్! దానికే ఇంత జంపున సాగదీసుకోవాల్నా?" తేలిగ్గా కొట్టి పారేశాననుకొన్నాడే గాని మనస్సులో ఆ వైపుగా పీకింది సుబ్బారెడ్డికికూడా.

మిగతా వాళ్ళకు సైతం శివునికి దొరికిన పనిపట్ల చవులూరాయి. కొంతసేపయింతర్వాత అందరూ భోజనానికి కూర్చున్నారు.

"ఒరే బామర్దీ! ఇంటికాడున్నె ఒక్క పూటకే సరోజమ్మ దగ్గెర మంచి పేరు సంపాయించినావే!" సుబ్బారెడ్డి అన్నారు.

అతనికేసి ప్రశ్నార్థకంగా చూసాడు శివుడు.

"నువ్వు మేస్త్రీతో కొట్లాడి వచ్చినావని చెబితే, మేము గూడా నీతో బాటు పని మానుకొని రాకపోవడం తప్పంటదే. నువ్వొక తిక్కనాయాలివంటే వొప్పుకోదే!"

శివునికి వింతగా అన్పించింది.

వాళ్ళ మాటల్లో సరోజమ్మ విషయాలు చాలసేపు దొర్లాయి.

మొన్న జరిగిన సంఘటన తర్వాత తమ పట్ల ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపటం వాళ్ళకు అర్థమవుతూ వుంది. రమ్మనటం, కూచోమనటం, నీళ్ళు తాగమనటం, 'అన్నా, తమ్ముడా' అంటూ వరసలు కలపడం...

"మాట సాయమైనా చేసేవాల్లం దొరికినాం గదా!" కారణం వెదికాడు పుల్లయ్య.

వీరారెడ్డి దౌర్జన్యం, ఆమె దయనీయ స్థితిని గురించి వాళ్ళు కొంత సేపు చర్చించుకొన్నారు.

"కులపోడయితే సాల్నంట. పన్జేసుకొనే వాడయినా సరే-రొవ్వంత ముక్కు మొగం బాగుంటే సాల్నంట... ఒరే సూరిగా! మేం పెత్తనం జేసి మాట్లాడ్తం గాని ఆ పిల్లన్జేసుకోరా! బచ్చెన బొమ్మాలుంది. ఇంట్లో తిరుగుతాండే సాల్రా!" తురయ్య అన్నాడు సూర్యుని కేసి చూస్తూ తమాషాగా.

"నేనా? నాకొద్దు దేవుడో! ఆ పిల్లన్జేసుకొని నేనేం జెయ్యాల? పనీబాటా లేకుండా ఎదురెదురుగా కూకొని తినేందుకు మా నాయిన కుప్పలు తెప్పలు సంపాయిచ్చి పాతర్లు బొయ్యలేదులే.." చెప్పాడు.

"సుబ్బాడ్డీ! నువ్వన్నా చేసుకోరా! బంగారంలాంటి పిల్లరా!"

"నీకేం తలకాయ సెడిపోయినట్టుందే! ఈ కరువుగాలాల్లో మనమే బతకలేక యాడేన్నోబడి అడక్కతింటాండే... ఇంకో మాసినిని కూకోబెట్టి సాకేందుకు మనతో అయిద్దే?"

వెంటనే శివుడు చెప్పాడు "సాకొచ్చులేరా బావా!" అని.

"ఎట్లా?" సూర్యుని ప్రశ్న.

"వాన రావాల... వాగులు వంకలు చెరువులు దొరువులు నిండే ఒక్క వాన వాన రావాల గాని ఆ పిల్లను సాకడం పెద్ద పని కాదులేరా!" పళ్ళెం కడిగి బైట పారబోసేందుకు లేస్తూ చెప్పాడు.

"వీనికి పిచ్చి పట్టలేదు గదా!" శివుని కేసి వేలు చూపుతూ అన్నాడు సూర్యుడు. "ఇట్లా కూలి చేసుకోనయినా ఆ పిల్లను సాకొచ్చునేమోగాని వానలు కురిసి మనం మనూర్లకు పోయి సేద్దెం మొదలు బెడ్తే నిమిషం తీరికుంటదా? సేద్దెగాని ఇంట్లో సంసారం జరగాలంటే ఆడమడిసి ఎంతలావు పన్జేయాల్నో ఈనికి తెల్దా?" అన్నాడు.


"మీరు చేసుకుంటానంటే మాత్రం కూలినాయన్లకు కూతుర్నిస్తాదా ఆ యమ్మ? తను ఔనన్నా ఆ పిల్ల ఒప్పుకొంటదా?" గుడ్డి రామిరెడ్డి అనడంతో ఆ విషయం అంతటితో ముగిసిపోయింది.

(ఇంకా వుంది)




**కాపలా....**

*భార్య:* ఏమండీ....సాయంత్రం ఆఫీసునుంచి పెందరాడే రండి!



*భర్త:* ఎందుకు? సినిమాకే కదా!

*భార్య:* అవును. నేనూ, ఎదురింటావిడ కలిసి సినిమాకు వెడుతున్నాం. మీరు ఇంటికి కాపలాగా వుండాలి.

# ఒక్క వాన చాలు

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

4

### యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

బైటకొచ్చి ఆకాశం కేసి ఎగజూశాడు శివుడు.
మేఘాల హడావిడి బాగా తగ్గింది.
అక్కడక్కడా చుక్కలు మినుకు మినుకుమంటున్నాయి.

"వానలు కురిసే కాలం సరిగ్గా వొచ్చింటే యీ కార్తెకు ముందే సెనక్కాయ యిత్తిండే వాల్లమయ్యా!" రంగస్వామి వద్ద కూచుని చెబుతున్నాడు పుల్లయ్య.

"యిత్తిన వారానిగ్గానీ మొలక రాదు. యీ వారం రోజులూ వాడెక్క పందులు ... యామారకుండా కావిలి గాయాల...."

"విత్తనాలగ్గూడా పందులొస్తయా!" రంగస్వామి ఆశ్చర్యం.

"వాటి సంగతి మీకు తెల్దులేయ్యా! గొర్రుతో యిత్తి గుంటక పాసి సాల్లు కనబడకుండా చేస్తాం గదా! అయినా వాడెక్క... ఎట్లా కనుక్కొంటాయో మరి... విత్తిన సాల్లంబడి ముట్టెతో దున్నుతా యిత్తనాలన్నీ యేరక తింటాయి. యీ వారం రోజులూ పందుల కావిలి యామారకుండాల్సిందే... అంతటితో అయితాదా? మొలకెత్తినాన్నుంచీ కాకుల పోడు. మొలక బేళ్లు తినేందుకు అన్నిట్నీ పీకి పెడతాయి. ఈ కావిళ్లలో పగలూ రేత్రీ అరిచి అరిచి గొంతు రాపెక్కి పోతాదనుకో..."

వింటున్న వాళ్లందరికీ పల్లె జ్ఞాపకాలు కళ్ల ముందు కదిలాయి. చాలాసేపు ఒకరొకరితో మాట్లాడుకోలేదు. మౌనంగా వ్యవసాయ స్మృతుల్ని తడువు కొంటూ వుండిపోయారు. పుల్లయ్య మాటల్ని మరీమరీ వింటూండిపోయారు.

రాత్రి దోమల పోటు కొంత ఎక్కువైంది.

రోజుటి లాగే ఇసుక నింపి వున్న మిద్దె పునాదుల మీదకెళ్లి ఈత చాపలో గోనె సంచులో పరచుకొని పడుకొన్నారు.

కొంతసేయిం తర్వాత గుడ్డి రామిరెడ్డి అన్నాడు "ఒరే పుల్లిగా! ఉక్క బోతగా వుంది. నిద్దర బట్టలేదు. ఒక్క పదం ఎత్తుకోరా!" అని.

ఇళ్లల్లోంచి టివిల రొదలు విన్పిస్తున్నాయి.

దూరంగా ఏదో ఫ్యాక్టరీ మోత. దాని వెనకే రైలు కూత.

వీధుల్లో కుక్కల అరుపులు.



## జరిగిన కథ

మేఘాలకు దయలేదు. వానకు కరుణ లేదు. వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్ళల్లో శివుడు కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివుడు. తనను అర్థం చేసుకున్న ఓ పెద్ద మనిషి ఇంట్లో తోటపనికి కుదిరాడు. మొక్కలతో మాట్లాడుకుంటూ ఇన్నాళ్ళకు 'ప్రాణమున్న పని' చేశానంటూ ఎంతో తృప్తి పడ్డాడు శివుడు. తర్వాత...

వీటన్నిటి నేపథ్యంలో గొంతెత్తాడు పుల్లయ్య.

"ఎంత మంచీ దాత కరువన్నా

భూమీలో జనులకు ఏమి కష్టము కలిగెరోరన్నా 'ఎంత'

మూడు రూపాయిలిచ్చమంటే ముప్పావు కొర్రలియ్యరు

పది రూపాయలిచ్చమంటే పావు జొన్నాలియ్యరాన్నా! 'ఎంత'

దాత కరువునాటి వాతావరణం యీనాటి పరిస్థితులకు సరిపోతోంది. పాట భావం వినేవాళ్ల గుండెల్ని పిండుతోంది.

మరీ – చివరి చరణం వాళ్లను బాగా పట్టి కుదిపింది.

"కలిగినమ్మా కనికెరించీ పిడికెడన్నం పిల్లకు బెడితే

కన్నబిడ్డల డొక్కజించే కాని కాలమొచ్చెనన్నా!

ఎంతమంచీ దాత కరువన్నా

భూమిలో జనులకు ఏమి కష్టము కలిగెరోరన్నా!"

పాట పూర్తవుగానే మరో పాట ఎత్తుకోలేదు పుల్లయ్య. రెండు పాటలయినా పాడందే ఏ రోజూ కన్ను కూరకని వాడు ఒక్క పాటతోనే నిశ్శబ్దమయ్యాడు.

మరెవరూ ఇంకో పదం అందుకొమ్మని కోరలేదు.

గుండెలన్నీ బరువెక్కి పోగా ఒకరొకరే నిద్రలోకి జారుకొన్నారు.

ఆకాశంలో మేఘాలు అంతకంతకూ పలుచనవుతూ మూడవ జాము ముగిసే సరికల్లా పూర్తిగా కరిగిపోయాయి.

సందెవేళ వూపిరాడని ఉక్కపోతతో నిద్రబట్టని జనమంతా, చల్లని నాల్గవ జాము ప్రారంభవేళ ఆదమరచి నిద్రబోతున్నారు.

వీధికంతా కలిసి ఒకరో యిద్దరో ముసలాళ్లు 'ఖసీ ఖసీ' మని దగ్గుతూ మూలుగుతున్నారు.

ఇళ్లల్లోంచి ఫ్యాను శబ్దాలూ, వీధుల్లోంచి మనిషి గురక శబ్దాలూ తప్ప వీధి నిండా ప్రశాంత నిశ్శబ్దత ఆవరించి వున్న ఆ సమయంలో–

ఉన్నట్టుండి గొంతుచించుకొని, నరాలు తెగిపోయేలా గావు కేకలు ఎగిశాయి "పందులు పందుల్రోయ్..." అంటూ.

పునాదుల మీది కూలి జనమంతా ఉలికిపాటుగా లేచారు.

వీధుల్లో ముంచాలేసి కొన్న వూరిజనం కూడా అదిరిపడుతూ లేచారు.

"పందుల్రోయ్.... తిరుక్కోండి... అడ్డం తిరుక్కోండ్రి... పోనీ గాకండ్రోయ్... బెయ్యండి యీటెమ్మ... కుక్కలు... కుక్కలేడంద్రా..." మళ్లీ కేకలు.


కొద్ది క్షణాల పాటు ఎవరికీ ఏమీ అర్థం కాలేదు.

నిద్ర మబ్బు ఎప్పుడో ఎగిరిపోయింది.

తేరుకొని పరిశీలనగా చూసేసరికి తెలిసిపోయింది. కేకలు ఎక్కన్నించి వచ్చాయో.

అటుఇటు ఇసుకమీద పడుకొన్న వాళ్లు లేచి, ఇంకా కేకలేస్తూ వున్న చెన్నయ్యను రెండు దెబ్బలేసేసరికి దిగ్గున మేలుకొని కూచున్నాడు – "ఏంది ఏందిబ్బే?" అంటూ.

"నీ కలవరింతల మీద బండబడ... యీదెంత నిద్దర్లేకుండా జేస్తివి గదరా!" పుల్లయ్య అన్నాడు.



విషయమేమిటో అర్థమైంది చెన్నయ్యకు. "కలవరించినా?" అంటూ తల గీరుకొన్నాడు.

జరిగిందేమిటో అందరికీ తెలిసింది కాబట్టి వీధిలో వాళ్లు ఏదేదో గొణుక్కుంటూ తిరిగి పడుకొన్నారు.

"పందులు పందులని కేకేస్తివి. ఎట్లనో దొంగలు దొంగలన్లేదు. సగం మందికి బేదులు పెట్టేవి" గురయ్య అన్నాడు.

అందరూ నవ్వుకొన్నారు.

## ఎవరి జోక్యం ఇష్టం వుండదు!



వయస్సులో వున్న అమ్మాయిలకు తమ పెళ్ళి మీద కొన్ని కచ్చితమైన అభిప్రాయాలుంటాయి. అమలాపాల్‌కు కూడా అలాంటి అభిప్రాయాలే కొన్ని వున్నాయట! పెళ్ళి అనేది పూర్తిగా వ్యక్తిగతం. ఇందులో ఎవరూ జోక్యం చేసుకోవడం నాకు ఇష్టం వుండదు. నా పెళ్ళి విషయంలో సలహాలు ఇస్తే స్వీకరిస్తాను కానీ, నిర్ణయాలు తీసుకుంటే మాత్రం సహించను అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పెళ్ళి గురించి తన అభిప్రాయాలు కుండబద్దలు కొట్టినట్లు చెప్పింది. ఆఖరికి పెద్దల నిర్ణయం కూడా ఒప్పుకోరా అంటే...''మా పేరెంట్స్ నాకు వ్యతిరేకంగా ఏం చేయరు'' అంటూ తప్పించుకుందే తప్ప అసలు విషయం మాత్రం చెప్పలేదు.

సన్న సన్న మాటల నేపథ్యంలోనే ఒకరొకరుగా నిద్రలోకి జారుకొన్నారు.

శివునికి నిద్ర రాలేదు.

చెన్నయ్య కలవరింపుల భావనలే అతన్ని పట్టి కుదుపుతున్నాయి.

వ్యవసాయాన్ని గురించీ, వాటి స్మృతుల గురించీ అతనెంతగా మధన పడకుంటే అట్లా కలవరించగలడు!

వ్యవసాయం ఒక కలగా మిగిలిపోయింది.

కరువు – దాని స్మృతుల్ని కూడా తినేసింది.

అదనులో దున్నడం, పదనులో విత్తడం, కలుపులు తీయటం, బలుపెక్కించటం, కార్తెలతో వానల్ని కొలవటం, రుతువులతో పంటను లెక్కించటం, పైరు కోయడం, కళ్లాలు చేయటం, వాము లేయటం, ఎద్దుల్ని మేపటం... యీ దృశ్యాలన్నిటినీ కేవలం కలగా మిగిలిపోయేలా చేసింది కరువు. చాలామందికి ఆ కలలు కూడా బండబారి పోయాయి. కలల్ని ఇంకా సజీవంగా నిలుపుకొని వాటిని కలవరింతల్లో అయినా బతికించుకొంటోన్న చెన్నయ్య నిజంగా అదృష్టవంతుడే.

తెల్లారేదాక వ్యవసాయ కలల్ని నెమరు వేసికొంటూనే గడిపాడు శివుడు.

తనకూ కలవరించాలని వుంది. ఎద్దుల్ని రిక్కగొట్టి అదిలించే కలవరింత. కరంటు రాగానే స్విచ్ నొక్కమని కేకేసే కలవరింత... తూరుపెత్తేటప్పటి పొలికేకలు... నీళ్ల జలజలలు... నాగలి సరసరలు... ఎద్దులకు నీళ్లు తాపేటప్పటి సన్నని యీలలు, రిక్కలు... వీటన్నిటినీ కరువు దీరా కలవరించాలని వుంది.

చెన్నయ్యలా అందరికీ ఆ అదృష్టం పట్టొద్దూ!

***

తెల్లగా తెల్లారేసరికల్లా వెళ్లి పనిలో వంగాడు శివుడు. అప్పటికింకా బైటకెళ్లిన రాజారావు తిరిగి రాలేదు. పొద్దుటి పూట పని ఆహ్లాదంగా వుంది.

కొంత సేపటికి రాజారావు వచ్చాడు. జరిగిన పనిని చూసి శివుడొచ్చింది ఎంత సేపైందీ వూహించి ఆశ్చర్యపోయాడు.

''ఇంతపొద్దున్నే రాకుంటేనేమిరా అబ్బీ!'' అన్నాడు.

''టిఫిన్ పెడ్తాంటివి. నాకేం పనుందయ్యా!'' అన్నాడు శివుడు.

మరేమీ మాట్లాడలేదు రాజారావు. పనులన్నీ అయింతర్వాత, టిఫిన్ తర్వాత వచ్చి శివుని ముందు కూచున్నాడు.

''నాకు పొలాలన్నా పైర్లన్నా చాలాయిష్టం నాయినా! పొలం సంపాదించాలని కలలుగనే వాన్ని. నేనే గాదు... మా నాయనగ్గూడా సొంత పొలం ఒక కలగా వుండేది. నా చిన్నతనాన పల్లెలో కోరుకో, గుత్తకో పొలాన్ని తీసుకొని యాసంగం చేసేవాడు. సొంతంగా రెండకరాలన్నా సంపాదించాలని ఎంతో ప్రయత్నించిండు ఆయన. కుదరలేదు. 'కోరుగింజలు కొంగులోకే సరి' అన్నెట్టు బొటాబొటిగా బతకడానికే సరిపోయె. అక్కడికీ బతకడం కష్టమై బండి, ఎద్దులతో టౌను జేరి బాడుగలు తోలుకొంటూ మమ్మల్ని చదివించుకొంటూ కూడా చివరి దాకా స్వంత భూమి గురించే కలలు గంటా వుండె. ఆయన తీరని కోరిక నన్ను కూడా అంటుకొన్నెది'' చెప్పాడు.

''సంపాదించినావా పొలం?''

సమాధానం చెప్పలేదు రాజారావు.

''ఆ కోరిక నన్ను బతుకంతా వెంటాడిందబ్బీ! అందుకే చెట్లన్నా, వాటిని సాకడమన్నా నాకు మహా ఇష్టం. ఇంటికి అటుఇటు ఇంత స్థలాన్ని వృథాగా వదిలేవాడున్నాడా? కోట్లు విలువజేసే స్థలం. చెట్ల కోసం, పచ్చ దనం కోసం వదిలినా ... నన్ను వెంటాడే కోరికను కొంతయినా తీర్చుకొనేందుకు చూసినా..''

వింటున్నాడు శివుడు.

''ఇదంతా నా కొడుక్కు ఇష్టం లేదు. నా పనికి అడ్డు జెప్పడు గాని చిటుకంత మాట సాయం కూడా చెయ్యడు. ముసలితనమంతా యీ చెట్ల మధ్యనే గడపాలనుకొన్నా. ఈ పచ్చదనం కిందే పానాలు వదలాలనుకొన్నా. కానీ... నేను మెత్తబడిన తర్వాత నా కండ్ల ముందే వీటన్నిటినీ నరికేసి ఇల్లు కడతాడేమోనని లోలోపల భయంగా వుంది''.

చిన్నగా నవ్వాడు శివుడు.

తన పని తాను చేసుకుపోతున్నాడు.

''రియలెస్టేట్ బిజినెస్సూ.... ఇంకా ఏవేవో వ్యాపారాలు చేస్తున్నాడు. వాని హస్తవాసి బాగుంది. దండిగానే సంపాదిస్తాండు. అందుకే నా ఆస్తి కేసి గాని నా సంపాదన కేసి గాని చూడ్డం లే... నేనూ వాని సాయం కోరడంలే...''

ఒకే ఇంట్లో ఉంటూ ఎవరి బతుకు వాళ్లది.

అందరి చేతులు కలిస్తేగాని ముందుకు సాగని వ్యవసాయం లాంటి వృత్తి కాదుగదా వాళ్లది! అందరి శ్రమ కలిస్తేనే గాని పొయ్యి మీదకు కుండ చేరని పరిస్థితి కాదుగదా! ఒక్కొక్కరికి వెయ్యి కుండల్ని ఉడికించే స్తోమత ఉంది.

కానీ... ఎక్కడో ఏదో లోపం కన్పిస్తోంది.

ఒకరి కష్టాల్లో మరొకరు పాలు పంచుకోక పోవడమా!

ఒకరి ఆనందానుభవాన్ని మరొకరు రుచి చూడక పోవటమా?

తను నాటిన కొబ్బరిచెట్టు మొదటిసారి పూత పూసినప్పుడు పదే పదే దాన్ని చూసుకొంటూ ఆ ఆనందాన్ని పంచుకొనేందుకు మనిషి లేక పోవటం దురదృష్టమే గదా!

పెరడుచెట్లకు పండిన సపోటా పండ్ల సంగతి పక్కనపెట్టి మార్కెట్లోంచి మంచిపళ్లను తెచ్చి ఫ్రిజ్‌లో దాచుకొనే పరిస్థితిని భరించటం కష్టమే గదా!

ముసలాయన ఆవేదనలో అర్థం అదే.


వ్యవసాయం మీద తనకున్న మర్లు గురించి జీవితంలో ఎదురైన కొన్ని సంఘటనల్ని వివరించాడు రాజారావు. శివుని పనితనాన్ని ఆస్వాదిస్తూనే స్మృతుల్ని తడువుకొన్నాడు.

శివుని పని పట్ల నిన్నటిలా అపనమ్మకం లేదు. నిమ్మచెట్టుకు కింది భాగాన వేలాడే కొమ్మల్ని కత్తిరిస్తోన్నా, కరివేపచెట్టు చివురు తలల్ని తుంచేస్తున్నా తోట పనిలో భాగంగానే అర్థం చేసుకొన్నాడు.

''అగ్రికల్చర్ ఆఫీసర్‌తో ఫోన్‌జేసి మాట్లాడినా. నువ్వే కరెక్టురా అబ్బీ!'' అన్నాడు శివుని పని పట్ల సమ్మతి తెలుపుతూ.

రెండవ నాటి సాయంత్రానికి జరిగిన పనిని చూసి ఆశ్చర్యపోయాడు ఆయన. మరొక రోజులో తోట పనంతా పూర్తయ్యేట్టుంది.

కాలువలు సరిచేయబడ్డాయి. పాదులు విశాలమయ్యాయి. మొక్కల మొదళ్లకు క్రమశిక్షణలాంటిదేదో అబ్బినట్లుగా అన్పించింది. కొమ్మలకు వంపులు తీర్చి బలవంతంగా సాగదీసి కట్టాడు. అస్తవ్యస్తంగా పెరిగిన రెమ్మల్ని నిర్దాక్షిణ్యంగా తుంచేశాడు. పనికిరాని గడ్డి మొదళ్లన్నిట్నీ వేళ్లతో సహా కుళ్లగించాడు.



"శివుడూ! నీ చేతుల్లో ఏదో మంత్రముంది నాయినా!" అన్నాడు మెచ్చు కోలుగా.

"ఏమ్మంత్రముంటే ఏం జెయ్యాల పెద్దయ్యా! అది మాకు పన్జేస్తే గదా! యీ మంత్రమే పన్జేసింటే కడుపు సేతబట్టుకొని దేశాల మీద ఎందుకు పడ్తాం?" అన్నాడు.

నిజమే! అన్ని మంత్రాలూ కరువు ముందు బలాదూరే.

"మీ మంత్రం మీకు పన్జేసే కాలమొస్తాదిలే శివా!" చెప్పాడు.

"అంతాదేవుని దయ" పైకెగజూస్తూ అన్నాడు. "వాన రావాలయ్యా! పెద్దవాన.... సెరువుల్దొరువుల్నిండే వాన... వాగులు వంకలు పోటెత్తే వాన... అప్పుడే... అప్పుడే పెద్దయ్యా..." అంటూ కదిలాడు. హుషారుగా ఈలేసుకొంటూ తమ వీధిలోకి వెళ్లాడు.

మిత్రులంతా వంట పనిలో మునిగి వున్నారు.

పని దయ్యం తొక్కిన మనిషిలా కన్పించలేదు వాళ్లకు శివుడు. అతని కదలికల్లిండా ఉత్సాహం తొణకిసలాడుతూ వుండటం స్పష్టంగా అర్థమవుతూ వుంది. దీనికంతటికీ కారణం పానమున్న పని దొరకటం.

కార్యక్రమాలన్నీ ముగించుకొని పెందలాడే అన్నాలకు కూచున్నారు.

పచ్చళ్లు, కారప్పొడులు, ఉప్పు పులుపు సరిజోడుగా కుదరని కూరలు, వచ్చీరాని పాకాలు...

భోజనాలై బైటకొచ్చేసరికి కొందరు వగిరించే వారూ, ఇంకొందరు ముక్కు చీదే వారూ...

టీవీలు చూసి, యవ్వారాలు చేసి, బేస్మెంట్ మీది ఇసుకపైకి చేరుకొనే సరికి తొమ్మిది గంటలైంది. కొంతసేపు పాటలు పదాలతో కాలాన్ని కరిగించిన తర్వాత నిద్రలోకి జారుకొన్నారు.

కొందరు నిద్రబోయారు. ఇంకొందరు మేగన్నుగా కునుకుతీస్తున్నారు. ఒకరిద్దరు అప్పుడే గురక ప్రారంభించారు.

ఇళ్లల్లో టివిల రొద జోరుగా వుంది.

అప్పుడే కర్ర తాటించుకొంటూ అటుగా వచ్చాడు రంగస్వామి. ఇసుక కుప్ప మీద పడుకొన్న మనిషిని కర్రతో తట్టి లేపాడు.

అతను శివుడు.

"ఏం పెద్దయ్యా?" అన్నాడు.

"రామయ్యను లేపు నాయనా!" చెబుతూ వెనుదిరిగాడు.

గుడ్డి రామయ్య లేచి రంగస్వామి కూచున్న అరుగు వద్ద కెళ్లాడు.

ఉండబట్టలేక శివుడు కూడా అక్కడికి నడిచాడు.

"పని కాన్నించి వొచ్చినాంక నువ్వు అంగడింటికి పోయినట్టు లేదు గదూ!" అడిగాడు రంగస్వామి.

> **రెండు రోజుల పాటు అయిదుగురు కూలీలు చేసే శ్రమని శివుడు ఒక్కడే రెండు రోజుల్లో పూర్తి చేయడం రాజారావుకి ఆశ్చర్యం కలిగించింది. జేబులోంచి నోట్లు లెక్కపెట్టకుండానే తీసి శివుడి చేతికి ఇచ్చాడు. అతడి కార్యదక్షత, వాన రావాలని అతడు పడే తపన చూసి రైతు అంటే ఇలాగే ఉంటాడనుకున్నాడు రాజారావు. కానీ శివుడు మాత్రం మరోవైపు సరోజమ్మని, గౌరిని ఆ రౌడీ బారి నుండి కాపాడాలని ఆలోచిస్తున్నాడు.**

'ఔ'నన్నట్లు తలాడించాడు రామయ్య.

"మూడు గంటల టైంలో ఆ రౌడీనాయాలు వచ్చిండు. వూరకే రాలే. పది మంది మనుషుల్ని తోడు దెచ్చుకొన్నెడు. ఆ యింటిదిక్కు ఎవుర్నీ రానీయాలే... చాలాసేపున్నెడు. అక్క మీద చెయ్యి కూడా చేసుకొన్నాడని వినికిడి. ఆమె కూతుర్ని కూడా యీడ్చబోయినా రంట గానీ ఆ పిల్ల ఎదురు తిరిగిందట. తామేం చేసినా అడ్డుకొనే వాల్లు లేరని చూపించి పోయినట్టుంది" చెప్పాడు. "నిజం గానే ఏం జరిగింటే ఎవురడ్డమబ్బీ?"

"పోలీస్టేషన్లో రిపోర్టిస్తేనేం పెద్దాయనా?" శివుడు అన్నాడు.

"వానికి పోలీసులు కొత్తగాదు నాయినా! సగం రోజులు జైల్లోనే వుండే ముండా కొడుకు... వీల్లేగదా దిక్కులేనోల్లు..."

కొద్దిక్షణాల మౌనం తర్వాత రామయ్య చెప్పాడు. "పైన దేవుడుండాడులే. అన్నీ ఆయనే సూస్తాంటాడు..." అని.

"రౌడీలు పోయినాంక వీధిలో వాల్లు ఆమెను పలకరించడానికి పోబోతే ఎవుర్నీ రానీలేదంట. వాకిలేసుకొని లోపలే ఏడ్చుకొంటా కూకున్నేరంట... తల్లీ కూతుళ్లు... నువ్వున్నా పోయి పలకరించిరా పో రామయ్యా!"

"మీ అందరితో కానిది నాతో ఏమయిద్దిన్నా?"

"మాట సాయం.. నీల్లల్లో కొట్టుకపోయే మాసికి ఎండు పుల్ల దొరికినా ఆధురవే గదా! మీమీంద ఆమెక్కొంత గురి కుదిరింది పో..."

గుడ్డి రామయ్య అక్కన్నించి కదిలి అంగడికేసి నడిచాడు.

కొంతసేపటి తర్వాత శివుడు కూడా అటుగా అడుగులేశాడు.

రామయ్య తలుపుతట్టి పిలుస్తున్నప్పుడు తను కాంపౌండ్వాల్ బైట నిల్చుని వున్నాడు. రామయ్య లోపలికెళ్లిం తర్వాత తనూ మెల్లిగా కదిలాడు.

కొంతసేపు మామూలు సంగతులు మాట్లాడిం తర్వాత అసలు విషయం లోకి దిగాడు రామయ్య. ఆమె అవస్థ పట్ల సానుభూతి తెలిపాడు.

ఆ రవ్వంత చల్లగాలికే ఆమె గుండె కరిగి జలజల వర్షించసాగింది. గొంతు గద్గదమైంది. తమ్ముణ్ని తిట్టరాని తిట్లు తిట్టింది. అడ్డురాని ఇరుగు పొరుగుల్ని దుమ్మెత్తి పోసింది. ఇది మనుషులుండే తావు కాదండి. అడవి అంది.

శివుడు వాకిట్లో నిల్చున్నాడు.

ఆమె శోకాన్ని తదేకంగా చూస్తుండి పోయాడు.

తల్లిని అడ్డుకొనేందుకు ప్రయత్నించింది గౌరి. "ఏం జేస్తాడుమా? చంపుతాడు. అంతేగదా! చచ్చి పోదాంలే... ఎందుకట్లా కుల్లి కుల్లి ఏడుస్తావు?" అంది.

వాళ్ల దయనీయ పరిస్థితి పట్ల గుండె కరిగింది శివునికి.

ఎందుకిట్లా జరుగుతూ వుంది? ఎవరి జోలికీ వెళ్లకుండా వాళ్ల బతుకేదో వాళ్లు బతుకుతున్నారు గదా! మరొకరు వచ్చి వాళ్లను ఇంతగా కలతబెట్టే హక్కు ఎవరిచ్చారు? ఏదైనా సాయం చేసింటే అజమాయిషీ చేసే హక్కు కూడా వుంటుంది. అదేం లేదు గదా! ఆడపిల్ల అనేది ఒక వస్తువు కాదు గదా – కొనేందుకూ, బలవంతంగా లాక్కొనేందుకూ. మరెందుకు అతనట్లా ప్రవర్తిస్తున్నాడు! ఎదిరించే వాళ్లు లేరనేగదా!

సరోజమ్మ రోదిస్తూనే వుంది.

శత్రువును ఎదుర్కోలేని నిస్సహాయత లోంచి పుట్టిన రోదన.

కూతురిని తోడేలి బారి నుంచి కాపాడుకోలేనేమోననే బేల తనంలోంచి పుట్టిన రోదన.

"నా గురించి కాదన్నా! యీ పిల్ల గురించే... నేను చచ్చినా పర్లేదన్నా. దీన్ని వాని పాలబడకుండా సూడాల..." ఏడుపు మధ్యలోనే అంది.

కొంత సేపయిం తర్వాత వెనుదిరిగి రంగస్వామి వద్దకెళ్లాడు శివుడు.

అతని పక్కనే అరుగుమీద కూచున్నాడు.

బీడి ముట్టించి దమ్ములాగుతూ "ఇంతదాకా తిట్లు బెదిరింపులతోనే జరిగి పోతాండె. ఇప్పుడు వాడు రూటు మార్చిండు. తాడే పేడో తేల్చుకోవాలని చూస్తాన్నెట్టుంది. ఆ పిల్లను ఎత్తకపొయ్యి కాపురం జెయ్యంది వాడు వూరకునేట్టు లేదు" చెప్పాడు.

"మరెట్లా పెద్దయ్యా?" దిగాలుగా అన్నాడు శివుడు. "దిక్కులేని ఆడోల్లు పాపం... వాల్ల గతేం గాను..?"

"ఎవుడోకడు ఆ పిల్లను లేవదీసక పోనన్నా పోవాల. లేదంటే తెగించి ఆ రౌడీగాన్ని కాలోసెయ్యా

## శృతి ధాటికి అందరూ ఔట్!



**బాలీవుడ్**లో మన దక్షిణాది తారలకు శృతి చుక్కలు చూపిస్తోంది. మొన్నటికి మొన్న తమన్నా అవకాశాన్ని గద్దలా తన్నుకుపోయింది. అలాగే అసిన్ సినిమాను కూడా శృతి చేజిక్కించుకుంది. ఇలా అవకాశాలు అందిపుచ్చుకోవడంలో శృతి తప్పేం లేకపోయినా మన హీరోయిన్లు మాత్రం శృతి మీద పీకల్దాకా కోపం పెంచేసుకుంటున్నారు. కమల్హాసన్ కూతురిగా సినీరంగ ప్రవేశం చేసినా ఆ తరువాత మాత్రం శృతి స్వయంకృషితోనే ఎదిగిందన్న సంగతి ఎవరూ కాదనలేరనీ, బాలీవుడ్లో దర్శకనిర్మాతలకు శృతి ప్రస్తుతం హాట్ హీరోయిన్ కావడంతో చాలామంది ఆమెనే పెట్టుకుంటున్నారనీ బాలీవుడ్ జనాలు అంటున్నారు. ఈ క్రమంలో గతంలో అనుకున్న హీరోయిన్ను కాకుండా శృతిని తీసుకోవడంతో గొడవలు అవుతున్నాయని కూడా వారు చెబుతున్నారు. శృతి మాత్రం ఎవరి కోపతాపాలు పట్టించుకోకుండా ఎక్స్పోజింగ్ మంత్రంతో ముందుకు దూసుకుపోతూనే వుంది. ఒక్క ఉత్తరాది లోనే కాకుండా శృతి హవా దక్షిణాదిలో కూడా బాగానే వీస్తోంది. ఈ గాలికి ఇక్కడి హీరోయిన్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నది ఫిలింనగర్ టాక్!

యిరగ్గొట్టి మంచంలోనన్నా పడెయ్యాల...'' చెప్పాడు రంగస్వామి.

గుడ్డి రామయ్య ఇంకా రాలేదు.

''వానికి యిండ్లూ వాకిలన్నా వుందా పెద్దయ్యా?''

''రౌడీ నా కొడుకు. వానికేం యిండ్లు?'' బాడిగింట్లో ఉంటాడంట''.

''ఇక్కడికి దగ్గరేనా?''

''దూరమే. రొండేండ్ల కిందట నన్నూ పంచాయతీ చెయ్యమని అడిగిండులే. అప్పుడు చెప్పె తనెక్కడుండేది''.

శివుడు ఆలోచిస్తూ వుండిపోయాడు.

రామయ్య వచ్చాడు.

రంగస్వామితో మాటలకు దిగాడు.

అరుగు దిగి మెల్లిగా అక్కణ్నించి కదిలాడు శివుడు.

కొంతసేపు ముసలాయనతో మాట్లాడి రామయ్య కూడా వెళ్లిపోయాడు.

సరోజమ్మ కుటుంబం పట్ల రంగస్వామికి ఎక్కువ సానుభూతి వుంది. అయినా ఏమీ చేయలేని పరిస్థితి. ఇల్లు వాకిలి ఉన్నవాళ్లు రౌడీలతో పెట్టుకొంటే ఎదురయ్యే ఇబ్బందులు వాళ్లకు తెలుసు. తన చేతికి మట్టి అంటకుండా సమస్యను పరిష్కరించాలని చూస్తున్నాడు. కండబిస వున్న యువకునికి ఆ పిల్లను తోడు జేసి పంపిస్తే సరి.. కడుపు నిండా కబళం లేకున్నా గుండె నిండా సుఖాన్ని అందించే తోడుంటే జీవితాన్ని సులభంగానే యీదగలరు.

నిద్ర పట్టలేదు ఆయనకు.

మరోసారి బీడీ అంటించాడు.

'ఖస్సు ఖసీ'మని కొంతసేపు దగ్గాడు.

ఎంత ప్రయత్నంచినా రెప్ప అంటుకోలేదు.

రాత్రి పండ్రెండు గంటల ప్రాంతంలో ముసలి ముసలి కనుగూరికే సమయంలో వీధిలో కుక్కల అరుపు... ఆ వెంబడే 'థోయ్'' అనే అదిలింపు... లేచి కూచున్నాడు.

వీధిలైట్ల వెలుతుర్లో ఎవరో మనిషి ఇటుకేసి వస్తూ... దగ్గరకు వచ్చిం తర్వాత ఆ ఆకారం శివుడుగా అర్థమై....

''యీ జాంకాడ యాడికి పోయిన్నెవురా అబ్బీ?'' అడిగాడు.

''యాడికి లేదులెయ్యా!''

''సినిమాకా?''

''ఆహా'' అనబోయి 'ఆ' అన్నాడు.

ఆయనకేదో అనుమానం వచ్చింది. ''యాన్నే పదిగంటల దాటొన్నెది. నువ్వు పొయ్యింది సినిమాక్కాదులే..''

శివుడు మౌనంగా వుండిపోయాడు.

''కూచో...'' అంటూ మంచమ్మీద కూచోబెట్టుకొన్నాడు.

''నిజం చెప్పు'' నిలదీసినట్లుగా అడిగాడు.

కొద్ది క్షణాల మౌనం తర్వాత నోరెత్తాడు శివుడు. ''నువ్వు చెప్పిన అడ్రస్ తప్పేమో అయ్యా! ఆ యింట్లో వాడు లేడు''.

ఉలికిపాటుగా చూశాడు శివునికేసి.

నమ్మలేని తనంతో చూశాడు.

''అంటే...?'' అంటూ ఆగిపోయాడు.

''వాని కాలో చెయ్యో యిరుజ్జామనే పోయినా!''

నోట మాట రాలేదు రంగస్వామికి.

''వీధిలో తిరిగే కోడిపిల్లను గద్ద తన్నుకపోబోతే వెంటబడి తరుముతాము. జంగుపిల్లి కోణ్ని యీడ్చుకపోబోతే తరిమితరిమి కొట్టి కొన్ని దక్కించు కొంటాం. ఆ న్యాయంలో పెరిగినోన్ని పెద్దయ్యా!''

''గురిదప్పితే వాడు నీ పానందియ్యడా?''

''అందుకే యీ జాంకాడ పోయింది'' చెబుతూ మంచమ్మీంచి లేచి తన పడక వద్దకు వెళ్లాడు శివుడు.

అతనికేసే అబ్బురంగా చూడసాగాడు రంగస్వామి.

తర్వాత ఆయనకు అస్సలు నిద్రబట్టలేదు.

సరోజమ్మ ఏడుపులూ, విరక్తితో కూడిన గౌరి మాటలూ శివున్ని వెంటాడుతూనే వున్నాయి. మరుసటి రోజు తోట పనిలో కూడా అతన్ని కలతపెడుతూనే వున్నాయి. తన చర్యను పదే పదే బలంగా సమర్థించుకొన్నాడు.

ఆ స్త్రీలు తనకేమీ కాకపోవచ్చు.

అన్యాయానికి గురవుతోంటే చూస్తూ ఎలా వూరకుండాలి?

మధ్యాహ్నానికంతా రాజారావు తోట పని పూర్తయింది. కాలువలు సరిజేసి నీళ్ల వదలటంతో పాదుల నిండా నీళ్లు చేరి తోటంతా కలకల లాడింది.

కాళ్లు చేతులు కడుక్కొని తన వద్దకొచ్చిన శివునికేసి తదేకంగా చూశాడు రాజారావు.

''నిజమైన రైతు బిడ్డవంటే నువ్వే నాయినా!'' అన్నాడు ఉద్విగ్నంగా.

''ఐదుమంది మాసులు రెండ్రోజుల్లో చేసే పని నువ్వొక్కనివే రెండ్రోజుల్లో ముగించినావంటే..''

''రోజూ చేసే పనే గదా పెద్దయ్యా ఇది'' నవ్వుతూ అన్నాడు శివుడు.

అతని వినమ్రత ఆయన్ను మరింతగా కదిపింది.

ఎంతటి కార్యదక్షత! ఎంతటి అంకిత భావం!

రైతులంటే యిట్లాగే ఉంటారేమో!

ఇలాంటి రైతుల్ని పచ్చదనానికి దూరం చేసి, బతుకు దెరువు భారం చేసి, రాళ్లు మోసికొనే వలస కూలీలుగా మార్చిన శక్తుల పట్ల ఏవగింపు కలిగింది.

తన ఆవేదనను దాచుకోలేదు ఆయన.

''ఎవురేం చేస్తారులే పెద్దయ్యా! వాన రావాల గదా! వాన రాకుండా మా కష్టాలెట్లా తీరతాయి?'' సమాధానంగా చెప్పాడు శివుడు.

ఆ మాట రాజారావుకు రుచించలేదు. అందులో ఏ మాత్రం హేతుబద్ధత లేదనిపించింది.

వాన వస్తేనే గొంతు తడుపుకొనే మాత్రమైతే యీ నగరాలన్నీ ఎప్పుడో చచ్చి పీనుగలయ్యేవి. ఎంత దూరాన్నించయినా నదీ జలాలు నగరాలకు మళ్లిస్తున్నారు గదా! అలాగే పొలాల దాహమెందుకు తీర్చకూడదు? కరువు నేలలకు సాగునీరు అందిచడం పట్ల ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలి గదా! అప్పుడే గదా పచ్చదనం బతికి బట్టకట్టేది. వ్యవసాయ జీవితాలు వలస బాట పట్టకుండేది. మెట్ట రైతులు కోరుకొనేదంతా కేవలం వర్షాభావ పరిస్థితుల్లో ఒకటి రెండు తడులు నీళ్లే గదా! పొలాల్ని మాగాణి చెయ్యమనటం లేదు గదా! కొద్దిపాటి నీరు... పైరు చావకుండా రెండు తడుల నీరు... ఆరు తడి పంటలు చేతికి వచ్చే నీరు...

''వానదేవుడు కన్ను తెరిచే దాకా ఎవురేం చెయ్యలేరులే పెద్దయ్యా!'' మరోసారి చెప్పాడు శివన్న.

అతనికేసి అమాయకుణ్నిలా చూశాడు రాజారావు.

ఓసారి దీర్ఘంగా నిట్టూరుస్తూ తల పంకించాడు.

భోంచేసి తర్వాత శివుడు అడిగాడు ''ఇంకేదయినా పనుంటే చెప్పు పెద్దయ్యా! ఇంట్లో పనయినా...''

అతనికేసి చూస్తూ జేబులోంచి డబ్బు నోట్లను మడతలు తీయకుండానే అందించాడు రాజారావు.

ఎంచి చూసుకొని ఆశ్చర్యపోయాడు శివుడు. ''యేందయ్యా! ఇంత లెక్కిచ్చినవూ?'' అన్నాడు.

''ఎంతుంది?''

''పది కూల్లు...''

''అంతేగదా...''

**(ఇంకావుంది)**

## తమన్నాకు ఇవి ఇష్టమట!



మిల్కీబ్యూటీ తమన్నాకు ఇష్టమైనవి చాలానే వున్నాయి. హీరోయిన్లలో సమంత, నయనతార, కాజల్‌లు... హీరోలలో హృతిక్ రోషన్... ఫుడ్ విషయానికి వస్తే హైదరాబాదీ బిర్యానీ, చేపల కూరా, పంజాబీ వంటకాలు తెగ ఇష్టమట! మళ్లీ మనిషి జన్మ అంటూ వుంటే మాధురీ దీక్షిత్‌లాగా పుట్టాలని వుందట! మాధురి అందం, నవ్వు, నటన ఇలా అన్ని విషయాలలో మాధురి అంటే తమన్నాకు తెగ ఇష్టం అట! ఇన్ని ఇష్టాలు చెప్పిన తమన్నా శృతి హాసన్ దగ్గరకొచ్చే సరికి మాట తప్పించేసింది.




**అప్పులు...**



**కమల:** మా వారి కోసం మా ఇంటికి ప్రతిరోజూ బోలెడంత మంది వస్తూంటారు తెలుసా?

**విమల:** ఇంతకీ మీ వారు ఏం చేస్తూంటారు?

**కమల:** అప్పులు

# ఒక్క వాన చాలు

5


- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

''నాకు రావాల్సింది రెండున్నర కూలే...''

''నేనివ్వాల్సింది పది కూళ్లు నాయినా! ప్రతి యేడాదీ అట్లనే యిస్తాంటి. నువ్వు నమ్ము... నమ్మకపో... యీ యేడు కుదిరినంత బాగా ఏ యేడు తోట పని కుదరలేదనుకో... వాల్లు నేన్జెప్పినట్టు చేసేవాల్లే గాని నీలాగా స్వతంత్రించి చేసిన వాల్లు కాదు... ఇప్పుడు తోట చాలా అందంగా తయారైంది... ఈ లెక్క నా దృష్టిలో ఇంకా తక్కువే. నేను సంతోషంగా ఇస్తాంద... తీసుకో నాయినా!'' చెప్పాడు.



శివుడు ఒప్పుకోలేదు.

పంచాయతీ వొగడెగలేదు.

సాయంత్రానికి వాయిదా పడింది.

తన గదికి వెళ్లి చాప పరుచుకొని పడుకొన్నాడు శివుడు.

రాత్రి సరిగ్గా నిద్రలేదు కాబట్టి వెంటనే రెప్ప లంటుకు పోయాయి.

నాలుగ్గంటల ప్రాంతంలో లేచాడు.

మెయిన్‌రోడ్డు మీది టీ కొట్టు వద్దకెళుతూ సరో జమ్మ అంగట్లోకి తొంగి చూశాడు.

అమ్మా కూతుల్లిద్దరూ ఏదో చేస్తున్నారు.

### జరిగిన కథ

మేఘాలకు దయలేదు. వానకు కరుణ లేదు. వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానే శాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్ళల్లో శివుడు కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తతత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికి పోతున్నాడు శివుడు. తనను అర్థం చేసుకున్న ఓ పెద్ద మనిషి ఇంట్లో తోటపనికి కుదిరాడు. మొక్కలతో మాట్లాడుకుంటూ ఇన్నాళ్ళకు 'ప్రాణమున్న పని' చేశా నంటూ ఎంతో తృప్తి పడ్డాడు శివుడు. శివుణ్ణి చూసి యజమాని రాజారావు ఎంతో ముచ్చటపడ్డాడు. రైతంటే ఇలాగే ఉంటాడనుకుంటాడు. చేతికి అంది నంత డబ్బు తీసి అతడికి కూలీగా ఇస్తాడు. **తర్వాత...**

అడుగులు నెమ్మదించి మరికొంత పరిశీలనగా చూశాడు.

అంతలో సరోజమ్మ వాకిట్లోకొచ్చి ''అన్నా ఇట్రా!'' అంటూ పిల్చింది.

లోపలికెళ్లాడు.

బియ్యపు బస్తా కాబోలు ఓ వైపు తను పట్టు కొంటూ ''ఒక చెయ్యిట్టా పట్టున్నా! మా యిద్దరితో కాలేదు'' అంది ఆమె.

పక్కనే గౌరి నిలబడుంది.

బియ్యం టిక్కీల వరస కిందబడుంది.

రాత్రి జరిగిన గొడవ వల్ల కాబోలు.

''నువ్వు పక్కకు సర్దుకోక్కా!'' అంటూ ఒక్కడే వాటిని సులభంగా ఎత్తి నెట్టుగట్టాడు.

''ఏంక్కా! ఇంగా ఏదెన్నా పనుందా?'' అడిగాడు.

''ఏమీ లేదు గాని కూకో తమ్ముడా!'' చెప్పింది.

కాఫీ తెచ్చిచ్చింది.

వద్దనకుండా అందుకొన్నాడు.

''ఎక్కడా పన్జూసుకోలేదా?'' అడిగింది.

చెప్పాడు.

''ఇంజనీరు సారు కాంపౌండ్ లోనా! రెండీ ధుల అవతల్నే గదా!'' అంది.

''కోటీశ్వరుడు. మిద్దెలు మేడలు దండి కుండాయి. యాన్నో మరి వందల ఎకరాల పొలం కూడా వుందట. ఆ సారు ఇల్లు కట్టినాంకనే యీ ఏరియా స్థలాలకు గిరాకీ పెరిగింది'' చెప్పింది.

దొడ్లోంచి గౌరి వచ్చింది. ఉతికి, ఆరేసి, మడతలుపె ట్టిన బట్టల్ని బీరువాలో సర్దసాగింది.

''ఏం సదివించినావుక్కా గౌరిని?'' అడిగాడు.

''ఇంటర్ చదివింది. మంచి మార్కులే వచ్చినయి. కంప్యూటర్ కోర్సన్నా పంపిస్తామనుకొంటే... అదో... ఆ కుక్క అడ్డపడె...'' ఆమె మొహంలో మళ్లీ విషాద ఛాయలు.

''ఆమె చదువును కూడా అడ్డుకొన్నాడు వెధవ. విక సించాల్సిన పూవును నిర్దయగా నలిపేసే పనిలో వున్నాడు''.

రౌడీ వీరారెడ్డి మీద మరింత కోపమొచ్చింది శివునికి.

"తిరగబడాలక్కా! భయపడేకొద్దీ తరమకొస్తాడు. బడితె తీసికొని ఒక్క దెబ్బ బేస్తే గిరగిర తిరిగి పడదా? మీరు కొట్టే సంగతి వానికి తెలీక ముందే కొట్టేయాల" చెప్పాడు.

అతనికేసి ఓసారి చూపులు తిప్పింది గౌరి.

"ఆడోల్లం – మాతో ఏమయిద్ది తమ్ముడా?" చెప్పింది సరోజమ్మ. "మేం వూరకుంటేనే ఇంతింత చేస్తాండాడు. తిరగబడితే రౌడీలను తెచ్చి ఏమైనా చేయడా? రోజూ టీవీల్లో సూడ్డం లేదా! – ఇట్లాంటి నా కొడకల సేతల్లో బడి ఎంతమంది ఆడపిల్లల బతుకు మంటగలిపి పోతాందో చూస్తాండం గదా! చదువు చాలించేందుకు ఇదీ ఒక కారణమే. దారులు కాచుకో నుంటాడు వాడు..."

ఆమె భయం కూడా సహేతుకంగానే వుంది.

అంగడింటి నుంచి బైట పడింతర్వాత నేరుగా రౌడీ వీరారెడ్డి వీధికి వెళ్లాడు. రంగస్వామి చెప్పిన గుర్తుల ప్రకారం వెదికాడు. ఒకరిద్దర్ని అడిగి చూశాడు. అతనిలాంటి రౌడీ నాయాళ్లంతా కలిసి తిరుగుతుంటా రట గానీ ఎక్కడుండేది తెలీదన్నారు. అతనుండే తావు తెలిస్తే రాత్రిపూట ఒంటరిగా చిక్కించుకొని, తనెవరో గుర్తుపట్టకముందే కాలో చెయ్యో విరగ్గొట్టి రావాలనేది శివుని ఆలోచన.

ఆరు గంటలకంతా రాజారావు వద్దకొచ్చాడు.

ఇద్దరూ కలిసి వీధెక్కారు.

సెంటర్లో కేశవులు మేస్త్రీ కన్పించాడు శివునికి.

అతనికేసి చూడబుద్ధి గాక తల పక్కకు తిప్పుకొన్నాడు.

"అయ్యా! దండాలు సారూ!" అంటూ తమకేసీ వస్తున్నాడు అతను.

"ఏం నాయినా కేశవులూ! బాగుండావా? బిల్డరువైనావంటనే?" రాజారావు అన్నాడు.

చేతులు నలుపుకొంటూ "యీ మద్దెన్నే... ఒకటో రెండో బిల్డింగుల్లే సారూ!" చెప్పాడు.


"మంచిదేలే... సరే... సమయానికి వచ్చినావు. మాకొక పంచాయితీ వుంది... వింటావా?" అంటూ "నా బిల్డింగ్ కట్టింది ఇతనే" శివునికి పరిచయం చేశాడు.

శివుడు స్పందించలేదు.

"మన గార్డెన్‌లో పని ప్రతి యేటా పది కూళ్లతో చేయిస్తాంటి. ఈసారి కూడా పదికూళ్లకే గుత్తకు చెప్పినా... ఇదో యీ పిల్లోనికే... చెప్పినకాడికి తీసుకోవాల్నా వద్దా?" రాజారావు అడిగాడు.

"ఎక్కువ కూళ్లు కావాలంటనా? కూలోల్లకు ఆశ ఎక్కువైంది సారూ!" శివునికేసి చూస్తూ అన్నాడు ఓబులేసు.

"లేదు లేదు... మూడు రోజులకే పనయి పించిండు. మూడు కూళ్లే చాలంటూ వుండాడు. నేనేమో పదికూళ్లు తీసుకోవాల్సిందే అంటాండ. యీ పిల్లోడు కుదరదంటా వుండాడు.." చెప్పాడు రాజారావు.



## మండపాలకి తప్పనిసరిగా వెడతాను....

'యువకుడు' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఉత్తరాది భామ భూమిక చేసినవి కొద్ది సినిమాలే అయినా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. సినిమాల్లోనే కాదు బయట కూడా పద్ధతిగా కనిపించే భూమిక



గణేష్ ఫెస్టివల్ వెరీ స్పెషల్ అంటోంది. ఈ పండుగ గురించి ఆమె మాటల్లోనే...

"చిన్నప్పటి నుంచి పండుగ రోజు సాయంత్రం తప్పనిసరిగా మండపాలకి వెళ్ళి గణేషుడిని దర్శించుకోవడం అలవాటు. ఇంట్లో పూజ చేసుకున్నా సాయంత్రం మాత్రం అందరం కలిసి మండపాలకి వెళ్ళాల్సిందే! ఆడపిల్లలకి అన్ని పనులు వచ్చి వుండాలంటూ అమ్మ నాకు అన్ని పనులూ నేర్పింది. ముఖ్యంగా పూజల దగ్గర ఏమాత్రం రాజీ పడేది కాదు. ఇంట్లో గణేష్ మండపం అలంకరించడం దగ్గర నుంచీ, పూజ పూర్తి చేసే వరకూ అన్ని పనులు నాతోనే చేయించేది. దాంతో ఈ పండుగ అంటే భక్తితో పాటు ఇష్టం కూడా ఏర్పడింది. పెళ్ళి అయిన తరువాత కూడా ఈ పండుగ రోజూ అన్నీ యథావిధిగా చేస్తాను" అంది భూమిక.

"మూడు కూల్లే యీ సారూ!" వెంటనే అన్నాడు ఓబులేసు.

"అదేందిరా?"

"అదంతేలే సారూ? అంతకన్నా ఎక్కువ పన్లేదులే..." అంటూ "వస్తా సారూ!" అని శివునికేసి ఓసారి కసిగా చూసి అక్కణ్నించి కదిలాడు.

శివుడు నవ్వుకొన్నాడు.

ఒక్క కూలిడబ్బయినా అదనంగా తీసికొని తన ఆత్మను సంతృప్తి పరచమంటూ రాజారావు.

ఉచితంగా ఒక్కపైసా కూడా వద్దంటూ శివుడూ---

చివరకు మూడు రోజుల కూలితోనే పంచాయతీ తెగింది.

ఇది కూడా అచ్చమైన రైతు లక్షణమే.

శివుని లోని వ్యవసాయక పనితనం, నిజాయితీ ఆయన్నింకా ఇంకా ఆశ్చర్యపరుస్తూనే వుంది.

నిన్న ఎప్పుడో తన మనస్సులో పడిన ఆలోచన రగులుతూనే వుంది.

మొక్కల పట్ల అతనికుండే శ్రద్ధ. వాటిని క్రమశిక్షణలో పెట్టే అతని నేర్పరి తనమూ, వాటి పోషణ గురించిన అవగాహనా, వాటి బతుకుపట్ల అతని తాపత్రయం... వెరసి అతనిలోని నిజాయితీతో కూడిన వ్యవసాయ లక్షణం ఆయనలో ఏవేవో ఆలోచనల్ని రేకెత్తిస్తున్నాయి. కళ్ల మీద మరేవో దృశ్యాల్ని కదలాడేలా చేస్తున్నాయి.

అప్పటికే దాదాపు ఓ నిర్ణయానికి వచ్చి వున్నారు.

తిరిగి వెళ్లేటప్పుడు శివునితో అన్నాడు. "రేపు కూడా నీతో పనుందిరా అబ్బీ! ఎక్కడికన్నా పొయ్యేవు" అని.

"ఏం పనయ్యా?"

"బేల్దారి పని కాదులే" నవ్వాడు రాజారావు. "పొలం పనేలే... పానమున్న పనంటివి చూడు... అట్లాంటిదే.."

"సరే పెద్దయ్య!"

"పొద్దున్నే ఇంటికాడికి రా! టిఫిన్ చేసి పోదాం...." చెప్పాడు.

వెనుదిరిగాడు శివుడు.

ఇంటిముందు అరుగు మీద కూచుని వున్న రంగస్వామి పిలవటంతో వెళ్ళి పక్కలో కూచున్నాడు.

"మా పటేల పొయ్యినా... ఆ వీధింతా తిరిగినా... వాడక్కడ లేడంట. ఎప్పుడన్నా వొచ్చిపోతుంటాడంట... ఇంటి ఆచూకీ తెలీలే... యీడి కొచ్చినప్పుడు వెంటబడితే తెలుస్తాది..." చెప్పడు.

"జాగ్రత్త నాయినా!" రంగస్వామి హెచ్చరించాడు.

"తప్పదు పెద్దయ్యా!" చెప్పాడు దృఢంగా.

రాత్రి భోజనాలయిం తర్వాత గుడ్డి రామయ్యతో కలిసి అంగడింటికి వెళ్లాడు.

ఏవేవో కబుర్ల తర్వాత రామయ్య అడిగాడు. "నీకు నిజంగానే చుట్టాలెవురూ లేరా తల్లీ?" అని.

"ఈ పిల్లకు రెండేండ్ల వయసప్పుడే పురుగుకుట్టి మా ఆయన పోయిండు. ఎకరో అర్దెకరో బరక పొలం వచ్చుండేది నా భాగంగా. దాన్ని నేను దున్నుకోలేను. కొనుక్కొని తృణమో ఫణమో ఇచ్చే పరిస్థితుల్లో వాళ్లు లేరు. పాపిష్టి దరిద్రాన్ని అనుభవించినాములేన్నా!.... నన్నెవురూ పట్టించుకోలే... ఇంట్లో కూడా మర్యాదగా వుండనియ్యలే... ఇదో ... ఇక్కడొచ్చి పడినా... పుట్టింటి చుట్టాలా?.... మీరు చూసిన్నెరు గదా! ఆ ముండాకొడుకొకడు మిగిలుండాడు. అమ్మానాయన్ను కూడా నేనే సాకి ఎల్లవీడినా...." చెప్పింది.

చాలాసేపు అక్కడే కూచున్నారు ఏవేవో లోకాభిరామాయణాలు మాట్లాడుకొంటూ.

వాళ్లు తిరిగి వెళ్లేసరికి పుల్లయ్యను బంగపడుతూ వున్నాడు రమణ.

పుల్లయ్య కుదరదంటున్నాడు.

"నీకు చార్జీలకిస్తా మామా!"

"కూలి ఎవుడిస్తాడోయ్?"

"అది కూడా యిస్తా!"

"అంతదూరం పోయొచ్చేసరికి వొల్లు నొప్పులొస్తాయి..."

"కాల్లు పిసిక్కుతాలే.."

"కుదరదు..."

"మరెట్లా మామా?" బేలగా చూశాడు రమణ.

"కాల్లుబట్టేదేందిరా తిక్క నా కొడకా? క్వార్టరు మందిప్పిస్తే పోలే..."

గురయ్య చెప్పటంతో "అదీ... ఆ మాత్రం తెలివుండొద్దా..." అన్నాడు పుల్లయ్య.

ఆ బ్రతిమిలాటలు ఎందుకో రామయ్యకు అర్థం కాలేదు.

"ఏందిబ్బే సంగతి?" సుబ్బారెడ్డి కేసి చూశాడు.

"ఏముంది? పెండ్లాం పంచాయతీ. రాయబారం చెయ్యాల్నంట..."

"ఆ మెట్టందుకోరా! పుచ్చె పగిలిపోవాల నా కొడుక్కు" వెంటనే అన్నాడు రామయ్య. "కుదురుగా సంసారం జేసుకొనే పెండ్లాన్ని ఏదేదో అనుమానంతో కొట్టి తిట్టి పుట్టింటికి తరిమితివి. నువ్వీడుండావు గదా! ఆ పిల్ల నీ యింటికెందుకోయ్?" గాండ్రించాడు.

"యీన్నే వుంటామేమో!" తలొంచుకొని గుర్రుగా అన్నాడు రమణ.

"వాన రాదా... మన వూరికి మనం పోమా..."

మరేమీ మాట్లాడలేదు రామిరెడ్డి. ఏదో గొణుక్కొంటూ తన తావుకు చేరుకున్నాడు.

రమణకేసి ఓసారి తదేకంగా చూసి తనూ వెళ్లి

> **శివుడు తోట పని ఎంతో శ్రద్ధగా చేసినందుకు ఉబ్బితబ్బిబ్బయ్యాడు రాజారావు. ప్రేమగా పది కూళ్ళు ఇస్తే రెండున్నర కూళ్ళే చాలన్నాడు. శివుడి పనితనం మీద బాగా నమ్మకం పెరిగింది రాజారావుకి. ఓరోజు జీపులో వెంటబెట్టుకుని తన 200 ఎకరాల వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్ళాడు. అది దీనావస్థలో ఉందనీ, దాన్ని ఒక దార్లో పెట్టేందుకు శివుడి అవసరం ఉందనే విషయాన్ని ఇంకా పైకి చెప్పలేదు రాజారావు.**

పడుకొన్నాడు శివుడు.

ఎన్నాళ్ల ఎడబాటో... ఇప్పటిదాకా ఆమెలో కనిపించిన తప్పులన్నీ అతని పొరబాట్లుగా మారిపొయ్యాయి కాబోలు.

భార్య పునస్సమాగమాన్ని కోరుకొంటున్నాడు రమణ.

దానికి కూడా అడ్డంకి కరువే.

వాన చినుకులు రాలి కరువును కరగిస్తే గాని భార్యను చేరుకోలేడు.

ఈ లోపల తన హృదయ పరివర్తనను ఆమెకు చేర

వేయాలి గదా! ఆమెలో కూడా తన పట్ల వున్న తిరస్కారభావం కరగిపోవాలి గదా!

ఇదంతా జరగాలంటే మంచి వాన రావాల.

వానొస్తుందని ఆశ...

తమలాంటి జనాల నిట్టూర్పుల ఆవిరులన్నీ కలిస్తే ఎంత పెద్ద మేఘమవుతుందనీ!

***

ఉదయం ఆరు గంటలకంతా సిద్ధమై రాజారావు ఇంటివద్ద కెళ్లాడు శివన్న.

ఇంటిముందు జీపు ఉంది.

డ్రైవరు దాని అద్దాల్ని తుడుస్తున్నాడు.

శివున్ని చూడగానే కర్ర వూపుకొంటూ ఇంట్లోంచి బైటకొచ్చి "నీ కోసమే... టిఫిన్ బైటే ఎక్కడొక చోట తిందాం... ఎక్కు.... జీపెక్కు...." అన్నాడు రాజారావు.

డ్రైవర్ వచ్చి ముందువైపు డోర్ తీయబోతే ఆపి, మధ్య వరసలో శివుని పక్కన కూచున్నాడు ఆయన.

శివునికేసి అదోలా చూశాడు డ్రైవర్.

కడప దాటి సిద్దవటం దారిబట్టింది జీపు.

ప్రయాణమంతా ఏదేదో మాట్లాడుతున్నాడు రాజారావు. గత ప్రభుత్వాన్ని గురించీ, ప్రస్తుత ప్రభుత్వ విధానాల గురించీ, మధ్యన నలిగే బడుగు రైతుల గురించీ చెప్పుకొస్తున్నాడు.

శివుడు వింటున్నాడేగాని అతనికళ్లు బైటి ప్రపంచం కేసి రెక్కలు విప్పు కొంటున్నాయి. దారి పొడవునా ఎదురవుతోన్న బోరుబావుల కన్నీటి సేద్యం అతన్ని నిలువునా తడుపుతోంది.

భాకరాపేట వద్ద మలుపుతిరిగి ఎండిన పెన్నానది మీదుగా సిద్దవటంలో ప్రవేశించింది జీపు.

అక్కడ ఓ తడికల హోటల్ ముందు ఆగింది.

సమయం ఏడు గంటలు కావొస్తోంది.

పెన్నం మీద దోసెలు పోస్తున్నాడు ఓ నలుడు.

వెనక పాత్రలోంచి పొగలు కక్కుతోన్న ఇడ్లీల్ని తీసి గిన్నెలో వేస్తోంది ఓ దమయంతి.

అడిగిన వాళ్లకు ప్లేట్లలో సర్ది సప్లై చేస్తున్నాడు ఇంకో బడిబైటి కుర్రాడు.

శివుడూ, డ్రైవరూ దోసెల మీద పడితే - రాజారావు మాత్రం పేట్లు నిండా ఉగ్గాణి పెట్టించుకొన్నాడు. రెండు మిరపకాయల బజ్జీలు దానికి తోడు చేసికొన్నాడు.

బజ్జీ కొరకటం... ఉగ్గాణి తినటం...

తనతోటి వచ్చినవాళ్లు ఏమి తింటున్నారో కూడా చూడకుండా, అదో అపురూపమైన పదార్థంలా... తన్మయంగా నమలి మింగుతున్నాడు.

శివునికి ఆశ్చర్యమేసింది.

డ్రైవర్ మొహంలో ఎలాంటి కొత్తస్పందనా కన్పించలేదు. "మార్నింగ్ జర్నీ అయితే ఖచ్చితంగా ఇక్కడ ఆగాల్సిందే.." శివునితో అన్నాడు.

"ఇంట్లో దొరకదు గదా యీ వెరయిటీ!"

మిరపకాయ కారం నసాళానికి అంటింది కాబోలు - వగరిస్తూ, ముక్కు చీదుతూ వెళ్లి జీపులో కూచున్నాడు రాజారావు. బాటిల్ఎత్తి గటగటా నీళ్లు తాగి ఇంకా వగరిస్తూనే వున్నాడు.

ప్లేటు చేతబట్టుకొనే జీపు వద్ద కెళ్లాడు శివుడు.

"మిరపకాయ కొరికినట్టుండావు. నోరు మంట బుట్టింది గదూ! అరటి పండు తెచ్చేనా పెద్దయ్యా?" అన్నాడు.

వద్దన్నట్లుగా సైగ చేశాడు ఆయన.

అంతలో డ్రైవర్ అక్కడికొచ్చాడు.

చేతిలోని కాగితపు పొట్లాన్ని ఆయనకు అందించాడు.

పొట్లాన్నివిప్పి అందులోని బెల్లం ముక్కను నోట బెట్టుకొన్నాడు రాజారావు.

కొద్ది క్షణాల్లోనే ఆయన వగిరింపు తగ్గింది.

జీపులో కూచున్నాక చెప్పాడు. "పాత రుచుల్రా అబ్బీ యివన్నీ! ఇంట్లో నాకెక్కడ దొరుకుతాయి చెప్పు? అప్పుడప్పుడూ నోటి జిల తీర్చుకోకుంటే బతకలేం..."

ఆయన ఇంకా చెప్పుకొస్తున్నాడు.

ఎండు మిరపకాయ కాల్చి పాలమీగడతో నలిపిన కారంతో సంగటి ముద్ద తినటం ఇష్టమట.

మసాలాలు వేయకుండా వండిన నాటుకోడి పులుసులో ఉడుకుడుకు అన్నం కలుపుకొని తింటే మహా రుచి వుంటుందింట.

"మసాలాలు లేని కూర వుందా? అస్సలు పులుసు వొంగేటట్టు కూర వండుతున్నారా? ఏమి కూరలు తీబ్బీ! మా యమ్మ చింతచిగురు పెట్టి జోరు జోరుగా కదిలేట్టు పప్పు ఎనిపితే, ఉడుకన్నంలో ఎంత కమ్మగా వుండేదనీ! అప్పటి బీద తిండే బాగుండేది. ఇప్పుడు మా యింట్లో చేసే కూరలయితే నోట్లో పెట్టుకోబుద్ధి కావడం లేనుకో... ఫలానా విధంగా చేయించమని చెబితే కోపాలు.... అందుకే నాయినా ఇట్లా బైటకొచ్చి నప్పుడు కక్కుర్తి తీర్చుకొంటా..."

సిద్దవటం దాటి, నల్లమల కొండలు కూడా దాటి మెయిన్‌రోడ్డు విడిచి బండ్లబాట పట్టింది జీపు. దుమ్ము రేపుకొంటూ పది నిమిషాలు ప్రయాణించిన తర్వాత ఓ ఇనుప కడ్డీల గేటు ముందు ఆగింది.

గేటుకు ఇరువైపుల్నించీ ముళ్ల తీగ కంచె చుట్టిన కాంక్రీటు గుంజలు సుదూరంగా సాగిపోయి వున్నాయి.

అదే పనిగా పదే పదే హార్న్ మోగించాడు డ్రైవర్.

కంచె లోపలికి చూశాడు శివుడు.

ఏదో వ్యవసాయ క్షేత్రంలా వుంది.

అక్కడక్కడా మామిడి మొక్కల్లాంటి వేవో కన్పిస్తున్నాయి.

మధ్యన గడ్డి దుబ్బులు, కంపచెట్లు, నీటి వాలుకు కోసుకుపోయిన గెనిమలు...

పది నిమిషాలకు గాని లోపల్నించి మనిషి అలికిడి కాలేదు.

నల్లగా బటువుగా వున్న ఓ వ్యక్తి, ధనుర్బాణాలు ధరించి వున్న మనిషి ఒకడొచ్చి తాళం తీసి గేటు తెరిచాడు.

కంచెదాటి లోనికెళ్లిందీ జీపు.


నేరుగా గెస్ట్‌హౌస్ ముందాగింది.

మంచినీల్లు తాగిం తర్వాత, శివుని వెంటేసుకొని మిద్దె పై కెక్కాడు రాజారావు.

చుట్టూ విస్తారమైన బరక పొలం.

కొండపాదాల దాకా గిరిగీసి హద్దులేర్పరచినట్లుగా కన్పించే నేల.

పొలమంతా మామిడి, జామ, సపోటా, ఉసిరిక లాంటి పళ్ల మొక్కలు కన్పిస్తున్నాయి. సాధికారిక వ్యవసాయ పర్యవేక్షణ లేక మొక్కకు మొక్కకు మధ్య అడవి




## బుల్లి విగ్రహాలంటేనే ఇష్టం



**ఆమె నవ్వితే చాలు ముత్యాలు రాలినట్లు వుంటుంది. కొందరు హీరోయిన్లు కేవలం నటిస్తారు. కానీ ఆమె పాత్రలో జీవిస్తుంది. ఇంతకూ ఆమె ఎవరో కాదు, బాలీవుడ్ నటి కాజోల్. గణేష్ ఫెస్టివల్ గురించి ఆమె మాటల్లోనే....**

"ఈ పండుగ నాకు వెరీ వెరీ స్పెషల్! ఎందుకో చెప్పలేను కానీ చిన్నతనం నుంచి నాకు గణేషుడంటే చాలా ఇష్టం. అందుకే ఆయన పండుగంటే చెప్పలేనంత సరదా! చాలా మంది పెద్ద పెద్ద విగ్రహాలను ఇష్టపడతారు కానీ నాకు చిన్న గణేషుడంటేనే ఎక్కువ ఇష్టం. మా ఇంట్లో కూడా మరీ పెద్ద విగ్రహాలను పెట్టేందుకు ఇష్టపడను. చిన్నవాటినే పెడతాను. పర్యావరణ రీత్యా కూడా చిన్న విగ్రహాలే మంచివని నా అభిప్రాయం! అజయ్ ఎక్కడ షూటింగ్‌లో వున్నా ఈ పండుగకి తప్పనిసరిగా ఇంటికి వచ్చి తీరతాడు. అందరం కలిసే పూజ చేసుకుంటాం." అంటూ ముగించింది కాజోల్.

తయారవుతూ వుంది. బోదగడ్డి దుబ్బులు ప్రాణం పోసు కొంటున్నాయి. అడవి వాతావరణం బలం పుంజుకొంటూ వుంది. ఎక్కడో నాగరిక ప్రాంతాల్లో అంటుగట్టి తెచ్చి ఇక్కడనాటి బతికించిన మొక్కలు లోలోపల బలం కోల్పోయి క్రుంగి కృశించి పోతోన్నట్టుగా కన్పిస్తున్నాయి.

చాలాసేపు పొలాన్నంతా పరిశీలించి చూశాడు శివుడు.

గెస్టుహౌస్ పక్కనే సబ్ మెర్సిబుల్ బోరు వుంది. అది రన్నవుతూ వుంది.

"రెండున్నర యించీ నీళ్లు దండిగా వస్తాయి శివుడూ.... ఇట్లాంటివి పది బోర్లున్నాయి. రొండొందల ఎకరాల పొలం. ఇదంతా నాదే నాయినా! నేను సంపాదించిందే... అప్పుడెప్పుడో అగ్గవ రేట్లల్లో కొన్నే... ఎకరా పది వేల వంతున ఇరవై లక్షల రూపాయలు యీ మట్టిని కొనేందుకు ఖర్చు బెట్టినా. బ్రాహ్మల శ్రోత్రియం భూములు ఇవి. తరాల కిందట ఇక్కడ పెద్ద వూరే వుండేదిట. క్రూరమృగాల దాడికి తట్టుకోలేక, దివిటీ దొంగల పోడు పల్లేక వూరు పాడుబడిందంట..." చెప్పాడు.

"పొలం మంచిదే శివుడూ! దీన్ని కొనేప్పుడున్నంత ఉల్లాసం, చదును చేయించేప్పుడున్నంత ఉత్సాహం, మొక్కలు నాటినాంక చూపించలేక పోయినా, కంప చెట్లు పీకేసినం గదా! లెవెల్‌చేసి గెట్లు పోయించినం గదా! కాలువలు సరిగున్నాయి గదా! మొక్కలు బతికి పోతాయను కుంటి...ప్చ్..."

చెవులు వింటున్నాయే గాని శివుని కళ్లు మాత్రం పక్షుల్లా పొలమంతా ఎగురుతున్నాయి. నాటిన మొక్కల్ని అణగదొక్కి పైకెదగాలని చూసే కంపచెట్లను ఆసక్తిగా గమనిస్తున్నాయి.

"పాతిక లక్షలు ఖర్చుబెడితే గాని పొలం బాగు పల్లేదు శివుడూ! డోజర్లు పెట్టి లెవెల్ చేయించినా, వంకల దారి మళ్లించినా. గెట్లు పోయించినా. కరంటు తీగలు లాగించినా. ట్రాన్స్‌ఫార్మర్లు బిగించినా... చుట్టూ ఫెన్సింగ్ నాటించినా.... రాజమండ్రి నించి ప్రత్యేకంగా మొక్కలు తెప్పించినా... అవీఇవీ... లేబర్ ఖర్చు అంతా కలిపి యీ నాలుగేళ్లకే మరో పాతిక లక్షలైంది. వయస్సు మీదబడింది. ఒక్కన్నీ పోరాడలేక పోతున్నా... కొడుకు పట్టించుకోక పాయె... ఇంత ఖర్చుబెట్టినా పొలం ఒక రూపాయికి రాలేదు నాయినా! దీన్ని గురించి ఆలోచించినప్పుడల్లా నిద్ర రావడం లేదు.."

శివుడేమీ మాట్లాడలేదు. పొలాన్ని చూస్తూనే వున్నాడు... చూసేక్రమంలో గెస్టుహౌస్ దిగి చాలాసేపు చుట్టూ తిరిగివచ్చాడు. వ్యవసాయ క్షేత్రమంతా తొక్కి వచ్చాడు.

తిరిగి గెస్టుహౌస్ పైకెక్కి మళ్లీ చూడసాగాడు.


కొండపాదం వద్ద నించి వ్యాపించిన భూమినంతా చదును చేయటంలో వంకదారి మళ్లించారు. అడవి చెట్లను పెకళించారు. పుట్టల్ని కుళ్లగించారు. గడ్డి దుబ్బుల్ని పీకి పారేశారు. నీటి కోతకు గురికాకుండా అవసరమను కొన్న చోటల్లా రాతి కట్టడాలు కట్టారు... నాలుగేళ్ల క్రితం యీ పనులన్నీ సమర్థవంతంగా నిర్వహించారుట.

ఈ నాలుగేళ్లలో వాళ్లు చేసిన అడ్డంకులన్నిటీ అధిగమించేందుకూ, పూర్వ స్థితికి వచ్చేందుకూ ప్రయత్నిస్తోంది భూమి. వంకలు వాగుల్లో కొన్ని తమ పాత దారులకే మళ్లినట్టున్నాయి. కంపచెట్లు చివుర్లు తొడుగుతున్నాయి. పుట్టలు ప్రాణం పోసికొంటున్నాయి. ఇప్పటికిప్పుడు జాగ్రత్త పడితే తప్ప పొలం తన స్వాధీనానికి రాదు. ఇలాగే వదిలేస్తే రెండేళ్లలో తన అసలు రూపాన్ని పొందుతుంది. చుట్టూ బాతిన కంచె కూడా కనబడ కుండా పోతుంది. రాజారావే స్వయంగా వచ్చి చూసినా తన భూమి ఆనవాళ్లు వెదకి పట్టుకోవలసి వస్తుంది.

ఆశపడి భూమిని సంపాదించాడు.

కూడబెట్టిన డబ్బంతా ఏం చేయాలో తెలీక పొలం మీద ఖర్చుబెట్టాడు.

తన డబ్బే యీ నేలను తన చేతుల కిందకు తెస్తుందనుకొన్నాడు పాపం!




## పెద్ద సమస్య



**డాక్టర్:** ఏంటి సమస్య?

**రోగి:** పదిమందిలోకి వెడితే చేతులు గడగడా వణుకుతున్నాయి డాక్టర్.

**డాక్టర్:** పదిమందిలోకి ఎందుకు వెళ్ళడం?

**రోగి:** మరి కుటుంబాన్ని పోషించేది ఎలా?

**డాక్టర్:** అసలు ఏం పనిచేస్తావు?

**రోగి:** జేబులు కొడుతుంటాను డాక్టర్.

సమర్థవంతమైన యాజమాన్య పద్ధతులు లేకుండానే భూమిని లొంగ దీయొచ్చని అపోహపడ్డారు.

అతని డబ్బునంతా కాళ్లకిందా తొక్కి తన పూర్వపు స్థితికి చేరుకోబోతున్న నేల తల్లి భవిష్యత్ విశ్వరూపం కళ్ల ముందు మెదిలేసరికి వింతగా అన్పించింది శివునికి.

ఆ వూహా దృశ్యం అతనికి నవ్వు తెప్పించింది.

అన్ని ఎకరాల వ్యవసాయ పొలమూ - మళ్లీ అడవిగా మార బోతూండటం అతనికేదో గిలగింతలు రేపినట్టుగా అన్పించింది.

అతనికి తెలీకుండానే నవ్వొచ్చింది.

బిగ్గరగా నవ్వాడు.

తెరలు తెరలుగా నవ్వాడు.

పడి పడి నవ్వుతున్నాడు.

కింద కుర్చీలో కూచుని వాచ్‌మన్‌తో ఏదో మాట్లాడుతూ వున్న రాజారావు ఉలికిపాటుగా పైకెగజూశాడు.

ఆగకుండా నవ్వుతూ వున్న శివున్ని చూసి ఆశ్చర్యపోయాడు.

అటే చూస్తూ కుర్చీలోంచి లేచాడు.

"పాతూరి గోరీల్దాకా పోయొచ్చినట్టుండాడు. గాలి సోకిందేమో సారూ!" వాచ్‌మన్ అన్నాడు.

"నీ మొగం లే..." అంటూ అక్కణ్నించి కదిలి మెల్లిగా గెస్టుహౌస్ పైకెక్కాడు.

మరికొంత సేపటికి గాని నవ్వును ఆపుకోలేక పోయాడు శివుడు.

"ఇదొక జబ్బు పెద్దయ్యా నాకు.." అన్నాడు సంజాయిషీగా.

"రోజూ నవ్వుతుంటావా?"

"అదేం లేదు... ఎప్పుడో... ఏదో చూసినప్పుడు... నవ్వొచ్చే సంగతి నాకు తెల్దు పెద్దయ్యా! వచ్చింతర్వాత దాన్ని ఆపుకొనేదెట్లనో కూడా తెల్దు"

"వింత జబ్బే.."

కడుపు లోపల్నించి ఇంకా తన్నుకొస్తా వుంది నవ్వు. మిద్దె అంచులదాకా వెళ్లి కొండలకేసి మొహం తిప్పి నవ్వును అణచుకొనేందుకు, కడుపులోనే తొక్కి పట్టేందుకు తెగ అవస్థ పడ్డాడు.

అతని బాధ అర్థమవుతూనే వుంది రాజారావుకు.

మరి కొంతసేపటికి పూర్తిగా తేరుకొన్నాడు శివుడు.

*(ఇంకావుంది)*

## కచ్చితంగా ఇంటి దగ్గరే...

ప్రపంచ మాజీ సుందరి ఐశ్వర్యారాయ్ సినిమాల్లో ఎలా వున్నా ఇంట్లో పూజలు, పండుగలు దగ్గర కొచ్చేసరికి సంప్రదాయ సిద్ధంగానే వుంటానంటోంది. మన పండుగల గురించి ఆమె మాటల్లోనే....

"మిగతా అన్ని పండగల కన్నా గణేష్ చతుర్థిని మా ఇంట్లో ప్రత్యేకంగా జరుపుకుంటాం. చిన్నతనం నుంచి ఇంట్లో గణేషుడిని పెట్టి పూజించడం నాకు అలవాటు. అదే అలవాటు మెట్టినింట్లోనూ సాగుతోంది. మిగతా పండుగలకి పెద్దగా పూజలు చేసే పని వుండదు కాబట్టి వాటిల్లో నా ప్రమేయం అంటూ వుండదు. కానీ గణేష్ ఫెస్టివల్ అలా కాదు. ఈ పండుగలో పిల్లల హడావిడే ఎక్కువ కాబట్టి చిన్నతనం నుంచీ ఇంట్లో నా హడావిడి ఎక్కువగానే వుండేది. పూజలు పూలు, ఆకులు సేకరించుకు రావడం, గణేషుడిని కొని తేవడం, ఇంట్లో మండపం ఏర్పాటు చేసి పూజ పూర్తయ్యేవరకూ అన్ని పనులు నావే! అత్తవారింట్లోనూ అదే పద్ధతి. కాకపోతే కొద్దిగా పెద్దయ్యాక ఆ పనులన్నీ ఆరాధ్యకి నేర్పించేసి నేను పక్కకి తప్పుకుంటాను" అంటూ చెప్పుకొచ్చింది అందాల సుందరి ఐశ్వర్య.



# ఒక్క వాన చాలు

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

6

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

కళ్ళు ఎర్రబారాయి. మొహమంతా జేవురించి వుంది. భుజమ్మీది టవల్‌తో మొహం తుడుచుకుంటూ రాజారావు కేసి తిరిగాడు.

''నాకు గుర్తుండీ...నా చిన్నతంలో ఏడెనిమిదేండ్ల వయస్సప్పుడు అల్లనేరేడు చెట్టు కింద తొలిసారి నవ్వినట్టుండా పెద్దయ్యా!'' చెప్పాడు.

వినేందుకు సిద్ధపడ్డట్టుగా అతని కేసి చూశాడు రాజారావు.

''ఊరికి ఉత్తరంగా కుంటకట్ట మీంద పెద్ద నేరేడు చెట్టు వుండేదిలే... తొలకరింపులొచ్చేసరికి విరగబడి కాసేది. అప్పటికంతా చేలన్నీ దుక్కులున్ని గుంటక పాసిపెట్టుకొని సెనక్కాయ విత్తనాలు విత్తుండే వాళ్ళు. చెట్టు కాడికి పోవాలంటే చేలల్లో అడ్డం నడవాల్సిందే. ఏటా అదొక కాలిబాట అయ్యేది. ఎవరూ వద్దనేవారు కాదు. ఆ కారున రామసుబ్బయ్య అనే రైతు కొత్తగా ఐదె కరాలు గుత్తకు తీసుకొని యిత్తనమేసిండు. ఒక్కరోజు పిల్లోల్లు దోవబెట్టగానే అడ్డంగా కొండు కంప మందలే సిండు. చేలల్లో అడ్డంగా పోతా వున్నోల్లం ఆ చేను గెట్టు కాడికొస్తానే నిలబడిపోయినం. ఆ రొండు కంపమండలే అడ్డం. వాటిని చుట్టి మల్లా దోవలో కలుసుకొన్నెం.



### జరిగిన కథ

మేఘాలకు దయలేదు. వానకు కరుణ లేదు. వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్ళల్లో శివుడు  కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివుడు. తనను అర్థం చేసుకున్న ఓ పెద్దమనిషి ఇంట్లో తోటపనికి కుదిరాడు. మొక్కలతో మాట్లాడుకుంటూ ఇన్నాళ్ళకు 'ప్రాణమున్న పని' చేశానంటూ ఎంతో తృప్తి పడ్డాడు శివుడు. శివుణ్ణి చూసి యజమాని రాజారావు ఎంతో ముచ్చటపడి తన *200* ఎకరాల తోట ప్రదేశాన్ని సంస్కరించేందుకు తీసుకువెళతాడు. ఆ తర్వాత...

ఆయప్ప ఇంగా రొండు కంప మండలు అడ్డమేసిండు. వాటిని చుట్టీ దావకు చేరుకున్నెం. ఆయప్ప కంప అడ్డమేయడం...మేము కొత్త దారి పెట్టడం... సగం చేను దావలకే సరిపోయింది. దావలన్నీ చూసి వూర్లోవాల్లు నవ్వుకొనేటోల్లు. 'పనిమంతుడి చేనికి పది దావలంట' ఇట్టాంటోన్ని చూసే సామెత పుట్టింది అంటూ ఎగతాలి చేసేవోల్లు. ఆయప్పకు యాబార్ని మండింది. బడిసినాంక ఇరవై మంది దాకా పిల్లోల్లం నేరేడు చెట్టుకాడికి పోతాండే బండ బూతులు తిడ్తా మెల్లె దీసుకొని ఎంటబన్నెడు. మేం పరుగెత్తుకొంటా పోతాంటే ఆయప్ప అడ్డమేసిన కంపమందలు ఎదురొచ్చినయి. తలొక మండ పట్టుకొని యీడ్సుకొంటా పోయి కుంటకట్ట ఎక్కినం. సెనగ మొలకలన్నీ కంప మందల ధాటికి ఆకులన్నీ చిరిగి, రెమ్మలన్నీ విరిగి పాడైపోయినయి. కాల్లో ముల్లుబడి రాయి కొట్టుకొని బోర్లాబడి రామసుబ్బయ్య మమ్మల్ని చెప్పరాని తిట్లు తిడ్తా ఏడ్సడం మొదులు బెట్టిండు. కట్టమీంద నిలబడి ఆ యవ్వారమంతా సూస్తాండే...అప్పుడొచ్చిందయ్యా నాకు నవ్వు...ఆ యప్ప అగసాట్లు చూసి ఒకటే నవ్వు.... కడుపు నొచ్చేంత నవ్వు... పదిదావలు పెట్టించుకొన్న ఆయన అతి తెలివిని చూసి నవ్వు...ఆయప్ప పీనాసితనాన్ని చూసి నవ్వు....కడుపు నొచ్చేంత నవ్వు... తర్వాత ఆయన మరెప్పుడూ కాలదావకు కంపమండలు అడ్డెయ్యలేదులే...'' చెప్పాడు శివుడు.

రాజారావు కూడా నవ్వాడు.

''రెండోసారి ఎప్పుడంటే... మల్ల ఏడాదికను కొంటా...'' గుర్తు చేసికొనేందుకు రెండు క్షణాలు

ఆగాడు.

"మా చేనికి తూర్పున నాలుగెకరాల బీడు నేల వుంది. దాన్నిండా నేల రేగు చెట్లే! సంక్రాంతి ఇరు భోగుల్లో పచ్చికాపు కాసేవి. ఎర్రగా మాగి కొమ్మల కింద రాలివుండేవి. చెయ్యి పెట్టేందుకు సాద్దెం కాదు. ముల్లు కొక్కేల్లో తోలుకు తగులుకొంటే వదలవు. అందుకే మూరేడు జంపు పంగల కర్ర తీసుకొని కొమ్మను ఎత్తిపెట్టి కింద పళ్ళన్నీ ఏరుకొనేవాళ్ళం. ఎండిన వూపగడ్డి రేగు కొమ్మల కింద పరుపులాగా పరుచుకొని వుంటుంది. ఊపముల్లులు సగమూ, రేగు పండ్లు సగమూ...ఆ యేడాది మా నాయన తల కాయలో ఏ పురుగులు కదిలినాయోగాని మృగశిర కార్తెకు ముందే రేగు చెట్లన్నీ నరికి రేగోలతో బీడు చుట్టూ కట్ట వేసిండు. ఆరెద్దల కార్తెలో దున్ని పెట్టిండు. కార్తీక మాసంలో కొర్ర విత్తిండు. ఎప్పుడన్నా మా చేనికాడికి పోయి బీడు దిక్కు చూసినప్పుడు నాకు దుఃఖం కలిగేది. దాంట్లె బరుగొడ్లు మేపుకొంటాంటిమి. స్వాతి విశాఖ చిత్తడి రోజుల్లో ఎద్దుల్ని యిడుస్తాంటిమి. రేగు బండ్లు తింటాంటిమి. అన్నిటికంటే పెద్ద బాధ రేగుచెట్లు నాశినమై పోయినాయనే...కొర్ర పండింది. కోతలకు కూలోల్లను పిల్చినారు. ఆరోజు నేను బడి నుంచి ఇంటికొచ్చేతలికి మాయమ్మ గొణుక్కొంటాన్నెది. 'యీని పైరు మీద బండపడ. సేతుల్నిండా రేగు ముల్లులే..' అంటూ కంప చెట్లు కొట్టిండే గాని వేర్లు ఎల్లేయలేదు. పైరుతో బాటు అవీ పచ్చబడి చెట్లయినాయి. కొర్ర చేనంతా రేగ్గంపే. కొడేలి చేతబట్టుకొని కోతకు వంగబోతే చేతుల్నిండా ముల్లులేనంట..మల్లీ రోజు కూల్లోల్లు కూడా రాలే. కంపలేనిచోట నాలుగు ఓదెలు కోసి మాయమ్మ కూడా చాలించింది. రేగ్గంపా కొర్రపైరూ మదుగు వుండేసరికి మంచి చాటు దొరికేసరికి చేన్నిండా కుందేల్లు పిల్లలేసుకోనుండాయి. చేని దిక్కు పోయి చూస్తే నాకు బో కుశాలంగా అనిపించింది. బీడు నేలంతా మా నాయన మీంద కసి దీర్చుకొన్నెది....పచ్చగా పెరిగొచ్చే రేగ్గంపను సూస్తాంటే...పరిగెత్తే కుందేల్లను సూస్తాంటే.... మిగిలి పోయిన కొర్రపంటను సూస్తాంటే చేని దిక్కు సూస్తాంటే... కడుపులోంచి నవ్వు ఎగదన్నుకొచ్చిందనుకో...పొట్ట నొచ్చే దాంకా నవ్వినా..."


శివుని కేసి అదోలా చూశాడు రాజారావు.

"పదెకరాల పొలముందయ్యా! అది పండిస్సే సాల్దా...మా నాయన ఆశపోతు చేష్టాలు కాకుంటే...బీల్లు కూడా దున్నితే కౌజు పిట్టలూ, పూరేల్లూ ఎట్ల బతకాల? కుందేల్లెట్ల కులకాల? చూడ్డానికి అది బీడే. దాన్ని నమ్ముకొని ఎన్ని జీవాలు బతుకుతాంటయనీ!"

రాజారావు మాట్లాడలేదు.

"మాతోబాటు చదివే రఘును వాల్ల నాయన టౌన్లో మంచి స్కూల్లో చేర్పించినప్పుడు, వాడు హాస్టల్లో వుండలేక పారిపోయి వచ్చి మళ్ళా మా బల్లోనే కూకున్నెడు. లెక్కపోగొట్టుకొని, పదిమందిలో నవ్వులాటయి వాని నాయన తెగ బాధపడ్తాంటే నవ్వినా...అదే నవ్వు...

**తన 200 ఎకరాల పొలాన్ని శివుడు లౌంగ దీసుకుని 'ప్రాణమున్న పని' జేసి ఓ కొలిక్కి తెస్తాడని రాజారావు భావించాడు. కానీ భూమిలోకి దిగి పని చెయ్యడం తప్ప ఇంత పెద్ద పనిని భూస్వామిలా గట్టున కూచుని చెయ్యబోనని శివుడు తెగేసి చెప్పాడు. రాజారావు ఎంత బతిమిలాడినా భూమికి బిడ్డగా ఉంటాను తప్ప భూమి మొగుణ్ణి కాలేనని ఖరాఖండీగా చెప్పాడు శివుడు. ఆవేదనతో రాజారావు తోవ మధ్యలో పీకలదాకా, తాగి శివుణ్ణి తిట్టాడు.**



# గీత దాటేసేట్టుంది....



**అక్క** ప్రియాంకాచోప్రా స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చిన పరిణీతి చోప్రా తక్కువ కాలంలోనే విశ్వ రూపం చూపించడం మొదలుపెట్టేసింది. ఏరు దాటే వరకూ ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న అన్న చందంగా అవకాశాలు వచ్చేంత వరకూ అక్క జపం చేసిన పరిణీతి ఇప్పుడు ఆ అక్కనే కేర్ చేయడం లేదట! వీలైనంత వరకూ పరోక్షంగా ప్రియాంకా మీద సెటైర్లు వేయడానికి కూడా వెనకాడడం లేదు. ఇదంతా పక్కన పెడితే...పరిణీతి తనలోని మరో కోణాన్ని సినీజనాలకి చూపిస్తోంది. సహజీవనం చేస్తున్న వారు కూడా దాని గురించి మాట్లాడడానికి పెద్దగా ఇష్టపడరు. అలాంటిది పరిణీతి సహజీవనం మీదా, పెళ్ళికి ముందు సెక్స్‌లో పాల్గొనడం మీద అన ర్గళంగా మాట్లాడేస్తోంది. తనకు సహజీవనం అంటే ఇష్టంట! ఈ విషయంలో ఎవరి అభిప్రాయాలూ తనకు అవసరం లేదని అంటోంది. ఇవే కాకుండా చాలా చాలా మాట్లాడేస్తోంది. పరిణీతి మాటలు వింటూంటే ఆమె గీత దాటబోతోందా? లేక గీత దాటే సిందా? అన్న అనుమానాలను బాలీవుడ్ జనాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇంకా ఎప్పుడెప్పుడో గుర్తు లేదు గాని, చాలా సార్లు నవ్వినా...ఇదొక జబ్బని అప్పుడంతా నాకు తెల్దయ్యా! మొన్న పందొమ్మిది వందల తొంభై ఆరులో వచ్చిన పెద్ద వానలు, పెద్ద వరదలప్పుడు తెలిసిపోయింది. ఇది జబ్బే నని. తొంభైఆరు నవంబర్లో ఎంత వాననీ! ఎన్ని నీళ్లనీ! కరువు దప్పి నీళ్ల మొగం సూడని మన రాళ్ల బూముల్లో కూడా వరదల రుచి చూపించాడు దేవుడు...అదో అప్పుడు నవ్వినా....ఆపకుండా పది నిమిషాలు నవ్వి నా...ఆపుకోవాలనుకొన్నే...సాద్దెంకాలే...నాకే అనుమాన మొచ్చింది నవ్వు ఆగదేమోనని. చచ్చేంత నవ్వంటారే... అది ఆ వానల్లో....మంటికి మింటికి ఏకధారగా కురిసిన ఆ వానలు, వెలిసింతర్వాత సగిలేటికి పొంగు వచ్చిందెని తెలిసి అందరం ఏటిదిక్కు ఎగమల్లి పోయినం. అందర తోటి అట్లా మిట్టమీందికి ఎక్కి సగిలేటి దిక్కు చూసి నా...ఎర్రనీటి పొంగుతో ఒకే మట్టంగా కదులుతూ వుంది ఏరు. ఏటి ఒడ్డు పూరంతా మునిగిపోయి వుంది...కొంత మంది రైతులు లబలబలాడుతున్నారు. తాము తయారు చేసికొన్న ఏటి ఒడ్డు పొలాలన్నీ కోతలు బడి కొట్టుకుపోతున్నాయని...యాభై యేండ్లనించి ఏటి దరుల్నీ, జెడెల్నీ ఆక్రమించుకొని, యేటి గర్భంలోకి కూడా దురాక్రమణ చేస్తా తయారుచేసిన తోటలూ, చేలూ, ఇల్లూ నామరూపాల్లేకండా తుడిచి పెట్టుకొని పోయిన దృశ్యం కనబన్నెది. దాని కడుపు నిండా పెరి గిన కంపచెట్లను కూడా యేర్లతో బాటు కుళ్ళగించింది యేరు. ఎన్నేండ్లని చూస్తా పూరకుంటది? డొక్క శుద్దిచే సుకొన్నెది. తరాల్నించి ఆక్రమించుకొన్నె బూముల న్నెట్నూ మల్లా తనలోకి గుంజుకొని ఎంత విశాలంగా కనబన్నెదనీ యేరు! అట్లా సూడగానే కడుపులోంచి నవ్వు తన్నుకోనొచ్చింది. పగలబడి నవ్వినా...ఏటి చేత అంత బాగా బుద్ది చెప్పించుకొన్నె ఈ ఆశపోతు మనిసిని చూసి విరగబడి నవ్వినా....కడుపుబ్బేట్టు నవ్వినా...ఆపు కుందామనుకొన్నా నాచేతగాలే...భయమేసింది.....నవ్వు మాత్రం ఆగలే...అప్పుడర్థమైంది పెద్దయ్యా ఇది నా జబ్బనీ!''

అతనికేసి తదేకంగా చూశాడు రాజారావు.

''మరి ఇప్పుడెందుకు నవ్వినట్టూ?'' మనస్సులో ప్రశ్న.

''మట్టి విలవ తెలీకండా లెక్కుంది గదాని వంకల న్నిట్నీ దారి మల్లించి, కొండ చెట్లన్నిట్నీ కొట్టేసి వేర్లు కుళ్ళగించుతే ఆ మట్టి పూరకుంటదా? సమయం చూసి తగిన బుద్ధి జెప్పుతాది...నువ్వయినా అంతే...మట్టి మీంద పెత్తనం జేస్తాండవు. జాగర్తయ్యో?'' అన్నాడు శివుడు.

అయోమయంగా చూశాడు రాజారావు. ''యేంది శివుడూ నువ్వు మాట్లాడేది?'' అన్నాడు.

''మట్టిలో పొర్లాడేవానికి బూములుండాల పెద్దయ్యా! అదీ ఎంతుండాల? ఒక కాడి సేద్దెమంత. అంటే...బరక బూములైతే పదెకరులున్నె పర్లే. అప్పుడే బూమితల్లిని సగదీదొచ్చు. వందల ఎకరాలను ఒక్క మనిసి ఏం జెయ్యాల? నువ్వయితే మాత్రం ఏం జేస్తావు? దున్నుతావా? నీతో అయిద్దే? ఐదెకరాలయితే రైతువే. వందల ఎకరాలున్నోనివి నువ్వెట్లా రైతువవుతా వు?రైతువు కాదయ్యా నువ్వు... బూమికి మొగునివి... ఇన్నెకరాల బూమిలో సంసారం జేసే సత్తా నీకుందే? ట్రాక్టర్లు బెట్టి మనుషుల్ని బెట్టి ఇక్కడే వుండి బూమ మ్మను లొంగదీసుకొనే సత్తా వుంటేనే బూమికి మొగు నివి కావాల...ఆ తల్లి జోలికి పోవాల... పొలం మొగం సూడకుండా నువ్వేడనో మాడీమిద్దెల్లో సల్లగా పండు కొని ఈ బూమమ్మతో సంసారం జెయ్యాలంటే యాడ యితాది? ఆమె నీ అంకెకు వస్తాదా? నువ్వూ ఈన్నే పండుకోవాల. యీ మట్టిలోనే పండుకోవాల....మట్టిని పూసుకోవాల... యీ నీల్లు తాగాల...కలిసి సంసారం జెయ్యాల...అప్పుడే ఆమె నీకు లొంగేది...'' చెప్పాడు.

సన్నని విద్యుత్ ఘాతము సోకినట్లు ఉలిక్కిపడ్డాడు రాజారావు.

''లెక్కుంది గదాని బూమికి మొగునివై, ఆ లెక్క తోనే ఆమెను లొంగదీయాలనుకొని మట్టితో చెలగాట మాడే నీలాంటోళ్ల అగచాట్లు చూసినప్పుడు నాకీ జబ్బు కనబడతాదయ్యా! ఏం జెయ్యాలో జెప్పు?''

పొలం కేసి చూస్తూ మాట్లాడుతూ వున్న శివుని మీద చాలా సేపు చూపులు నిలిపాడు రాజారావు. అతని మాటల్ని అర్థం చేసికొనేందుకు ప్రయత్నిస్తున్నాడు. అందులోని వాస్తవాల్ని తన అనుభవానికి తెచ్చికొంటూ ఆలోచిస్తున్నాడు.

మరికొంత సేపు రగిలిన అనంతరం నోరు విప్పాడు ఆయన.

''నిజమే నాయినా! నువ్వు చెప్పిందంతా నిజమే. అయితే ఏం జెయ్యాల? పెద్ద పెద్ద ఆఫీసర్లంతా తమ సంపాదన మొత్తాన్ని అట్లా సిటీలో బిల్డింగ్స్ మీదో, ఇట్లా పల్లెల్లో పొలాల మీదో పెట్టుబడిగా పెడు తున్నారు. చాలా వరకూ సక్సెస్సవుతున్నారు. నేనూ వాళ్లదారే ఎంచుకొన్నా'' చెప్పాడు.

''ఇప్పుడైనా మించిపోలేదు పెద్దయ్యా! కడపను వదిలిపెట్టు. యీన్నే పొలంకాడుండి మనుషుల్ని పెట్టి పన్జేయించుకో. కొంతలో కొంతయినా బాగుపడ్తాది.'' చెప్పాడు శివుడు.


దీర్ఘంగా నిట్టూర్చాడు ఆయన.

''నాకిప్పుడు డెబ్బై యేండ్లు నాయినా! వయస్సు పైనబడింది. నేలతో కొట్లాడే శక్తి నాకు లేదు. నువ్వన్నెట్టు బూదేవితో సంసారం జేసేంత పుష్టిలేదు. అందుకే...న మ్మకమైన మనిషి కోసం వెదుకుతావుండా. సమర్థుడైన మనిషి కోసం చూస్తావుండా...''

ఆ మాటలు శివుని తలకెక్కలేదు.


భూమితల్లి తన రూపాన్ని కాపాడుకొంటోన్న విధా నమే కళ్ళ ముందు కదలాడుతోంది.

జనాలకిప్పుడు పొలం సంపాదించాలనే దుగ్ధ పుట్టింది. భూమికి మొగున్ని కావాలనే ఆశ పుట్టింది. పూర్వీకులు సంపాదించిన బంగారంతా అమ్మీ, బ్యాంకి లోంచి నోట్ల కట్టలు బైటికి తీసీ, అడ్డదారులు తొక్కి సంపాదించిన డబ్బంతా పోసి పొలం కొంటున్నారు. జనాభా పెరుగుతుంది గానీ భూమి పెరగదు కదా! ఎప్పటికైనా భూమికే విలువ అనే సిద్ధాంతం ఒకటి




## ఉద్యోగం

**కొడుకు:** ఇక నేను స్కూల్‌కి వెళ్ళను మమ్మీ.



**తల్లి:** ఇంట్లో గాడిదల్ని కాస్తావా?

**కొడుకు:** డాడీ లాగా ఉద్యోగం చేస్తాను.

**తల్లి:** నువ్వు చదివే బోడి ఫస్ట్ క్లాస్‌కి ఎవడిస్తాడు ఉద్యోగం.

**కొడుకు:** ఎల్.కెజి, యు.కెజి పిల్లలకు ట్యూషన్స్ చెప్తాను.

కొత్తగా జనం మధ్య వేగంగా వ్యాపించింది. ఎన్నేళ్ళ నించో బీడుగా పడున్న భూముల్ని కొంటున్నారు. బర కల్ని పట్టాలు చేయించుకొంటున్నారు. చెరువు లోత ట్టుల్నీ, యేటిదారుల్నీ, వంక జేడిల్నీ కంచెలు బాతి ఆక్ర మించు కొంటున్నారు. కంప చెట్లు పీకించి వాగు వంకల్ని దారి మళ్లించి భూమి సహజత్వాన్ని మార్చేస్తు న్నారు. ప్రజల నోళ్ళు కొట్టి సంపాదించిన డబ్బంతా మట్టిలో పోస్తున్నారు. మట్టి నుంచి బంగారాన్ని తయారు చేసే బదులు మట్టినే బంగారంగా మార్చి ఎత్తుకెళ్ళాలని ప్రయత్నిస్తున్నారు. జీపుల్లో వచ్చి పర్యవే క్షిస్తూ తమ కాళ్ళకి మట్టి అంటుకోకుండానే నేలను వశప రుచుకోవాలని చూస్తున్నారు. యాభై ఎకరాల బిట్టూ, వందెకరాల బిట్టూ, ఒరిజనల్ పట్టా కోసం డబ్బున్న వాళ్ళంతా దుర్భిణీ వేసి చూస్తున్నారు. దొరికిన వాళ్ళు అంతకంత లాభాలకు అమ్ముకొంటున్నారు. కొందరు సాగు చేసేందుకు పూనుకొంటున్నారు. ఇంకొందరు నాలుగేళ్ళకే పెట్టుబడి పెట్టలేకా, అమ్ముకోలేకా, ఇబ్బంది పడుతున్నారు. వాళ్ళ డబ్బంతా తినేసి వొళ్ళు విరుచు కొంటూ వున్న నేలతల్లిని చూసి భయపడుతున్నారు. తమ వశం కాని నేలను చూసి నిస్సహాయంగా ఏడ్చు కొంటున్నారు. రాజారావు లాగా...తప్పదు మరి.

ఇన్నేళ్ళ చెమటను ప్రతిఫలంగా తీసికొని మనిషి కింత పిడచ పెడుతుండేది భూమి.

ఇప్పుడు రాజారావులాంటి ధనవంతులు భూమిని గుండ్రంగా మార్చుకొని స్వారీ చేయాలనుకొంటు న్నారు.

భూమికి మొగునిగా చలామణి కావాలనుకొన్న వాడెవడూ బాగుపడిన దాఖలాలు లేవు. భూమిని ఉంపుడుగత్తెగా మార్చుకోవాలని ప్రయత్నించిన వాళ్ళంతా మట్టిగొట్టుకు పోయారు. మనుషుల చేష్టలు తనకు చిరాకు తెప్పించినప్పుడు భూమితల్లి అట్లా వొళ్ళు విరుచుకొని వరదల రూపంలోనో, భూకంపాల రూపం లోనో విజృంభించిన దృశ్యం తన కళ్ళబడి మనిషి మరుగు జ్జుతనం స్పష్టంగా అర్థమై..మనిషి మీద జాలేసి పకపక నవ్వాలనిపిస్తుంది. రాజకీయ నాయకులూ, వ్యాపా రులూ, పోలీస్, రెవిన్యూ, ఫారెస్ట్, ఇంజనీరింగ్ వగైరా... రెండుచేతులా ఓపికున్నంతదాకా పిండుకొని తమ తమ డిపార్ట్‌మెంట్లను నిర్వీర్యం చేసిన అధికారులంతా ఆ డబ్బు దెచ్చి మట్టిపాల్జేసి, వొట్టి చేతుల్తో వెనుదిరిగి పోవడం చూసి పగలబడి నవ్వుకోవాలనిపిస్తుంది.

"ఈ పొలాన్ని ఎట్లా బాగుపరచాలి శివుడూ! ఎవరో కరు ఇంటి మనిషి ఇక్కడే వుండ పన్జేయించుకొంటేనే పొలం మనదారికొస్తది. నిజమే...అయితే మా ఇంట్లో ఎవ్వరూ లేరే! నాకిప్పుడు ఇంటి మనిషి లాంటి పని మనిషి కావాలి..." చెబుతున్నాడు రాజారావు.

శివుని చెవులు ఆయన మాటల్ని ఆలకించే స్థితిలో లేవు. విశాలంగా పరుచుకొన్న వ్యవసాయ క్షేత్రం మీద పక్షిలా గిరికీలు కొడుతోన్న కళ్ళను అనుసరించాయి.

పొలం నిండా కంప చెట్లతో కూడిన గడ్డి అనలుకొన లుగా పెరుగుతోంది. వాటి మధ్యన సంకరజాతి పళ్ళ చెట్లు మాత్రం దిగులుగా చూస్తున్నాయి.

కంపచెట్లకూ గడ్డి దుబ్బులకూ స్వంత నేలయింది. తరతరలా నుంచి అలవాటు పడ్డ వాతావరణం స్వంత ఇంటి లాంటి అతి పరిచితమైన మట్టి పొత్తిళ్ళ సహవా సం...ఈ మట్టి మీద తమ పురాతనమైన వేళ్ళ పట్టు.... భూమిలోంచి పెళ్ళగించి పక్కన పడేసినా బతుకు కోసం పోరాడుతూ ఓ చిగురింత. వాన చినుకు తడి సోకకున్నా చివుర్లు పెట్టేంత సాధికారిత. ఈ మట్టి, ఈ నీరు, ఈ గాలి మీత తమకు తిరుగులేని హక్కు వున్నంత గర్వం గా...పళ్ళ మొక్కల్ని అణగదొక్కుతూ పెరిగే కంపచె ట్లూ...గడ్డి మొక్కలూ...

దూరంగా అస్పష్టంగా కన్పించే పొలం హద్దుల్ని పోల్చుకొంటూ, వెనక కొండల్ని తాకుతూ కళ్ళు రెక్కలు విప్పిన గద్దల్లా విహరిస్తోంటే ఆ దృశ్యాల వెనక అంటిపె ట్టుకొని వున్న ఏవో మార్మిక శబ్దాల్ని వినేందుకు ప్రయ త్నిస్తోన్న చెవులు–రాజారావు మాట్లాడిన చివరి మాటల్ని విని ఉలిక్కిపడ్డాయి. కళ్ళు కూడా తమ దిశను మార్చుకొని ఆయనకేసి ప్రశ్నార్థకంగా చూశాయి.

"నీకు అన్ని వసతులూ ఏర్పాటు చేస్తా. నువ్విక్కడే వుండి యీ నేలను లొంగదీసుకో. నీవాళ్లందర్నీ పనిలో పెట్టుకో. ఎంత ఖర్చయినా సరే నేను భరిస్తా....దీన్ని నా చేతి కిందకు తీసుకురా శివుడూ!" చెప్పాడు ఆయన.

శివుని కళ్ళు ఆశ్చర్యంతో విచ్చుకున్నాయి.

"ఏంది పెద్దయ్యా నువ్వనేది? నేనీ నేలను లోబరు చుకోవాల్నా పెద్దయ్యా! నాకంత సత్తువ లేదయ్యా! నేను రైతునయ్యా. భూస్వామిని కాదు. నాకీ నేల అమ్మలాంటి దయ్యా! అమ్మకు మొగున్ని కమ్మని ఎట్లా చెబుతండా వయ్యా?" అన్నాడు.

"నాకోసం నాయినా!"

మరింత ఆశ్చర్యంగా చూశాడు ఆయనకేసి.

ఆ చూపులో– "అంటే...మాయమ్మను లొంగదీసు కొని నాకాడ పండబెట్టాల్నా?" అనే అర్థం వుంది.

"వద్దయ్యా! నాలుగైదెకరాల నేలయితే మట్టి బూసుకొని పోరాడతా. ఇన్నెకరాల్లో దిగాలంటే ఇస్త్రీ మడతలు నలగని చొక్కాలు తొడిగి మనుషుల్ని పెట్టి పన్జేయించుకోవాల. గెట్టుమీద నిలబడి మీసాల్తిప్పు కొంటా బూమికి మొగున్ని కావాల. ఆ పని నాతో కాదు పెద్దయ్యా!" చెప్పాడు.

బ్రతిమిలాడాడు రాజారావు.

తన బాధలన్నీ చెప్పుకొన్నాడు.

శివుడు ఏమాత్రం చోటివ్వలేదు.

నిర్ద్వంద్వంగా తన అయిష్టాన్ని ప్రకటించాడు.

తర్వాత రాజారావు ఆ విషయాన్ని ఎత్తలేదు.

అతనితో ఎక్కువగా మాట్లాడలేదు.

జీపు వెనుదిరిగింది.

దారెంట తెల్లని పూతలు, చిరు పిందెలతో కలివె చెట్లు అందంగా కన్పిస్తున్నాయి.

సిద్దవటానికి బైటే ఓ దాబా ముందు ఆగింది జీపు.

చిన్న కుటీరంలోకి వెళ్ళారు ముగ్గురూ.

ఏదో ఆర్డరిచ్చి వచ్చాడు డ్రైవర్.

ఒక్కొక్క ప్లేటే టేబుల్ మీదకు వస్తోంది.

"మందు తాగుతావా?" చెవిలో గుసగుసగలా డాడు డ్రైవర్.

ఉలికిపాటుగా చూశాడు శివుడు. "అబ్బే..లే..లే... లేదు.." అన్నాడు.

డ్రైవర్ నవ్వుకొని బైటకెళ్ళాడు.

విస్కీ, సోడా వచ్చింది.

రాజారావు ప్రారంభించాడు.

ఎండు చేప నంజుకొంటూ, కౌజు మాంసాన్ని రుచి జూస్తూ మెల్లిగా మందు తాగుతున్నాడు ఆయన.

సంకటి, తలకూర, కుందేలి మాంసం, కౌజు పిట్టల ఫ్రై, ఇవన్నీ తినేదెప్పుడురా దేవుడా అనిపించింది శివు నికి.

రెండు ముద్దల సంకట్లోకి ఇన్ని కూరలా?

గోలిగుండంత పచ్చడితో ముద్ద సంగటి తినే అల వాటు తమది.

ఇక్కడ దానికి పూర్తి వ్యతిరేకం.

"ఈ ముసిలోడేందీ యీ నీచు బుద్దులేంది? అను కుంటుండావా?" రాజారావు అడిగాడు.

ఏం చెప్పాలో అర్థం కాలేదు శివునికి.

"నోటి జిలరా అబ్బీ! ఎండు చేపల కంపును ఇంట్లోకి రానియ్యరు గదా! కానీ..ఇది నాకు ఇంపు. మందువాసన

## ప్రేమలో పడిన తెలుగమ్మాయి....

అచ్చ తెలుగమ్మాయి బిందు మాధవికి టాలీవుడ్‌లో కలిసిరాక కోలీవుడ్ వలసపోయిన సంగతి తెలిసిందే! అక్కడ సినిమాలు చేసుకుంటూ ఓ మోస్తరు బిజీగా వున్న బిందు పెళ్ళయిన ఓ హీరోతో ప్రేమలో పడిందట! త్వరలో వీరి ద్దరూ పెళ్ళి చేసుకోవాలని కూడా అను కుంటున్నారట! ఇందు కోసం ఆ హీరో గారు తన భార్యకి విడాకులు కూడా ఇవ్వ నున్నాడట! అయితే బిందు పెళ్ళి చేసుకో వాలనుకుంటే పెళ్ళయిన హీరోలే దొరి కారా? ఏదో బుద్ధిగా సినిమాలు చేసుకోక కాపురాలు కూల్చే పని ఏమిటి? అంటూ తమిళ తంబిలు బిందు మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట! అయితే ఈ విష యాన్ని ఇటు బిందూ, అటు ఆ హీరో గారూ ఇద్దరూ షరామామూలుగా కొట్టి పారేశారు. తామిద్దరి మధ్యా ఏమీలేదని తేల్చేశారు. నిప్పు లేందే పొగ రాదుగా! అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.



వాకిట్లోకి కూడా రానియ్యరు గదా! కానీ నాకిది మనసైన ద్రవం...తలకూర, కౌజు మాంసం...ఒరే నాయినా! నాలుక్కి పట్టిన జిల తీర్చుకోకుండా బతికేది కూడా ఒక బతుకేనా?''

''ఏమో పెద్దయ్యా! నాకీ సంగతులు కొత్త.''

''కొత్తే...అందరికీ కొత్తే...నేర్చుకోవాల. తెలీనిది తెలిసినోళ్ళ దగ్గిర ఏమీ తెలీకున్న నాకే తెలుసునని ఫోజులు కొట్టకూడదు...ఆ...''

తనను గురించే అంటున్నాడేమోనని అనుమానం వచ్చింది శివునికి.

అంతలో డ్రైవర్ లోపలికి వచ్చాడు.

''రెండు రౌండ్లు సార్!...ఇంక తీసేస్తా...'' అన్నాడు వినయంగా వంగి.

అతనికేసి తలెత్తి ''ఈరోజు నన్నాపొద్దురా! కైపెక్కువై పడిపోయినాననుకో...ఏటి నీల్లల్లో ముంచి ఇంటికి తీసప్పోండి...'' చెప్పాడు.

డ్రైవర్ బైటికెళ్ళాడు.

''చూడు వాన్ని...చేతులు కట్టుకొని ఎంత వినయంగా...ఎదురుగా కూడా కూచోడు...వాని తిండేదో వాడు తింటాడు. వాడు కూడా తాగుతాడు. బుద్ధిమంతుడేం కాదు. డ్యూటీ దిగినాంకనే...''

''నిన్ను నా ఎదురుగా కూచోబెట్టుకున్నా! నేను తినే తిండే పెట్టించినా...నీకిచ్చే గౌరవం వేరు... ఎందుకంటే...నువ్వు అచ్చమైన రైతు బిడ్డవి...అయితే అమాయకుడివి...''

మూడవ రౌండ్‌కు కైపెక్కింది షుమారుగా.

''నేనీరోజు బాగా తాగదల్చుకొన్నా...బాగా... బాగా...నా పొలానికి మంచి రోజులు రానందుకు బాధపడి తాగడంలే..పొలం అమ్మమని నా కొడుకు సలహా ఇస్తే దాన్ని నేను పట్టించుకోక పోయేసరికి వాడు కూడా నన్ను పట్టించుకోకుండా తిరుగుతున్నందుకు తాగడంలే....నిన్ను నిన్ను పనిలో పెట్టుకోలేకపోతున్నందుకు తాగుతున్నా....'' చెప్పాడు.

''నీ చెయ్యిబడి జామచెట్టు జమాయిస్తాయనుకొన్నా.. సపోటా చెట్లు సరిగమలు పలుకుతాయనుకొన్నా... నా ఆశలన్నీ మంటగలిపితివి గదరా!'' కళ్ళు ఎర్రబడుతున్నాయి రాజారావుకు.

''నన్నేం చెయ్యమంటావయ్యా? నాతో కాని పనయ్యా అది.''

''నువ్వు చేసే పనే గద...''

''మనస్సు చంపుకోలేను పెద్దయ్యా!'' బతిమాలుతున్నట్లు దీనంగా అన్నాడు.

''మనస్సుదేముంది? రైతు పని వదిలి మిద్దెపనికి పోతాండవు...మనసయ్యే పనేనా?''

## త్వరలో కత్రినా, రణబీర్‌ల పెళ్ళి?



ఈ వార్త పాతదే కదా అనుకోకండి. కాకపోతే రణబీర్ పెళ్ళి అందరూ అనుకున్న విధంగానే జరుగుతుందని అతగాడి తల్లి నీతూసింగ్ స్వయంగా మీడియాకు చెప్పిందట! దాంతో కత్రినా, రణబీర్‌లు పెళ్ళిచేసుకోబోతున్నారన్న వార్తలకు మరింత బలం చేకూరిందని అంటున్నారు. ఇటీవలే నీతూసింగ్ కత్రినా గురించిన పూర్తి వివరాలు రణబీర్‌ను అడిగి తెలుసుకుందట! వీరి పెళ్ళి వ్యవహారాన్ని త్వరలో ఓ కొలిక్కి తెచ్చే పనిలో నీతూసింగ్ వుందని బాలీవుడ్ జనాలు అంటున్నారు.

''దానికత వేరయ్యా! రోజు కూలీ...ఎప్పుడు బుద్ధిపుట్టకుంటే అప్పుడు చాలించుకోవచ్చు. ఇదట్టా కాదు గదా! పానమున్న పని... మధ్యలో మానేసి చెట్ల పానాల్దియ్యలేను గదా!''

''నాకోసం...మనస్సు పక్కన బెట్టు సిన్నోడా! నీ శరీరాన్ని నా పొలానికి తాకట్టు పెట్టు...ఎంత లెక్క కావాలో అడుగు...'' గడ్డం పట్టుకోబోయాడు.



''వద్దయ్యా! నా పన్జూసి నాకే నవ్వొచ్చిందనుకో...నవ్వాపుకోలేక చచ్చిపోతానయ్యా! నీకు దండం బెడ్తా...నన్ను బలవంతపెట్టగాకయ్యా!'' రెండు చేతుల్ని జోడించాడు.

అతనికేసి కొంత సేపు తదేకంగా చూశాడు రాజారావు.

గ్లాసులో ద్రవాన్నంతా ఒక్కసారే గడగడ మింగేశాడు.

మొద్దుబారిన మొహం కండరాల్ని అరచేత్తో రుద్దుకొన్నాడు.

బిరుసెక్కుతున్న నాలుకను సవరించుకుంటూ ''నువ్వు... నువ్వు... నన్ను మోసం చేసినావురా...'' అన్నాడు ముద్ద ముద్దగా.

''నేనా?'' ఆశ్చర్యంగా చూశాడు శివుడు.

''ఔను...కూలిపనికొచ్చినోనివి....కూలిపన్జేసుకుని పోవాల...పదిరోజుల పనిని ఇంకో రెండ్రోజులు పొడిగించుకుని కూలిపెంచుకోవాల...నువ్వట్లా చెయ్యలే...పనిగ్గూడా ప్రాణముంటాదని కొత్తగా చెప్పినావ్...పానమెట్లా వుంటదో చూపించినవ్...నాలో కొత్త ఆశలు పుట్టించినావు...నిజమా? కాదా?...నా రొండొందల ఎకరాల్లో మొక్కల పానాలు నిలబెట్టే మొగోనివి నువ్వేనని నేను గట్టిగా నమ్మేట్టు చేసినవు...ఇప్పుడేమో నీతులు పలుకుతుండావు...నీతులు...నీయంత మోసగాడుండాడా...'' అన్నాడు వేలు చూపుతూ.

''నువ్వట్లా అనగాకయ్యా! నేను మోసం చేసే మనిసిని కాదు. మోసం చేసి బతికే మాత్రమైతే ఊరిడిచి ఇంత దూరం రాబల్లే...ఎద్దుముడ్డి పొడుచుకొని బతికే వాల్లం..మాకా మోసాల్దెలవయ్యో!'' తినటం ఆపి కొంత వేదనగా, మరికొంత రోషమూ కలగలిపి అన్నాడు శివుడు.

''ఒకసారి గాదు...వందసార్లంటా...'' గట్టిగా అరిచాడు రాజారావు.

అప్పటికే అతని కళ్ళు మూసుకుపోతన్నాయి.

నాలుక తడబడుతోంది.

డ్రైవర్ ఆత్రుతగా లోనికొచ్చాడు.

విస్కీ సీసాను గ్లాసులోకి వంచబోయాడు ఆయన.

అది కాస్తా టేబుల్ మీదకు వొలికిపోయింది.

గ్లాసు కూడా కనుక్కోలేనంత కైపెక్కింది ఆయనకు.

''ఇక చాలు సార్!'' వినయంగా చెప్పాడు డ్రైవర్.

అరమోడ్పు కళ్ళతో పైకెగజూసి ''నేనేం చెప్పినా నీకు?...ఈరోజు అడ్డం రావొద్దన్నే....పడిపోతే ఏట్లో ముంచి తీసప్పోమ్మన్నే...ఇప్పుడు గాక ఇంకెప్పుడు తాగాల? నేన్నమ్మినోడు మోసగాడని తెలిసినాంక కూడా తాక్కుండా వుండాల్నా?'' అరిచాడు.

శివునికి కోపమొచ్చింది.

లేచి నిలబడి బుసబెడుతూ ''నన్నామాట అంటే ఒప్పుకోను...నీ సొమ్మేమీ పెట్టలేదు నాకాడ. తిని ఎగరగొట్టి మోసగించడానికి. ఈ తిండి కూడా నేను పూరకే తిన్లే...ఈ రోజు పని పోగొట్టుకుని నీ ఎంట తిరిగినా... దాని కూలి అనుకో ఇది...'' గట్టిగా అన్నాడు.

డ్రైవరు అతన్ని సముదాయించేందుకు ప్రయత్నించాడు.

''తాగితే మా సారింతే...'' అంటూ సన్నగా గొణిగాడు.

''ఇప్పుడు పొయ్యరా మందు...ఈడు మోసగాడు అవునో కాదో నిరూపిస్తా..'' రాజారావు అన్నాడు.

బాటిల్‌లో విస్కీని ఎత్తి గుటగుట రెండు గుటకలు మింగి టేబుల్ మీద అలాగే వాలిపోయాడు.

ఆయన్ను లేపేందుకు ప్రయత్నించాడు డ్రైవర్.

అంగుళం కూడా కదల్లేదు.

సాయం పట్టమంటూ శివున్ని అభ్యర్థించాడు.

అయిష్టంగానే రాజారావును జీపులో చేర్చేందుకు శివుడు చేసాయం అందించాడు.

ముగ్గుర్నీ తీసుకొని జీపు కదిలింది.

**(ఇంకా వుంది)**

# ఒక్క వాన చాలు


7

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

**శివుడు గదికెళ్ళేసరికి సాయంత్రం ఐదు గంటలైంది. రాజారావు మాటలు చెవుల్లో ఇంకా తొలుస్తూనే వున్నాయి. తను చెప్పినట్లు వినలేదని ఎన్నెన్ని అభాండాలు వేశాడనీ! ఏదోక విధంగా లొంగదీసుకుని పనిచేయించుకోవాలని అతని వ్యూహం. టౌను బుద్ధులు ఎక్కడికి పోతాయి? ఈ మూడు రోజులూ ఆయన స్నేహం మనస్సుకు ఎంతో తృప్తినిచ్చింది.**



ఈ రోజు వెంటపోకున్నా బావుండేది. తన వాళ్ళు వచ్చే సమయమైంది. బోరింగ్ వద్ద నాలుగు బిందెలు నీళ్ళు కొట్టుకొచ్చి దించాడు. గదిలో కసవూడ్చాడు. పొరక మూలన పెడుతోంటే సరోజమ్మ గుర్తొచ్చింది. మొన్నటినుంచి వీరారెడ్డి రాలేదు. ఈ రోజు పగలేమైనా వచ్చి ఇబ్బంది పెట్టాడేమో! లేచి రంగస్వామి వద్ద కెళ్ళాడు. మాటల సందట్లో సరోజమ్మ సంగతేమైనా చెబుతాడని ఆశగా ఎదురు చూశాడు. అవాంఛిత సంఘటన జరగలేదు కాబోలు. ఏడు గంటల ప్రాంతంలో రోడ్డుమీద ఏదో కలకలం విన్పించి అందరి కంటే ముందే పరుగెత్తాడు. సరోజమ్మ ఇంటివద్ద గొడ వకు సంబంధించిన విషయం కాదని తెలుసుకుని కొండంత బరువు దిగిపోయినట్లు నిట్టూర్చాడు. ఎని మిది గంటల సమయాన కుక్కల అరుపులు విన్పించి, కొత్త వాళ్ళు ఎవరైనా వచ్చారేమోననీ, ఆ వచ్చిన వాళ్ళు వీరారెడ్డి తాలూకు మనుషులేమోననీ ఉలికిపాటుగా చూశాడు. ఏదో పనున్నట్లుగా అటుకేసి వెళ్ళి వచ్చాడు. వాళ్ళపట్ల ఎందుకో ఆసక్తి పెరుగుతూ వుంది. వాళ్ళ క్షేమం పట్ల, వాళ్ళ భద్రత పట్ల, వాళ్ళ జీవితం పట్ల శ్రద్ధ ఎక్కువైంది. ఎందుకైందీ తెలీటం లేదు.

కేవలం దిక్కులేని ఆడవాళ్ళనా?

ఒక మగాడి దాష్టీకానికి గురవుతున్నారనా!ఒక అడవిమృగం బారిన పడబోతూ వున్న అందమైన అమ్మాయి వేదనను చూసి జాలిపడా? సానుభూతి తోనా? "శివుడూ! ఇట్రా రా" రామయ్య పిల్చాడు.

"అంగడిదాకా రా –" అంటూ ముందుక్కదిలాడు.

ఇద్దరూ అంగడింటికి వెళ్ళారు. సరోజమ్మతో కొంతసేపు ఆ మాటా ఈ మాటా మాట్లాడిన తర్వాత –"మీ తోడబుట్టినోడు కనబన్నెడమ్మా!" చెప్పాడు రామయ్య. ప్రశ్నార్థకంగా చూసింది సరోజమ్మ."మా పనికాడికి వొచ్చిండు మేస్త్రి చేత లెక్క యిప్పించు కొన్నెడు. మమ్మల్ని గుర్తుబట్టి కొడకల్లారా చెప్పండి..ఆ పిల్లనెత్తకపోయి పెండ్లి జేసుకొంటాం నాలుగు రోజులే టైం...అన్నెడు....జాగర్తమ్మా!"చెప్పాడు రామయ్య.

దిక్కులేని భావన ఒకటి మనస్సు నిండా కమ్ముకు పోగా ఆమె బిగ్గరగా ఏడవడం మొదలుపెట్టింది.గౌరి నిశ్శబ్దంగా చూస్తూ వుంది. కొంతసేపయింతర్వాత ఇద్దరూ వెనుదిరిగారు.

అరుగు మీద వున్న రంగస్వామి వద్దకెళ్ళారు. విషయం విన్న రంగస్వామి బాధపడ్డాడు.

"మొలతాడు కట్టిన మొగోడొకడు కావాల..." గొణుక్కొంటున్నట్లుగా అన్నాడు. శివునికి అర్థమైంది. తమ గదకి వెళ్ళింతర్వాత అదే చర్చ."అయినా మనో ల్లల్లో మొలతాడు కట్టినోడెవ్వర్రా?" చెన్నయ్య అన్నాడు.

"నేను కట్టలే.." సుబ్బారెడ్డి అన్నాడు."ఏదీ సూజ్జాం తీ.." అతని నడుము వద్ద చేయిబెట్ట బోయాడు నరసింహ. "మొలతాడంటే ఇది కాదులేరా! ఆ పిల్లను తీసకపోయి పెండ్లిజేసుకొనే ధైర్యం" చెప్పాడు సుబ్బారెడ్డి. "నాకే గాదు...సేద్దెం సేసుకుండే వాడెవుడూ అట్లాంటి పిల్లను చేసుకోరు..."

"అట్లా మాట్లాడగాకురా బావా!"శివుడు అన్నా డు."అయితే నువ్వు చేసుకోవోయ్!"

"వాన రానీ...చెరువుల్నిండే వాన...అప్పుడు అడుగు..."

శివునికేసి వెర్రివాణ్నిలా చూశాడు సుబ్బారెడ్డి.

"మొగోడంటే అట్టుండాల.." గుడ్డి రామిరెడ్డి అన్నాడు.

ఇసుక నింపిన బేస్‌మెంట్ల మీద పడకలేశారు అందరూ.బ్రహ్మంగారి తత్త్వాన్ని అందుకొన్నాడు పుల్ల య్య.తోడుగా గుడ్డిరామయ్య గొంతు కలిపాడు.

"సితార వుంటే బాగుండు...." చెన్నయ్య అన్నాడు. "యాడుంది? సొరకాయ బుర్ర సితారయితే ఆ కతే వేరు.. యాడన్నా మఠాల్లో సాధులకాడ ఉండా ల్సిందే.." పుల్లయ్య చెప్పాడు.

"ఆ కాలమే వేరులే...బ్రహ్మం, సిద్ధయ్య, పోతు లూరయ్య తత్త్వాలురాని సాధువుండేవాడా? ఏ మఠం లోకి పోయినా, ఏ సత్రంలో అడుగుబెట్టినా బంగేకు దమ్ముకూ, బ్రహ్మంగారి తత్త్వాలకు కొదువ లేకుండె. ఇప్పుడెవ్వరుండారు! అందరూ దొంగ సాధులే... గొంతులో తత్త్వాలుండవుగాని జోబుల్లో బంగేకు పొట్లాలు చిలువులూ, జోలెల్లో బ్రాంది సీసాలు...బతక లేకనో, ఇంట్లో వాల్లు పిడచ పెట్టకుండా తరుముతేనో సాధేశం వేసినోల్లే ఎక్కువ..." రామయ్య అన్నాడు.

"అట్లంటే ఎట్టలేవోయ్ దొరా! మనం కూడా బతక లేకనే గదా వూరిడిచి వచ్చినం. మనమెందుకు సాధుల్లేకి దిగలే...మనసు తెగాల్లే సామీ! ఊరికూరకే ఎవ్వరూ ఏసె మేసుకోరు గానీ!... నువ్వు జెప్పినట్టు ఒకరో యిద్దరో దొంగ నాయాండ్లు లేకపోలే... వాల్లతో అందరికీ చెడ్డ

### జరిగిన కథ

**మే**ఘాలకు దయలేదు. వానకు కరుణ లేదు. వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానే శాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్ళల్లో శివుడు కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికి పోతున్నాడు శివుడు. తనను అర్థం చేసుకున్న ఓ పెద్ద మనిషి ఇంట్లో తోటపనికి కుదిరాడు. మొక్కలతో మాట్లాడుకుంటూ ఇన్నాళ్ళకు 'ప్రాణమున్న పని' చేశా నంటూ ఎంతో తృప్తి పడ్డాడు శివుడు. శివుడి పనితనం చూసి యజమాని రాజారావు ఎంతో ముచ్చటపడి తన 200 ఎకరాల తోట ప్రదేశాన్ని సంస్కరించమని అడుగుతాడు. శివుడు అందుకు తిరస్కరిస్తే రాజారావు తాగి అతణ్ణి దూషిస్తాడు. ఆ తర్వాత...



పేరు..." పుల్లయ్య అన్నాడు.

"ఎవురి ఖర్మాన వాళ్ళు పోతార్లే" గురయ్య అన్నాడు.

వాళ్ళ మాటలు చెవిన పడుతున్నాయి శివునికి. అరకొరగా లోపలికి దూరుతున్నాయి గాని మనస్సు వాటిని అందిపుచ్చుకోలేదు.

ఆలోచనలన్నీ గౌరిమీదున్నాయి.

"తనొకవేళ ఆ పిల్లను వెంటబెట్టుకు పోతే..." అనే విషయం మీద మల్లగుల్లాలు పడుతున్నాడు.

సేద్యగానిగా ఆమెను నడిమంచం మీద కూచోబెట్టి సాకగలడా? తను కాడగట్టుకు పోతే పైడేలకంతా ఆమె పొలం కాడికి సంకటి తీసుక రావాలి. ఎద్దులు ఇంటి కొచ్చేసరికి గంపనిండా పచ్చిగడ్డి తెచ్చి పెట్టాలి. కూలి మాసుల ఏంట మునంలో వంగాలి. బర్రె పాలు పిండాలి. కోడిని పొదిగేయాలి. దూళ్ళను సాకాలి. ఎద్దుల తొట్టిలోకి కడుగు తయారు చేయాలి. ఒకటేమిటి?–మొగోని కంటే ఆడమాసే ఎక్కువ పనిచేయాలి. ఇవన్నీ లేకుండా వ్యవసాయం సాగదు.

అమ్మ కొన్ని రోజులు సహాయం చేయగలదు.

ఆ లోపు అలవాటు పడితే సరి.

ఆలోచనల్నించి బైటకొచ్చేసరికి నవ్వొచ్చింది శివునికి. 'ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమ లింగం' అన్నట్లుంది తన వూహ. అమ్మా కూతుర్ల అభిప్రాయం ఏమిటో కనుక్కోకుండానే కలలు కంటున్నాడు.

గుడ్డి రామయ్య పుల్లయ్యలు ఇంకా మాట్లాడుతూనే వున్నారు.

ఉన్నట్టుండి పడమర వైపు పడుకొన్న మనుషుల మధ్యన్నించి సన్నని ఏడుపు విన్పించింది శివునికి. అది ఏడుపేనని నిర్ధారించుకొని ఆశ్చర్యపోతూ లేచి కూచున్నాడు. మెల్లిగా ఏడుస్తోన్న మనిషి వద్దకెళ్ళాడు.

శ్రీను... ముడుచుకొని పడుకొని వున్నాడు. నిజంగానే ఏడుస్తున్నాడో కలగంటున్నాడో అర్థం కాలేదు.

తట్టి లేపాడు. మెలకువ రాగానే ఏడుపు ఆగింది. లేచి కూచుంటూ "ఏమిన్నా?" అన్నాడు. "ఏడుస్తండావేందిరా?" అడిగాడు.కల గుర్తొచ్చింది అతనికి.

ఏడ్చింది నిజమే. కానీ కలలో గదా! "కలవరించిన్నా?" అడిగాడు.

"ఆ..."

"రమ కల్లోకొచ్చింది. ఆయమ్మి నాయన ఆమెకు ఎవురికో ఇచ్చి పెండ్లి జేస్తాన్నెట్టూ, మేం ఒకర్నొకరం పట్టుకొని ఏడ్చుకొన్నెట్టూ... అన్నా! వాలొచ్చేదెపుడన్నా?–మనం వూరికి పొయ్యేదెపుడు?" దీనంగా అడిగాడు.

బాధగా నిట్టూర్చాడు శివుడు.

"మబ్బుల జోరెక్కువైంది లేరా! వారం పది రోజుల్లో వానొస్తాదిలే.." చెబుతూ తన తావు వద్దకు చేరాడు.

అతనికి ధైర్యం చెప్పటం తనకే వింతగా అన్పించింది.

అతను కోరుకొనే వానకోసమే తనూ ఎదురు చూస్తున్నాడు.

తనే కాదు. కరువు నేలమీద పుట్టిన ప్రతిజీవీ.

ఒక్క వాన చాలు... పదనయ్యే వాన...చెరువులు దొరువుల్ని ఏకం చేసే వాన... చెట్ల చివర్లూ, మనుషుల తలలూ నాని నాని పడెసెం పట్టే వాన...గోడలన్నీ నాని పాచిబట్టే వాన... ఒక్క వాన చాలు...వాన రావాల. మింటికి మంటికి ఏకమయ్యే వాన వాగులు వంకలు వూటలెత్తి పారే వాన... అప్పుడు గదా తను పెళ్ళి మాట ఎత్తుకొనేది!

మరికొంత సేపటికి గాని నిద్రబట్టలేదు అతనికి. రాత్రంతా ఒకటే కలలు.


వానలు కురిసినట్లూ... వంకలు పొంగినట్టూ... పెద్ద పెద్ద చెరువులన్నీ అలుగులెత్తి పారినట్లూ...

తను పెళ్ళి చేసుకొన్నట్టూ...

తలొంచుకొని అడుగులో అడుగు వేసికొంటూ



# ఈ వారం కవిత



## నన్ను నేను కోల్పోయి....!

నేను నడుస్తున్న దారిలో
ముళ్ళుసైతం మల్లెపూలై పరిమళిస్తున్నాయి.
నీ జ్ఞాపకాల చంద్రకాంతిలో
తడిసిన వసంతంలా
ఈ ప్రయాణం ఎంతో హాయిగా వుంది.
ఆకాశంలో నురగలు నురగలుగా
కనువిందు చేస్తున్న మేఘాలు
ఆనందంగా విచ్చుకుని
పులకరిస్తున్న దృశ్యాలు కమనీయం
నా చూపులను స్వంతం చేసుకున్న
ఆ దృశ్యాలలో
నీ నవ్వులు వెలుగులవుతున్నాయి

నా కనుపాపలలో
రంగు రంగుల చిత్రాలను చిత్రీకరించిన
నీ తీయని స్మృతులలో
చీకటి వెలుగుల మధురానుభూతులను

ఆపేదెవ్వరు...?
నీలో జలపాతమై ప్రవహించాలని
కొండెక్కుతున్న ఆలోచనలు...
నాలో పరవశించాలని
నీ కళ్ళల్లో దూకుతున్న చిలిపి ఆశలు...
వర్ణ రంజిత దృశ్యాలను ఆవిష్కరిస్తున్నాయి
చెట్టుమీది కోయిలమ్మకు
గొంతెత్తి పాడాలని ఆతురత
మదిలో అల్లుకుని
అల్లరిపెడుతుంది ప్రేమలత

మనం కలిసిన సన్నివేశాలలో
వర్షించిన  చినుకుల పారవశ్యాలు
పరవశించిన పారిజాతాల పరిమళాలు
కనురెప్పలకు అడ్డుతగులుతూ
కలవరపెడుతున్న విషయం వాస్తవం కాదా...?
ఆకాశంలో సప్తవర్ణాలతో
వంగిన ఇంద్రధనస్సు
నేల నమ్మను చుంబించడం నయనానందం
నులివెచ్చని కిరణాల కౌగిలిలో స్పర్శానందం
చిరుగాలులతో స్నేహం చేసిన చినుకుల
సందడిలో
నేను నీలో చేరుతున్నాను
నీవు నాలో కరిగి పోతున్నావు

మంచుముద్దలా ఘనీభవించిన నాగుండె
నీ స్పర్శతో
కదిలి, కరిగిన క్షణాలు
నాకు బాగానే గుర్తున్నాయి తెలుసా...?
ఆ క్షణాలలో
నన్ను నేనుకోల్పోయి
అనుదినం నిన్ను వెదుకుతూ
నీ గుండెలో ఉషస్సు కోసం
భావాల వూయలలో వూగుతున్నాను.

నీ కన్రెప్పల కదలికలలో వీస్తున్న
చిరుగాలుల పరిమళాలు వర్షించిన
చంద్రకాంతులు
నా అధరాలపై అద్దిన మధురిమలు
ఇంకా చెరిగిపోనే లేదు, ఆ జ్ఞాపకం
అరుణ వసంతమై రాగాలు పలికింది
కోయిలమ్మ గొంతెత్తి పాడింది
వసంతం ఒళ్ళు విరుచుకుంది.
పాదాలు నడుస్తున్నాయి
పెదాలు తడుస్తున్నాయి
ప్రయాణంలో మైలురాళ్ళు
పలకరిస్తూనే వున్నాయి
చీకటి తెరలు కలవరపెడుతున్నాయి

కళ్లు తెరచి చూశాను
ఉదయం నవ్వింది ప్రేమగా....!

–కెరె జగదీష్
సెల్: 94407 08133

వెంటవచ్చే కొత్త పెళ్ళాంతో తన వూరికెళ్ళినట్టూ...

పెళ్ళి కూతురు ఒడ్డూ పొడవూ బాగానే వుంది గాని.. కలంతా కలిసి తిరిగినా ఆమె మొహాన్ని సరిగ్గా చూడలేక పోయాడు. ఆమె ఎవరో అంతుబట్టకుండా వుంది.

తెల్లారక ముందే మెలకువ వచ్చింది.

కల కలిగించిన తీయని అనుభూతి కళ్ళను వదిలి పోలేదు.

ఎంత ప్రయత్నించినా నవ వధువు ముఖాన్ని గుర్తుకు తెచ్చుకోలేకపోతున్నాడు.

కాలకృత్యాలు తీర్చుకుని బైటపడ్డాడు.

మెయిన్ రోడ్డెక్కి అంగడి వద్దకు రాగానే లోపలికి తొంగి చూశాడు. కాంపౌండ్ లోపల ముగ్గేస్తూ ఉంది గౌరి. పాలవాడి కేక విని తలదిప్పి చూసింది.

ఆమె చూపుల్నించి కొత్త అనుభూతిని స్పర్శిస్తూ ముందుకు సాగాడు కలలో కనిపించిన వధువు గుర్తొచ్చింది.

ముఖచిత్రాన్ని గురించి పక్కన పెడితే... ఆ ఒడ్డూ, పొడవూ...అచ్చు గౌరిలాగే...

మనస్సులో ఏదో హుషారు తన్నుకొచ్చింది.

సన్నగా కూనిరాగం తీస్తూ నడుస్తున్నాడు.

వీధి దాటబోతోండగా– పాలవాడితో వాదిస్తోన్న ఓ ఇల్లాలి మాటలు చెవినబడి ఆగి ఆటుకేసి చూశాడు.

''ఏందిన్నా! పాలు పేరడమే లేదు? తీసుకునే లెక్క తీసుకొంటా ఇట్లాంటి నీల్ల పాలు పోస్తే ఎట్లా?'' నిలదీస్తోంది ఆమె.

''నా సేతిలో ఏముందక్కా! పల్లెకు పోతా..వాల్లు పోసిన పాలు పోసినట్లే తెస్తా.. ఎండాకాలం పాలక్కా! నీల్లు కలపంది పొయ్యరు. ఏమన్నా అంటే నువ్వు గాకుంటే మీ నాయనట్లాంటోల్లు వస్తారు పో అంటారు. నిజమేక్కా! ఆ నీల్ల పాలకే ఎగబడ్తుండారు. మనుషుల బుద్ధులు మారిపోయినాయి. ఆశ ఎక్కువైంది. పాలకంటే నీల్లే ఎక్కువ పోస్తుండారు. నాదేముందక్కా! లీటరుకు అర్ధరూపాయి ఆదాయానికి తెచ్చి పోసేవాన్ని...''చెబుతున్నాడు పాలవ్యాపారి.రవ రవ మండింది శివునికి.

చివరకు పాలవాడు కూడా పల్లె రైతుమీదే నేరం మోపుతున్నాడు. కేవలం పల్లెల్ని నమ్ముకొని బతికే వీడు కూడా తన్ను బతికించే రైతుల్ని స్వార్థపరులుగా మోసగాళ్ళుగా చిత్రీకరిస్తున్నాడు.

గోడ చాటున్నించి కంకర్రాయి విసరి వాడి తలకు బొక్కేయాలనిపించింది అతనికి. పొద్దున్నే యీ గొడవెందుకని తన్ను తాను సముదాయించుకొని రోడ్డు వెంట కదిలాడు.

తీయని కల కలిగించిన మధుర భావన కాస్తా ఆవిరయ్యింది.

పాలవాడి మాటలు పదేపదే చెవుల్లో గింగురుమన సాగాయి.

ఆలోచిస్తూ నడుస్తున్నాడు.కాళ్ళు అతని ప్రమేయం లేకుండానే రాజారావు ఇంటికేసి మలుపు తిరిగాయి.

ఆలోచనల్నించి బైటబడిన తర్వాత గాని ఆ విషయాన్ని గమనించలేకపోయాడు.

అర్థమైన వెంటనే వెనుదిరిగాడు.

తనిప్పుడు ఆయన కళ్ళబడే వూహే అర్థం లేనిదిగా అన్పించింది.

కనిపిస్తే మాత్రం వదలడు.

విస్కీ మత్తులో మాట్లాడినట్లు మాట్లాడకపోవచ్చు. ఏదేమైనా...అడవి పొలాన్ని గురించి వినవలసి వస్తుంది.

అంత ఓపిక తనకు లేదు.

నేరుగా వెంకటేశ్వర థియేటర్ వద్దకెళ్ళాడు.

అక్కడ గుమిగూడిన కొత్త కూలీల్లో కలిశాడు.

తనకు తెలిసిన మేస్త్రీనొకన్ని పట్టుకొని గోడలకు నీళ్ళుపట్టే పనిని దొరికించుకున్నాడు. నాలుగంతస్తుల బిల్డింగ్ అది. ఇటీవలే పూర్తయినట్లుంది.

తను నీళ్ళు పడుతోంటే ఓనర్ కూడా వచ్చి చూసి, మేస్త్రీ తో మాట్లాడి వెళ్ళాడు.

బేల్దారులు ఏదో పన్జేసుకొంటున్నారు.

మధ్య మధ్యన తను కూడా వాళ్ళకు సహాయం చేయవలసి వస్తోంది.

మాటల సందట్లో తెలిసింది. బిల్డింగ్ ఓనర్‌కి ఇదే కాకుండా ఇట్లాంటివి మరో పదిదాకా వున్నాయని. అంటే... తమ వూరులాంటి చిన్న పల్లెలు రెండు కలిసి జీవించేటన్ని గృహాలు...

ఒక మనిషికి ఇన్ని కొంపలా?

ఇలాంటి విషయాలు వింటున్నప్పుడు శివునికి కొంత ఆశ్చర్యం కలుగుతుంది.

ఒక మనిషికి తన కుటుంబంతో కలిసి జీవిం చేందుకు ఒక ఇల్లు చాలు. ఆ ఇంటిని శుభ్రంగా ఉంచు కొంటే చాలు. దాన్ని అందంగా తీర్చిదిద్దుకొంటే చాలు. ఆ యింటితో.. ఆ గోడలతో, కిటికీలతో, ద్వారబంధా లతో, మొక్కలతో, కాంపౌండ్‌తో అనుబంధం పెంచు కుంటే చాలు. తన యింటి మీద మమకారం పెంచుకోవ టమంటే అందులో నివసించే తన కుటుంబం మీద మమకారం పెంచుకొన్నట్టు... సాయంత్రమయ్యేసరికి ఎక్కడున్నా సరే తనయిల్లే తనను అయస్కాంతంలా లాక్కొస్తుంది. ఆ ఆకర్షించే మమకారం మనిషిలో కలు గుతుంది. తన యింటిలో, తన మంచం మీద, తాను పడుకుంటే అంతులేని స్వేచ్ఛ. తిరుగులేని భద్రతా భావం అనుభూతికి వస్తుంది.. కానీ..యిన్ని కొంప లున్నప్పుడు ఏ యింటి మీద మర్లు పెంచుకోగలడు? సాయంత్రాలు తనకేసి లాక్కొనేందుకు ఏ యిల్లు ప్రయ త్నిస్తుంది?

ఆ విషయమే అర్థం కాలేదు శివునికి.

బహుశా సృష్టిలో ఏ ప్రాణి అయినా తను నివసిం చేందుకు ఒకే గూడు నిర్మించుకొంటుంది. కొత్త గూడును నిర్మించుకోవటమంటే పాతదాన్ని అది వదిలే

**సరోజమ్మ కూతురు గౌరిని ఆ రౌడీ తమ్ముడు వీరారెడ్డి నుండి కాపాడాలి. ఇప్పుడు శివుడికి ఇదొక్కటే ఆలోచన. ఆమెను లేవదీసుకుపోవాలంటే వాగులు, వంకలు, చెరువులు, దరువులు నిండే ఒక్క వాన కురియాల. అదే శివుడి ఆలోచన. కానీ వీరారెడ్డి కొత్త ఎత్తు వేశాడు. అక్క ఇంట్లోనే మకాం వేసి గౌరితో సంసారం చెయ్యాలని. అయితే సుబ్బారెడ్డితో కలిసి వెళ్ళి వాణ్ణి చితకబాది రావాలని నిర్ణయించుకున్నాడు శివుడు.**

సినట్టే లెఖ్ఖ. మానవుడు మాత్రమే బహుళంగా గూళ్ళు నిర్మించుకొంటున్నాడు. అన్నిటినీ స్వంతంగా భావి స్తున్నాడు.

ఏవీ అతని హృదయానికి దగ్గరగా రావటం లేదు. అన్నిటినీ ప్రేమిస్తున్నాననుకొంటున్నాడు.

## త్యాగమూర్తివమ్మా....!



అతిలోక సుందరి శ్రీదేవి తను ఇంకా యంగ్‌గానే వున్నానని అనుకోవడమే కాదు, మిగతావారిని కూడా అలాంటి భ్రమలోనే వుంచాలన్న ఉద్దేశంతో చిట్టిపొట్టి డ్రస్‌లతో సాక్షా త్కరిస్తూ వుంటుంది. ఇక సినిమాల విషయా నికి వస్తే సినిమాల్లో తనదే మెయిన్ రోల్ అయి వుండాలన్న కండిషన్‌తో పాటు మరికొన్ని కండి షన్లు కూడా పెడుతోందట! ఆమె కండిషన్లతో విసిగెత్తిపోయిన బాలీవుడ్ జనం ఆమె వైపు చూడడం మానేసారు. పాపం ఓ నిర్మాత ధైర్యం చేసి శ్రీదేవి కూతురు జాహ్నవిని హీరోయిన్‌గా పెట్టి ఓ సినిమా చేయడానికి ముందుకొచ్చాడు. అందులో శ్రీదేవిని అక్కగా వేయమని కోరాడు. మామూలుగా అయితే అలా అడిగిన నిర్మాతను శ్రీదేవి ఆమడ దూరం తరిమి కొట్టేది. కానీ కూతురి కెరీర్ కోసం...ఆమెను హీరోయిన్ చేయడం కోసం తను అక్క పాత్రకు ఓకే చెప్పే సిందట! కాకపోతే వీటితో పాటు కొన్ని కండి షన్లు పెట్టిందట! అవన్నీ మామూలే! అని ఆ నిర్మాత లైట్ తీసుకున్నాడని సమాచారం! కూతురి కోసం త్యాగం చేసిన తల్లిగా శ్రీదేవి పేరు బాలీవుడ్ చరిత్రకు ఎక్కుతుందని సినీ జనాలు అంటున్నారు.

దేన్నీ ప్రేమించటం లేదు.

తనకెందుకో ఇట్లా బిల్డింగులు కట్టుకొని ఆస్తులుగా భావించుకునే వాళ్ళకూ, రాజారావులా వందల ఎక రాలు సంపాదించుకున్న వాళ్ళకూ దగ్గర సంబంధం ఉన్నట్లుగా అనిపిస్తోంది.

రెండు దారులూ అక్రమార్జనకు సంబంధించినవే అయినప్పుడు, నేల తల్లి రాజారావు లాంటి వాళ్ళ మీదనే ఎందుకు ప్రతీకారం తీర్చుకొంటోంది?

దానికొక్కడా సమయం రావాలేమో!

అవకాశాలు దొరకాలేమో!

ఆలోచించి ఆలోచించి తల పొటెత్తింది అతనికి.

నీళ్ళు పైపును దగ్గరగా తెచ్చుకొని, తల బాగా కిందకు వంచి జుట్టంతా తడుపుకొన్నాడు.

తర్వాత టవల్‌తో తుడుచుకున్నాడు. పనయి పోతూనే నేరుగా తన ప్రాంతానికి దారిబట్టాడు. దారంతా ఆలోచనలే.

ఎక్కువగా గౌరి గురించే. ఆమె ఒక అందమైన పెంపుడు చిలుకలా, వాడు.. రౌడీగాడు ఒక క్రూరమైన డేగలా...

డేగ రెక్కల చప్పుడు ఎప్పుడవుతుందో, ఎప్పుడు వాలుతుందో, అమానుషంగా ఎప్పుడు దాడిజేస్తుందో అర్థంకాని పరిస్థితి. తాము ఇంటివద్ద లేని యీ పగటి పూట దాడి చేసిందో ఏమో? కొంత టెన్షన్‌కు గురయి వేగంగా నడవటం ప్రారంభించాడు. అంగడింటిని దూరాన్నించే గమనించాడు. తలుపేసి ఉంది. నొసలు ముడివడ్డాయి. గుండెల్లో దడ పెరిగింది. గేటు తీసుకొని లోపలికెళ్ళాడు.

తలుపుమీద చేయి వేసి నెట్టాడు.

ఇంట్లో మంచమ్మీద పడుకొని వున్న సరోజమ్మ తలెత్తి చూసింది.

అతని కళ్ళు అటు ఇటు తారట్లాడాయి. గౌరికోసం. కన్పించలేదు.

"ఏందిక్కా యీ జాంకాడ వాకిలేసి పండు కొన్నెవ్?" అంటూ ఆమెకేసి చూసి ఉలిక్కిపడ్డాడు.

ఏడ్చి ఏడ్చి ఆమె కళ్ళు ఉబ్బి ఉన్నాయి.

కనుకొలుకుల్లోంచి కన్నీటి చుక్కలు ఇంకా జారు తున్నాయి.

అతని మనస్సు కీడు శంకించింది.

డేగ వచ్చి వాలినట్టుంది.

తన్నుకు పోయిందేమో చిలుకను?

గుండెలు లబ లబలాడాయి.

చొరవచేసి గబ గబ దొడ్డి వాకిలి దాకా వెళ్ళాడు.

దొడ్లోకి చూశాడు.

మందార చెట్టు పక్కన నిల్చుని దాని ఆకులు గిల్లుతూ దీర్ఘాలోచనలో మునిగివున్న గౌరి కన్పించ గానే "అమ్మయ్య!" నిట్టూర్చాడు.

ఆమె తలదిప్పి అతనికేసి చూసింది.

వెంటనే వెనుదిరిగి తలవాకిటి వద్దకొచ్చాడు.

అంత దుఃఖంలోనూ అతని ప్రవర్తన సరోజమ్మకు కొంత ఆశ్చర్యంగానే తోచింది.

"నీ యేడుపుజూసి భయమేసిందిక్కా! ఆయప్ప వొచ్చిండేమో, అన్నెంత పన్జేసిండేమోనని..."చెప్పాడు.

ఆమెకు అర్థమైంది.

ఆడవాళ్ళుండే ఇంటిలోపలికి, ఏకాంతపు పెరట్లోకి పరాయి మగాడు చొరబడటం తప్పనే భావనకన్నా, వాళ్ళు ఏదైనా ఆపదలో పడ్డారేమోననే ఆత్మీయమైన ఆతృత ఒకటి అతన్ని ముంచెత్తింది కాబట్టే చొరవగా ఇంట్లోకి వెళ్ళగలిగాడు.

అతని ప్రవర్తన వెనక నేనున్నానని ధైర్యం చెప్పే అండ ఒకటి కన్పించి ఆమె గుండె జలదరించింది.

# పిల్లలు వద్దనుకుందట!



సినిమాల్లో తప్ప నిజజీవితంలో పిల్లల్ని కనే ఆలోచన కరీనాకు లేదని అంటున్నారు. ఇప్పుడు ఈ టాపిక్ ఎందుకొచ్చిందీ అంటే... కరీనా నటిస్తున్న ఓ సినిమాలో ఆమె గర్భవతిగా కనిపించాలి. ఈ స్టిల్స్ చూసినవారందరూ కరీనా నిజంగానే తల్లి కాబోతోందని భావించారు. చివరికి అవి సినిమా స్టిల్స్ అని తెలిసి నిరాశకు గురయ్యారట! నిజజీవితంలో కరీనా తల్లి కాకూడదని నిర్ణయించుకుందట! ఈ వార్త కరీనా అభిమానులకు కొంత నిరుత్సాహం కలిగించేదే! దీనికీ ఓ కారణముందట! సైఫ్‌ను పెళ్ళిచేసుకున్నా కానీ, మతం మారడానికి కరీనా అంగీకరించలేదు. కరీనా మతం మారకపోతే సైఫ్ ఆస్తిలో కరీనా పిల్లలకు వాటా వుండదు. ఇప్పుడు తొందరపడి పిల్లల్ని కనేస్తే ఆ తరువాత బాధపడాల్సి వస్తుందన్న ఉద్దేశంతో కరీనా పిలల్ని వద్దనుకుందట! సైఫ్‌కు ఆల్‌రెడీ వున్న పిల్లల్నే చక్కగా చూసుకుంటే సరిపోతుందని తన సన్నిహితుల వద్ద అంటోందట!

కళ్ళంత నీళ్ళుబికి చెంపల మీదకు జారాయి.

"ఏమైందిక్కా?" అతని గొంతు నిండా ఆత్రుత.

"వాడు రాలేదు. వాని మాసిని పంపిండు..." గొంతు బొంగురుపోయింది.

"ఆ...పంపుతే..." "రెండు మూడ్రోజుల్లో వాడొస్తాడంట. ఇంట్లోనే వుంటాడంట. పోడంట. ఆ పిల్లతో సంసారం జేస్తాడంట." దుఃఖంతో గొంతు పూడుకుపోయింది.

కొత్త ఎత్తుగడ... తెలివైందే..పెను సమస్యే.

కొంత సేపు ఆలోచిస్తూ కూచుండిపోయాడు.

ఆమెను ఏవిధంగా ఓదార్చాలో ఎట్లా అమెకు ధైర్యం చెప్పాలో అర్థం కాకుండా వుంది.

తమ్ముడిగా అక్క యింటికి రావొచ్చు.ఎవరి అభ్యంతరం ఉండదు.

వచ్చింతర్వాత ఎవరు అభ్యంతర పెట్టినా ఇల్లు దాటడు.

ఎవరూ ఏం చేయలేరు.

గదికి వెళ్ళగానే సుబ్బారెడ్డిని పక్కకు పిల్చి విషయమంతా చెప్పాడు శివుడు. "ఒరే బావా! నీ సాయం కావాల్రా!" అన్నాడు.

'ఏమి'టన్నట్టుగా తలెగరేశాడు సుబ్బారెడ్డి."వాన్ని ఏసాజ్జాంరా!"

"అంటే..."

"కాలో చెయ్యో విరిచేసి వజ్జాం..."

కొంతసేపు ఆలోచించాడు సుబ్బారెడ్డి.

"ఎక్కడుండేది తెలీదంటివి?" అన్నాడు.

"రేపో మాపో వాని మాసి ఎవుడోకడు రాడా! వాన్ని ఎంటబడి కనిపెడ్తే... అసలోడు దొరుకుతాడు గదా!"

"మనం ఎవురమైందీ తెలీకుండా కొట్టిరావాల.. అంతేగదా!"

"అంతే"

"అయితే నేను రెడీ. వాని పీడ విరగడైతే సరోజమ్మ కుదురుగా బతుకుతాది గదా!.. కానీ మరి... పచ్చి బడితెలు రెండు తయారుజెయ్యి..."

"తుమ్మకర్ర సరిపోదా?"

"మూరెడు పొడవు చాలు...వీపున చొక్కాకింద పెట్టుకొని పొయ్యేంత పొడవు. దెబ్బకు వాని కాలో చెయ్యో విరిగి పడాల..."

సుబ్బారెడ్డి సహకారం శివునికి చాలా హుషారునిచ్చింది.

సన్నగా పాడుకొంటూ వంటపనికి దిగాడు. భోంచేసేటపుడు రౌడీ వీరారెడ్డి కొత్త ఎత్తుగడ గురించిన చర్చ జరిగింది. ఎవురేం పీకలేరు..." గుడ్డి రామయ్య అన్నాడు.

"అవునవును... ఆయమ్మిని ఎత్తకపోవడమో, యీడ్చకపోవడమో అయితే ఎవురమైనా అడ్డంపోవచ్చు.. ఇదట్లా కాదే..."పుల్లయ్య అన్నాడు.

అందరికీ బాధగా ఉంది.

రంగస్వామి దగ్గరకెళ్ళాడు సుబ్బారెడ్డి.

"నిన్న నువ్వేందో అంటావుంటివి సూడూ! మొలతాడు కట్టిన మొగోడు కావాలనా? లేడనా! సరోజమ్మ కూతుర్ని లేపకపొయ్యే వాడే మొగోడయితే.. మా వాల్లల్లో ఒక మొగోడుండాడు..." చెప్పాడు చిరునవ్వుతో."ఎవుర్నాయినా?""ఇడుగో.. మా బామ్మర్ది.."

అంటూ శివున్ని జబ్బపట్టి ఆయన ముందుకు లాగి నిలబెట్టాడు. ముసలాయన ఎగాదిగా చూశాడు."ఏమబ్బీ నిజమేనా?" అన్నాడు. "ఊరకలే పెద్దయ్యా!" శివుడు సిగ్గుపడ్డాడు."నిన్న కూస్తివి గదరా" సుబ్బారెడ్డి నిలదీశాడు."వాన రావాల గదరా బావా!"

"అదీ సంగతి పెద్దయ్యా!" చెప్పాడు సుబ్బారెడ్డి.

రంగస్వామికి అర్థం కాలేదు.

"ఏందబ్బీ మీ గోల?" అన్నాడు.

"పెద్ద వాన రావాల్నంట.. వాగులు వంకలు పారాల్నంట..సెరువులు దొరువులు నిండాలంట...అప్పుడు లేవదీసకపోతాడంట సరోజమ్మ కూతుర్ని..."బోసినోటితో విరగబడి నవ్వాడు రంగస్వామి.

మీసాలు సవరించుకొని మరోసారి నవ్వాడు.

"ఒరే నాయనా గట్టిగా అనగాకంర్రా! ఆయమ్మ యిండే మనసు నొప్పెట్టుకొంటది. కూలిమాసులగ్గూడా నా కూతురు సులకనైందెని బాధపడ్తది" చెన్నయ్య అన్నాడు.

"మేమేమన్నెం చిన్నాయనా! నిన్న యీ పెద్దయ్య అన్నె మాటకు ఇప్పుడు జవాబు చెబుతాంటిమి... అంతే.." సుబ్బారెడ్డి చెప్పాడు.

శివుడు ఆలోచనల్లో పడ్డాడు.

నిజమేనేమో! తమను గురించి అలాగే స్పందిస్తుందేమో!

తనన్న మాట గౌరి చెవులబడితే?ఆమె పరోక్షంలో ఆమెను గురించి మాట్లాడుకోవడం తప్పే. అందులోనూ ఆమె జీవితంలోని ఒక ముఖ్య ఘటనను గురించి మాట్లాడటం..

పడుకొన్నాక చాలాసేపు నిద్రబట్టలేదు.

అవే ఆలోచనలు....

మెల్లగా కళ్ళు మూతలు పడ్డాయి.

నిద్రనిండా కలలు...కలల నిండా ఆమె రూపం.. అవే చూపులు...అదే ఎత్తు...అదే నడకం ఆమే...

వస్తున్నాడు అతను...రౌడీ వీరారెడ్డి... ఆమె కోసం వస్తున్నాడు. ఆమెను పట్టుకోవాలని. అతని దృష్టంతా ఆమె నడుమ్మీదే. రెండు చేతులా దొరికించుకోవాలనే. తను వెంటబడ్డాడు. బడితె తీసుకుని రౌడీని తరుముతున్నాడు. అంతలో పదిమంది దాకా రౌడీలు. "ఒరే బావా! వడిసెల అందుకోరా...కొట్టంర్రా నా కొడకల్ను.. దెబ్బకు తిరిగి పడాల..."కేకలేస్తున్నాడు తను. తనవాళ్ళంతా వడిసెల రాళ్ళతో విరుచుకు పడ్డారు. తను అరుస్తూ హుషారు చేస్తున్నాడు. తనవాళ్ళు విసిరే రాయి ఒకటి వచ్చి తన తొడకు తగిలింది...ఇంకొకటి..మరొకటి..దెబ్బ...........

(ఇంకావుంది)



# ఒక్క వాన చాలు

8

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

## యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

దెబ్బకు మెలకువ వచ్చింది.

ఎదురుగా సుబ్బారెడ్డి తన తొడకేసి అర చేత్తో పెరుకుతూ.

అటు ఇటు చూశాడు.

చాలా మంది లేచి కూచుని వున్నారు.

కలవరించినట్టుంది తను. కేకలేశాడు కాబోలు.

ఎవరో తిడుతున్నారు.

సిగ్గుతో తలొంచుకున్నాడు.

తర్వాత చాలా సేపటిదాకా నిద్ర పట్టలేదు.

తెల్లారితే ఆదివారం.

పనికి సెలవు.

నాలుగ్గంటలకు లేచాడు.

ఎర్రముక్కపల్లె సెంటర్‌కు వెళ్లాడు.

టీ కొట్టు దగ్గర కదలిక మొదలైంది.

మరో అర్ధగంటకు రోడ్డు మీద జనాల ఉదయ కాలపు నడక కదిలింది.

కదిలే జనాన్ని చూడటం అతనికెంతో ఇష్టం. జన ప్రవాహం.. చల్లటి వాతావరణంలో రోడ్డుమీద మౌనంగా కదిలిపోతూ ఉన్న జనాన్ని అదేపనిగా చూడ బుద్ధవుతుంది.

రెండు వారాల్నించి ఆదివారం ఉదయం అతను చేసే పని అదే.

ఆడా మగా నడుస్తున్నారు.. ఉదయపు నడక... శరీరాల్ని తగ్గించుకునేందుకు నడిచే నడక.. అందమైన, బంగారు రంగుతో నిగనిగ మెరిసే శరీరాలు అంత చలి పొద్దులలోనూ - నడుము వొంపుల మీదా, మొహం మీదా చిరు చెమటలు పడుతోండగా పట్టుదలగా కదిలే శరీరాలు.. మోతాదుకు మించి పెరిగిన పిరుదులూ, తొడలూ, ఉదరమూ అదనపు కండరాలు లయగా కదలుతోండగా నడిచే మనుషులు.. పెదాలు బిగబట్టి నడిచే వాళ్ళు... ఇంట్లో టీవీల ముందు కూచుని కూచునీ, ఆఫీసుల్లో టేబుళ్ల ముందు వొంగునీ, మోతాదుకు మించి తినితినీ సంపాదించిన కండరాల్ని కరిగించు కొనేందుకు పొద్దున్నే యీ అగచాట్లు...

వాళ్లను చూస్తున్న కొద్దీ వాళ్లు మనుషులుగా కన్పించటం మాని, దారెంట గునగున నడిచే మాంసపు ముద్దలు దర్శనమిస్తాయి అతనికి. వెంటనే కడుపు లోపల్నించి నవ్వు తన్నుకొస్తుంది. మనుషుల్లేని తావుకు వెళ్ళి రోడ్డుకు అటువైపు తిరిగి కడుపారా నవ్వుకొంటాడు. నవ్వుతూనే వాళ్లతో కలిసి నడుస్తాడు. వేగంగా నడుస్తూ అందర్నీ సులభంగా దాటుకుపోయి మళ్ళీ నవ్వుకొంటాడు. ఎంత వేగంగా నడిచినా తనకు చెమట పట్టడం లేదు. ఆయాసం రావటం లేదు-వాళ్ళకులా. అక్కడికీ సెంటర్ దాకా పరుగెత్తి, మళ్ళీ వెనక్కి తిరిగి తను నడుస్తూ దాటిన వాళ్లను మళ్ళీ దాటుకెళ్లాడు. చల్ల పొద్దున హుషారుగా వుంది. మరింత దూరం పరుగెత్తాలనిపించింది. అప్పటికే బాగా తెల్లారి తూర్పు ఎర్ర బారుతూ వుంది.

పరుగెడుతూ ఉన్నాడు. ఎవరెవరో ఎదురవుతున్నారు. ఇంకెవరెవర్నో తను దాటుకు పోతున్నాడు.

ఆయన్ను ముందుగా చూల్లేదు. రెండు బార్ల దూరంలో సడన్‌గా ఎదురయ్యాడు. మొహం చూసేసరికి అర్థమైంది రాజారావని. ఆయన కూడా తనను చూశాడు.

ఆయనే ఆగి కర్ర అడ్డుంచాడు.

ఆగక తప్పలేదు శివునికి.

వెనక్కి తిరిగి జారుకునేందుక్కూడా అవకాశం లేదు.

"నీగ్గూడా టౌను బుద్ధులొచ్చినట్టుండాయే!" అన్నాడు నవ్వుతూ.

"ఏం లేదయ్య! ఊరకే.."

"అయితే రా.. " అంటూ దగ్గర్లోని టీ కొట్టు వద్దకెళ్ళి రెండు టీ చెప్పాడు.

"రెండ్రోజుల్నించి ఇంటికాడ లేను. ఉండుంటే కలిసేవాన్ని..." చెప్పాడాయన.

టీ అందుకొని పెదాలతో పీల్చుతూ.."మొన్న రోంత ఎక్కువైందిబ్బీ! ఏదేదో అన్నేనంట గదా! మనస్సులో పెట్టకోమాకు..." అన్నాడు.

శివుడు ఆశ్చర్యపోయాడు.

సంజాయిషీ ఇస్తాడనుకోలేదు.

"పెద్దోనివి ఒక మాట అంటే మాత్రం తప్పేముందిలేయ్యా!" అన్నాడు.

కొంతసేపు లోకాభిరామాయణాలు మాట్లాడిన తర్వాత అసలు విషయంలోకి వచ్చాడు రాజారావు.

"పొలం సంగతి గుర్తొస్తే చాలు గుండెల్లో దడబుడ్తాంది శివుడూ! జీవితాంతం కూడబెట్టిన సొమ్మంతా ఆ మిట్టలో పోసినా. ఫలితాన్ని కండ్ల జూడలేకపోతాండా. కొడుకు దృష్టిలో కూడా చులకనైనా" చెప్పాడు.

"అన్ని సంగతులూ ఆ దేవుడే చూస్తాంటాడులే పెద్దయ్యా! ఎవురికీ అన్యాయం జెయ్యడులే..." సముదాయింప చూశాడు.

"దేవున్ని నమ్ముకొని కూచుంటే అక్కడ పొలం అడవిగా మారడం మానుకుంటదా నాయినా! ఏడాది ఏమారితే నా పొలాన్ని నేను కనుక్కొంటానా?.. అందుకే నాయినా నిన్ను బంగపడేది.. నీకెంత కావాల్నో చెప్పు.. నెలకింతనా? సంవత్సరానికింతనా? ఎంతో చెప్పు. అగ్రిమెంటు రాసుకుందాం. అవస



రాలుంటే అడ్వాన్స్ కూడా తీసుకో.. ఎంత మంది కూలోల్లనయినా పెట్టుకో.. మీవాల్లనందర్నీ ఎంతయినా ఖర్చు చేయి. చెట్లు కాపుకొచ్చేందాకా నిలబడు...''

మౌనంగా ఉండిపోయాడు శివుడు.

''కరంటు సక్రమంగా వదలడం లేదు. ఒక మోటారు పన్జేస్తే ఇంకో మోటారు కాలిపోతాంది. ఇవన్నీ చూసుకోవాలంటే మొక్కుబడి కూలోల్లతో అయ్యే పనికాదు. ఇంటి మనిషిలా పన్జేసేవాడు కావాల. నువ్వయితే సరిపోతావు. నీకంటే సమర్థుడు నాకు దొరకడు. ఆలోచించు నాయినా!.. బాగా ఆలోచించుకో...

తలెత్తాడు శివుడు.

''అంతే పెద్దయ్యా! బోరు, మోటారూ, కరంటూ.. వీటిని నమ్ముకొంటే ఇట్లనే వుంటది. వానరావాల.. ఒక్క వాన.. పదనువాన.. వానొస్తే గద పెద్దయ్యా!''

అతని కేసి ఓసారి తదేకంగా చూసి అక్కణ్నించి కదిలాడు రాజారావు.

శివున్ని ఎట్లా అంకెకు తెచ్చుకోవాలో అర్థం కాకుండా వుంది.

వ్యవసాయదారుల్లో ఆణిముత్యం లాంటివాడు శివుడు. తను పెట్టిన పెట్టుబడి సత్ఫలితాన్ని ఇవ్వాలంటే అతన్ని తన మార్గానికి తెచ్చుకోక తప్పదు. సర్వశక్తులు ఒడ్డి మార్గాన్ని వెతకాలి.

ఆలోచిస్తూ ఉంటే అతన్ని లొంగదీసుకోవడం అంత సులభం కాదేమో అనిపిస్తోంది.

మామూలు పద్ధతుల ద్వారా అతను తన దారికి రాడు. ఏదొక అసాధారణ సంఘటన జరిగితే తప్ప.

మింటికి మంటికి ఏకధారగా వానకురిస్తే తప్ప. అయన తన్ను వదిలేలా లేడని శివునికి కూడా అన్పిస్తూ వుంది.

అటుదిరిగి ఇటుదిరిగి గదికి వెళ్ళే సరికి గుడ్డి రామయ్య ఒక ప్రతిపాదన పెట్టి వున్నాడు–పచ్చళ్లు తిని తిని నోరు బిరుసెక్కిందనీ, కోడి మాంసంతో నాలుకను బతికించుకోవాలనీ.

కొందరు 'సై' అన్నారు. మరి కొందరు ముక్కుతూ మూలుగుతూ ఒప్పుకొన్నారు.

మాంసం కంటే కోణ్ని తెచ్చుకొని కోసుకోవడం వల్ల ఎక్కువ కూర పడుతుందని తీర్మానించి రెండు బ్రాయిలర్ కోళ్లను కొనుక్కొచ్చారు.

చెన్నయ్య, పుల్లయ్యలు గొణుక్కొంటున్నారు. ''ఇంటికాడ పెండ్లాం పిల్లోల్లు కూటికీ నీల్లకే గతిలేక పడుంటే మనం కూరాకు తెచ్చుకొని తిండమేమీ బాగలేత్తి '' –అని.

గురయ్య తిట్టాడు ''ఇద్దరూ పీనాసి నాకొడుకులే'' అని.

''మీకేం సవ్వనా కొడుకులు.. సియ్యల కూడుదిని సవ్వగొడ్లాల పండుకొంటరు. మాకట్లగాదే. సుక్క గొంతులో దిగంది ముక్క పంటి కింద నమల బుద్ధిగాదే... సుక్కకు లెక్కొడ దేవాౖలా నాకొడకల్లారా!'' పుల్లయ్య అన్నాడు.

## జరిగిన కథ

వర్షాలు కురవకపోవడంతో రైతులు వ్యవసాయం మానేశారు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టారు. అలాంటివాళ్ళల్లో శివుడు కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పని లేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివుడు. తనను అర్థం చేసుకున్న రాజారావు ఇంట్లో తోటపనికి కుదిరాడు. ఇన్నాళ్ళకు 'ప్రాణమున్న పని' చేశానంటూ మనసారా ఎంతో తృప్తి పడ్డాడు శివుడు. యజమాని రాజారావు శివుడి పనితీరుకు ముచ్చటపడి తన 200 ఎకరాల తోటను గాడిలో పెట్టమని అడిగితే శివుడు తిరస్కరిస్తాడు.

ఇంట్లోనే మకాం వేసి గౌరితో సంసారం చేస్తానని ఆమె తల్లి సరోజకు వీధిరౌడీ తుది హెచ్చరిక జారీ చేశాడు. గౌరిని ఎలాగైనా కాపాడాలని తీవ్రంగా ఆలోచిస్తూ నిద్రపోయాడు శివుడు. ఇంతలో అతణ్ణి ఎవరో బాదటం మొదలుపెట్టారు. ఆ తర్వాత...



## ఈ వారం కవిత

# ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతున్నావు!

నాన్నా!
నగానికి పైగా జీవితం గడిచాక
ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతున్నావు
ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి
కలిస్తేనే ఒకరోజవుతుందని తెలుసు కాని
స్వార్థం, అసూయ, కపటం, అబద్ధం
కలగలిపితేనే నేడొక మనిషని
ఒకప్పుడు నువ్వు చెప్పింది గుర్తుకు వచ్చి
ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతున్నావు

ప్రశ్నలెన్నైనా
సమాధానం ఒకటే ఉంటుందని
ఆత్మీయుల్లా ఎందరు కనిపించినా
అనురాగం ఒకటే ఉంటుందని
ప్రతి పలకరింపుకు అర్థం
పల్లకీలో ఊరేగించడమేనని తెలుసుకున్నాక
ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతున్నావు

నువ్వు అంటేనే ఆశీర్వాదం
నేనంటేనే శాపమై
ఏ ఎండకా గొడుగు పట్టడమే జీవితమన్న వారి
ఉనికినే ఉరవతల వదిలేసి
ఆశల పందిరి చిల్లులు పడినా ఆశయాలవైపే
నడవాలని
ఆకలిని మరొకరికి అవకాశంగా ఇవ్వకూడదని
నగానికి పైగా జీవితం గడిచాక
ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతున్నావు!

నా గుండెలో నిన్నటివరకు
నా కోసమే నేనున్నానని అనుకున్నాను
బతుకు సాయంత్రపు గూటిలో
కొడిగట్టే దీపం తాలుకు మసిని గుర్తించి
ఆ మసి గతంలో వెలిగిన దీపం తాలుకేనని
చేతివేళ్లు నల్లగా మారినప్పుడు
ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతున్నావు!

ఎన్నో ఉదయాలు
ఎన్నెన్నో సాయం సంధ్యలు
మరెన్నో ఒంటరి రాత్రులు
పరిచయం లేని నడి రాత్రులు
కన్నీటితో తలగడ తడిసి గమనించి
నాపై చూపిన నీ కోపంలో ఎంతో ప్రేమ ఉండేదని
గ్రహించి
ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతున్నావు

ఈ జీవితానికి ఎందుకో
సరికొత్త పేజీలా ఉందీ పూట
తరచి చూస్తే నా పుటలన్నింటిలో
నీ అచ్చాదనలే ఉన్నాయి
నిజం నాన్నా!
నువ్వు ఏనాడైతే నన్ను వదిలి వెళ్లి
నా కన్నీటి బిందువులో చేరిపోయావో
ఆ రోజు నుంచే ఎవరికీ ఏమి కానట్లు
సాగిపోతోంది మనదైన ఇంటి నావ!
నావ కదలాలంటే నవ్వులు అక్కర్లేదు
చేతిలో నువ్వులుంటే చాలని
జీవితం నగానికి పైగా గడిచిన తర్వాతే
ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతున్నావు!

చిన్నప్పుడు
నా పుస్తకాలలో
నెమలీకలు పిల్లలు పెట్టాయంటే నువ్వు నమ్మలేదు



ఇప్పుడు
నా బతుకు పుస్తకంలో
రంగ రంగుల రెక్కలు
రోజుకో అవతారంతో నాపై దాడి చేస్తూ
నాకు ఏ మాత్రం సంబంధం లేని
పిల్లల్ని తెచ్చి పెడుతున్నాయో!

ఏమైనా
ఎలా జరిగినా నాకు ఆనందమే నాన్నా!
ఇప్పటికైనా
నిన్ను అర్థం చేసుకునే స్థాయిని
అందించి వెళ్లావు!
నువ్వు లేదనేది నిజం కాదని
నన్ను నాకే ఉంచి వెళ్లావు!

–శైలజామిత్ర

వాళ్ల కష్టాలకు అందరికీ నవ్వొచ్చింది.

కోణ్ని బొచ్చూడవటం, కాల్చటం, కోయడం, కూరొం డడంతోనే పొద్దుటి పూటంతా జరిగిపోయింది.

సియ్యలొచ్చి తమ చేత లెక్క ఖర్చుబెట్టించినారని తిట్టుకొంటూనే ఇద్దరూ కలిసి క్వార్టర్ మందుబుడ్డి తెచ్చు కొన్నారు చెన్నయ్య, పుల్లయ్యలు.

'లెక్కంతా పాయనే' అని గొణుక్కొంటూనే ఒక మూల వొద్దికగా కూచుని పులుసు నాక్కొంటూ చెరిసగం తాగారు. కై పెక్కలేదని తిట్టుకొంటూనే కడుపునిండా సియ్యల కూడు తిన్నారు.

అందరూ పడకేశారు.

ఉన్నట్టుండి చెన్నయ్య గొంతు విప్పాడు.

''ఈ నాకొడుకులకు కైపెక్కినట్టుంది. ఇంగేడ నిద్ర బోనిచ్చారూ!'' గుడ్డిరామయ్య గొణిగాడు.

చెన్నయ్య గొంతు మరింత పెంచాడు.

పడుకొని కళ్లు మూసుకొనే కాళ్లూపుతూ వున్న పుల్లయ్య కాస్తా లేచి కూచున్నాడు. ''కానీ.. పాడూ.. గట్టిగా పాడూ....'' అన్నాడు.

చెన్నయ్య కూడా లేచి కూచున్నాడు.

నడుముకు టవల్ కట్టుకొని అడుగులు తొక్కటం మొదలెట్టాడు పుల్లయ్య. తమ కాళ్లెక్కడ తొక్కుతాడోనని భయపడి అందరూ గోడలకు సర్దుకొన్నారు. చెన్నయ్య నోటినుంచి కులుకుడు భజనపాట ఎగిసింది.

''బయనపల్లె బోయేరా
విత్తనాలు దెచ్చెరా
బయలంత జల్లెరా
భలె పచ్చనాయెరా..
తందన్న తానే తందనాన ...తా...
నందన్న నానె తందనాన..

గొంతు పెంచాడు చెన్నయ్య.

అడుగులు వడిగా వేస్తున్నాడు పుల్లయ్య.

ఒక్కాకు వేసెరా..ధిం తినక ధిం తినక
రాండాకు లేసెరా.. ధిం తినక ధిం తినక
ఒక్కాకు వేసెరా రెండాకు లేసెరా
మూడాకు లేసెరా భలె పచ్చనాయరా
తందన్న తానే తందనాన''

ఇద్దరూ అడుగులు తొక్కేందుకు తిరుక్కొన్నారు.

ఎవరికీ నిద్రబట్టలేదు.. పడుకోబుద్ధి కాలేదు.

యువకులు కూడా వాళ్లతో కలిశారు.

వాళ్ల అడుగుల సవ్వడులు వీధంతా విన్పిస్తున్నాయి.

మరికొంతసేపు హుషారు పడి ఎక్కడి వాళ్లక్కడ సర్దు కున్నారు.

మ్యాట్నీ టైమవటంతో శ్రీనుతోటి మరో ఇద్దరు సిని మాకెళ్లారు.

శివునికి నిద్రబట్టలేదు.

అంగడింటికి వెళ్లాలనిపించింది.

గౌరిని చూసి రావాలని మనసులోపలి పొరల్లో ఎక్కడో కోరిక. ఆమెను కళ్లారా చూసిన అనుభూతి కరవు.

తలొంచుకొని చూపుల్ని పైకెత్తే దృశ్యం తనకు బాగా నచ్చింది.

అలాంటి దృశ్యాలు మరి కొన్నింటిని వెతుక్కోవాలని వుంది.

ఇల్లు దాటి రోడ్డెక్కాడు.

ప్రహరీ గేటు తీసి అంగడింట్లోకి తొంగి చూసే సరికి

సరోజమ్మ కన్పించలేదుగానీ, మిషన్ కుట్టుకుంటూ వున్న గౌరి తలెత్తి వాకిట్లోకి చూసింది.

మాట్లాడాలా? వద్దా? అనే సందిగ్ధత.

ఆమె కళ్లల్లో ప్రశ్నార్థకాలు 'ఏమైనా కావాలా?' అన్నట్లుగా.

''అక్కలేదా!'' అడిగాడు.

''లేదు.. బైటకెళ్లింది''

వెంటనే వెనుదిరిగాడు.

గదికెళ్లి పడుకొన్నాడు.

నిద్రబట్టలేదు.

మరోసారి అంగడింటికి వెళ్లాలనిపిస్తోంది.

రౌడీ వీరారెడ్డి నించి ఏవైనా సందేశాలు వచ్చాయేమో!

ప్రమాదం పయనమై వస్తోందేమో!

కళ్లు మూసికొంటే-కంటి మీదకు కునుకు రానీకుండా అడ్డుపడుతూ సరోజమ్మ కంటిచెమ్మ.

కొంతసేపు రాజారావు ముసలి ఆవేదన.

అన్నినంతా బరకభూములు దిగమింగుతున్నాయిట. అతన్ని బికారిని చేసేందుకు పొలం కుట్రపన్నిందట.

కొడుకు దండిగా సంపాదిస్తున్నాడు. ఆయనకు కూడా చాలినంత పెన్షన్ వస్తుంది. సుఖంగా బతక్క ఎందుకీ అగచాట్లన్నీ? ఇప్పుడైనా మించిపోయింది లేదు. పొలం జోలికెళ్ళకుంటే ప్రశాంతంగా జీవించగలడు.

నేలతల్లి రాజారావు మీద క్రూరంగా కసిదీర్చుకొంటోంది. సందేహం లేదు. డబ్బు కావరంతో తన మీద స్వారీ చేయాలనుకొన్న ముసలాయనకు బాగా బుద్ది చెబుతోంది. పొలం ఒళ్లు విరువులూ, ముసలాయన కంటి తడుపులూ గుర్తొచ్చి లోలోపల నవ్వుకున్నాడు శివుడు.

ఎందుకో ఊరి వద్ద నున్న తన పొలం గుర్తొచ్చింది.

మునుపటి వాన కారున పదనుకో అరబదనుకో సేద్యాలు చేశాడు. తర్వాత ఎత్తేందుకు వాన రాలేదు.

ఊరు విడిచి ఏడాది దాటింది.

అప్పుడప్పుడూ వెళ్లి వస్తున్నాడు. ముసలి తల్లిని పరామర్శించేందుకూ, కళ్లాల్లోని చింత చెట్లనూ, పొలాల్లోని చేలగట్లనూ చూసి వచ్చేందుకు.

పెళ్లి చేసికొమ్మని తల్లి పోరు.

ఈ కరువు కాలంలో ఒక్కడు బతికేందుకే ఇబ్బందిగా వుంది. తాను దూరను సందులేదు. మెడకు డోలెందుకు?

వాన రావాల... భూమి కుమలనానాల.. కరువు జనం కన్నీరంతా కరగాల.. వంకలు ఎగిరెగిరి పడాల.. వాగులు పరుగుల్దీయాల.. కదిల్తే కడుపు చిరుగుతుందేమో అనేంత భయంగా ఎర్రనీటితో నిండిన చెరువులు ఒద్దికగా పడుకోవాల.. అప్పుడు గదా పూరి మీద కోరిక పుట్టేది. పెళ్లిమీద గాలి మళ్లేదీ...

***

రెండు రోజులు గడిచాయి గాని వీరారెడ్డి రాలేదు.

టెన్షన్‌గా వుంది. ఏ క్షణాన్నయినా అతను రావొచ్చనీ, అంగడింటి మీద దాడి చేయొచ్చనీ.

భయంతో కూడిన ఉద్విగ్నత ఒకటి సరోజమ్మ ఇంటి నుంచి వలస కూలీల గదుల వరకు నిర్విరామంగా వ్యాపిస్తూ ఉండిపోయింది.

సాయంత్రం రౌడీ మనిషొకడు వచ్చాడు.

వైవి స్ట్రీట్ వద్ద ఏదో గొడవతో వీరారెడ్డి స్టేషనుకు వెళ్లాల్సి వచ్చిందట. నాలుగైదు రోజుల్లో వస్తాడట. తల్లీ కూతుళ్లు సర్దుబాటయితే గొడవలు కూడా మానుకొంటాడట.

తాత్కాలిక ఉపశమనం.

సమస్య సజీవంగానే వుంది. కోరలు చాచి భయపెడుతూ వుంది.

అతనికిది చివరి నిర్ణయంలావుంది.

గుడ్డి రామిరెడ్డి వెళ్లి ధైర్యం చెప్పి వచ్చాడు తల్లీ కూతుళ్లకు.

శివుడు వెళ్లి వాళ్ల శోకాన్ని తనూ అనుభూతించి వచ్చాడు.

పొద్దున్నే లేచి అందరూ పనికి పోతున్నారు.

పగటి భోజనాల వేళ సరోజమ్మ కష్టాన్ని గురించి చర్చించుకొంటున్నారు.

సాయంత్రం ఇంటికి రాగానే పరామర్శిస్తున్నారు.

శివుడు ఇంకా ఒక స్థిరమైన పనిలో కుదురుకోలేదు.

పొద్దున్నే వెళ్లటం, ఏదొక మేస్త్రీ వద్ద పని చూసుకోవటం.

కేశవులు మేస్త్రీ చేసిన గాయం ఇంకా సలుపుతూనే వుంది.

పల్లెల పట్లా, పల్లె జనం పట్లా, ఎద్దు ముడ్డి పొడుచుకొనే గోచిరాయుళ్ల పట్లా, వాళ్ల చులకన భావం భరించరానిదిగా వుంది.

మధ్యాహ్నం జరిగిన సంఘటన మరీ కలత చెందేట్లు చేసింది.

తను పన్జేసే బిల్డింగు పక్క ఫ్లాట్‌లోనే మరో బిల్డింగ్ నిర్మాణం జరుగుతోంది. అక్కడ పన్జేసే వాళ్లల్లో తమ ఊరి వాళ్లే కాకుండా పక్క ఊరి వాళ్ళు కూడా ఉన్నారు.

అతను కృష్ణయ్య. పక్కూరి బక్క రైతు. యాభై యేళ్ల వయస్సువాడు. బోరుబావి సౌకర్యం లేని సన్నకారు రైతు. కరువు బారినుంచి తప్పించుకొనేందుకు ఎద్దుల్ని, బర్రెల్ని కసాయి వాళ్లకు తోలాడు. అయినా తప్పించుకోలేక పోయాడు. పెండ్లాం పిల్లల్ని ఇంటి వద్ద వదిలేసి తన పొలంలో పనికొచ్చే కూలీల వెంట తనూ కూలీగా టౌనుకొచ్చాడు.

సిమెంటు బస్తా వీపుల మీదేసుకొని మిద్దె తాపల వెంట బరువుగా పైకెక్కుతున్నాడు. మరో నాలుగు మెట్లెక్కితే పైకి చేరుకోబోతోండగా పట్టుజారి తను నిలదొక్కుకొనే క్రమంలో బస్తా జారి నేలబడింది. ఇనుప చువ్వ ఒకటి పొడుచుకొని సంచి చీరుకుపోతూ, సంచిలోని సిమెంటు చాలా వరకూ అక్కడున్న కంకరలో కలుస్తూ పడిపోయింది.

ఆ దృశ్యాన్ని చూడగానే ఉగ్రుడయ్యాడు మేస్త్రి.

ఆదరాబాదరా మెట్లు దిగి చిరిగిన సంచిని సరిగ్గా నిలెత్తి, కింద కుప్పబడిన సిమెంటును ఎత్తి సంచిలో పోస్తున్నాడు కృష్ణయ్య.

మేస్త్రి తిట్లకు తీసికొన్నాడు.

''ఎద్దు ముడ్డి పొడుచుకొనే నాయాలివి అట్లాంటి పనులే చూసుకోవాల. సేతగాని పనికెందుకోయ్ రావడం? ఒంగినట్టే వుండాల.. లేచినట్టే వుండాల.. పన్జేసినా సెయ్యకున్నా కూలీ మాత్రం కావాల.. ఛ.. దాటు యీన్నించి.. యీ పూట నీకు కూలీ లేదు. పనిలేదు పో.. '' అంటూ హూంకరించాడు.

చుట్టూ కూలీలంతా ఆశ్చర్యపోయారు.

అతనంత మాటంటాడని ఊహించలేక పోయాడు.


''పొరబాటయ్యింది లేన్నా!'' అంటూ సర్దిచెప్పబోయారు.

మేస్త్రి ఇంకా తగ్గలేదు.

''పొమ్మంటే యీన్నే వుండావా! పో పోయ్.. బరకదున్నే నాయాలికి నీకెందుకోయ్ యీ పని. పో.. పో...'' అంటూ మెడబట్టి గెంటేంత పన్జేశాడు. ఒకటి రెండు బూతు మాటలతో సంభోదించాడు.

తలొంచుకొని గుడ్ల నీళ్లు గుడ్లకుక్కుకొంటూ మౌనంగా అక్కన్నించి బైటకు నడిచాడు కృష్ణయ్య. తల గుడ్డ విప్పి మొహం తుడుచుకొంటూ తెల్లగా మాసిన గడ్డంతో పైకెగజూశాడు.

ఆ దృశ్యాన్ని చూస్తూ భరించలేకపోయాడు శివుడు.




## ఇలియానాకి బుద్ధి వచ్చిందా?

బాలీవుడ్‌ని చూసుకుని టాలీవుడ్‌ని తీసిపారేసిన ఇలియానాకి తిరిగి టాలీవుడ్డే దిక్కయ్యేటట్లుంది. బాలీవుడ్‌కి వెళ్ళినప్పటి నుంచి ఇలియానా చేసింది రెండు సినిమాలు మాత్రమే! అదే దక్షిణాదిన అయితే ఏడాదికి మూడు నాలుగు సినిమాలు ఈజీగా చేసేసేది! ఇక డబ్బు కూడా అదే స్థాయిలో మూటకట్టుకునేది. బాలీవుడ్ అనగానే ఎగురుకుంటూ వెళ్ళినా రెమ్యునరేషనూ పెరగలేదు....సినిమాలు పెరగలేదు. దాంతో సగం రోజులు ఖాళీగా కూర్చునే కన్నా, టాలీవుడ్‌కి వచ్చి బుద్ధిగా సినిమాలు చేసుకుంటే నాలుగు డబ్బులు మూటకట్టుకోవచ్చన్న ఆలోచన ఇలియానాకి వచ్చినట్లుంది. దాంతో టాలీవుడ్‌లో సినిమాకి ఓకే చెప్పేసినీ, త్వరలోనే తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తానని చెప్పుకుంటోంది. అయితే ఇలియానా రీ ఎంట్రీని మాత్రం టాలీవుడ్ జనాలు ఎవరూ ధృవీకరించలేదు.



## ఆ ఫీలింగ్ లేదట!



టాలీవుడ్‌లోకి ప్రవేశించిన హీరో యిన్లకు ఇక్కడి స్టార్ హీరోలతో ఒక్కసారన్నా నటించాలని ముచ్చటపడుతుంటారు. అయితే బొద్దుగుమ్మ హన్సికకు అలాంటి ముచ్చటేవీ లేవట! అసలు ఇంత వరకూ తను స్టార్ హీరోలతో చేయాలన్న ఫీలింగే లేదట! వచ్చిన అవకాశాల్లో మంచివి సెలక్ట్ చేసుకుని చేయడమే తప్ప పెద్ద హీరోనా? చిన్న హీరోనా? అని బేరీజు వేసుకునే తత్వం తనది కాదని అంటోంది హన్సిక!

అంతులేని కోపం తన్నుకొచ్చింది.

వంగి మాంచి కంకర్రాయిని చేతికి తీసికొన్నాడు.

నీటిపైపును అటుఇటు ఆడిస్తూనే, తన్నెవరూ గమనించ లేదని నిర్ధారణ చేసికొని రాతిని బలంగా విసిరాడు.

అది రివ్వున వెళ్లి మేస్త్రి మోకాలును 'ఫట్'మని తాకింది.

''అమ్మా'' అంటూ గింగిరాలు తిరుగుతూ పడిపోయాడు అతను.

తర్వాత ఆ దృశ్యాన్ని చూడదల్చుకోలేదు శివుడు.

ఒక్క పరుగున కృష్ణయ్య వద్దకెళ్లి తాముండే వీధి గుర్తులు సూచించి, సాయంత్రం అక్కడికి రమ్మని చెప్పి తిరిగి వెళ్లి పనిలో కలుసుకొన్నాడు.

వ్యవసాయాన్ని గురించి ఎంత హీనంగా మాట్లాడాడు యీ మేస్త్రి!

వ్యవసాయమంటే ఎంత చులకన వీడికి!

ఆ వృత్తినే కించబరిచాడు.

తను తలకే గురిబెట్టాడుగాని వేగం తగ్గి అది కాలికి తగిలింది. పైపును వదిలేసి బలమంతా విసుర్లో ఉపయోగించాల్సింది. పొరబాటయ్యింది.

స్లాబు మీంచి రాయి పడిందనే అనుకొంటున్నారు వాళ్లు.

తలకు తగిలుంటే మరింత రుచికరంగా వుండేది.

తామెంత చులకనయ్యారు! బతకలేక వూరిడిచి వచ్చారు కాబట్టే వాళ్ల దృష్టిలో గడ్డిపోచకంటే హీనమయ్యారు.

మేస్త్రిని తప్పుబట్టి లాభం లేదు.

రెక్కలు ముక్కలు చేసికొంటూ కూడా తాము వాళ్లకు ముష్టి వాళ్లలా కన్పించటానికి కారణం వాన దేవుడు తమవాడు కాకనే.

అవును.. ఒక్క వాన కురిసింటే కృష్ణయ్యకు యీ దుస్థితి పట్టేది కాదు గదా!..

అతను సేద్యం చేస్తే నూలుకు సాలు పట్టినట్లుంటుంది.

ఎండుగడ్డిని వామేస్తే అబోతు కోడె విరగబడి నిల్చున్నట్లుంటుంది.

ఏ పనివానికయినా అతనికి నైపుణ్యమున్న రంగంలోనే పనుల్దొరుకుతాయి- ఒక్క వ్యవసాయదారునికి తప్ప.

ఒక్కో మనిషి గొర్రుతోలితే ఈనే చీల్చినట్లుంటుంది.

అంతటి నైపుణ్యమున్నా ఇక్కడ ఇటుకల కింద బలి కావలిసిందే.

మేస్త్రి చేత తిట్లు తినాల్సిందే.

సేద్యంగాని నైపుణ్యం చేలో సమాధి కావలసిందే.

బైటకొస్తే వాన్ని పట్టించుకొనే నాథుడే లేడు.

సాయంత్రం దాకా అవే ఆలోచనలు, అవే దృశ్యాలు శివున్ని వెంటాడాయి. నేరుగా తాముండే వీధికి నడిచాడు.

గదిలోకి వెళ్లగానే మొట్టమొదట కన్పించిన దృశ్యం.. ఎడమ కన్నును అరచేత్తో మూసికొని పుల్లయ్య బాధపడుతూ ఉండటం.

కంట్లో ఇసుక రాలిందట.

దగ్గరగా వెళ్లి రెప్ప ఎత్తి చూశాడు.

ఎర్రగా నిప్పుకణికలా వుంది కనుగుడ్డంతా.

చేత్తో బాగా నలిపినట్టున్నాడు.

''మందేసుకోలేదా చిన్నాయనా!''అడిగాడు.

'' యీ రవ్వంత దానికి ఏమ్మందు తీబ్బీ!'' పుల్లయ్య చెప్పాడు పడుకొని నిద్దరబోతే తెల్లారేతలికి నలుసు బైటకొస్తాదిలే...''

డాక్టరు వద్దకు పోదామన్నాడు శివుడు.

పుల్లయ్య ఒప్పుకోలేదు.

ఎంత చెప్పి చూసినా ససేమిరా అంటున్నాడు.

''గుడ్డి రామిరెడ్డికి కోపమొచ్చింది కాబోలు..''నీకు తెలివుందా లేదా?'' అన్నాడు అరిచినట్లుగా. ''కన్ను బోతే నా సంకనాకిపోతావు. మెల్లకన్ను ఉన్నెందుకే నన్ను గుడ్డోడని పిలుస్తుండారు. కన్నేపోతే నీ గతి ఎట్టుంటదో చూసుకో.. లెయ్.. లెయ్...'' చెప్పాడు.

పుల్లయ్యకు తప్పలేదు.

మంచి డాక్టరు గురించి రంగస్వామిని విచారించి వచ్చాడు శివుడు.

ఆటోను పిల్చి పుల్లయ్యను ఎక్కించి తనూ పక్కనే కూచున్నాడు. నడచి పోదామంటూ అతను గొణిగినా విన్పించుకోలేదు.

దారంతా సన్నగా గొణుక్కొంటూనే వున్నాడు పుల్లయ్య. ఒక రోజు కూలి సరిపోతుందో, రెండవ కూలి కూడా ఖర్చవుతుందో ఏమోనని భయపడుతున్నాడు.

''ఏం మందులో ఏం డాక్టర్లో.. ఊరికాడయితే మాలయిత్సాకును పిలిపిస్తే ఒక్క నిముసెంలో కన్ను సల్ల

**శివుణ్ణి ఎలా లొంగదీసుకుని పనిలో పెట్టుకోవాలో రాజారావుకి అర్థం కాలేదు. మరోసారి ప్రయత్నించి విఫలమయ్యాడు. ఇటు శివుడు పూర్తిగా ఆలోచనల్లో మునిగిపోయాడు. 'అమ్మ పెళ్లి చేసుకోమని శతపోరు పెడుతోంది. తాను దూర సందులేదు మెడకో దోలా... మంచి వర్షం పడాల. వాగులు వంకలు నిండిపోవాల. అప్పుడే పెళ్లి మీదకు గాలి మళ్లేది. అప్పుడే పెళ్లి గురించి ఆలోచించేది.' అనుకున్నాడు. కాగా రౌడీ వీరారెడ్డి నుండి గౌరికి తాత్కాలిక ఉపశమనం దొరికింది.**

బరిచేవాడు. గరిక పోచల్తో కనుగుడ్డు మీద తిప్పి నలుసులు ఏరి ఆకుపసరేసేవాడు. ఇంటికొచ్చే తలికి సల్లబడది.. ప్చ్.. '' ఖర్చు కావటం పట్ల నిట్టూరుస్తున్నాడు.

నేరుగా ''అరవింద'' కంటి ఆసుపత్రి వద్ద ఆటో ఆగింది.

పదిమంది దాకా పేషంట్లు నిరీక్షిస్తున్నారు.

పుల్లయ్యే చివరివాడు.

అతని వంతు వచ్చేసరికి రాత్రి ఎనిమిది గంటలు దాటింది.

కంటిని పరీక్షిస్తూనే వాళ్ల వూరిపేరడిగి, వాళ్ల వలస బతుకులు విచారించి, మంచి చెడ్డలు పరామర్శించి, ఆప్యాయంగా పలుకరిస్తూ చికిత్స చేశాడు డాక్టర్ రాజా వెంగళ్ రెడ్డి. వాళ్ల దయనీయమైన స్థితిని విని కరిగి పోయాడేమో. తన వద్ద ఉన్న శాంపిల్ మెడిసిన్ ఉచితంగా ఇచ్చాడు.

పేషెంట్లెవరూ లేకపోవటం వల్ల వాళ్లతో కలిసి వరండాలోకి వచ్చాడు.

అప్పటిదాకా తాపల మీద కూచుని వున్నారు కాబోలు-డాక్టర్‌ను చూడగానే లేచి నిలబడి ''దండాలు సారూ!'' అన్నారు ఎవరో శ్రామికులు.


వాళ్లకేసి ప్రశ్నార్థకంగా చూశాడు ఆయన.

''రిచ్చవోల్లం సారూ! రేత్తిర్లు యీన్నే రిచ్చాలు నిలబెట్టుకుంటాం. యిదో.. యీ బోర్డు కొయ్యకు రిచ్చాలు కట్టి దాన్లోనే పండుకుంటాం. మాది ఆళ్లగడ్డ దగ్గెర పల్లె సార్! బతకలేక కడుపు సేతబట్టుకొని వొచ్చినం..'' చెప్పాడు వాళ్లల్లో ఓ మనిషి.

''ఆహా.. అలాగా!. ఇంతకీ ఏం కావాల మీకు?'' డాక్టర్ అడిగాడు.

''ఏం లేదు సారూ!'' నసిగాడు.

**(ఇంకావుంది)**



# ఒక్క వాన చాలు

9

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

జేబులోంచి చిల్లర నోట్లు తీస్తున్నాడు.
డాక్టర్ కళ్ళల్లో కుతూహలం.
చిల్లర నోట్లన్నీ తీసి ఆయనకేసి చూస్తూ ''పెద్దనోటు కావాల సారూ!'' అన్నాడు.
డాక్టర్ మొహం నిండా ఆశ్చర్యం.
''ఇదేందయ్యా! పెద్దనోటుకు చిల్లరడిగే వాళ్ళను చూశాను గాని, చిల్లరకు పెద్దనోటు అడిగేవాన్ని నిన్నే చూస్తున్నా!'' అన్నాడు.
''అవున్సారూ! పెద్దనోటే కావాల. ఉంటే యియ్యండి''

ఒక్కక్షణం ఆలోచించి ''లేదులేయ్యా!'' అన్నాడు. 'ఆ చిల్లరంతా తనెక్కడ ఉంచుకోవాల!' అనే భావంతో.

''సార్ సార్! నీకు దండం బెడ్తాం సారూ!''

''ఎందుకయ్యా మీకు పెద్దనోటు?'' ఉత్సుకతతో కూడిన రాజీ ధోరణి ప్రదర్శించాడు.

''పగులంతా రిక్షా తొక్కి తొక్కి వొచ్చిన చిల్లరంతా జోబుల్నిండా పోసుకొని రేత్తిర్లు వొల్లు దెలకుండా నిద్దర బోతామా... తెల్లారేతలికి ఎవురో దొంగనా కొడుకులు జోబులు కొడ్తుండారు సారూ! పెద్ద నోట్లయితే చొక్కా చేతల్లో పెట్టి యిదో... ఇట్లా జబ్బలకాడికి మడుచుకొని పండుకొంటే ఎవురూ తీసుకో లేరు... అందుకు సారూ!''


డాక్టరు మొహంలో ఒక్కసారిగా రంగులు మారాయి.

''మీ జేబులు కూడా కొడ్తున్నారా! వాళ్ళు మనుషులు కాదు'' అంటూ మరో మాట లేకుండా లోనికెళ్ళి వాళ్ళిచ్చిన చిల్లరకు సరిపడే పెద్దనోట్లు అందించాడు.

ఆయన మొహంలో జుగుప్స లాంటి భావం ఒకటి ఇంకా తొలగిపోలేదు.

రిక్షావాళ్ళను కూడా వదలని దొంగలపైన కోపం కంటే అసహ్య భావనే ఎక్కువయింది శివునికి.

దాన్ని గురించే చర్చిస్తూ పుల్లయ్యతో కలిసి దారి



### జరిగిన కథ

వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్ళల్లో శివుడు కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివుడు. తనను అర్థం చేసుకున్న రాజారావు ఇంట్లో తోటపనికి కుదిరాడు. ఇన్నాళ్ళకు 'ప్రాణమున్న పని' చేశానంటూ మనసారా ఎంతో తృప్తి పడ్డాడు. యజమాని రాజారావు శివుడి పనితీరుకు ముచ్చటపడి తన 200 ఎకరాల తోటను గాడిలో పెట్టమని అడిగితే శివుడు తిరస్కరిస్తాడు.

ఇంట్లోనే మకాం వేసి గౌరితో సంసారం చేస్తానని ఆమె తల్లి సరోజకు వీధిరౌడీ తుది హెచ్చరిక జారీ చేశాడు. గౌరిని ఎలాగైనా కాపాడాలని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. మరోవైపు రాజారావు తన తోటపనిలో కుదరమని ఒత్తిడి చేస్తున్నాడు.

బట్టాడు.

తమ గదివద్ద కృష్ణయ్య లేడు. రాలేదని చెప్పారు సహచరులు.

అక్కడే సర్దుకొన్నాడేమో! లేక పల్లెదారిపట్టి వెళ్ళాడో?

ఆయన్ను తల్చుకుంటే బాధగా అన్పించింది.

ఉదయం గుడ్డి రామయ్యతో కలిసి అంగడింటికి వెళ్ళినపుడు ఎందుకో క్యాలెండర్ తీసి పరిశీలనగా చూశాడు శివుడు.

''ఏంది మామా? అప్పుడే శ్రావణమాసం వచ్చినట్టుంది!'' అన్నాడు ఆశ్చర్యంగా.

''ఆవడి గాలులు తగ్గిన్లేదంటబ్బీ! ఆకల్లాడ్డం లేదు సూడూ! అసిలేరు కార్తె గూడా వొచ్చింటది'' రామయ్య చెప్పాడు.

నిజమే... అశ్లేషకార్తె వచ్చి రెండ్రోజులైంది.

''మరి... ఒక్క వాన చినుకు లేదు. పొలం పచ్చబడిందుదు. బర్రెలకు గడ్డెట్టా మామా?''

''బర్రెగడ్డి కాడికి పోతండావు. గొర్రెగడ్డి కూడా పొటమరించి ఉండదు. మోడాలు మాత్రం జంగిడి గొడ్ల మంద పోయినట్లు ఎట్ట పరిగెత్తుతండాయో సూడు. తోకలు ఎగబట్టి పరిగెత్తే వొత్తి గొడ్ల మాదిరి...'' పైకెగజూసి చెప్పాడు.

శివుడు కూడా తలెత్తి చూశాడు.

''నువ్వు గమనించినావో లేదో కూలోల్ల తొక్కిడి కూడా ఎక్కువైంది. పల్లెల జనమంతా బతకలేక టౌన్ల కొస్తండారు. పాపిస్టి కాలం...'' రామయ్య చెప్పాడు.

నిజమే... రెండు మూడు రోజుల్నించే... కూలీ రేట్లు కూడా తగ్గించినట్టుంది మేస్త్రీలు. ముసలీ ముతకకు పనులు దొరకడం గగనంగా వుంది. కండ పుష్టి వున్న వీళ్ళను ఏరుకొని జబ్బపట్టి పరీక్షించి మరీ పనికి తీసికెళ్తున్నారు.

గదివద్దకు వెళ్ళేసరికి రాజారావు కన్పించాడు.

ఆశ్చర్యపోతూనే దగ్గరకెళ్ళాడు శివుడు.

రంగస్వామి నిల్చునే రాజారావుతో వినయంగా మాట్లాడుతున్నాడు.

శివున్ని పలకరించి దారిబట్టాడు ఆయన.

ఉదయపు నడకను ఈ దిశగా మార్చుకొన్నాడేమో!

ఆయన్ను గురించి రంగస్వామి చెబుతున్నాడు. ఈ ఏరియాలో స్థలం కొనటం, బిల్డింగ్ కట్టటం, రోడ్లేయించటం, పొలాలు, కాంట్రాక్టులూ... ఆయన్నొక కోటీశ్వరునిగా వివరిస్తున్నాడు.

మధ్యాహ్నం భోజనాల టైంలో బిల్డింగ్ వద్దకు ఓ కారు వచ్చి ఆగింది. అందులోంచి దిగుతోన్న మనిషిని చూసి ఆశ్చర్యపోయాడు శివుడు.

''ఏం శివా! ఇక్కడేనా పన్జేసేది నువ్వు? ఇది మన బిల్డింగేరా... నాకొడుకు కట్టిస్తాండు...'' చెబుతూ లోనికొచ్చాడు రాజారావు.

''నా దగ్గర పనివొద్దనుకున్నావు. దేవుడు చూడు ఎట్లా కలిపిండో?'' నవ్వుతూ అన్నాడు.

''అట్లనొద్దయ్యా! నీకాడ పనెందుకు వద్దనుకొంటా? - అంత పొలం నాతో కాదన్నేగాని...'' చెప్పాడు శివుడు.

''నీ వాల్లందర్నీ తీసుకపోరా...!'' చెబుతున్నాడు. ఆయన అతన్ని వొప్పించేందుకు రకరకాలుగా ప్రయత్నించాడు.

అంతా విని రెండు చేతులెత్తి నమస్కరిస్తూ ''నాతో కాదు లేయ్యా!'' అన్నాడు శివుడు.

సాయంత్రం పనయిపోతూనే నేరుగా తమ తావుకు చేరుకోలేదు అతడు. ఎందుకో అనుమానం కలిగింది. రాజారావు వొచ్చింటాడేమోనని.

రాత్రి ఎనిమిది గంటల్దాకా వీధుల్లో తిరిగారు.

పేవ్‌మెంట్ల మీద క్రిక్కిరిసి వున్న వలస కూలీల్ని చూసి కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

గదికి వెళ్ళేసరికి అందరూ అతని కోసం ఎదురు చూస్తూ కన్పించారు.

అతన్ని కొత్తగా చూశారు. వింతగా తిలకించారు.



'ఇంతసేపు ఎక్కడున్నా'వన్నారు. 'నీ కోసమే ఎదురు చూస్తుండాం. బువ్వ తిందా రా' అన్నారు.

శివునికి నమ్మబుద్ధి కాలేదు.

అన్నమంతా తిని కుండ కడిగేసి తనను ఎగతాలి చేస్తున్నారు కాబోలు. ఆలస్యంగా వచ్చినందుకు ఆట పట్టిస్తున్నారేమో!

అనుమానం కొద్దీ అన్నం కుండ మూత తీసి చూస్తే – వాళ్ళు చెప్పింది నిజమే.

ఆశ్చర్యపడుతూనే అందరితో కలిసి భోజనానికి కూచున్నాడు.

మాటల సందట్లో తెలిసింది వాళ్ళు తనమీద అంత ప్రేమ చూపటానికి కారణం. తనకోసం రాజారావు వచ్చాడట.

గంటకు పైగా ఇక్కడే కూచుని మాట్లాడి వెళ్ళాడట. తనకోసమే నిరీక్షించాడట.

''ఒరే బంగారు బామ్మర్దీ! నీ కాల్లు పట్టుకొంటాం. పెద్దాయన మాట యినుకోరా!'' సుబ్బారెడ్డి అన్నాడు.

''ఇంతకన్నా మంచికాలం నీకెప్పుడూ రాదబ్బీ! నువ్వడిగినంత జీతమిస్తానని అంటా వుండాడు గదరా పెద్దాయన! మనుషుల్ని బెట్టి పన్జేయించేది కూడా బరువాయెనా సిన్నోడా! యిటికెలు ఎగరేసే పని అంత ఇష్టమాయెనా నాయినా!'' పుల్లయ్య అన్నాడు.

''ఒరే అబ్బీ! ఆ పనొప్పుకోరా! మమ్మల్నందర్నీ నీతోడు తీసపోరా అల్లుడా! నీకాడ కూలిపనయినా చేసుకొని బతుకుతాంరా! యీ మేస్త్రీల కాడ వొల్లుతో బాటు మానం పానం కూడా వొంచాల...'' రామిరెడ్డి బంగపడ్డాడు.

**రౌడీ వీరారెడ్డి సరోజ ఇంటికి వచ్చి వీరంగం మొదలెట్టడంతో శివుడుతో పాటు అతడి సహచరులు ఆ ప్రాంతంవారు అక్కడ గుమిగూడారు. చంపుతానంటూ కత్తితో బెదిరించడంతో శివుడు చంపమంటూ ధైర్యంగా ముందుకు నడిచాడు. అతడితోపాటు అందరూ ముందుకెళ్ళి వీరారెడ్డిని, అతడి మనుషుల్ని చుట్టుముట్టడంతో వాళ్ళు పలాయనం చిత్తగించారు. రాజారావు మళ్ళీమళ్ళీ శివుడి చుట్టూ తిరుగుతున్నాడు. వ్యవసాయం తప్ప మరేం చేయనని శివుడు అతనికి తెగేసి చెప్పాడు.**

శివుడు మౌనంగా భోం చేస్తూనే వున్నాడు.

''ఒప్పుకోరా! పెద్దాయనకే చెప్పి సరోజమ్మ కూతుర్ని మాట్లాడ్తాం లేరా!'' సుబ్బారెడ్డి అనటంతో అందరూ నవ్వారు.

చెన్నయ్య, గురయ్య వగైరాలు కూడా ప్రాధేయపడ్డారు.

మెల్లిగా తలెత్తాడు శివుడు.

''కూలి పనికయితే నేను కూడా వస్తా'' అన్నాడు.

''మేస్త్రీగా వుండి నువ్వక్కడ ఏం పీకుతాన్నెట్లో?'' సుబ్బారెడ్డి వ్యంగ్యంగా పొడిచాడు.

''రొండొందల ఎకరాల పొలం చూసుకోవాల''

''భుజాన పెట్టి మోస్తాండావా? కూల్నా కొడకలం మేముండాం గదా అన్నీ సూసుకొనేదానికి''

''ఎన్రోజులుంటారు మీరు?'' చేయి వూపుతూ ప్రశ్నించాడు శివుడు. ''వానొచ్చేదాంకనే గదా! నాలుగు చినుకులు నేల రాలి పదనైతే మరీ గడ్డన నిలబడ్తారా? రెక్కలు గట్టుకొని ఎగిరి మన నేలపైన వాలిపోరూ!''

''కాలమొచ్చే నువ్వు మాత్రం ఎందుకుంటావూ?''

''ఒప్పుకున్నేక ఉండకుండే తప్పుతదే? నాలుగేండ్లు గానీ, ఐదేండ్లు గానీ పంట చేతికొచ్చే దాంకా వుండాలంట...'' శివుడన్నాడు.

''ఉండు నాయినా!'' పిచ్చన్న చెప్పాడు. ''వానొచ్చే మాత్రం మనూరి కాడ ఏముండెని?'' ఒకేడు వానొచ్చే నాలగేండ్లు కరువే గదా!''

కొద్ది క్షణాలు నిశ్శబ్దంగా వుండిపోయాడు శివుడు.

తర్వాత మెల్లిగా గొంతెత్తాడు.

''మీకందరికీ ఏముంటదో నాకూ అదే వుంటది సిన్నాయనా! మీతో కలిసి పొలం దున్నుకుంటా, యిత్తుకుంటా పైరు సాగుజేసి బతికే బతుకే నాగ్గావాల. కరువు రానీ, కాలం రానీ... అందరం కలిసే బతకాల. ఈ అడివిలో నాకొక్కనికీ బంగారు కుప్పలు బోసి ఇచ్చినా వద్దు. వానొస్తే అన్నీ వదులుకొని మనూరికి మనం పోదాము... మద్దెన యీ లంపటెందుకూ?''

అతని మాటలు సూటిగా అందరి గుండెల్నీ తాకాయి.

తర్వాత ఎవరూ పెద్దగా మాట్లాడుకోలేదు.

పుల్లయ్య వెళ్ళి పడుకొన్నట్లున్నాడు.

అతని గొంతు ఏదో పదాన్ని సన్నగా గొణుగుతోంది.

''ఉన్న వూరూ వదిలి ఉండనేలేమూ. కన్నతల్లిని యిడిసి గడియుండలేమూ...'' ఇంట్లోంచి ఒక్కొక్కరే లేచి బైటకు నడిచారు.

ఇసుక మీద పడకలు సర్దారు.


''వాన రావాల్రా బావా! మంచి వాన కురిస్తే అన్నీ వదిలేసి మనూరికి పోవాల'' గొణుక్కుంటున్నట్లుగా అన్నాడు శివుడు.




అక్షరాలా అయిదేళ్ళక్రితం
ఓ నిండు అక్షర సభలో
ఓ పువ్వునో శాలువనో పత్రాన్నో కాక
ఏకంగా ఓ పూలమొక్కనే
బహూకరించాడు ఓ మిత్రుడు–
అందుకోగానే ఊగిపోయాను రెల్లులా–

పసి పాపలాంటి పూలమొక్క – మెత్తని ప్రాణం–
ఏడెనిమిది రెమ్మలు, గుప్పెడు మట్టిలో వేళ్ళు
ముట్టుకుంటే విరుగుతుందేమో అనేంత
పరమ సుకుమారపు ఒళ్ళు!

ఎందుకిచ్చి వుంటాడు?
అక్షరాల్ని సైతం మొక్కల్లా పెంచి
పూలు పూయించి పరిమళాల్ని పంచమనా
బతుకంత నీడను పరచమనా




## అతడు పూలమొక్కను బహూకరించాడు

ఇంటికొచ్చీ రాగానే వాకిట్లో
తెచ్చిన పసిమొక్కను పదిలంగా నాటా–
అలా దాన్ని నేలకు బహూకరించా–
నేల సాదినట్లు
ఎవరు సాదగలరు
మొక్కనైనా మనిషినైనా!

ఎదిగింది మొక్క!
ఇప్పుడది నాకంటే పొడుగ్గా–
గాలొస్తే ఊగుతుంది ఇష్ట పూర్తిగా
వానొస్తే తడుస్తుంది తనువెల్లా!
చలికి మాత్రం వణుకుతుంది కాబోలు
పూసిందా! గుత్తులుగా బోలెడు పూలు
పలు దిక్కులకూ పరిమళాల బట్వాడా!
ఓహ్!

ఏదో ఓ కవితను అల్లుకుంటూ అల్లుకుంటూ
వాకిట్లో దీని పక్కనే అటూ ఇటూ
పచారు చేస్తాను రాత్రివేళ!
నాలుగు పదాలో నాలుగు వాక్యాలో
నాలోకి రాలుతాయి ఏరుకుంటాను
మొక్కపత్రాల నుంచో పూలనుంచో
నేల్లో దాగిన వేళ్ళనుంచో
అవి తరలొస్తాయి కాబోలు నిస్సవ్వడిగా!
కవిత హరితవర్ణంతో పుడుతుంది
దాన్ని ఒకరికో నలుగురికో పదుగురికో
లేక ఏకంగా లోకం మొత్తానికో
బహూకరిస్తాను
ఒకనాడు మిత్రుడు
పూలమొక్కను నాకు బహూకరించినట్లుగానే!
బహు ఇష్టంగా!

–దర్భశయనం శ్రీనివాసాచార్య

**94404 19039**

''మాట తప్పుతుండావు బామర్దీ! వానొస్తే సరో జమ్మ కూతుర్ని లేవదీసుకొని పోవాలన్నెవు '' సుబ్బా రెడ్డి అనటంతో లోలోపల మురిసి పోయాడు శివుడు.

ఉదయం రాజారావును కలిశాడు.

ఆయన పురాణం విన్నాడు.

తన మనస్సులో మాట కూడా మరోసారి నిర్మొహ మాటంగా చెప్పాడు.

సాయంత్రం అంగడి సరోజమ్మ కూడా ఆ విష యాన్నే ప్రశ్నించింది - అతని కేసి ఆశ్చర్యంగా చూస్తూ.

కొంతసేపు మౌనంగా ఉండిపోయాడు శివుడు.

ఆమెక్కూడా చెప్పినట్టుంది వీళ్ళు.

అందివచ్చిన అవకాశాన్ని చేజేతులా వదలుకొం టోన్న అమాయకుణ్ణిలా చూస్తున్నారు అందరూ.

తనను సరిగ్గా అర్థం చేసుకోలేకున్నారు.

''నేను రైతునక్కా! పదిమందితో సేతులు కలిపి బతికే రైతును... నా నాగేలి యిరిగిపోతే పక్కచేలో కాడిని బతిమిలాడుకొని నాగేలి తెచ్చుకొంటా. వాల్లకు గొర్రు లేకుంటే నేనిస్తా... నేను మంచి యిత్తనకాన్ని. యిత్తనాల కాలంలో చుట్టూ చేలన్నీ నా చేతనే యిత్తించు కొంటారు. నా చేని కొచ్చి వాల్లు పై సాలుతోత్తారు. కలుపుల్దీస్తారు. కోతలు కోస్తారు. వాయేటుగాల్లొచ్చి పోటువామి తొక్కిపోతారు. నేనొక్కన్నీ బతకలేనక్కా! పదిమందిలో బతికేవాన్ని. ఒక్కడే బతుకుదామని ఎవు డన్నా అనుకొన్నేడంటే వాడు రైతే కాదు... ఒకరికొకరం సాయం జేసుకోవాల. ఎద్దు మెత్తబడిందనుకో... ఎవురో కరి ఎద్దును పోటికి కట్టుకోవాల. నేను పాటబాడితే వాడు గొంతు కలపాల. వాడు అడుగు తొక్కుతే నేను గజ్జెలూపాల. ఒకరి కష్టాలొకరం పంచుకోవాల. రైతంటే అంతేగదక్కా! సేద్దెగాని తనమంటే యేంది? అరచేతిలో సంగటి ముద్ద పెట్టుకొని అందరితో కలిసి తినడమే. దాపరికాలుండకూడదు. దారిన పొయ్యేవాల్లను కూడా పిల్చి ముద్ద తుంచి చేతిలో బెట్టాల. నేను రైతునక్కా! నా వాల్లందర్నీ వొదులుకొని యాన్నో అడివిలో ఒక్కన్నీ ఎట్లా బతుకుతానని వీల్లనుకొన్నారు? పైరు నా వూపి రయితే... నా తోటి ఈ పనిజనమంతా నా నెత్తురక్కా! రెండూ కలిస్తేనే గదా రైతు'' ఏదో ఆవేశం పూనిన వానిలా చెప్పుకుపోతున్నాడు శివుడు.

ఊ కొట్టడం కూడా ఆపి మొహమంతా ఆశ్చర్యం పులుముకొన్న సరోజమ్మను గమనించలేదు.

దొడ్డి వాకిట్లోంచి తనను కొత్తగా చూస్తోన్న గౌరిని పట్టించుకోలేదు.

తనేమిటో స్పష్టంగా ఆవిష్కరిస్తున్నాడు.

గుండెల్లో ఏముందో బైటకు తీసి చూపిస్తున్నాడు.

''ఈ పూట ఆకలిని వీల్లు చూస్తండారక్కా! నన్నా అడవిలో యిరికించి పబ్బం గడుపుకుందామని చూస్తం డారు. ఒక్క వాన కురిస్తే చాలు నన్నూ నా మేస్త్రి తనాన్ని, రెండొందలెకరాల పొలాన్ని వొదిలిపెట్టి రెక్క లూపుకుంటూ ఎగిరిపోతారు. నాక్కూడా నా వూరు కావాల. నా పొలం కావాల... నావాల్లు కావాల... వాల్లతో బాటే నేనూ ఎగిరిపోవాల... అందుకే... ఆ పెద్దా యన నా మెడకు తలుగుపెట్టి కట్టేయాలని సూస్తాంటే ఆయప్ప సేతికి దొరక్కుండా వుండా.. ఒక్క వాన చాలక్కా.... ఒక్క వాన...'' చెబుతూ అక్కన్నించి లేచాడు.

అతని వళ్ళంతా వ్యవసాయ జీవితానికి చెందిన భావావేశం ఒకటే కమ్ముకొని వుంది.

మనస్సులో వానను గురించి పలవరిస్తూనే తమ గదుల వద్దకు చేరుకునేసరికి అక్కడ కుర్చీల్లో కూచుని రంగస్వామితో మాట్లాడుతూ కన్పించాడు రాజారావు. తమవాళ్ళు బుద్ధిగా నిల్చుని వున్నారు.

''అయ్యో పాపం!'' అంటున్నాడు ఆయన.

శివున్ని చూడగానే ''వొచ్చినావా! అదిసరేబ్బీ! ఆ ఆడకూతుళ్ళ సంగతి ఎప్పుడూ చెప్పలేదెందుకు?'' అడి గాడు.

ఏం చెప్పాలో తోచలేదు శివునికి.

''ఇంతమంది వుండీ వాన్ని మందలించలేక పోయి నారా?'' అన్నాడు రాజారావు.

''మా వూర్లో అయిండేనా ఎప్పుడో బర్లిరిగేట్టు తన్ని తరిమేవాల్లం... వూరుగాని వూరొచ్చినం... బతకలేక వొచ్చినం... పోలీసులూ కేసులంటే కొత్త. పన్జేసుకునేం దుకు వొచ్చినోల్లం వానితో గొడవ బడి పనులు పోగొట్టు కంటే నవ్వులాటయిద్ది. అందుకే ఓపిక బట్టి వుండాం'' గుడ్డి రామిరెడ్డి చెప్పాడు.

సాలోచనగా తల పంకించాడు రాజారావు.

''ఆమెకయినా చెప్పండి పోలీస్‌స్టేషన్లో రిపోర్టియ్యా మని. పోలీసుల్తో నేను మాట్లాడతాలే'' అన్నాడు.

రాజారావు సలహాను యథాతథంగా తీసికెళ్ళి సరో జమ్మ ముందుంచారు వాళ్ళు.

సమాధానం చెప్పలేదు ఆమె.

కొంతసేపు భావావేశాన్నంతా కడుపులో బిగబట్టు కొని తర్వాత అంది ''ఇన్నాల్లూ తమ్ముడని చూసినా... యీసారొచ్చి చెడ్డగా ప్రవర్తించితే గ్యారెంటీగా వాన్ని స్టేషన్లో పెట్టిస్తా. ఈ రోజుతో వానికి నాకు తెగిపో యింది'' అని.

వీరారెడ్డి సహచరుడొకడు దారిన పోతూ వుంటే పిల్చి మరీ తన నిర్ణయాన్ని ప్రకటించింది.

''సెబాస్'' అన్నాడు శివుడు.

గౌరి కళ్ళల్లో మెరుపు కన్పించింది.

ఆదివారమొచ్చింది.

ఉదయమే వెళ్ళి - పొట్టలు తగ్గించుకొనేందుకు గున గున నడిచే ఊబకాయుల్ని వెక్కిరించి వచ్చాడు శివుడు.

ఈ రోజు కూడా కోళ్లను కోసుకొందామని ప్రతిపా దించారు యువకులు.

సగంమందికి పైగా ఒప్పుకోలేదు.

పుల్లయ్య అయితే గయ్‌మని లేచాడు.

సినిమాలకు వెళ్లేవాళ్ళు కొందరు, వీధులు తిరిగే వాళ్ళు కొందరు, పక్క ఇళ్ళల్లో టీవీలు చూసేవాళ్ళు ఇంకొందరు... పనిలేని రోజును బరువుగానే గడిపారు. ఆ రోజు పొద్దు మరీ నిదానంగా నడిచింది.

రాత్రి భోజనాలు ముగించి బైట కూచుని యవ్వా రాలు చేస్తున్నారు వలస కూలీలు.

ఎనిమిది గంటల ప్రాంతంలో ఉన్నట్టుండి సరో జమ్మ ఇంటివద్ద నించి కేకలు విన్పించాయి.

ఎవరిదో మగగొంతు... ఆ వెనకే ఆడగొంతు...

ఉలికిపాటుగా అటుకేసి చూశారు.

అప్పటికే యువకులు అడ్డపంచెలు ఎగగట్టి ముందుక్కదిలారు.

ముసలాళ్ళు గోచీ బిగగట్టి వాళ్ళ ఎనకే నడిచారు.

అందరూ వెళ్లేసరికి లోపల వీరంగం తొక్కు తున్నాడు రౌడీ వీరారెడ్డి.

ఇంటి ముందు ఆటో వుంది.

కొంత సామాను వాకిలి పక్కన పడి వుంది.

సామానుతో సహా వచ్చాడేమో - ఇక్కడే తిష్ట వేసేందుకు!

ఇంట్లోకి రాకుండా తల్లీ కూతుళ్లిద్దరూ అడ్డుకున్న ట్టుంది.

''ఏందే? నామీందనే పోలీస్‌స్టేషన్లో రిపోర్టిచ్చానన్నె వంట... ఇస్తే ఏమయిద్దే? నాకు పోలీసోల్లు కొత్తా? టేషన్లు కొత్తా? సగం రోజులు అక్కడే వుండేవాన్ని. ఇప్పుడు కూడా ఆన్నించే వస్తాండ. నన్నేం పీకుతవూ? ఏదో తోడబుట్టిందానివని ఇన్రోజులూ గమ్మునుండినా. తెగ నీలుగుతండావు గదే'' అంటూ ఆమె జుట్టు పట్టు కొని 'దభీ దభీ' మని వీపుమీద రెండు గుద్దులు గుద్దాడు వీరారెడ్డి.

## టైం రావాలట!

ఇలాంటి వేదాంతం మాటలు సీనియర్ హీరో హీరోయిన్లు అంటే వినసొంపుగా వుంటుందేమో గానీ, ఓ కుర్ర హీరోయిన్ అంటే కొద్దిగా అనుమా నించాల్సిందే అంటున్నారు సినీ జనాలు. 'లవ్‌లీ' హీరోయిన్ శాన్వీ ఆ సినిమా తరువాత ఒక్కటంటే ఒక్క సినిమా చేసింది అంతే! ఆమెతో పాటు ఫీల్డు లోకి వచ్చిన రెజీనా, నందిత సినిమాలు చేసు కుంటూ ముందుకు దూసుకుపోతూంటే శాన్వి మాత్రం ఇలాంటి వేదాంతం మాట్లాడుతూ కాలాన్ని వెళ్ళబుచ్చుతోంది. ఇప్పటికైనా ఇలాంటి మాటలు కట్టిపెట్టి కాస్త గట్టిగాప్రయత్నిస్తే కెరీర్ గాడిలో పడుతుందని శాన్వి సన్నిహితులు ఆమెకు సలహా ఇస్తున్నారు.



''ఓయమ్మో... ఓ నాయినో... సంపిండురా నాబట్టో'' అంటూ కేకలతో ఏడుపు తీసుకొంది సరో జమ్మ.

''సావు నియ్యమ్మ...'' అంటూ మరో గుద్దు గుద్దేం దుకు వీరారెడ్డి చేయెత్తేసరికి ఆ చేతిమీద రోకలి బడితెతో మోదింది గౌరి.

''అబ్బా!'' అంటూ చేయి దించాడు వీరారెడ్డి.

అతని పక్కనున్న వ్యక్తులు వెంటనే స్పందించారు.

గౌరి చేతిలోని బడితె లాక్కొని ఆమె చేతుల్ని విరిచి పట్టుకున్నారు.

గింజుకొంటోన్న ఆమె దగ్గరగా వెళ్లి తన రెండో చేత్తో చెంప చెళ్లుమనిపించాడు వీరారెడ్డి.

ఆ దృశ్యాన్ని సహించలేకపోయారు వలస కూలీలు.

రౌడీల్ని చూసి అప్పటిదాకా వెనకా ముందాడు తోన్న వాళ్ళు కాస్తా గేటు తోసుకొని లోపలికి రాసాగారు.

పరిస్థితి గమనించి వెంటనే ప్రతిస్పందించారు వీరా రెడ్డి అనుచరులు.

బొడ్లోంచి పిడిబాకుల్ని దూసి చేతబట్టుకున్నారు.

''రోయ్... పోండి... పోండ్రా... అడుగు ముందుకేసి న్రంటే పేగులు బైటకొస్తయ్... పోండి...'' బాకులు చూపి బెదిరించారు.

బొమ్మల్లా ఆగిపోయారు వాళ్లు.

''పోనా... పోండి... మీకేం పనా కూల్నాకొడక ల్లారా?'' వీరారెడ్డి గద్దించాడు.

వాళ్ల చేతుల్లో కత్తుల్ని చూసి నిజంగానే భయ పడ్డారు కూలీలు. ఒకరి కాళ్లు మరొకరు తొక్కుకుంటూ వెనక్కి వెనక్కి జరుగుతూ గేటు దాటారు.

జనం మధ్యనున్న శివుడు కదల్లేదు.

అతని చూపులు గౌరిమీదే వున్నాయి.

దెబ్బ పడిన చెంపమీద అరచేతిని అన్చి నిశ్చేష్టగా నిల్చుని వున్న ఆమె మొహాన్నే చూస్తున్నాడు.

జనమంతా వెనక్కి జరిగి శివుడు ముందువైపున కన్పించాడు.

అతనికి ఆశ్చర్యంగా వుంది.

వీరారెడ్డి చేష్టల్ని అరిగించుకోలేకున్నాడు.

ఇరుగు పొరుగులకు సంబంధం లేదంటూ బెదిరి స్తోన్న అతని మానసిక స్థితిని అర్థం చేసుకోలేకున్నాడు.

పదిమంది కలిసి బతికే చోట ఒకరికొకరు సంబంధం లేకుండా ఎలా వుండగలరు?

''రేయ్! పోతావా - పేగులు బైటికి రావాల్నా?'' శివుని కేసి చూస్తూ గద్దించాడు వీరారెడ్డి.




## పళ్ళపొడి

***యజమాని:*** *పళ్ళపొడి కొనుక్కు రమ్మని పొద్దున్ననగా పంపిస్తే ఇప్పుడా వచ్చేది?*



***నౌకరు:*** *ఏం చేయను చెప్పండి? ఊరంతా తిరిగినా పళ్ళ రసాలు తప్ప పళ్ళపొడులు ఎక్కడా దొరకలేదు.*

నొసలు ముడేసి చూశాడు శివుడు.

తామిక్కడ నిలబడినందుకే పొడుస్తామంటు న్నాడు.

అసలు పొడిపించుకొనేంత తప్పు తామేం చేశా మనీ! బెదిరిస్తున్నాడు కాబోలు.

''పోరా..'' మరోసారి హుంకరించాడు వీరారెడ్డి.

తాము వెనుదిరిగితే అక్కడ జరిగే సన్నివేశం అర్థ మవుతూనే వుంది.

వీరారెడ్డి కేసి చూస్తూ ముందుకు అడుగేశాడు.

''పొడుస్తా నా కొడకా!'' కత్తి చూపి బెదిరిస్తూ ముందుకొచ్చాడు ఓ రౌడీ.

''పొడ్సన్నా - పొడ్సు'' అంటూ ముందుకే నడి చాడు శివుడు.

''నన్నేగాదు మమ్మల్నందర్నీ పొడ్సండి... రోయ్ రాండ్రా!... చిన్నాయనా రా... అన్నా రా... ఓరే బావా! రాండ్రా...అందరూ లోపలికి రాండి... ఊరకూరకే పొడు స్తారంట... ఎంతమందిని పొడుస్తారో సూజ్జాం రాండి...'' అనటంతో బైటి జనమంతా బిల బిల లోప లికి రాసాగారు.

ఇప్పుడు బిత్తరపోవటం వీరారెడ్డి వంతయింది.

ఒక్కరిని గాయపరిచినా అక్కన్నించి గౌరవంగా బైటపడే అవకాశం లేదు. పల్లెనాయాండ్లు ... 'గూబే' అంటా ఏడ్చుకుంటా వచ్చి మీదబడి కొరకన్నైనా కొరికి చంపుతారు.


ముచ్చెమటలు పోశాయి అతడికి.

అక్కను వదిలాడు.

''పొడ్సన్నా! పొడ్సు... అందరం వొచ్చినాం... ఎంతమందిని పొడుస్తారో పొడ్సండి... మేము ఏం తప్పు జేసినామని పొడుస్తారన్నా? ఇరుగు పొరుగు ఒకరి కష్టాలొకరు చూసుకోకున్నుంటారా? దానికే పొడు స్తారా? పొడ్సండి... రాన్రా.. పొడుజ్జురా...'' అంటూ, కత్తిని తిప్పుతూ పైపైకొస్తోన్న రౌడీ చేతిని పట్టుకొన్నాడు శివుడు. ''నీ సేతికాన్నే వుండా... పొడ్సన్నా'' అంటూ చేతిని తనకేసి లాక్కొంటూ మెలిదిప్పి కత్తిని పెరుక్కున్నాడు.

అంతటితో అక్కడి పరిస్థితి తారుమార య్యింది.

వీరారెడ్డి వీరంగ దృశ్యం తిరగబడింది.




ముగ్గురూ జనాల మధ్య ఇరుక్కుపోయారు.

జనాల్ని నెట్టేందుకూ, బెదరగొట్టేందుకూ, కొంత రభస చేసి తప్పించుకొనేందుకూ ప్రయత్నించారు వాళ్ళు. ఆ సందట్లోనే సూర్యుని ముక్కుమీద ఓ దెబ్బ పడి, ముక్కు బెదిరి బొటబొటా నెత్తురు కారటంతో జనాల సహనం చచ్చిపోయింది.

వీరారెడ్డిని, అతని ఇదదరు అనుచరుల్ని చాకి రేవులో బట్టలు ఉతికినట్లు ఉతికి వదిలారు.

ఎప్పుడు ఎట్లా పొడుచుకొందో మరి... వీరారెడ్డి మూతి ప్రహరీ గోడ రాతికి పొడుచుకొని ముందు పళ్లు రాలాయి. మొహమంతా నెత్తుటి మయమైంది.

సొక్కుతూ సోలుతూ బైటబడి సిద్ధంగా వున్న ఆటోలో కూలబడి అక్కన్నించి పరారయ్యాడు అనుచరు లతో సహా.

చేతిలో రాళ్ళను ఆటోకేసి విసరి 'కేర్' మంటూ కేకే శారు ఇద్దరు యువకులు. వెంటనే మరో నలుగురు ఈలలు వేశారు చెవులు దిబ్బెళ్ళు పడేలా.

అప్పుడర్థమైంది శివునికి - తమ వాళ్ళు బైట్నించి వచ్చేటప్పుడే రాళ్ళు చేతబట్టుకొచ్చారని, కత్తుల్ని చూసి జాగ్రత్తపడి వుంటారు. బహుశా వీరారెడ్డి పళ్ళూడి పోయేందుకు కారణం కూడా వాళ్ళ రాతిదెబ్బలే అయ్యుంటాయి.

'రౌడీ వెధవలకు మంచి శాస్తి జరిగిం'దని వీధిలోని సంసారులంతా సంతోషాన్ని ప్రకటించారు.

అందరికీ కృతజ్ఞతలు తెలిపింది గౌరి.

శివునికేసి ప్రత్యేకంగా చూసింది.

సూర్యుని ముక్కుకు చన్నీటి గుడ్డతో వైద్యం చేసింది సరోజమ్మ.

ఈ పని ఎప్పుడో జరగవలసిందనీ, ఇప్పుడైనా జర గటం శుభసూచకమనీ వీధిలో వాళ్ళు వ్యాఖ్యానించారు.

తక్షణ స్పందన తర్వాత తేరుకొని జరిగిన సంఘట నను విశ్లేషించటం మొదలెట్టారు - ఇళ్ళముందు గుమి గూడి.

దెబ్బలు తిన్న వీరారెడ్డి కుదురుగా కూచుంటా డంటే వాళ్ళకు నమ్మకం కుదరలేదు. అది రౌడీల స్వభా వమే కాదు. దాన్ని గురించి ఆలోచిస్తోంటే కొత్త భయం ఒకటి వచ్చి వీధిలో జొరబడింది.

ఆడవాళ్ళతోటి గొడవ కాబట్టి ఇద్దరు మనుషుల్తో వచ్చాడనీ, ఇంత మంది జనం వుంటారని తెలిసింటే అతనూ గుంపుతో వచ్చుండేవాడనీ, వేట కొడవళ్లూ, బాంబులు తెచ్చుకొనేవాడనీ, ఒకటి రెండు పీనుగులన్నా పడేటివనీ విశ్లేషించారు.

ఇప్పుడయినా అతను ఊరుకోడనీ, తాము దెబ్బ తినటమంటే జనాల్లో తామంటే భయం కోల్పోయినట్లే లెఖ్ఖ కాబట్టి, జనాన్ని భయ పెట్టుకోకుంటే తాము రౌడీ లుగా బతకటం కల్ల కాబట్టి తన సైన్యంతో సాయుధుడై వస్తాడనీ, వాళ్ళను ఎదుర్కోవాలంటే యీ పల్లెటూరి కూలోల్లకు శక్తి చాలదనీ, జరిగిన విషయమంతా చెప్పి పోలీస్టేషన్లో రిపోర్టిచ్చి రావటం ఉత్తమమని సలహా ఇచ్చాడు ప్రభుత్వ ఉద్యోగం వెలగబెట్టే ఓ సంసారి.

అతని మాటల్ని మరో ఇద్దరు బలపరిచారు.

వీధుల్లో భయం సుడులు తిరగటం మొదలెట్టింది. సంసారుల ఇల్లాళ్ళు మరింత భయపడ్డారు.

ఏదొక కారణం చూపి తమ మొగుళ్ళను ఇళ్ళల్లోకి లాక్కుపోయి తలుపులేసుకున్నారు.

***(ఇంకా వుంది)***

# ఒక్క వాన చాలు


10

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

## యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

*చివరకు రంగస్వామి మంచం కూడా ఇంట్లోకి మార్పించబడింది. ''దోమలపోటు ఎక్కువైంది. ఫ్యాన్ కింద పండుకొందురారా!'' అనే సాకుతో.*
*కూలీలంతా బేస్‌మెంట్ మీది ఇసుకలో సమావేశమయ్యారు.*
*రాత్రికి మళ్లీ గొడవ జరగటం ఖాయమనే నిర్ణయానికి వచ్చారు.*
*చాలామందికి అరికాళ్ల కిందనుంచి పదరు మొదలైంది.*
*వీధి వీధంతా అదో రకపు భయపూరిత వాతావరణంలో ఉక్కిరి బిక్కిరి కాసాగింది.*
*ఏ క్షణాన్నయినా దాడి మొదలు కావొచ్చు.*



ఆటోల్లో వస్తారో? జీపుల్లో వస్తారో?

బైకు శబ్దమైనా ఉలిక్కి పడుతున్నారు.

కుక్కలు మొరిగినా గాభరా పడుతున్నారు.

మనుషుల అడుగుల చప్పుడో మాటల సవ్వడో విన్పించినా ఆందోళనకు గురవుతున్నారు.

సరోజమ్మకయితే ఊపిరాడటం లేదు.

''పిల్ల ఒక్కతే ఇంట్లో వుంది. వాళ్లొచ్చి యింటి మీద పడ్తారేమో!'' అంది భయం భయంగా.

కాలు నిలబడలేదు ఆమెకు.

ఆదుర్దాగా ఇంటికేసి పరిగెత్తింది.

ఏం చేయాలో అర్థం కాకుండా వుంది కూలీలకు.

రాబోయే ఉపద్రవాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలీటం లేదు.

''బాంబులతో వస్తారనే గదా భయం. బాంబులే విసురుతారనుకో ఎంత దూరం విసురుతారేం?'' శివుడు అడిగాడు.

చాలా సేపట్నించి ఆ విషయాన్నే ఆలోచిస్తోన్నట్లుంది అతను.

''ఇదో... యీన్నుంచి... ఆ కరెంటుస్తంభం దాకా...'' చెప్పాడు సుబ్బారెడ్డి.

''అంతేనా?'' తేలిగ్గా వూపిరి పీల్చుకొన్నాడు శివుడు. ''అంత రెండంతల దూరానికి మనం రాల్లి సరలేమా'' అన్నాడు.

''యిసుర్తే?'' ప్రశ్నార్థకంగా చూశాడు సుబ్బారావు.

''యిదో... యీ కంకరగుట్టమీద నిలబడదాం... గుట్టంతా ఐపోయే దాకా ఏ నాకొడుకు యీ వీధిలో కాలుబెడ్తాడో సూజ్జాం.... ఎంతమంది వస్తారో రానీ..'' దృఢంగా చెప్పాడు.

నిజమేననిపించింది కొందరికి.

''యీ గొడవంతా ఎందుకంట్రా! సామాన్లు గోతాలకేసుకొని యిట్టా అడ్డంగా బస్టాండు చేరుకొన్నేమనుకో... కనబన్నె బసెక్కితే ఏదొక వూరు చేరుకొంటాం.. మల్ల మన బొచ్చు పీకే వాల్లెవురూ వుండరు...'' గురయ్య అన్నాడు.

అతని ఉపాయానికి ఎవరి వద్దనించీ సానుకూల స్పందన రాలేదు.

''నోరు ముయ్యాసే - బెదుర్నాయాలా! ఏందిరా వాల్లకు బయపడేది? రానీ వానెక్క! ఎపుడొస్తాడో రానీ! వొల్లంతా బొక్కలు బడాల - నేను గీన గొర్ల రాల్లు యిసిరేందుకు తిరుక్కున్నేననుకో వాల్ల ముదెబ్బలు దిగి రావాల... రానీ వానెమ్మ...'' అంటూ కేరుమని సింహనాదం చేస్తూ గోచి బిగించాడు పుల్లయ్య.

భయపడే వాళ్ల గుండెలు ఒక్కసారిగా జలదరించాయి అతని కేక విని.

భయం దిగిపోయి మెల్లిగా ధైర్యం కూడుకోసాగింది.

ఆదరా బాదరా సరోజమ్మ వచ్చింది.

''ఆ పిల్ల రాదంట... సచ్చినా సరే ఇంట్లోనే వుంటాదంట.. 'రానీ.. ఏం జేస్తారో సెయ్యనీ' అంటోంది'' చెప్పి కన్నీళ్లు పెట్టుకొంది.

''ఏందిక్కా వాల్లు జేసేది? బుట్ట వుంటే

## జరిగిన కథ

వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్ళల్లో శివుడు కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తతత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివుడు. తనను అర్థం చేసుకున్న రాజారావు ఇంట్లో తోటపనికి కుదిరాడు. ఇన్నాళ్ళకు 'ప్రాణమున్న పని' చేశానంటూ మనసారా ఎంతో తృప్తి పడ్డాడు శివుడు. యజమాని రాజారావు శివుడి పనితీరుకు ముచ్చటపడి తన 200 ఎకరాల తోటను గాడిలో పెట్టమని అడిగితే శివుడు తిరస్కరించాడు.

ఇంట్లోనే మకాం వేసి గౌరితో సంసారం చేస్తానని ఆమె తల్లి సరోజకు వీధిరౌడీ తుది హెచ్చరిక చేసి అనుకున్నట్టుగానే ఇంట్లో జొరబడ్డాడు. దీంతో శివుడుతో సహా అంతా అక్కడ గుమిగూడారు. చంపుతానన్నా బెదరకుండా శివుడు ముందడుగు వేయడంతో అంతా కలిసి రౌడీ ఆటకట్టించారు. ఆ తర్వాత..,

యీక్కా!... బండెడు కంకర్రాల్లు మిద్దె మీంద పోసుకొన్నేమనుకో.. వాల్లెంతమంది వచ్చినా మెయిన్ రోడ్డు మీద వుండాల్సిందే..'' నరసింహ చెప్పాడు.

అతని ప్రతిపాదన అందరికీ నచ్చింది.

బుట్టకోసం సరోజమ్మ తన యింటికేసి కదిలింది.

వీధంతా నిర్మానుష్యంగా వుంది. నిశ్శబ్దంగా వుంది.

ఆ వాతావరణం భయాన్నిగొలుపుతూ వుంది.

రెండవ కరంటు పోల్ కింద కుక్క ఒకటి కవిసి కవిసి మొరుగుతోంది.

మెయిన్ రోడ్డు మీద ఒక దాని వెంట మరొకటిగా లారీలు వెళ్లాయి.

అందరికీ ఉద్విగ్నంగా వుంది.

ఉన్నట్టుంది గుడ్డి రామిరెడ్డి శివున్ని చేత్తోతట్టి ''అదిగాదురా తిక్క నాయాలా! మీ పెద్దాయన రాజారావుండాడు గదా! ఆయప్పకు ఒక మాట సెప్పిరా గూడదా! మంచీ సెడ్డా సూడక పోయిండా! పోలీసోల్ల కన్నా సెప్పక పోయిండా!'' అన్నాడు.

ఒక్కసారిగా అందరి కళ్లకు వెలుగు సోకినట్లయింది.

అదేదో గొప్ప పరిష్కారంలా తోచింది.

ఇంతసేపూ రాజారావు గుర్తుకు రానందుకు తమను తాము తిట్టుకొన్నారు.

క్షణం కూడా ఆలస్యం చేయకుండా సుబ్బారెడ్డిని వెంటేసుకొని కదిలాడు శివుడు.

వీధుల్లో ఒక్క మంచం కూడా లేదు.

మోటారు బైకులు కూడా ఇళ్లల్లోకి చేరుకొన్నాయి.


రౌడీ మూక బీభత్సం మొదలైందీ లేనిదీ తెలుసుకొనేందుకు అప్పుడప్పుడూ కిటికీ రెక్కలు తెరచుకొంటున్నాయి.

కూలీలకు కూడా టెన్షన్‌గానే వుంది.

రాజారావు వద్ద సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకమ్మైతే వుంది గాని – యీ లోపల రౌడీలు వస్తారేమోనని ఆందోళనగా వుంది.

బుట్టతో వచ్చిన సరోజమ్మకు విషయం చెప్పి వెనక్కి పంపారు.

దాదాపు అర్థగంటసేపు ఉద్విగ్నత కొనసాగిన తదుపరి రౌడీలు రాలేదు గానీ, శివుడొచ్చాడు సుబ్బారెడ్డితో కలిసి.



## తప్పు చేసిన కరిష్మా!



కపూర్ కుటుంబం నుంచి మొట్టమొదటి సారిగా హీరోయిన్ అయిన కరిష్మా కెరీర్ మంచి ఊపు మీదున్న సమయంలోనే పెళ్ళిచేసుకుని వెళ్ళిపోయింది. ఆ తరువాత వైవాహిక జీవితం విచ్ఛిన్నం కావడం, భర్తతో తెగతెంపులు చేసుకుని తిరిగి ముంబాయికి రావడం వెంటవెంటనే జరిగిపోయాయి. అయితే తాను పెళ్ళి చేసుకుని పెద్ద తప్పు చేశానని కరిష్మా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. అయితే తన చెల్లెలు కరీనా తనలా కాకుండా పెళ్ళి అయిన తరువాత కూడా సినిమాల్లో చేయడం తనకు ఎంతో సంతోషంగా వుందని చెప్పుకొచ్చింది. ప్రస్తుతానికి పిల్లలను పెంచిపెద్ద చేయడం అనే బాధ్యతతోనే సతమతమవుతున్నట్లు తెలిపింది.

అందరూ వాళ్లముట్టూ మూగారు కేవలం వూపిరుల్ని, చూపుల్ని ప్రశ్నలుగా మలుస్తూ.

''రౌడీలు రారు, గూండాలు రారు... మీరేం భయపడకండి..'' సుబ్బారెడ్డి చెప్పాడు. ''వాడు పోలీస్ స్టేషన్లో కేసు బెట్టిండంట.. మనం వాన్ని చంపబోయినామని రిపోర్టిచ్చిండంట... పెద్దాయన ఫోన్ జేసి కనుక్కొన్నెడు.. కాసేపుంటే పోలీసులొస్తారు... దొరుకుతే యీపున భజన తొక్కుతారు..''

ఒక భయం తీరిపోయింది.. నరాల పోటు తగ్గింది.

గుండెల నిండా గాలి పీల్చుకొన్నారు.

అంతలో మరో వెంటాడే భయం.

రౌడీలకూ కాళ్లచేతులు తెగుతాయనో, బాంబుల దెబ్బకు శరీరం తునా తునకలవుతుందనో భయం లేదు గాని, పానం పోకుండా రాకుండా ఒళ్లంతా కుళ్లబొడుస్తారేమోనని భీతి.

రౌడీలంత తీవ్రమైంది కాకున్నా భరించరానిదే.

దీన్నెట్లా ఎదుర్కోవాలో బొత్తిగా అర్థం కాలేదు.

కంకర గుట్ట మీద నిలబడేందుకు లేదు.

మిద్దెమీద రాళ్లు పోసుకొనేందుకు లేదు.

గొర్లరాయి విసిరేందుకు లేదు.

వాళ్లు తర్జనభర్జన పడుతూ వుండగానే వీధి మొగదల జీపు శబ్దమైంది.

దాన్ని పోల్చుకోకముందే అది సరోజమ్మ యింటి ముందు ఆగటం. అందులోంచి నలుగురు పోలీసులు బిలబిలమంటూ దిగటం జరిగి పోయింది.

వాళ్లను చూడగానే గుండెల్లో మొదలైను పదరు జుట్టు చివర్లకు చేరుకొంది కూలీలకు.

రాతికేసి కొట్టిన కుండపెంకుల్లా అందరూ ఒక్కసారిగి చెల్లాచెదరై దగ్గర్లోని కంపచెట్ల చాటుగా అదృశ్యమయ్యారు.

''రేయ్... యాడరా? యాడుండార్రా కొడుకులు?'' గాండ్రించాడు ఓ పోలీసు.

''కూలికొచ్చిన్నాకొడుకులు కూలి పనుల్జేసుకోవాల. గొడవలెందుకరా మీకు? మనుషుల్ను సంపేకాడికి వొచ్చినార్రా! యాడ దాపెట్టుకొన్నెర్రా?'' అంటూ మరో పోలీసు వీరంగం తొక్కాడు.

సరోజమ్మ ఇంటి తలుపుతట్టి ''యాన్నే నీ సపోర్టర్సు? యాడికి పంపిచ్చినావే?'' అంటూ వేలాడుతూ వున్న తాళం కప్పను చూసి, పట్టి లాగి ''బీగమేసింది. యాడికో పారిపోయినట్టుంది'' అన్నాడు ఇంకో పోలీసు.

కూలీలుగానీ, సరోజమ్మ గానీ కన్పించక పోయేసరికి ఓ యింటి తలుపు తట్టి బలవంతంగా యింటి యజమానిని బైటకు పిలిపించుకొని కూలీల యిల్లు చూపించుకొన్నారు.

అక్కడ కూడా తలుపులకు తాళాలు వేసున్నాయి.

గర్జిస్తూ, గాండ్రిస్తూ, కేకలేసికొంటూ వీధిలో అటుఇటు రెండుసార్లు తిరిగారు వాళ్లు.

''రేయ్! పోలీసోల్లతో ఆటలు గాదురా! ఈ రోజు గాకుంటే రేపు దొరకరా? మీ వూర్లకు పోయినా మిమ్మల్ను వదిలేది లేదు కొడకల్లారా! అటెంప్ట్ మర్డర్ కింద అరెస్ట్ చేసి లోపలేసి కుల్లబొడుస్తుం..'' అంటూ కొంతసేపు చిందులేసి జీపెక్కి వెళ్లిపోయారు.

వీధిలో యిళ్ల కిటికీలు తెరచుకొని మూసుకొంటున్నాయి.

సరోజమ్మ మెల్లిగా దొడ్డి వాకిలి తీసింది.

వీధిలో కొచ్చి కూలిజనం కోసం అక్కడ యిక్కడా వెదికింది.

''ఓన్నా! జీపు పోయింది రాండెన్నా!'' ఓ మోస్తరు గొంతుకతో అరిచింది.

కొంత సమయం తర్వాత కంపచెట్ల వెనక నించి సన్నని శబ్దాలు విన్పించాయి.

కూలీలంతా ఒకరొకరే బైటకొచ్చారు.

''బైట వాకిలికి బీగ మేసి దొడ్డి వాకిట్లోంచి లోపలికి పోయి గడేసుకొన్నాం. యింట్లోంచి ఎల్ల బారినావనుకొన్నెరు.. దొరికింటేనా? అమ్మో..!'' గుండెల మీద చేతులేసుకొంది సరోజమ్మ.

''దెయ్యం నోట్లోంచి పిశాచి వొల్లో పన్నెట్టుంది మన సంగతి... కూలి కొచ్చినోల్లం కూలిపన్జేసుకోక లేనిపోని పీడంతా నెత్తినేసుకొన్నెం..'' సన్నగా గొణుగుతున్నాడు గురయ్య. ''అందుకే పల్లెటూరోల్లను గొర్రె నాకొడుకులనేది...''

అతని మాటల్ని ఎవరూ చెవిన వేసుకోలేదు.

కారు మేఘంలా కమ్ముకొస్తోన్న యీ సమస్య నించి ఎలా బైటపడాలో అర్థం కాకుండా వుంది.

''ఏం చేయాలి? యీ ముప్పు నించి ఎట్లా తప్పించుకోవాలి?''

చాలాసేపు తర్జన భర్జన పడ్డారు.

వాళ్లకేమీ తోచలేదు.

పోలీసులు మళ్లీ వస్తారేమోనని భయంగా వుంది.

వీధిలోని సంసారులెవరూ తమకేసి సానుభూతి కూడా చూపటం లేదు. సలహా యిచ్చేందుకూడా యింట్లోంచి బైటకు రావడం లేదు.

ఇసుక నింపిన మిద్దె పునాదుల మీద కూచుని దారి తెలీని పక్షుల్లా తల్లడిల్ల సాగారు.

వాళ్లను చూస్తోంటే సరోజమ్మ గుండె తరుక్కుపోసాగింది.

తమ కోసమే గదా వాళ్లిన్ని కష్టాలు ఎదుర్కొనేది!

వాస్తవానికి – ఇట్లాంటి సమస్యలు ఎదురయితే తను తీర్చగలగాలి. కానీ తను ఏమీ చేయలేని అసహాయ స్థితిలో వుంది.

''రాజారావు సారుకాడికి పోయి మాట్లాడం డిన్నా! స్టేషన్లో ఎంత ఖర్చయినా నేను భరిస్తాన్నా!'' అంది వాళ్ల కేసి చూస్తూ.

ప్రస్తుతానికి అది తప్ప మరోదారి కూడా కన్పించడం లేదు.

మరోసారి రాజారావు వద్ద కెళ్లేందుకు సిద్ధమయ్యారు.

ఒకరి వెంట మరొకరుగా అందరూ బైల్దేరారు.

సందుగొందుల్లో దూరి రాజారావు యిల్లు చేరుకొన్నారు.

వాచ్‌మన్‌తో చెప్పి పిలిపించారు.

ఆయన ఈజీచైర్‌లో వాలుతోండగా అందరూ నేల మీద కూలబడ్డారు.

జరిగిన విషయమంతా చెప్పి అంగలార్చాడు గుడ్డి రామయ్య.

సెల్‌ఫోన్ అందుకొని ఏవేవో నంబర్లు నొక్కాడు



రాజారావు.

తను పొడిపొడిగా మాట్లాడుతూ చాలాసేపు వింటూండి పోయాడు. అప్పుడప్పుడు ఇంగ్లీషులోకి మారుతూ ఒక దీర్ఘమైన నిశ్వాసం తర్వాత చెవి వద్ద నుంచి ఫోన్ తీశాడు.

వాళ్లకేసి తలెత్తాడు.

''వాడు బలంగానే కేసు పెట్టినాడు. ఏవో కుటుంబ విషయాల మీద తన అక్కతో వాదిస్తావుంటే మీరు అనవసరంగా వాళ్ల మధ్య జొరబడి వాణ్ని కొట్టి చంపేందుకు ప్రయత్నించినారంట. మీకు వానికి మధ్య పాత గొడవలేవో వుండినాయంట. అవి మనస్సులో పెట్టుకొనే మీరు దాడి జేసినారంట''.

అంతలావు అబద్ధాన్ని వినలేక పోయారు వాళ్లు.

''చూడు పెద్దయ్యా! ఇందెంత అన్నేయమో సూడు. బతకలేక వూరిడ్చి వొచ్చినోల్లం. వానికి మాకు పాత గొడవలేముంటాయి?'' శివుడన్నాడు ఆవేదనగా.

''ఈ గొడవలన్నీ మనకెందుకు! మనూరికి మనం పోదాంపాండి. దాదిరాకో బొద్దేకో తిని బతకొచ్చుగాని..'' గురయ్య అన్నాడు.

అతనికేసి ఎగాదిగా చూసి నవ్వాడు రాజారావు. ''వూరికి పోతే మాత్రం కేసెక్కడికి పోతుంది? మీ వూర్ల సైడూ పోలీసు స్టేషన్లుంటాయి. అందులో పోలీసులుంటారు. వాల్లే మీకాడి కొస్తారు'' చెప్పాడు.

ఏం చేయాలో తోచక మౌనంగా వుండిపోయారు వాళ్లు.

''నువ్వే చెప్పాలయ్యా ఏదొక ఉపాయం. యీ గండం నించి నువ్వే బైట పడేయాల. నిన్ను నమ్ముకొని వొచ్చినాం..'' పుల్లయ్య అన్నాడు దీనంగా.

కొంతసేపు ఆలోచించాడు రాజారావు.

''ఏదేమైనా మీరిప్పుడు పోలీసులకు దొరక్కూడదు.. ఎక్కడైనా దాక్కోవాల... యీలోపల నేను వాల్లతో మాట్లాడతా... అవసరమనుకొంటే పై ఆఫీసర్లతో కూడా డిస్కస్ చేస్తా. కేసు రిజిస్టర్ కాకుండా చూస్తా... ఆ అక్కాదమ్ములిద్దర్నీ స్టేషన్‌కు పిలిపించి రాజీ చేయిస్తా... ఇదంతా ఒకటి రెండ్రోజుల్లో జరిగే పనికాదు. అన్నిరోజులూ మీరు పోలీసులకు దొరక్కుండా దాక్కోవాలి..'' చెప్పాడు.

కొంతలో కొంత వెసులుబాటు.

ఇందులో కూడా కొత్త సమస్య.

''ఎక్కడ దాక్కోవాల? ఎక్కడున్నా కూలిపని దొరికే తావయితే అందరికీ తృప్తిగా వుంటది. పూట జరుగుతది. ఇంత గుంపు ఎవరి కండ్లా పడకుండా ఎక్కడ అజ్ఞాత వాసం చేయాలి..?'

పాండవులకు వచ్చినంత కష్టం వచ్చింది.

''రెండు రోజులకు ఒక్కసారన్నా నాతో కలుస్తుండాలి. ఎందుకంటే... స్టేషన్లో ఎప్పుడేమీ అవసరమొస్తదో చెప్పలేం గదా!'' రాజారావు అన్నాడు.

కొంతసేపు గుసగుసలు పోయిం తర్వాత సుబ్బారెడ్డి గొంతెత్తాడు. ''యీ గుంట చిక్కులన్నీ మేం పడలేము గానీ పెద్దయ్యా! మీ పొలం కాడికి పోతాములే. మమ్మల్నాడికి పంపే..'' అన్నాడు.

''అదే బాగుంటుందేమో సారూ!'' గురయ్య వంత పలికాడు.

కొంతసేపు ఆలోచించాడు రాజారావు.

''సరే మీ యిష్టం...'' అంటూ ''ఏం శివుడూ!'' అని శివుని కేసి చూశాడు.

''వాన్నడిగేదేందిలే పెద్దయ్యా!'' సుబ్బారెడ్డి అన్నాడు.

శివుడు నోరు మెదపలేదు.

''సరే... మీరు పదండి మరి... అందరూ రడీ గండి.... జీపొస్తాంది... ఎక్కేయండి.. అంతే..'' రాజారావు చెప్పాడు.

అందరూ వెనుదిరిగారు.

సామాన్లు సర్దుకొనేసరికి జీపొచ్చింది ఆ వీధిలోకి.

**రౌడీ వీరారెడ్డి ఏక్షణంలోనైనా దాడి చేస్తాడేమో అని పేట జనం బెంబేలెత్తిపోయారు. శివుడు బింకంగానే ఉన్నాడు. కానీ గుడ్డి రామిరెడ్డి సలహాతో వాళ్ళంతా రాజారావుని ఆశ్రయించారు. వీరారెడ్డి వీళ్ళపై బలమైన కేసులు పెట్టాడని తెలిసింది. దాంతో పోలీసుల్నుంచి తప్పించుకునేందుకు కొన్నాళ్ళు రాజారావు వ్యవసాయ క్షేత్రంలో తలదాచుకుంటామన్నారు. రాజారావు వాళ్ళని అక్కడికి పంపించాడు.**

దాని మోతకు వీధంతా ఉలిక్కిపడింది.

అప్పటికి అర్ధరాత్రి అయ్యింది.

అయినా సరే చాలా యిల్లు ఇంకా మేలుకొనే ఉన్నాయి.

అందరి సామానులూ జీపు టాపు మీద సర్దితాళ్లతో కడుతోంటే, శివుడు సరోజమ్మ యింటికేసి పరిగెత్తాడు.

జీపు శబ్దం విని కాబోలు రెండు తలుపులూ బిగించుకొని వున్నారు.

తలుపు తట్టి కేకేసి పిల్చాడు.

ఆదరా బాదరా వచ్చి వాకిలి తీసింది ఆమె.

విషయం చెప్పాడు.

ఈలోపు మెయిన్ రోడ్డెక్కిన జీపు ఆమె యింటి ముందు ఆగింది.

దాని చుట్టూ తిరిగి, కనుగుడ్ల మీద నీళ్లుబుకుతోండగా అందరికీ వీడ్కోలు చెప్పింది సరోజమ్మ.

ప్రహరీ గేట్లోంచి భారంగా చేయూపింది గౌరి.

పుట్‌బోర్డ్ మీద నిలబడి చాలా దూరం దాకా ఆమెకేసి చేయూపుతూనే వున్నాడు శివుడు.

ఆమె కూడా ఉన్నచోటే శిలలా నిల్చుండిపోయింది.

వీధిలో సంసారులు కూడా చాలామందే మేలుకొని వున్నారు జీపు శబ్దంతో. జరిగేదేమిటో తెలుసుకోవాలనే కుతూహలం వల్ల కిటికీల్లోంచీ, ప్రహరీ వెనకల్నించీ తొంగి తొంగి చూస్తున్నారు.

''గొడవల్లో మనం వేలుబెట్టక సరిపోయింది. డోర్ నంబర్ లేనోల్లు కాబట్టి వాళ్లు సులభంగా తప్పించుకుపోతున్నారు. మనమైతేనా? అమ్మో... ఇప్పటికే పోలీస్‌స్టేషన్లో పడుండే వాల్లం..'' ఓ ఉద్యోగి అంటున్నాడు.

జీపు వూరు దాటింది.

గంట ప్రయాణం తర్వాత నల్లమల కొండ పాదాల వద్ద వున్న రాజారావు వ్యవసాయ క్షేత్రాన్ని చేరుకొంది.

వాళ్లను గెస్ట్‌హౌస్ వద్ద వాచ్‌మన్‌కు అప్పగించి వెంటనే వెనుదిరిగింది జీపు.

రాత్రి అందరూ గెస్ట్‌హౌస్ పైన పడకేశారు.

మిగిలిన రాత్రినన్నా నిద్రతో కరిగిద్దామనుకొంటే కళ్ల మీదకు కునుకు రాలేదు.

తప్పించుకొని వచ్చినందుకు కొంత స్వేచ్ఛగా వుంది.

''వానెక్క... యీరారెడ్డి గాన్ని కూడా జీపులో ఎత్తకొచ్చింటే బాగుండు. యీ సెట్లతో, అడివి జీవాలతో రౌడీయిజం సేసుకోరా బిడ్డా అని వదిలి పెట్టింటే బో కుశాలగా వుండేది'' నరసింహ అన్నాడు.

''పట్టకుంటారంట పోలీసోల్లు... యాడ పట్టుకొనేది? నాకాల్ల సందున్నా?''

''ఏ పోలీసోన్నో రమ్మను... సేతిలో సెయ్యేసి పరిగెత్తుతా... మొగోడయితే నన్ను పట్టుకోమను..''

గండం గడిచిన ఆనందం.

రాబోయే ముప్పును తలుచుకొని గానీ, జరిగిపోయిన బాధల్ని మననం చేసుకొనిగానీ వర్తమానాన్ని బాధాకరంగా మార్చుకోవటం తెలీని పల్లె దనపు చేష్టలు...

కొంతసేపు నవ్వులాటలూ, మరికొంతసేపు మౌనవ్రతాలతో కాలం గడిచి పోయింది.

నాలుగ్గంటల ప్రాంతం నించే రకరకాల పక్షుల కూతలు విన్పించి వాళ్ల హృదయం పులకరించింది.

ఆ కూతల్ని పోల్చుకొనేందుకు ప్రయత్నించారు.

కొండకోళ్లు, నెమళ్లు, రకరకాల కొండ పిట్టలు... అన్నీ కూతలూ కలగా పులగంగా కలిసిపోయి వాళ్లకు ఏ కూత ఏ పక్షిదో కనుగొనే విషయంలో పరీక్ష పెడుతున్నాయి.

ఒకరు ఔనంటే మరొకరు కాదనటం, ఇంకొకరు మధ్యేమార్గంగా మరో పక్షి పేరు సూచించటం...

ఒక కొత్త వాతావరణం అలుముకొంది అక్కడ.

తెల్లారి కాలకృత్యాలు తీర్చుకొని పంపునీళ్ల కింద మునిగారు అందరూ.



# ఇలియానాని మోసం చేశాడట!



ఇలియానా విషయంలో జరిగింది మామూలు మోసం కాదు. ప్రేమ మోసం! ఇలియానా బాలీవుడ్‌లో ఓ హీరోని తెగ ప్రేమించేసిందట! అతగాడు కూడా ఇలియానాని ప్రేమించాడట! ఆఖరికి పెళ్ళిచేసుకుందామని అడిగేసరికి 'నువ్వు నా స్థాయికి పనికిరావు' అంటూ తిరస్కరించాడట! ఆ షాక్ నుంచి కోలుకునే సరికే తనకు చాలా రోజులు పట్టిందట! ఇప్పుడిప్పుడే ఆ బాధ నుంచి బయటపడి సినిమాల్లో బిజీ అవుతున్నానని ఇలియానా చెప్పుకొచ్చింది. ఇంతకీ తనను మోసం చేసిన బాలీవుడ్ హీరో గురించి మాత్రం ఇలియానా చెప్పలేదు! అతగాడు ఎవరన్నది ఇప్పటి వరకూ సస్పెన్సే!

తూరుపు ఎర్రబారినప్పటి తొలిసంజె వేళ ఆహ్లాదంగా అనిపించింది. వెనకవైపు పచ్చని కొండలు ఒళ్లు పులకరింప చేస్తున్నాయి. పక్షిగా మారి ఆ పచ్చదనం పైకి రెక్కలు విప్పుకు ఎగరాలనిపిస్తోంది.

తమ పల్లెలో చుట్టూ పొలాలే... కొండలు చాలా దూరం.

ఇక్కడ కొండ పాదాల వద్ద కొత్త వాతావరణం.

పళ్లు తోమారు కాబట్టి కడుపులో ఏదొకటి పడాలి.

లోపల పేగులు మెల్లిగా కదలుతున్నాయి.

రాత్రంతా మేలుకోవడం మూలన కడుపు పూర్తిగా ఖాళీ అయ్యింది.

సద్దికూటి సంగతి అయోమయంగా వుంది.

వాచ్‌మన్ ఇంటి వెనక ఏదో పన్జేసుకొంటున్నాడు.

తమను గురించి పట్టించుకోలేదు.

అతని భార్యా ఇంట్లోంచి బైటకు రాలేదు. బహుశా యింకా పడక మీంచి లేవలేదేమో!

గెస్టహౌస్ పక్కగా రేకుల షెడ్డులో వాళ్ల కాపురం.

ఆకలి రవరవ పొకుతూ వుంది.

''ఒరే అబ్బీ! ఇది అయ్యేపని గాదు గానీ – మన సామాను బైటికి తీండ్రా!'' రామయ్య చెప్పటంతో వరండాలోని గోతాల మూతికట్టు విప్పారు.

గెస్టహౌస్ గోడకిందనే మూడు రాళ్లు కుదిర్చి పొయ్యి చేశారు.

చుట్టుపక్కల తారాడి, పుల్లాపుడక ఏరి పొయ్యి రాజేశారు.

వంట మొదలైంది.

వాచ్‌మన్ అటుగా వచ్చి తొంగి చూశాడు.

''అబ్బీ! ఇట్రానాయినా!'' పుల్లయ్య పిల్చాడు.

దగ్గరకు రాగానే ''ఏ వూరు మీది.'' అని అడిగాడు.

''ఓబులం సోమీ!'' చెప్పాడు అతను.

''ఏం పేరు?''

''కాశి నాయక్...''

''ఏం కులస్థులు?''

''సుగాలోల్లం...''

''సుగాలోల్లా?...'' ఆశ్చర్యంగా చూశాడు. ''నల్లగా వుండావేంది మరి?'' ఆయన ప్రశ్న అందరికీ నవ్వు తెప్పించింది.

గుర్రుగా చూస్తూ వెళ్లిపోయాడు నాయక్.

టేకు ఆకులు తుంచుకొచ్చుకొని, తలొకటి పరచుకొని, వాటి మీద ఉడుకుడుకు అన్నం, పచ్చడి కలుపుకొని తినేసరికి ఆకలి బాధ తగ్గింది.

నోరు కారంగా వుండటంతో కంచెదాటి బరకల్లోకి వెళ్లి కలివె చెట్ల మీద దాడిచేశారు.

పచ్చి కలివెకాయల్ని నమలుతూ వుంటే నోటికి ఇంపితంగా అన్పించింది.

వాళ్లు ఏం చేస్తున్నారో చూద్దామని కాశినాయక్ అటుగా వచ్చాడు.

చెట్లపైకి మేకల్లా ఎగబడి కలివె పిందెల్ని తింటూ వున్న వాళ్లను ఆశ్చర్యంగా చూశాడు.

అంతలో జీపు వచ్చి గేటుముందాగి హార్న్ మోగించింది.

నాయక్ వెళ్లి గేటు తీశాడు.

కూలీలు కూడా జీపు వెంట లోనికెళ్లారు.

రాజారావు ఒంటరిగా రాలేదు.

పాలిథిన్ బ్యాగునిండా దోసెలు, ఇడ్లీల పార్సిల్ పొట్లాలు తెచ్చాడు.

నాయక్‌ను పిల్చి జీపులోని బియ్యం బస్తా, పచారి సరుకుల గంపలను గెస్టహౌస్‌లోకి చేర్పించాడు.

''టిఫిన్ తినండ్రా! రాత్రి నుంచి ఏమీ తిన్లేదేమో! పాపం ఆకలిగా వుంటారు..'' పొట్లాలు అందించాడు కూలీలందరికీ.

''ఇప్పుడే కడుపు నిండా బువ్వ తిన్నెంగదయ్యా!'' అని ఒక్కడయినా అంటాడేమోనని చూశాడు నాయక్.

అందరూ తమ వాటా తాము తీసికొన్నారు వద్దనకుండా.

''వాళ్లు భోంచేసినారని తెలిస్తే, తెచ్చిన టిఫినంతా వృథా అవుతుందని రాజారావు బాధపడేవాడు గదా! బహుశా అందుకే తీసికొన్నారేమో! ఓ గంట ఆగి తింటారేమో!'' అనుకొన్నాడు నాయక్.

కానీ, అతని ఆలోచనల్ని తారుమారుజేస్తూ దోశల్ని, ఇడ్లీల్ని, నంజు కొనేందుకు వేసిన వడల్ని నిలబడే తినేశారు. అలవోకగా తిన్నారు. ఏ మాత్రం చాల్లేదన్నట్లుగా తిని చేతులు దులుపుకొన్నారు. నిజంగానే రాత్రంతా పస్తులుండి తిన్నట్లుగానే తిన్నారు.

నాయక్ కళ్లు ఆశ్చర్యంతో విచ్చుకుపోయాయి.

చూడ్డానికి సన్నగా వున్నా ''ఏం కడుపులు సామీ మీవి!'' అనుకొన్నాడు నమ్మలేనట్లుగా చూస్తూ.

అతని ఆశ్చర్యాన్ని అర్థం చేసుకొన్నారు కాబోలు ఒకర్నొకరు సైగ చేసికొని నవ్వుకొన్నారు సుబ్బారెడ్డి తదితరులు.

అందర్నీ వెంటేసుకొని పొలమంతా తిరిగాడు రాజారావు.


పొలం అవస్థను చూసి కూలీలంతా బాధపడ్డారు.

తనపట్ల వాళ్ల సహజమైన సానుభూతి స్పందనల్ని ఆపేక్షగా చూశాడు రాజారావు.

''పొద్దున్నే పన్నీకి దిగుతాంలేయ్యా! దీని కతేందో సూస్తాం లే... యీ కంపా యీ గడ్డీ... యీ నీల్లకోతలూ... బోనీలుగుతుంది పొలం... దీని సంగతేందో కనుక్కుంటాంలే..'' గురయ్య అన్నాడు.

ఆ మాటలు తృప్తిగా విన్పించాయి రాజారావుకు.

**(ఇంకావుంది)**



# ఒక్క వాన చాలు

11

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల



వాళ్లకేసి ప్రియంగా చూశాడు.

తర్వాత తన ధోరణి కూడా చెప్పుకొచ్చాడు.

''నాకు మీరేమీ ఉచితంగా పన్జేయొద్దు. అందరి మాదిరే నేనూ కూలిస్తా. బోనస్‌గా నా పరపతి ఉపయోగించి కేసు లేకుండా చేయిస్తా... సరేనా!'' అన్నాడు. ''అయితే ఒక మాట – కేసు ఒగదెగేదాకా పోలీసోల్ల కండ్ల బడకుండా వుండాల మీరు''.

అంటే – వాళ్లు పొలం వదలి బైటకు రాకూడదనే హెచ్చరిక.

మధ్యాహ్నం రాజారావు జీపెక్కుతూ వుంటే గేటు దాకా వెళ్లి చెప్పాడు శివుడు. ''పెద్దయ్యా! ఆ రౌడీనాయాలు సరోజమ్మ ఇంటిమీదికి పోతాడేమో! పోలీసోల్లకు చెప్పి కొంత భయం పెట్టే!'' అని.

'సరే' నన్నట్లుగా తలాడించాడు ఆయన.

శివుడు వెనుదిరిగి గెస్టహౌస్ వద్దకొచ్చేసరికి నాయక్ కేకలేస్తూ కన్పించాడు. ''వాల్లూ మాసులే... ఎగబడి సూడ్డానికి దేవతలేం కాదు. సద్దికూడా తినీ, కలివె కాయల్దినీ, ఇడ్లీల్దిని, దోసె ల్దినీ, వడల్దినీ, అది తినీ ఇదితినీ ఎట్లా అరగించు కొనేరబ్బా? అంటూ కండ్లు తిప్పితిప్పి చూడ బన్లే... వాల్లు మాసులే..'' అంటూ పెండ్లాన్ని ఇంట్లోకి నెడుతున్నాడు.

అంత పీడనం లోనూ అతని చేతుల కింద నుంచి చూపుల్ని మాత్రమే వాళ్లకేసి తిప్పింది ఆమె.

ఆ చూపులు తాకి అందరి గుండెలు జల్లు మన్నాయి.

వాటిల్లో ఏదో కైపు.. మరేదో మత్తు.

బంగారు రంగుశరీరంతో, కుదిరిన అవయ వాలతో, అందమైన ముఖంతో మొహంలో చారె డేసి కళ్లు... ఆ కళ్లు ముఖాన్ని చూడనీయటం లేదు... శరీరాన్ని కూడా.. చూపుల్ని రెండు అయ స్కాంతాల్లా లాక్కొంటున్నాయి. వాటికి తోడు తాంబూలంతో ఎర్రబారిన పెదాలు...

నాయక్ కంటే ఇరవై యేళ్లు చిన్నదిలా కన్పి స్తోంది.

''నాగుపాము మాదిరి సూస్తాంది. జాగర్తరా వొగిసి పిల్లోల్లారా!'' గురయ్య అన్నాడు. 'జెర్రి పోతు దొరికితే పెనవేసుకు పోద్ది' అన్న అర్థం ధ్వనించింది ఆయన మాటల్లో.

### జరిగిన కథ

వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్లల్లో శివుడు కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తతత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివుడు. తనను అర్థం చేసుకున్న రాజారావు ఇంట్లో తోటపనికి కుదిరాడు. ఇన్నాళ్ళకు 'ప్రాణమున్న పని' చేశా నంటూ మనసారా ఎంతో తృప్తి పడ్డాడు శివుడు. యజమాని రాజారావు శివుడి పనితీరుకు ముచ్చట పడి తన 200 ఎకరాల తోటను గాడిలో పెట్టమని అడిగితే శివుడు తిరస్కరిస్తాడు.

సరోజ ఇంట్లోకి జొరపడిన వీధిరౌడీ ఆటకట్టించారు శివుడు,మిగిలినవారంతా. దాంతో వాడు కేసు పెట్టాడు. తప్పించుకునేందుకు రాజారావు తోటలో తలదాచుకున్నారంతా. ఆ తర్వాత..,

యువకులు నవ్వుకొన్నారు.

ఆ రోజంతా విశ్రాంతి తీసుకొన్నారు.

ఎక్కణ్ణించి ఎలా మొదలు పెట్టాలో చర్చించు కొంటున్నారు.

మచ్చుగత్తులు, గొడ్డళ్లు, పారలు, గడార్లు వగైరా కొరముట్లు సమృద్ధిగానే వున్నాయి.

పొలమంతా తిరిగి వచ్చారు.

చేయవలసిన పని చాలావుంది. నాటిన చెట్లు ఏ ఇబ్బంది లేకుండా విశ్రాంతిగా పెరగాలంటే చాలా పని చేయవలసి వుంది. మధ్యలో పెరిగిన కంపచెట్లను తొలగించాలి. వాన నీళ్లకు కోతబడిన దారుల్ని సరి జేయాలి. చెట్లచుట్టూ పాదులు సవరించాలి. కంచెను పునరుద్ధ రించాలి. కాలువలు పూర్తి స్థాయిలో పూడిక తీయాలి.

పని మీద అవగాహన వచ్చింది వాళ్లకు.

పొలం పరిస్థితి అవగాహనకు వచ్చింది.

ఎటొచ్చి అవగాహనకు రానిది నాయక్ గురించీ. అతని భార్యను గురించే.

అది తమకు అవసరం లేని విషయమే కావొచ్చు. పొరుగు కుటుంబమే గదా! ఎట్లా తెలుసుకోకుండా వుండగలరు? పక్కనోన్ని గురించి తెలుసుకోకుంటే పానం నిలుస్తాదా?

సాయంత్రం మూడు గంటల సమయంలోనే గెస్ట్ హౌస్ వెనగ్గా వెళ్లిన రమణకు వాచ్‌మన్ ఇంటికేసి చూడగానే ఆశ్చర్యం కలిగింది. తలుపు వేసి తాళం బిగించి వున్నారు.

ఇద్దరూ ఎక్కడికి వెళ్లినట్లు?

కాశినాయక్ ఒక్కడే పొలంలోకి వెళ్లటం తాము చూశారు. విల్లంబులు సిద్ధం చేసికొని మరీ వెళ్లాడు.

ఇంటిచుట్టూ తిరిగి చూశాడు రమణ.

కిటికీలు కూడా తెరచుకొని లేవు.

ఆ ఆశ్చర్యాన్ని అందరికీ చెప్పాడు.

"కాయకో పండుకో తేనెకో ఆలుమొగుల్లిద్దరూ కలిసే కొండకు పోతార్లేరా! వాల్లకది ఆచారం." అదే మంత వింత కాదన్నట్లుగా చెప్పాడు పిచ్చన్న.

"ఇద్దరూ కలిసిపోతే... ఒక్కడే పోయిండు.. అది గాదూ విచిత్రం.."

"నీ కండ్ల బడింది ఒక్కడే... ఆ చెట్లల్లోనో యీ కంపల్లోనో దూరి ఆయమ్మా ఎల్లబారింటాదిలే.."

అంతటితో ఆ ప్రస్తావన ఆగిపోయింది గాని ఐదు గంటల ప్రాంతంలో ఒక్కడే వస్తూ వున్న నాయక్‌ను చూసి అందరి కళ్లూ వింతగా చూశాయి.

వాళ్లను మరింత ఆశ్చర్యపరచిన సంగతి సాయంత్రం, ఉదయం పూట నాయకి చెంబుపట్టు కొని వెళుతూ వుంటే వెనకే నాయక్ కూడా అనుసరిం చటం....

"ఏందిరా యీడు! యికారపు నాయాలూ – ఆ పిల్ల ముడ్డి కూడా యీడే కడుగుతాడా యేంది? బో సాకుతండాడబ్బా!" పుల్లయ్య అనటంతో అందరూ పకపక నవ్వారు.

రేపటి నుంచి పనిలోకి దిగుతున్నారు కాబట్టి రోజుకో మనిషి వంట చేసేట్టుగా వంతులు ఏర్పాటు చేసుకొన్నారు.

పెందలాడే నిద్రపోయారు.



మర్నాటి ఉదయయే పనిలో వంగారు.

మొదటి రోజు అన్నం చేసే వంతు గురయ్యకు వచ్చింది.

ముందుగా కొంతమేర కంపచెట్లు నరికి, కంప యీడ్చుకెళ్లి కట్టవరకు వేశారు. తర్వాత అందరూ కలిసి చెట్ల మొదళ్లనూ, గడ్డి దుబ్బులను వేర్లతో సహా కుళ్లగించటం మొదలెట్టారు.

తొమ్మిది గంటలకంతా జొన్నరెట్టెలు కాల్చు కొచ్చాడు గురయ్య.

ఉల్లిగడ్డ కారం సాధకంగా వడ్డించాడు.

వేడి వేడి రొట్టెకూ చిరుచిరు కారానికీ బహు రుచిగా అన్పించింది.

గురయ్యను పొగడ్తలతో ముంచెత్తారు అందరూ.

ఆ దెబ్బతో మధ్యాహ్నానికి మరింత రుచిగా వంట చేయాలనుకొన్నాడు అతను.

కూరగాయల బుట్టచూసేసరికి అందులో లేత వంకాయలు కన్పించాయి.

నాలుగు వంకాయ దబ్బలు వేసి, చింత చివు రుతో పప్పు ఎనిపితే, వేడి వేడి అన్నంలో ఎంత మజాగా వుంటుందనీ!

సంగటి ముద్ద మీదయితే మరింత రుచిగా వుంటుంది.

వంకాయ ముక్క చెడ ఉడక కూడదు. దబ్బదబ్బ తీరుగానే వుండాలి. పంటి కింద పడాలి. రెండుసార్లు నమిలేంత బిరుసన్నా వుండాలి. అప్పుడు గదా నాలుక అల్లల్లాడేది!

గెస్ట్‌హౌస్ పైకెక్కి చుట్టూ చూశాడు.

ఆ పొలం లోనే తూర్పుదిశగా దూరాన రెండు మొద్దు చింతమానులు కన్పించాయి.

మిద్దె దిగబోతూ ఎందుకో వెనకవైపుగా చూశాడు.

మంచం మీద కూచుని వుంది నాయకి.

ఆమెకు ఏదో తినిపిస్తున్నాడు నాయక్.

మూతి మరోవైపు తిప్పుకొంటోంది ఆమె.

అతను బంగపడుతున్నాడు... బతిమిలాడు తున్నాడు.

"ఒరె నీ పొసుగుల్ల..." అంటూ గబగబ మిద్దె దిగాడు గురయ్య.

గోచి బిగదీసి పొలానికి అడ్డంగా నడిచాడు.

రెండు చింత చెట్లున్నాయి.

చుట్టూ మొండిగోడల తాలుకు ఆనవాళ్లు.

చెట్టు దగ్గరే లోతైన గుంట వుంది పిచ్చికంప పెరిగి.

అది దిగుడుబావి అవశేషం కాబోలు.

పూర్వమెప్పుడో అక్కడ పల్లె వుండేది కాబోలు.

ఎన్నిబాధలో పాపం – పాడుబడింది.

చింతచివురు ఏమంత మృదువుగా లేదు. సీజన్ దాటింది. కాబట్టి చాలావరకూ ముదిరిపోయి వుంది.

చెట్టెక్కి నోటికొచ్చిన పాట పాడుకొంటూ కొమ్మ మీద పక్షిలా కూచుని చివురు కోశాడు.

పప్పు ఎనిపి, అన్నం వండాడు.

వేడి మీదుండగానే అందర్నీ కేకేసి పిల్చాడు.

తన వంట రుచికి అందరూ పలవరించాలను కొన్నాడు. పరవశించాలను కొన్నాడు. మనిషంత పురా తనమైంది యీ వంట. ఎప్పటికీ రుచి తగ్గని వంట.

అప్పటికే మధ్యాహ్నం కావటంతో పని ఆపి తినేం దుకు వచ్చారు.

టేకు ఆకుల మీద వడ్డన చేశాడు గురయ్య.

పప్పుకలిపి నోట బెట్టుకొంటోంటే – వాళ్ల మొహాల కేసి అదే పనిగా చూడసాగాడు.

నమలుతున్నారు. మింగుతున్నారు. నోట్లోంచి వ్యర్థాల్ని తీసి విస్తరి చుట్టూ పడేస్తున్నారు.

ఎవరూ పొగడటం లేదు. మారు వడ్డించమన లేదు. అట్లని రుచిగా లేదనటం లేదు.

ఎవరన్నా ఎగజూస్తే చాలు "ఏం గావాల? పప్పే సేనా?" అంటూ పప్పు కుండలో దగ్గరగా పోతు న్నాడు గురయ్య.

ఒక్కరు కూడా వంటను మెచ్చుకోక పోవటం పట్ల అతనికి ఆశ్చర్యంగా వుంది.

తను చింత చివురు తెచ్చేందుకు ఎన్ని అగచాట్లు పడిందీ చెబుతున్నాడు. నూనెలో తిరగమోత మోగిం చిన దృశ్యాన్నీ వివరిస్తూ కూర రుచిని గురించి లొట్ట లేసి మాట్లాడుతున్నాడు.

ఆ సందట్లోనే తలెత్తి చూసిన పుల్లయ్య దగ్గరకు వెళ్లి "ఏం కావాల్నే బావా?" అడిగాడు.

"గొడ్డేలో, మచ్చుగత్తో వుంటే ఇట్టా అందీ" పుల్లయ్య అన్నాడు.

ఆశ్చర్యపోయాడు గురయ్య. "ఎందుకూ?" అంటూ ప్రశ్నించాడు.

"పప్పులో చింతకొమ్మలన్నీ చేతలకూ మూతు లకూ అడ్డమొస్తాండాయి. వరికి ఓడెలు పెడ్తా. అప్పు డయితే గాని పప్పు నోట్లోకి రాదు" అన్నాడు.

ఆ మాటల వెనక వ్యంగ్యం అర్థమై అందరూ పక పక నవ్వారు.

కడుపులు పట్టుకొని నవ్వారు.

"ఎవురైనా కొస చివుర్లు గిల్లి పప్పులో ఎనుపు తారు. ముదిరిపోయిన ఆకులు కాడలు బేస్తే ఎట్ట దిన్నార్రా నా కొడకా? ఒక్కక్కని విస్తరి పక్కన చూడు... కుప్పలు బోసిండారు – నోటికి అడ్డుపడిన పుడక లన్నీ, మల్లా పప్పు కావాల్నా అని వొచ్చి అడుగు తాండు పోరంబోకు నాకొడుకు..." రామిరెడ్డి తిట్ట డంతో మరోసారి నవ్వారు అందరూ.

సిగ్గుతో తల వంగిపోయింది గురయ్యకు.

"అంతసేతగాని నాయాలివి – నాయకు పెండ్లాం కాడికన్నా పోయి కాల్లో గడ్డమో పట్టుకో గూడదా! కూరొండి పెట్టక పోయిందా?" పుల్లయ్య అన్నాడు.

"అంత లేదులే అక్కడ..." చేతులు తిప్పుతూ అన్నాడు గురయ్య. "నడి మంచమ్మీద అయమ్మా! కాళ్ల కట్టన నాయకూ... వాడు వండకొచ్చి ఆమె నోట్లో గుచ్చిగుచ్చి పెడ్తాంటే... తిను... తిను... నా తేనె తెట్టెవు గాదూ... తిను... తిను... మనకేంది ఆమె వండి పెట్టేది?" అభినయించి మరీ చెప్పాడు.

అందరూ నవ్వారు.

ఆసక్తికరంగా మరోసారి అడిగి చెప్పించు కొన్నారు.

పప్పుకూరలో పోగొట్టుకొన్న పరువు ఉత్తుత్తి మాటల్లో దొరికింది.

గురయ్య చూపించిన దృశ్యం యువకుల కళ్లల్లో తిష్ట వేసుక్కూచుంది.

భోజనాల తర్వాత పనికి వంగినప్పుడు ఓ పొద మీద గొడ్డలితో వేటేసిన శ్రీను, హఠాత్తుగా పొద లోంచి ఏదో జంతువు బైటబడి, అది తన కాళ్ల సందు న్నించే పారిపోయే లోపల ఎగిరి పక్కకు గెంతాడు. ఉలికిపాటుతో ఒళ్లంతా జలదరిస్తోండగా అంతలోనే అది కుందేలని అర్థమై క్షణంలో తేరుకొని గొడ్డలిని దానికేసి విసిరాడు గాని అది తప్పించుకొంది.

"యేందిన్నా అది?" నరసింహ అడిగాడు.

"కుందేలే..."

## మరదలు పిల్లకు మరో ఛాన్స్?



మొన్నటి దాకా ప్రణీత పేరు చెబితే టాలీవుడ్ దర్శక నిర్మాతలు తారెత్తిపోయేవారు. ఐరెన్ లెగ్ అంటూ ఆమె మీద ఓ ముద్ర వేసి ఆమెను ఆమడ దూరంలో వుంచారు. ఇదంతా గతం! వర్త మానంలో ప్రణీత ఇంటి ముందు దర్శకనిర్మాతల క్యూ పెరిగిపోతోందట! కారణం 'అత్తారింటికి దారేది' సక్సెస్సే! దీనికి తోడు పవన్ 'గబ్బర్ సింగ్2'లో ప్రణీతని పెట్టమన్నాడట! ఈ వార్తతో ప్రణీత డిమాండ్ ఓ రేంజ్‌లో పెరిగిపోయింది. ప్రణీత తిరిగి పవన్‌తో నటించబోతోందన్న వార్త నిజమైనా కాకపోయినా ఆమెకు సినిమా ఛాన్సులు బాగానే వస్తున్నాయట!

**రాజారావు తోటలో పనులు చేసుకుంటూ శివుడు, అతడి తోటి కూలీలు హాయిగా కాలం గడుపుతున్నారు. అక్కడి ప్రకృతి వారిని పరవశింప చేస్తోంది. జింకలు, కౌంజు పిట్టలు, కుందేళ్ళు, పక్షుల కిలకిలరావాలు, చల్లటి గాలీ, రోజూ రాత్రిపూట మిద్దె మీద నిద్రా, వంతుల వారీగా రుచికరంగా చేసుకు తింటున్న వంటలు... అంతకుమించి కాశీనాయక్ అతడి భార్య తంతు వారికి నవ్వు పుట్టిస్తోంది.**

''ఒక్కటే ఉండదు. జతుంటాది.. ఎతుకులాడు..''

వంగి, కుందేలు వచ్చిన దారిగుండా లోపలికి తొంగి చూశాడు.

పొద లోపల ఎండిపోయిన గడ్డిగాదం కిందుగా పాదిలాంటి తావు కన్పిస్తోంది గాని మరో కుందేలు లేదు.

లోపలంతా చీకటిగా వుంది.

నరసింహ వచ్చి తొంగి చూశాడు.

ఆ చీకట్లో ఏవో కదులుతోన్నట్టుగా అన్పించి, మరింత నిశితంగా గమనించిం తర్వాత అవి కుందేలు పిల్లలుగా అర్థమై, ఆ విషయం అందరికీ చెప్పాడు.

గొడ్డలి కర్రతో రంధ్రాన్ని మరింత వెడల్పు చేయబోతోంటే రామిరెడ్డి అడ్డుకొన్నాడు. ''ఆ పొద జోలికి పోగాకండి. బొక్కను పెద్దది జేస్తే నక్కలో జంగు పిల్లులో జొరబడి కుందేలి పిల్లల్ను తింటాయి. మనం పిల్లల్ని తగిలినా వాడె తల్లి వాడె దగ్గెరికి రాదు'' చెప్పాడు.

మరింత నిశితంగా పరిశీలించి, పిల్లలింకా కళ్లు కూడా తెరవలేదనీ, ఈనుకొని, ఒకటి రెండ్రోజులకంటే ఎక్కువయి వుండదనీ తీర్మానించారు.

''తల్లి కూడా పక్కపొదల్లోంచి కనిపెట్టుకోనుంటాది...'' పుల్లయ్య అన్నాడు.

''తిరుక్కోండ్రా! బేస్చి ఒక పూట కూరాకయిద్ది..'' గురయ్య అన్నాడు.

''ధూ నియ్యక్క!'' పుల్లయ్య వెంటనే స్పందించాడు. ''బాలింతరా నాయలా అది! దాన్ని తింటే ఆ సంటి పిల్లల్ను గూడా తిన్నెట్టే..'' చెప్పాడు.

తర్వాత ఎవ్వరూ ఆ పొద జోలికి పోలేదు.

తల్లిలేని పిల్లలు ఆకలి బాధ భరించలేక చచ్చిపోయే దృశ్యం ఒకటి కళ్ల ముందు ఆవిష్కృతమై వాళ్లు అప్పటి హింసకు దూరమయ్యారు.

కాలువల్లో చిలుప చిలుపగా నీళ్లు నిలబడిన చోట కాలిగిట్టల గుర్తులు చూసి, రాత్రిళ్లు జింకలు సంచరిస్తోన్నట్టుగా అర్థమైంది వాళ్లకు.

పూరేలి పిట్టలూ, కౌజులూ దండిగానే వున్నాయి.

ఐదారు చిన్నపిల్లల్ని వెంటేసుకొని తల్లి పూరీలు ఒక పొద వద్ద నించి మరో పొదకేసి వెళుతోంటే చూడ ముచ్చటగా వుంది. బుల్లి పిల్లలు గోళీలు దొర్లించినట్లు గునగున నడుస్తోంటే వింతగా వుంది. ప్రమాదాన్ని శంకించి గాల్లోకి ఎగిరినప్పుడు, వాటి రెక్కల సవ్వడి 'బుర్' మంటూ వింతగా శబ్దించి అదే పనిగా వినబుద్ధవుతుంది.

రాయి విసిరినంత దూరమే పూరేలి ఎగిరింది. రెక్కలు మొలిచిన రాతిలా పిడికెడంత శరీరంతో నాలుగు పొదల అవతల వాలుతుంది.

ఎండిన పూప గడ్డి మాటున రీవిగా నడుచుకొంటూ వెళ్లే కంజు పిట్టలూ, వాటికోసం గాల్లో కాపుగాసే డేగలూ ముచ్చటగొలుపుతాయి.

కంజులూ, పూరేళ్లూ, జెముడూ కాకులూ, కుందేల్లు, జింకలూ రకరకాల కొండపిట్టలూ, జంతువులూ, వృక్షాలు, మేఘాలు, చల్లగాలులూ, ఎదురుగా పచ్చని పర్వతాలే కాకుండా నాయకి కళ్లు కూడా ప్రకృతి అందాల్ని పెంచే కారకాల్లో ఒకటిగా తయారయ్యాయి.

ఆమె కళ్లు యువకులందర్నీ ఇబ్బంది పెడుతున్నాయి.

వాటిని అడ్డుకొనేందుకు నాయక్ ఎంత ప్రయత్నించినా సాధ్యం కావటం లేదు.

పంపునీళ్ల వద్ద స్నానం చేసేటప్పుడు ఒకరి మీదొకరు నీళ్లు చల్లుకొంటూ, వెంటాడుతూ, వీపురుద్దమని ఎవడన్నా సరదాగా అంటే వొంగోమని కాలేసి రుద్దుతూ, ఒక్కోసారి అడ్డంగా కట్టిన టవళ్ళు వూడలాక్కొంటూ, బురదతో కొట్టుకొంటూ, ముసలాళ్ల గోచిపాతలు లాగబోయి వాళ్లచేత తిట్టించుకొంటూ వాతావరణాన్ని ఆహ్లాదంగా మలచుకొంటున్నారు వాళ్లు.

అలాంటి సమయాల్లోనే నాయకి కళ్లు ఏ గోడ చాటున్నించో, ఏ పొద మాటున్నించో వాళ్లని స్పృశించి ఉలిక్కిపడేలా చేస్తాయి.

ఆ చూపులు తమను తాకిన సంగతి ముందుగా తెలీదు – కాశినాయక్ కేకల తర్వాత గానీ.

''వాల్లూ మాసులే... సెరువులో దిగిన ఎనుంగొడ్లనుకొన్నావేమో! టవల్లు వూడదీసుకొని బిత్తల నీల్లాడ్తానే మాసులు కాకుండాపోరు... కొండ జీవాల్ను ఎన్నిసూడ్డంలే బిత్తల' యిల్లూ అంతే.. పా... పా... లోపలికి పా..'' అంటూ ఆమెను లాక్కుపోవటం.

''ఏందిరా యీ నాయక్ జించ యీడు మనల్ను కొండ జీవాల్ను జేసిండు?'' గురయ్య అన్నాడు.

నాయక్ చర్యలు కూడా వాళ్లను కొంత ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి.

పొలం లోంచి ఇంటికి రాగానే తాళం తీసి లోపలికి వెళ్లేది లేదు. ఇంటి చుట్టూ ఓసారి తిరుగుతాడు. కిటికీల్లోంచీ, దొడ్డి గోడ మీంచి లోపలికి చూసేందుకు ప్రయత్నిస్తాడు. గోడకు చెవి ఆన్చి ఏదో వినేందుకు ప్రయత్నిస్తాడు. తలుపు వద్ద నేలకు వంగి వాసన చూస్తూ, దాన్ని విశ్లేషిస్తూ వింతగా ప్రవర్తిస్తాడు. ఓసారి పరిసరాలన్నీ గమనించిన తర్వాత తాళం తీసి లోపలికెళ్తాడు.

కొంతసేపయిం తర్వాత ఆలు మగల్లిద్దరూ బైటకొస్తారు.

రెండ్రోజుల తర్వాత అనుమానం వచ్చింది యువకులకు. భార్యను ఇంట్లో పెట్టి తలుపుకు తాళం బిగించి పోతున్నాడేమోనని.

ఆ రహస్యాన్ని ఛేధించుకొన్నారు.

ఎరుకల కులస్థుడయిన నరసింహాను సిద్ధం చేశారు.

నాయక్ దూరంగా వెళ్లాడని నిర్ధారణ చేసుకొన్న తర్వాత మెల్లగా ఆ యింటి వద్దకు నడిచాడు నరసింహ.

ఇంటి చుట్టూ తిరిగి చూశాడు.

దొడ్డి గోడ మనిషి చేతుల ఎత్తుకంటే పైన్నే వుంది.

ఎక్కడా తావులేదు లోపలికి చూసేందుకు

తలుపుకు సన్నపాటి సందులున్నాయి గాని లోపల్నించి ఏమీ కన్పించ లేదు.

చెవి ఆనించాడు ఆ సందుకు. ఏదైనా శబ్దం విన్పిస్తుందేమోనని.

జాగ్రత్తగా పరిశీలిస్తే సన్నని రాగమేదో విన్పించినట్లయి, అది సుగాళీ బాషలో పాటగా అర్దమై, లోపల నాయకి ఉందనే విషయం తెలిసి పోయింది.

అంతటితో అతని పరిశోధన ముగిసినట్లే.

## పెళ్ళికి ముందు డేటింగ్ చేయమంటోంది....!



**యు**వతీయువకులు డేటింగ్ తరువాత పెళ్ళి చేసుకుంటే వారి సంసారం సాఫీగా, హాయిగా సాగిపోతుందని కరీనా కపూర్ అంటోంది. తను ఆ విధంగా చేయడం వలనే తనూ, సైఫ్ ఇప్పుడు ఎంతో ఆనందంగా వున్నామని చెబుతోంది. ఒక వ్యక్తి గురించి ఏమీ తెలుసుకోకుండా పెళ్ళి చేసుకుంటే ఆ సంసారం సాఫీగా సాగదని చెబుతోంది. ఒకరికోసం మరొకరు ఇష్టాలను వదులుకోవడమో, మార్చుకోవడమో చేస్తారు. ముఖ్యంగా మహిళలు భర్త కోసం ఎన్నో త్యాగాలు చేస్తూంటూరు. చివరికి ఆ త్యాగాలతో వారి వైవాహిక జీవితంలో నిరాసా నిస్పృహలు తప్ప ఏమీ మిగలవని కూడా అంటోంది. పెళ్ళి తరువాత స్త్రీలు తమ అందంపై శ్రద్ధ పెట్టరని కూడా ఆరోపిస్తోంది. పెళ్ళి తరువాతే అందం మీద మరింత దృష్టి పెట్టాలని సూచిస్తోంది. ఒకరిమీద ఒకరికి బోర్ కొట్టకుండా వుండాలంటే భాగస్వాముల ఇద్దరికీ అందం, ఆరోగ్యం మీద అవగాహన అత్యావసరం అని చెబుతోంది.

వెనుదిరిగి వచ్చి సహచరులకు విషయం చెప్పవలసిందే.

సుగాళీ పాటను వినేసరికి అతనికి ఏదోలా అన్పించింది.

అప్రయత్నంగానే ఎరుకల మాటల్లో పాట ఒకటి అతని గొంతులోంచి ఎగిసి వచ్చింది. తలుపు సందు వద్ద నోరు వుంచి పాడుతూ వుంటే – పాట ఇంటి నిండా ఆక్రమించింది.

పరుగెత్తుకొంటూ తలుపు వద్దకొచ్చింది నాయకి.

పాట పూర్తయ్యేంత వరకూ అక్కడే నిల్చుంది.

చప్పట్లు కొడుతూ అభినందనలు తెలిపింది.

నరసింహ ఆశ్చర్యపోయాడు.

తలుపు సందులోంచి బైటకొస్తూ వున్న తాళం చెవిని చూశాడు.

ఏదయితే అదవుతుందని దాన్ని అందుకొన్నాడు.

తర్వాత కూలీలందరికీ తెలిసింది నాయకిని ఇంట్లో ఉంచి నాయక్ తాళం వేసి పోతున్నడని, బహిర్భూమికి వెళ్లేటప్పుడు కూడా వెంట వెళుతున్నాడని.

''పెద్దాయన కాడ జీతం తీసుకుంటూ యీడూ కావిలుండేది పొలానికా? పెండ్లానికా?'' చెన్నయ్య అన్నాడు.

నవ్వుకొన్నారు అందరూ.

సందేళ బిందెతో నీళ్లూ, ప్లాస్టిక్ చెంబు మోసుకొని కూలీలంతా పొలం లోపలికి వెళుతూ వుంటే – వాళ్ల వద్దకు రవరవ దూసుకొచ్చాడు కాశినాయక్.

''మీరొచ్చి రెండ్రోజులు కాలేదు. అర్దెకరా నేలంతా కంపు జేస్తిరిగద సామీ! యాడ కాలుబెట్టినా మీ పేడ తొక్కాల్సిస్తాందే... ఛ్ఛా... ఛ్ఛా... కంచె దాటి బీల్లల్లేకి పోండెయ్యా! చేలో పేడబెట్టగాకండి సామీ!'' అన్నాడు.

అందరికీ సిగ్గుతో కూడిన నవ్వొచ్చింది.

''ఎరువంతా బీల్ల పాల్జేస్తే ఎట్టచ్చీ నాయకూ?'' గుడ్డి రామిరెడ్డి అన్నాడు.

''పెద్దాయన సొమ్ము తింటాంటిమి. ఆయన పొలానికే సత్తవ జెయ్యాల గదా!''

నవ్వుకొంటూ వెళ్లారు అందరూ.

రాత్రి ఆరుబైట కూచుని భోజనాలు చేయటం, పొద్దుబోకుంటే కరెంటు వెలుతుర్లో పులి జూదం, బారాకట్ట, సాలు వగైరా రాళ్ల ఆటలు ఆడటం, పాటలు పాడుకోవటంలో కాలాన్ని సులభంగా గడిపేస్తున్నారు.

ఆ రోజు రాత్రి అందరూ మిద్దెపైన పడుకొని వున్నారు.



## సెకండ్ హ్యాండ్



***రాణి:*** *ఏదైనా సరే చేతులు మారితే సెకండ్ హ్యాండ్ అంటాం. కానీ ఒకే ఒక్కదాన్ని సెకండ్ హ్యాండ్ అనం అదేమిటి?*

***వాణి:*** *డబ్బు!*

నడిరేయి దాకా వూపిరి బిగబట్టిన గాలి తర్వాత తన సయ్యాటలు మొదలెట్టింది. చల్ల పొద్దును ఆహ్లాదకరంగా మార్చింది.

గుర్రుపెట్టి నిద్రబోతున్నారు అందరూ.

పుల్లయ్య కూడా నిద్రబోయే వాడే – ఆ కల రాకుంటే.

మనవడూ, మనవరాలూ చెరో వైపు కరచుకొని ''అబ్బా... అబ్బా...'' అంటూ ఒకటే గోము. భుజాల పైకి ఎక్కటం, చంకల్లోకి దిగజారటం. జేబుల్లో చేయి పెట్టి కెలకటం, మీసాలు లాగటం, మొహమ్మీద ముద్దులు పెట్టి వెంట్రుకలు గుచ్చుకోవటంతో మూతి చిట్లించడం, పల్లెంలో జొరబడి సద్దికూడు తినడం... ఒకటేమిటి? రాత్రంతా అతన్ని వదల్లేదు వాళ్లు.

అవి కలలు కాదు. స్మృతుల జడివాన.

తడిసి ముద్దయిపోయాడు అతను.

లేచి కూచుని బీడీ ముట్టించాడు.

ఉండూర్లో బతుకుదెరువు లేక పెండ్లాం పిల్లోల్లను వెంటేసుకొని అత్తగారి వూరికి చేరుకొని అక్కడ కూలినాలి చేసుకొంటున్నాడు కొడుకు.

ఇంత పాపిష్టికాలం వస్తుందని ఏనాడూ వూహించలేదు.

తన చిన్నతనాన్నించి కూడా తిండికి లోటు లేకుండా వుండేది తమ కుటుంబానికి. భాగ్యవంతులు కాదుగాని ఇంటి నిండా సందడి ఉండేది. నాయన, అన్న ఒకరి మార్చి ఒకరు సారె తిప్పుతూ పిడతలు చేస్తుండే వారు. ఇంటెనక ఆవంలో మట్టిపిడతలు కాలుతుండేవి. కుంటలోకి పోయి మట్టి తేవడం, తొక్కడం, పిడతలు చేయటం, ఆవంలో పేర్చటం, బట్టీ కాల్చటం, పిడతల్ని భద్రపరచటం, ఎప్పుడూ ఏదొక పని.

ఎండాకాలం వచ్చేసరికి ఊర్లో రైతుల్ని మాట్లాడుకొని రెండు మూడు ఎద్దుల బండ్లు కట్టించుకోవటం, బండ్ల నిండా పిడతలు పేర్చి వాటిని అమ్ముకొనేందుకు దేశం మీదకు పోవటం...

వచ్చిన ధాన్యంలో సగం రైతుకూ సగం తమకూ.

తన పెళ్లయిన తర్వాత కూడా ఐదారేళ్లు అదే వృత్తి కొనసాగింది.




స్టీలు, ప్లాస్టిక్ సామాను వాడకం ఎక్కువైం తర్వాత మట్టి పిడతల్ని ఎవరూ కొనటం లేదు. పచ్చడికో, వెన్నపూస వేసికొనేందుకో, మరొక దానికో విరివిగా ఉపయోగించే వారు మట్టి పిడతల్ని.

ఇప్పుడు చూద్దామన్నా కన్పించటం లేదు.

వాటి అవసరం కూడా లేదు.

బీడీ ఆఖరి దమ్ము లాగి విసరేసి, కంటిమీంచి ఇంకా తొలగిపోని కలల్ని తుడుచుకొంటూ మళ్లీ పడుకొనేందుకు సిద్ధమయ్యాడు పుల్లయ్య.

కొండ లోయల్లో ఎక్కడో కొండకోళ్లు అరుస్తున్నాయి.

తొలికోడి కూసే జామైనట్టుంది.

అంతలో పొలం మధ్యనించి కుక్క అరుపు విన్పించింది. కవిసి కవిసి మొరుగుతోంది అది.

లేచి నిల్చుని అటుకేసి చూశాడు పుల్లయ్య.

కుక్క అరచిన దిశ నుంచి సన్నగా మిణుకుమిణుకుమంటూ వెలుతురు చుక్క ఒకటి ఆరుతూ, వెలుగుతూ ఇటే వస్తోంది.

'టార్చిలైటు వెలుతురు కాబోలు' అనిపించింది.

కొంత సేపటికి అది నేరుగా గెస్ట్‌హవుస్ దగ్గరకే వచ్చింది.

కరెంటు వెలుతుర్లోకి రాకముందే అర్థమైంది అతను కాశినాయక్ అని.

వెలుతుర్లోకి వచ్చిం తర్వాత తెలిసిపోయింది అతను కుందేలి వేటకు వెళ్లాడని.

చెవులు పట్టుకొని వేలాడేసుకొంటూ వస్తున్నాడు ఓ కుందేలిని.

అతని కాళ్ల వెనక కుక్క నడుస్తూ వుంది.

పొద్దున్నే వేప పుల్లతో పళ్లు తోముకొంటూ పుల్లయ్య వెంట మరో ఇద్దరు కదిలారు.

నాయక్ చేతిలోని టార్చిలైట్ వెలుతురు దిశగా నడుస్తున్నారు.

దారిలో మొద్దు చింతమానులు, పాడుబావీ కన్పించాయి.

డోజర్‌తో చదునుచేసిన మొండిగోడల అవశేషాలూ, వేర్లతో సహా లేపేసిన వేపవృక్షాల మొదళ్లూ.... ఉపయోగపడేంత వరకూ కర్రను కోసుకెళ్లిన రంపపు కోత కన్పిస్తోంది.


పల్లె శిధిలాలకు మరికొంత దూరంలోనే ఇంకొన్ని రాళ్లగుట్టలు కన్పించాయి. ఆ పుట్టల్లోనే వాళ్లు వెదకుతోన్న కుందేలి బోను దర్శన మిచ్చింది.

రాళ్లతో గుండులాగా ఏర్పాటుచేసి ముఖద్వారం వద్ద మూతబండ వ్రేలాడ దీయటం, బండకు చేసిన రంధ్రానికి పచ్చి వేపెనార తడపను కట్టి 'బెట్టు' ఏర్పాటుచేసి,. తడపను బోను మధ్యన్నించి లోపలికి వ్రేలాడేయటం... ఎర్రి కుందేలు సందు కన్పించగానే లోపలికి దూరి, నార తడప నాకి చూసి, తీయగా వగరుగా వుండడటంతో కొరికి లాగటం, బెట్టు వూడి ముఖద్వారానికి అడ్డంగా మూతబండ జారటం, కుందేలు లోపలే ఇరుక్కుపోవటం... ఇదీ బోనుకథ.

వెదకి చూస్తే ఇంకో రెండు రాళ్ల గుట్టల మధ్య బోనులు కన్పించాయి.

తర్వాత వెనుదిరిగి వచ్చారు వాళ్లు.

**(ఇంకా వుంది)**



**మధ్యాహ్నం మేకల మంద ఒకటి కంచె వద్దకు వచ్చింది. మేకలు కంప చెట్ల పైకి ఎగబడి ఆకులను కొరుకుతున్నాయి. మేకల కాపరి ఏదో పాట పాడుకొంటూ ఓ చెట్టు కింద నిల్చుని వున్నాడు.**
**వాటి అరుపులూ, అతని పాటా చెవులబడి కేకలేసుకొంటూ వెళ్ళాడు కాశినాయక్. మేకల్ని దూరంగా తోలమంటూ గద్దించాడు.**

నాయక్ వెంట శివుడు కూడా వెళ్ళి వున్నాడు.

"నీ యబ్బ నీ సొమ్మేం తిన్లేదులే. బైట కంప చెట్ల కొరుకుతండాయి గాని...." మేకల కాపరి అన్నాడు.

"కంచె బాలేదు. లోపలికి దూరి చెట్లు కొరుకుతాయి. తోలకపో దూరంగా.." గాండ్రించాడు నాయక్.

"పోతాండం లేబ్బా! బో సంపాదించారు గాని పొలం. పాత వూర్లూ పాత కల్లాలూ, పాత దోవలూ, పోరంబోకు బూములన్నీ కలిపేసుకొని బో నీలుగుతండారు గానీ..." గొణుక్కుంటూ మేకల్ని తోలుకెళ్ళాడు అతను.

"ఈ పూట కంచె మీందికి రానిచ్చే రేపు లోపలకి జొరబడ్తారు సామీ! చెట్టు గల్లోడెవుడూ మేకలగల్లోని నమ్మగూడదు" నాయక్ చెప్పాడు.

శివుడు ఆశ్చర్యంలో మునిగి వున్నాడు.

మేకల కాపరి మాటలు అతన్ని ఆలోచింప జేస్తున్నాయి.

పొలమంతా తను కొన్నాననే చెప్పాడు రాజారావు.

మరి ఇతనేమిటి ఇట్లంటున్నాడు?

మరుసటి రోజు తొలికోడి కూయకముందే తమ వాళ్ళు కుందేలి కోసం వెళుతూ వుంటే తనూ బైల్దేరాడు.

అప్పుడే కంచె బైట ఏవో అదలింపులు విన్పించి సీతారామున్ని వెంటేసుకొని అటుగా నడిచాడు.

కంచె పక్కన్నించే నాలుగు ఎద్దుల బండ్లు వెళుతున్నాయి.

నగల్లో కూచున్న మనుషులు గొంతెత్తి బూతులు తిట్టుకుంటూ ఎద్దుల్ని అదిలిస్తున్నారు.

"యానుంచొచ్చినార్రా యీ నా కొడుకులంతా? –ఉద్దెరలెక్క సంపాయించి పొలాలన్నీ కొని దోవల్లే



## జరిగిన కథ

వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్ళల్లో శివుడు కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పని లేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివుడు. తనను అర్థం చేసుకున్న రాజారావు ఇంట్లో తోటపనికి కుదిరాడు. ఇన్నాళ్ళకు 'ప్రాణమున్న పని' చేశానంటూ మనసారా ఎంతో తృప్తి పడ్డాడు శివుడు. యజమాని రాజారావు శివుడి పనితీరుకు ముచ్చటపడి తన 200 ఎకరాల తోటను గాడిలో పెట్టమని అడిగితే శివుడు తిరస్కరిస్తాడు.

సరోజ ఇంట్లోకి జొరపడిన వీధిరౌడీ ఆటకట్టించారు శివుడు, మిగిలినవారంతా. దాంతో వాడు కేసు పెట్టాడు. తప్పించుకునేందుకు రాజారావు తోటలో తలదాచుకున్నారంతా. అక్కడ పనిచేసుకుంటూ ప్రకృతిఒడిలో సేదదీరుతూ ఆనందంగా గడుపుతున్నారు శివుడు, అతడి బృందం.నాయక్ భార్యకు చేరువయ్యాడు నరసింహ. ఆ తర్వాత...

కండా చేసిన్రు. ఎఱ్ఱ సెలకుపోవలంటే ఇట్లా అడ్డంగా పోతే రొండు మైల్లే...సిటికేసినంత సేపట్లో పోవొచ్చు. ఇప్పుడు ఆ బోడు సుట్టి పది మైల్ల దూరం పోయి చావాల...ఈ పక్క యీ ఇంజనీరుగాడొకడూ..ఆ పక్క ఆ పోలీసాడొకడూ.... యాభై ఎకరాలు కొనడం నడిమద్దెనుండే బంజరంతా ఎవురెవురి పేర్లతోనో పట్టాలు జేయించుకోవడం వాని పేరుతోనో, వానెమ్మ మొగుని పేరుతోనో వాని పెండ్లాన్ని... పేరుతోనో...సాతి యిసాక్కార్తెల్లో ఎద్దులు మెయ్యడానికి లేకపాయె... జంగడి గొడ్ల తోలడానికి లేకపాయె...మేకల తిప్పకొచ్చేందుకూ లేకపాయె....బతికినన్నాల్లూ గడ్డి తిని, కంపదిని సంపాదించిన సొమ్ముతో మన పానాల్దీస్తాండారు. యీ నా కొడుకులు...యీనెమ్మ... యీనెమ్మ..." అంటూ తిట్టుకుంటూ పోతున్నారు.

శబ్దాలు విన్పించేత వరకూ అక్కడే నిల్చున్నాడు శివుడు.

పొయ్యిలో కట్టెల కోసం కొండకు పోతోన్నట్లుంది. పొద్దున్నే లేచి సద్దికూడు తాగి బండికట్టుకొని పోవాల్సిన వాళ్ళు కాస్తా ఈ వ్యవసాయ క్షేత్రాల పుణ్యమా అని రాత్రి మూడు గంటలకే బయల్దేరవలసి వస్తోంది.

స్వాతి విశాఖ కార్తెల్లో చలిగాలి పుల్ల జినుకుల్తో మొదలైన వాన జడిబట్టి వారం పదిరోజులు వదలదు. ఎక్కడ చూసినా బురద. ఎద్దుల్ని గాడి మార్చి కట్టేందుక్కూడా తావుండదు. అందుకే వాటినట్లా బరకలకు తోలుకొచ్చి బీళ్ళల్లో వదిలేస్తారు.

కొంత మంది ఇంటికాడ వూరకే కూచోలేక కొండకు పోయి వేపెనారా తడపల్ని తెచ్చుకొంటారు. గొడ్డలి కట్టెలో, గొర్తి నాగలో కొట్టుకొచ్చుకొంటారు.

ఇప్పుడు కొండకు పావాలంటే కష్టమైనట్లుంది.

పశువులు మేసేందుకు బీడు భూములు కూడా కరువయ్యాయి.

తమ వూరి పొలాలు కళ్ళ ముందు మెదిలాయి శివునికి.

తమ బరకలు కూడా వందల ఎకరాలు కొంటున్నారని తెలిసింది. దళారులు వూర్లకొచ్చి బేరం చేస్తున్నారు. ఎకరం పాతిక వేల వంతున ఖరారయినట్లు తెలిసింది రాజమండ్రి ఏరియా నుంచి వచ్చి కొంటున్నారట. వాళ్ళు కూడా

# ఒక్క వాన చాలు

13

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

పొలాల చుట్టూ కంచె బాతుతారు కాబోలు.

"మనమూ వీళ్ల మాదిరే తిట్టుకొంటా ఏడ్చు కోవాలేమో రాముడూ!" అన్నాడు శివుడు.

"దొవలు నిలేస్తారేమోన్నా! ఏం జెయ్యా లబ్బా?"

"అందరం కలిసి అడ్డుపడాల. లేకుంటే బతికి నన్నాల్లూ ఏడుస్తా కూకోవాల్సుందే...మన దోవలు మనకిడ్సి కంచె బాతుకోమని నిలేయాల"

సీతారాముడు ఏమీ మాట్లాడలేదు.

అశ్లేష కార్తె.

మఖ కార్తె కూడా నడిగొనింది.

కలివె పిందెలు ముదిరాయి. అక్కడక్కడా పండు మాగి నిగనిగలాడే నలుపుదనంతో వూరిస్తున్నాయి.

ఆకాశంలో విమానం మోతలా 'ఝుమ్మ'ంటూ శబ్దం విన్పించి, పనిచేసికొంటోన్న వాళ్ళు కాస్తా ఆపి తలెత్తి చూస్తే నల్లటి మేఘం ఒకటి సుడులు దిరిగే పొగలాంటి మేఘం ఒకటి కదలివస్తూ కన్పించి, దగ్గ రకొచ్చెసరికి అది కొండ తేనెటీగల మందగా అర్థమై తమను చుట్టుముట్టి తలకూ, మొహానికీ చిటపట తాకుతూ దాటిపోయే దృశ్యం వింత అనుభూతి నిస్తుంది. పత్తిపూత, పొద్ద కంకులు సుంకుపోసే సమయం కాబట్టి పల్లె పొలాల కేసి వలసపోయే తేనె టీగల ప్రపంచం అది.

మధ్యాహ్న భోజనానికి కూచున్నప్పుడు గుడ్డి రామిరెడ్డి చెప్పాడు–"మఖ పుబ్బ వరుపిస్తే మహా కాటకమంట" అని.

"పుబ్బకార్తె లోపల వాన కురుస్తాదిలే దొరా! దానెక్క అప్పటిదాంకా కురసకుంటే అందరూ వూరి డ్సాల్సిందే గదూ!" పుల్లయ్య అన్నాడు.

"అందరూ ఏమో గాని, రైతులు మాత్రం ఉత్తర జూసి ఎత్తరగంప అన్నెట్టు...ఉత్తర కార్తె కూడా వానొంగకుంటే సేద్దెం ఎత్తి పెట్టాల్సిందే...వూరిడ్సి పోవాల్సిందే...రైతులకు ఉత్తరకార్తె గెట్టు..." రామి రెడ్డి అన్నాడు.

మా గొల్లోల్లకు హస్తపుకార్తె గెట్టు. అప్పటి దాంకా వాన చినుకు రాలకుంటే జీవాల్ను కటికోనికి అమ్ముకోవాల్సిందే..." పుల్లయ్య చెప్పాడు.

"దూదెకలోల్లకు చిత్తకార్తె గెట్టంట...ఆ లోపల వాన రాకుంటే పత్తి యిత్తెదిలే...పంట పండేదిలే... వాల్లు దూది ఏకేదిలే...సాతికార్తె చాకల్లోల్లకూ, విశాఖ కార్తె బెస్తోల్లకూ గెట్టంట...ఏదేమైనా వాన రాకుంటే ముందుగా వూరిడ్సేది కాపోడే..." చెప్పాడు గుడ్డి రామిరెడ్డి.

"అంత దూరం బిగదీయదులే...వాన కురుస్తా దిలే..."చెన్నయ్య అన్నాడు. అతని గొంతు నిండా చినుకుల కోసం ఆశ. ఆశపడితే అయినా వాన వంగు తుందేమోనని ఆశ. ఎంత వట్టిపోయిన దొడ్లమాదిరి కనిపించినా మేఘాల మీద ఇంకా చావని ఆశ.

ఆదివారం రాజారావు వచ్చాడు. పెద్ద చేపనొక దాన్ని తీసుకుని.

నాయక్ భార్య మరింత రుచికరంగా వండింది.

మధ్యాహ్నం పూట వాళ్ళ కడుపుల్లోకి చేరిన మద్యం వల్ల వాతావరణం మరింతగా వెలిగి పోయింది.

వాళ్ళ మాటల్ని, పాటల్ని, ఆటల్ని ఆహ్లాదంగా ఆస్వాదించాడు రాజారావు.

ఆ రోజు ప్రత్యేకత ఏమిటంటే....నాయక్ కూడా తమ సంప్రదాయ నృత్యాన్ని కొంతలో కొంత రుచి చూపడం.

ఈ మధ్య కాలంలో రాజారావు కొత్తగా కన్పించ సాగాడు శివునికి.

కడుపునిండా మద్యం పోసుకొన్నప్పుడు అతని లోని రెండవ మనిషి బైటపడుతున్నాడు.

మేకల కాపరి మాటల్లోంచీ, పల్లె రైతుల తిట్ల ల్లోంచీ చూస్తోంటే రాజారావు ఆకారం భయం గొలు పుతూ వుంది.

"పొలం లోంచి ఎప్పుడెప్పుడు పారిపోదామా" అనిపిస్తోంది.

"వాన కురిపించు సామీ! పెద్ద వాన...ఒక్క వాన చాలు తండ్రీ!" అంటూ దేవున్ని వేడుకొంటున్నాడు.

నాయక్ సంగతి రాజారావుకు తెలుసు. ఎవరినో చంపి వచ్చిన సంగతీ, కూతురంతటి దాన్ని బలవం తంగా తెచ్చిన సంగతీ...అన్నీ...మాటల సందట్లో ఆ విషయం అర్థమైంది శివునికి. తెలిసీ తోటకు కాపలా వుంచుకొన్నాడంటే...అతనికి రక్షణ కల్పిస్తున్నా డంటే..ఆయన్ను గురించి ఆలోచించాల్సిందే..

రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిసీ దారులు బిగించటం, పశువులు మేసే బీడు పొలాన్ని ఆక్రమిం చుకోవడం చేశాడంటే...ఆలోచించాల్సిందే...

సాయంత్రం యువకులంతా సినిమాకు బైల్దే రారు.

మందు పుచ్చుకొన్న నలుగురు పెద్ద వాళ్ళతోటి గుడ్డి రామిరెడ్డి కూడా పొలం వద్దే వుండిపోయాడు.

నాలుగ్గంటల ప్రాంతంలో ఏడు మంది యువ కుల్ని తీసుకొని కడపకు బైల్దేరింది జీపు.

సినిమా గురించి కాదు గానీ, కడపలో అడుగు పెట్టటమంటేనే ఏదో తెలీని ఉత్సాహం గుండెల్లో పొంగుతూ వుంది శివునికి.

గౌరిని చూడాలనిపిస్తోంది. ఆ వీధిని కాదు. ఆ ఇళ్ళను కాదు. సరోజమ్మను కాదు. రంగస్వామిని కాదు...గౌరినే...

అవకాశం దొరుకుతుందో లేదో?

జీపు నేరుగా వాళ్ళు కోరుకున్న సినిమా హాల్ వద్దకే వెళ్ళింది. బెల్ కొట్టేదాకా అక్కడే వుండి, తగు జాగ్రత్తలు చెప్పి, టికెట్లు తీయించి వాళ్ళను లోపలికి





కళ్ళ కన్నీటి చారకూ
పెదాలమీది చిరునవ్వు చారకూ మధ్య
ఓ చిటికెడు ఆత్మవిశ్వాసం...
దాని సాంగత్యంలో
సమస్త దుఃఖాలకూ
సర్వ వేదనలకూ వీడ్కోలు...

## సాంగత్యంలో....
*(Where every one can win...)*

పరామర్శలూ, పలకరింపులూ
పొడిపొడిగా రాలుతున్న మాటలూ
గదిలో గంభీర ముద్రలౌతాయి
అనుభవం నించి అనుభవానికి
ప్రవహిస్తున్నప్పుడు
ఒంటరి యుద్ధానికి సిద్ధపడాల్సిందే...

భయాలకేం అవి ఎప్పుడూ
బలహీనతలనే వెంటాడుతుంటాయి
అన్ని సరిహద్దుల కావల ఎవరుంటారు..
నిన్ను నువ్వు కనిపెట్టుకునే బాధ్యత తప్ప
అప్రమత్తంగా నిర్లిప్తతల నించీ, నిస్పృహల నించీ
ఆ చిరునవ్వు చారను పెదాలమీద దీపంలా
చెరగకుండా కాపాడుకోవాలంతే...

అన్ని చింతలకు అతీతంగా స్పందిస్తున్న వాళ్ళను
అక్షర స్నేహంలా పరిమళిస్తున్న వాళ్ళను
స్ఫటికంలా స్వచ్ఛమైన వాళ్ళను
ఏ దిగులు మేఘాలూ సమీపించవు
కదిలినంతసేపూ వాళ్ళ స్వభావంతో కరచాలనం
చేసి
రక్తం స్వచ్ఛమౌతుంది.



వాళ్ళు దేహానికీ మొహానికీ ఆవల
ఆనందపుటంచులను తాకుతూ
చిరంతన స్మృతిలో సాంత్వన పొందుతుంటారు
కదిలిపోతున్న కాలానికి
చెదిరిపోని ధైర్యాన్నిస్తారు
చెరగని సంకల్పాలను విత్తనాలుగా అందిస్తారు
ఆత్మీయరాగాలై అంకురిస్తారు

(ఓ మిత్రుడి పరివేదనలోకి పరివ్యాప్తమౌతూ....)

**–వఝుల శివకుమార్,**
**సెల్: 94418 83210**

పంపి తను బైల్దేరాడు రాజారావు.

సినిమా వదిలేసరికి జీపు పంపిస్తానని చెప్పాడు.

శివునికి సినిమా మీద మనస్సు లేదు. ఎంత సర్ది చెప్పుకొందామనుకొన్నా మాట వినటం లేదు.

తెరమీది బొమ్మలు కనిపించడం మానేశాయి.

అక్కణ్ణించి వెళ్ళిపోవాలనే కోరిక కళ్ళ నిండా దట్టంగా అలుముకొంది. థియేటర్ లోంచి బైట పడ కుంటే భరించలేని స్థితికి వచ్చాడు.

"ఒరే బాబూ!" చేత్తో తట్టి పిల్చాడు సుబ్బా రెడ్డిని.

"ఇంత దూరమొచ్చినాం గదా! ఆ పక్కకు పోయజ్జాంరా!"

"ఏ పక్కకో?"

"అదే...మనమున్నె యీదికి"

"ఎందుకూ?" తెర మీంచి కళ్ళు తిప్ప కుండానే అడిగాడు.

"సరోజనమ్మను, రంగసామిని చూసి నట్లుంటాది మాట్లాడినట్లుంటాది"

"వాళ్ళనా..?" ఆమె కూతుర్నా?"

సమాధానం చెప్పలేదు శివుడు.

సుబ్బారెడ్డి సినిమాలో మునిగిపోయాడు.

కొంతసేపయింతర్వాత మళ్ళీ అతన్ని పిల్చాడు.

"మనకు టైమేడుందిరా? సినిమా ఐపోయేసరికి జీపొస్తాది గదా!" అన్నాడు సుబ్బారెడ్డి.

"ఇప్పుడే పోదాం..."

"సినిమా చూడకుండానా?...బాగుందిరా...ఇన్ని రోజులకు చూడబుద్ధయ్యే సినిమా ...నువ్వొక్కనివీ పోయి రారాదా!"

మరేమీ మాట్లాడలేదు శివుడు.

హాల్లోంచి బైటపడ్డాడు.

ఆటో ఎక్కి ఎర్రముక్కపల్లి సర్కిల్‌లో దిగాడు.

వీధిలైట్ల వెలుతుర్లో తలొంచుకొని వేగంగా నడి చాడు.

అతన్ని చూడగానే ఆశ్చర్యపోయింది సరోజమ్మ.

కూసాన్ని ఆనుకొని విస్ఫారిత నేత్రాలతో చూడ సాగింది గౌరి.

కొద్ది క్షణాల తర్వాత లోపలికెళ్ళి మంచినీళ్ళ చెంబు, గ్లాసు తెచ్చి స్టూలు మీద పెట్టింది.

సరోజనమ్మ నీళ్ళ గ్లాసు అందిస్తూ "ఇన్ని రోజు లకు కనికరం కలిగిందా నాయినా! ఎన్ని సార్లు సెప్పినా ఆ పెద్దాయనకు. మిమ్మల్ని పంపించమని. ఇదుగో వస్తండారు అదుగో వస్తండారు అని మొన్న టిదాకా చెబుతుండె. నిన్నేమో 'ఇక రారంట' అని తెగేసి చెప్పె. మేమేం పాపంజేసినాం తమ్ముడా!" గొంతు గద్గదమైంది ఆమెకు.

ఈ విషయాలన్నీ రాజారావు తమకెందుకు చెప్ప నట్లు? చెబితే తాము మూర్ఖంగా ఇక్కడకొచ్చి పోలీ సుల చేతుల్లో ఇరుక్కొంటామనే భయంతో కాబోలు.

ఆ విషయమే ఆమె ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు.

ఈసారి ఆశ్చర్యపోవడం ఆమె వంతయింది.

"ఆ సారు మాటలెందుకో నాక్కొంత అయో మయంగానే వుండాయి తమ్ముడా! వాడు కేసుబెట్టిం డనీ, మిమ్మల్ని స్టేషన్లో వేస్తారనీ, అదనీ ఇదనీ బెది రించె. జీపెక్కించి పంపించె. తర్వాత నేను విచా రించుతే వాడస్సలు కేసేపెట్టలేదని తెలిసింది. స్టేషన్ కాడికే పోలేదంట. వాడొక తప్పున్నాకొడుకని పోలీసో ల్లకు తెలుసు. ఏదొక తప్పుజేసి రోజూ జైలుకి పోయే వాని మాటల్ను ఏ పోలీసు నమ్ముతాడు చెప్పు! అందుకే వాడు కేసే పెట్టలేదంట. 'కేసు బెట్టేంత సేత గాన్నాకొడుకునా' అని దంబాలు కొట్టినాడంట. మొన్న గూడా ఆ ఇంటి సార్ చేత స్టేషన్‌కు ఫోన్ జేయించినా. మీ మీంద గానీ మా మీందగానీ ఏ కేసూ లేదంట..' చెప్పింది.

శివుడు పూర్తిగా అయోమయ స్థితిలో పడ్డాడు.

**కడపలో సినిమా చూడ్డానికి వెళ్ళింది శివుడి బృందం. సరో జమ్మను గౌరిని చూడాలనిపించి సినిమా వదిలి వాళ్ళింటికి వెళ్ళాడు శివుడు. మాటల మధ్యలో అసలు విషయాలు తెలిసాయి. ఆ వీధీ రౌడీ శివుడి మీద కేసే పెట్టలేదట. ఇదంతా రాజారావు పన్నాగం. కేసు పెట్టాడని అబద్ధం చెప్పి తన వ్యవసాయక్షేత్రం పనులు చేయించుకునేందుకే రాజారావు ఈ ఎత్తుగడ వేశాడని శివుడు గ్రహించాడు.**

జరిగిన వాస్తవాలేమిటో, తమ అనుభవానికి వచ్చిన విషయాలేమిటో, ఆమె చెబుతోందేమిటో అంతు బట్టకుండా వుంది.

"వాడు మల్లా వస్తండాడు శివన్నా! మీరిక్కడ లేరని తెలిసి వీధుల్లో తిరుగుతుండాడు. దంబాలు కొడుతుండాడు... ఎప్పుడొకసారి ఇంట్లో దూరేట్టుం డాడు. మొబ్బున్నో మోడాన్నో వచ్చి మా గొంతులు పిసికేట్టుండాడు. భయమేస్తాంది తమ్ముడా! సారాయి తాగి ఏ పనయినా జేసే పెద్దకాలాలు వచ్చినాయి గదా!" కళ్ళనీళ్ళు పెట్టుకుంది ఆమె.

అతనికింకా కేసును గురించిన అయోమయం వీడిపోలేదు.

మరికొంత సేపు మాట్లాడిన తర్వాత జెప్పాడు. "వస్తుంటాం లేక్కా! కేసుందెనీ, పోలీసులు పట్టక పోయి లోపలేస్తారనీ భయపడి కడపలో అడుగు పెట్టలే...కేసులేదు గదా! వస్తావుంటాం లేక్కా!" చెబుతూ లేచాడు.

"అన్నం తినిపో శివన్నా!" చెప్పింది.

"వద్దుక్కా! ఈసారొచ్చినప్పుడు తింటాలే..." చెబుతూ గౌరికేసి చూస్తే ఆమె కళ్ళల్లోనూ అదే అభ్యర్థన.

సున్నితంగా తిరస్కరిస్తూ బైల్దేరాడు అతను.

గేటు దాటి వీధిలోకి వచ్చింది సరోజనమ్మ.

గేటు వద్ద నిల్చుని అతనికేసే చూస్తుండి పోయింది గౌరి.

"ఎవ రమ్మా వచ్చింది?" రంగస్వామి అడిగాడు. అప్పుడే అంగ ట్లోకి అడుగుపెడుతూ.

"శివన్న..ఉత్తరాది...." కూలోల్లు అనబోయి నాలుక సర్దుకుని "ఉత్త రాదోల్లు..." అంది.

"శివుడొచ్చిండా! నన్ను కలవలేదే..కలవక పోడమే న్యాయంలే...ఆరోజు నేను గూడా మంచం ఇంట్లో ఏపించుకొన్నేగదా!...అందుకే నా మీంద కోప ముంటాదిలే..." అంటూ కొంత సేపు ఆగి "మల్లా వస్తాడంటనా" అని అడిగాడు.

"వస్తానన్నెడు మరి...ఏమొస్తాడో!" సరోజమ్మ చెప్పింది.

"పెద్ద వానొస్తే గాని రాడులే..." గొణుక్కుంటూ నవ్వుకొన్నాడు.

"ఏందయ్యా? వినబల్లేదు..." అడిగింది.

చెప్పాలా వద్దా అని కొంతసేపు తటప టాయించాడు.

గౌరి ఇంట్లోకి అడుగెయ్యడంతో మెల్లిగా నోరు విప్పాడు.

"వాడొక మాట అనిండులేమ్మా! సరో జమ్మ కస్టాలు తొలగిపోవాలంటే ఆమె తమ్ముని కాల్లు సేతులు విరిచే మొగోడన్నా రావాల. లేకపోతే ఆమె కూతుర్ని చేయి పట్టుకొని తీసుకుపోయే మొగోడన్నా కావా లని! ఆ మద్దెన నేనన్నేలే...మీరు మొగో ల్లేనా అని రెచ్చగొట్టిన్నే...అప్పుడీ శివుడు ముందుకొ చ్చిండు. నీ కూతుర్ని తీసకపోయి పెండ్లి జేసుకొంటా నని. వాగులు వంకలు సెరువులు దొరువులు నిండే వానొచ్చేగాని నీ కూతుర్ని తీసకపోడంట...ఉండూర్లో బతకలేక వూరూరా అడక్క తినేవాల్లకు ఆమె కూతు ర్నిస్తాదా?అని వాల్లల్లో వాల్లే అనుకున్నేరు లే...అం దుకే శివుని మాటెత్తుకొంటే నవ్వొచ్చి అన్నే. కుశాల మాటల్లే తల్లీ! మనస్సు నొప్పెట్టుకొనేవు" చెబుతూ లోనికి నడిచాడు.

సరోజమ్మ ఏమీ మాట్లాడకుండా బీడీ కట్ట అందించింది.

"రెండుమూడు సార్లు నీ తమ్ముని కోసం వాడుండే వీధులన్నీ తిరిగొచ్చిండమ్మా శివుడు. రాత్రిల్లు సగం పొద్దు దాకా తిరిగిండు. పట్టెడులావు బడితె చేతబట్టుకొని తిరిగినాడు గాని నీ తమ్ముడు దొరకలే...ఎవుర్లైందీ కనుక్కోకముందే కాలో చెయో విరిచి రావాలని చూసినాడు గాని కుదర్లే..."

సరోజనమ్మకు ఆశ్చర్యంతో నోట మాట రాలేదు.

ఆయనకేసి నమ్మలేని తనంతో చూసింది.

లోపలి ఇంట్లోంచి ఆ మాటలన్నీ వింది గౌరి.

తన్ను గురించి శివుడేదో అన్నాడని ఆనాడే సూచాయగా విన్నది గాని ఇంత వివరంగా చెవిన



"ఆడమాసికి పుట్టింటి మీంద మనసుంటాది లేబ్బీ!"

"అమ్మా నాయిన్ను సూసొచ్చేదానిక్కాదు దొరా! ఆడికి పోతానే ఎవురోకర్ని తగులుకొని లేచిపోద్ది పిట్ట... రాయేనియ్యక్క... యీపూట నీ నెత్తర తాగుతా.." ఉరిమురిమి చూశాడు భార్యకేసి.

సుబ్బారెడ్డికి ఏదో అనుమానమొచ్చి నరసింహకేసి చూశాడు.



కళ్లు ఎర్రబారి వున్నాయి అతనికి.

ఎడమ చేయి పిడికిలి బిగిసికొని వుంది.

కుడిచేత పట్టెడు రాయి సిద్ధంగా వుంది.

దగ్గరగా వెళ్లి భుజమ్మీద చెయ్యేసి పక్కకు నడిపించుకు పోయాడు అతన్ని. చేతిలో రాతిని లాగి విసిరేశాడు.

"ఏందిరా యిది తిక్కనాయాలా!" అన్నాడు.

"వాడా యమ్మిని పొడుస్తాడేమోనని..."

"అయితే... రాత కొడ్తావా? చస్తాడురా!"

"నాకా పిల్ల కావాల బావా!" కళ్ల నీళ్లు పెట్టుకొన్నాడు. "నా కోసమే పుట్టింటి ప్లానేసింది. అట్నించటే మేమిద్దరం లేచిపోదామనుకొన్నెం..."

అతనికేసి తదేకంగా చూశాడు సుబ్బారెడ్డి.

"మీ యింట్లో వాల్లు వొప్పుకొంటారా?"

"మేం ఎరికెలోల్లం. వాల్లు సుగాలీ.. ఇద్దరం కొండ జాతులోల్లమే గదా! ఒప్పుకోకుంటే... యిదో... యిట్లనే... యాన్నోచోట పొలాలకాడ కావలికి కుదురుకుంటాం.." చెప్పాడు.

ఆలు మొగుళ్లిద్దరికీ రాజీచేసి పంపినట్టుంది రామయ్య.

అందరూ ఒకచోట దగ్గరగా కూచుని నరసింహ విషయం చర్చించటం మొదలెట్టారు.

ఆమెను లేవదీసుకుపోతే నాయక్ చేతులు ముడుచుకొని కూచోడు. వెంటాడతాడు. బాణాలతో కొట్టి చంపుతాడు. సందేహం లేదు.

వానికి తెలియకుండానే పని జరిగిపోవాలి. ఎవరి వెంట వెళ్లిందీ, ఎక్కడుండేదీ తెలీకూడదు.

సాయంత్రం నరసింహను వెంటబెట్టుకొని మొద్దు చింతమాన్ల దాకా తీసికెళ్లాడు శివుడు. అక్కడ బావి కట్టమీద కూచుని అతన్ని కదిలించాడు.

"నాకు తెలిసీ మీ యిద్దరి మధ్య సుఖపడాలని కోరిక వుంది. పెళ్లాం లేని వాడివి నువ్వూ... మొగుడున్నా లేడనే అనుకొనే పిల్ల ఆమె. నొ వొల్ల మీంద ఆమెకూ, ఆమె వొల్ల మీంద నీకూ అంతలేని ఇష్టముంది. ఆ రవ్వంత ఉడుకూ చల్లారినాంక ఆ యమ్మిని యీధుల పాల్జెయ్యవు గదా!" ప్రశ్నించాడు.

దీర్ఘంగా నిట్టూర్చాడు నరసింహ. "మొదట కోరికతోనే ఆ పిల్ల దగ్గెరికి చేరినా. ఆమె పడిన కష్టాలు వింటాండే కండ్లకు నీల్లొచ్చినాయి. తండ్రి వయసోడు రోజూ తాగొచ్చి పెట్టేహింస ఎట్లా భరిస్తాందో దేవునికి తెలాల... అందుకే మనస్సు కరిగి..."

"ఆమె మీంద జాలితోనే దగ్గెరకు తీయాలనుకొన్నెవా?"

"లేదు... ఆమె నా పెండ్లాన్ని గుర్తుజేసింది. నీకు చెప్పగూడదు గానీ... చాలాచాలా విషయాల్లో ఆమెను నా పెండ్లామే అనుకొన్నే. ఇద్దరమూ సంవత్సరం పాటు సుగంగా వుంటిమి. దేవునికి కన్నుగుట్టి పురుగు రూపంలో తీసప్పోయె. ఇన్ని రోజులకు మల్లా యీ పిల్ల రూపంలో నా పెండ్లాం కనబెన్నది... ఎట్లా విడిచిపెట్టాల?"

"పరాయి ఆడమాసిరా!!"

"ఎవురికి పరాయిది. వానికి... నాగ్గాదు.. ఎన్నేండ్ల నుంచో కాదు కాదు... ఎన్ని జల్మాలనుంచో ఆమె నాది..."

మరేమీ మాట్లాడలేదు శివుడు.

శరీరాలే కాదు మనసులు కూడా దగ్గరయ్యాయి.

"యీ రేత్రికో రేపు రాత్రికో యీన్నించి దాటి పోవాలనుకొన్నెం"

నరసింహ మాటతో ఉలిక్కిపడ్డాడు శివుడు.

"తొందర పడగాకు. అందరం కలిసి ఒక నిర్ణయం తీసుకొందాంలే... సమస్య నీ ఒక్కనిదే అనుకోకు.. అందరిదీ..." చెప్పాడు.

# ఒక్క వాన చాలు

14

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల



ఇద్దరూ లేచి మెల్లిగా నడుచుకొంటూ వెళ్లేసరికి కాశి నాయక్‌ను ఎదురుగా కూచో బెట్టుకొని యవ్వారం చేస్తున్నారు పుల్లయ్య, రామయ్యలు.

వాళ్ల దగ్గరగా వెళ్లి కూచున్నారు ఇద్దరూ.

''అది మీ దెయ్యమేనంటావా నాయినా? ఇంత దూర మొచ్చిందం టావా?'' పుల్లయ్య అడిగాడు.

''నేనొక ఎర్రిబాగుల పన్జేసి దాన్నింత దూరం రానిచ్చినా సామీ!'' చెప్పాడు నాయక్. ''వాడు మా సుగాలోడే.... మా బాసేలికి మిండగాడు.. దీన్ని నేను దుడ్లు పోసి కొనీ పట్టకొస్తాండనని తెలిసి కూడా నా కడ్డ పడిండు. సామాన్లు మూటగట్టుకొని వచ్చే లోపలే చెయ్యి పట్టుకొని ఎగిరి పోబాయె... అంబుతో గురిజూసి కొడితి. అది యీపున్నించి గుండెల్లోకి జొరబడె. దీని చేత ల్లోనే వాడు పానమిడిసె. అప్పుడు నాకు తెలివి పన్జేయలే సామీ! పానమిడ్సేటప్పుడు దీన్ని దూరంగా తీసప్పోయింటే సరి పోయేది. దీని కండ్లల్లో కండ్లు బెట్టివాడు పానమిడ్చె... దయ్యమై తగులుకొనె సామీ!''

నాయక్ చూపించిన దృశ్యమంతా కళ్ల ముందు కదలాడి ఒళ్లు జలదరించింది శ్రోత లకు.

''నీ రాత మంచిదైంది. ఆ దెయ్యం నీ గోంతు పిసకలే..'' రామయ్య అన్నాడు.

''ఆ పనీ చేసేదేసామీ! ఇదో... తావీదు...

## జరిగిన కథ

**వ**ర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్లల్లో శివుడు కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మ థనంతో ఉడికిపోతున్నాడు శివుడు. తనను అర్థం చేసుకున్న రాజా రావు ఇంట్లో తోటపనికి కుదిరాడు. ఇన్నాళ్ళకు 'ప్రాణమున్న పని' చేశానంటూ మనసారా ఎంతో తృప్తి పడ్డాడు శివుడు. యజమాని రాజారావు శివుడి పనితీరుకు ముచ్చటపడి తన *200* ఎకరాల తోటను గాడిలో పెట్టమని అడిగితే శివుడు తిరస్కరిస్తాడు.

సరోజ ఇంట్లోకి జొరపడిన వీధిరౌడీ ఆటకట్టించారు శివుడు,మిగిలినవారంతా. దాంతో వాడు కేసు పెట్టాడు. తప్పించు కునేందుకు రాజారావు తోటలో తలదాచుకున్నారంతా. అక్కడ పనిచేసుకుంటూ ప్రకృతిఒడిలో సేదదీరుతూ ఆనందంగా గడుపు తున్నారు. రౌడీ వీరారెడ్డి విషయంలో రాజారావు అబద్ధాలు చెప్పి శివుడు, అతడి స్నేహితుల్ని తోటకు రప్పించి తన తోట పనులు చేయించుకుంటున్నాడనే విషయాన్ని తెలుసుకుంటాడు శివుడు. ఆ తర్వాత..

దీన్ని జూస్తే ఏ దెయ్యానికయినా ఉచ్చలు బడాల..'' మెడలోని తాయెత్తు చూపించాడు.

''అదేదో మంచి దెయ్యమే... చింతచెట్ల మీంది కెక్కి ఏడిపించడం తప్ప ఆ పిల్లకేమీ చెరుపు జెయ్యలే... ఇంగో దెయ్యమైతే తీసకపోయి ఏ బావిలోనో చెరువులోనో తోసేది. కొండమీంచి దూకించేది. నీకు దక్కకుండా చేసేది..''

ఆ మాట వినగానే నాయక్ కళ్లల్లో భయాందోళనలు పొంగుకొచ్చాయి. ''సామీ! సామీ!'' అన్నాడు ఆదుర్దాగా... ''గట్టిగా అనగాకండి సామీ! గాల్లో వుంటాది. యింటాది..''

నరసింహకు నవ్వొచ్చి శివునికేసి ఓరగా చూశాడు.

భోజనాల తర్వాత మిద్దెపైన పడుకొన్నప్పుడు నరసింహ వెంట నాయకిని జతచేసి పంపే ఉపాయాల కోసం అన్వేషించారు.

చాలా ఉపాయాలు అక్కడ పురుడు పోసుకొన్నాయి.

''ఏది జరగాలన్నా వానరావాల గదా!'' శివుడన్నాడు.

''ఒక్క వాన చాలు గదూ!'' సుబ్బారెడ్డి నవ్వాడు. ''చెరువులు దొరువులు నిండి వంకలు వాగులు పోటెత్తే ఒక్కవాన చాలు.. నీ సమస్యా, వీని సమస్యా, మనందరి సమస్యా తీరిపోతాది...''

''ఔనౌను...'' అందరూ వంత పాడారు.

ఆకాశం వాళ్ల వేడికోలును ఆలకించినట్టు లేదు. ఒళ్లంతా చుక్కలు అలంకరించుకొని, చందమామ బొట్టు పెట్టుకొని సినిమా స్టార్‌లా వయ్యారాలు పోతూనే వుంది.

భాద్రపద మాసంతో కలిసి పుబ్బకార్తె జంటగా వచ్చింది.

కలివెపండ్లు విరగబండాయి. చెట్ల నిండా కనుగుడ్లలా నిగనిగలాడు తున్నాయి. కోసి తినే నాథుడు లేక రాలి పడుతున్నాయి. ఆదివారాల పూట బడి పిల్లలు బరకల్లో కనిపిస్తున్నారు – కలివె పండ్లు ఏరుకొంటూ.

అప్పుడప్పుడూ రాజారావు వస్తున్నాడు.

కేసును గురించి భయపెడుతూనే వున్నాడు.

చాటుమాటుగా వాళ్లు నవ్వుకొంటూనే వున్నారు.

ఆయన నిజస్వరూపం తమకు తెలిసిన సంగతి ఎవ్వరూ బైట పెట్టలేదు.

నరసింహ తొందర పడుతున్నాడు.

ఇక్కడే ఉండే ఎప్పుడేమి జరుగుతుందో తెలీని పరిస్థితి.

ఏదవుతే అదవుతుంది. నాయకితో ఎగిరిపోవాలని తహతహ లాడు తున్నాడు.

అతడు అన్నంత పనీ చేస్తాడేమోనని భయమేసింది శివునికి.

''వారం పది రోజులు ఆ పిల్లకు దూరంగా వుండగలవా?'' అడిగాడు.

''ఉండలేనన్నా!'' ఏడుపు మొగం పెట్టాడు.

ఆకర్షణ అట్లాంటిది.

''బతికినన్నాల్లూ భయం లేకుండా ఆమెతో కలిసి వుండాలంటే ఒక్క వారం రోజులు చాలు''.

## కాజల్ తిక్క కుదిరింది....



**కా**జల్‌కి ఈ మధ్య ఏమైందో తెలియదు కానీ టాలీవుడ్‌ని పట్టించుకోవడమే మానేసింది. కోలీవుడ్‌లో అన్నా ఎక్కువ సినిమాలు చేస్తోందా? అంటే అదీ లేదు. ఇప్పటి వరకూ ఒకే ఒక్క సినిమా చేసింది. ఆ సినిమాకి కూడా ప్రచారంలో పాల్గొననంటూ మొండికేసిందట! దాంతో ఆ సినిమా నిర్మాత కోలీవుడ్ నిర్మాతల మండలిని ఆశ్రయించాడట! కాజల్ ఆ సినిమా ప్రచారంలో పాల్గొనకపోతే ఆమె మీద బ్యాన్ విధించాలని నిర్మాతల మండలి నిర్ణయం తీసుకోవడంతో కాజల్ దిగిరాక తప్పలేదు. ఆ సినిమా ప్రచారంలో పాల్గొంటానని నిర్మాతకు ఫోన్ చేసి చెప్పిందట! కాజల్ తిక్క కుదిరిందనీ, లేకపోతే తమకు డేట్లు ఇవ్వమని అడిగితే తిక్క తిక్క సమాధానాలు చెప్పి పంపిస్తోందని కొందరు దర్శక నిర్మాతలు బాహాటంగానే విమర్శిస్తున్నారట!

నరసింహ ఒప్పుకొన్నాడు. నాయకిని కూడా ఒప్పించి వచ్చాడు.

అతన్ని తీసికొని కడపకు వెళ్లాడు శివుడు.

సాయంత్రానికే తిరిగి వచ్చాడు తమ వూరి వాడయిన మరో యువకుడు సూర్యునితో కలిసి.

నరసింహను సూర్యుని స్థానంలో వదలి వచ్చాడు.

''సరోజమ్మ ఇంటికాడికి పోలేదా?'' సుబ్బారెడ్డి

**తండ్రి వయసున్న కాశీనాయక్‌తో నాయకి సంసారానికి ఇష్టపడలేదు. నరసింహ, ఆమె ఒకరికొకరు చేరువ అయ్యారు. ఓ ముహూర్తం చూసి ఇద్దర్నీ సురక్షితంగా తోట దాటించి వేరే ఊళ్ళో సంసారం చేసుకోమని సాగనంపింది శివుడి బృందం. కానీ నాయక్ గోలు గోలున ఏడ్చాడు.**

అడిగాడు.

''నువ్వేం తిక్కనాయాలవిరా?' అన్నట్లుగా అతనికేసి చూశాడు శివుడు.

''సరే సరే... పోయింటావులే... ఏమన్నది?''

''ఏమంటది... అందరి మంచి చెడ్డలు అడిగింది''

''ఆమె కూతురో?''

సమాధానం చెప్పలేదు.

''ఏమంటది? గోడ చాటున్నించో, వాకిలి పక్కనుంచో ఓరగంట చూసింటాది. నువ్వు జొల్లు కార్చుకుంటూ వొచ్చింటావు...'' సుబ్బారెడ్డే సమాధానం ఇచ్చుకొన్నాడు.

కోపంగా చూశాడు శివుడు.

''అది సరే... ఆ ముసిలోడు... రంగసామి కనబన్నెడా?''

ఫక్కున నవ్వాడు శివుడు. ''కనబడి. నన్ను చూడగానే తలెత్తి పైకి చూసి... 'రాలేదే... పెద్దవాన పల్లేదే... మీరుండే దేశాన కురుస్తాందా?' అన్నెడు. నాకు సిగ్గుబోయింది''.

''దానికి సిగ్గెందుకూ? వాన కురుస్తే రావొచ్చునా అని అడగ్గూడదా?''

''అడిగినా''.

''ఏమన్నెడు?''

''రాపోరా! నీ కడ్డమేముంది అన్నెడు''.

శివునికేసి అదోలా చూశాడు సుబ్బారెడ్డి.

''వీరారెడ్డి గాని సంగతేంది?''

''మల్లా మొదటికొచ్చింది. ఇంటికాడికి మనుషుల పంపిస్తుండాడంట. రేపో మాపో ఇంట్లో దూరతానంటా వుండాడంట..''

సుబ్బారెడ్డి నిట్టూర్చాడు.

కొత్తమనిషి వచ్చిన విషయం నాయక్ పోల్చుకోకుండా దూర దూరంగా తిరుగుతూ, అప్పుడప్పుడూ ఎదురుపడి అతను ఆలోచించే లోపలే తప్పుకొంటూ, రెండు మూడు రోజుల తర్వాత 'తను వాళ్లతో సన్నిహితంగా లేడు గాబట్టి కొత్తవాళ్లలా కన్పిస్తున్నారేమో' నని నాయక్ అనుకొనేలా ప్రవర్తిస్తూ తెలివిగానే వ్యవహరించాడు సూర్యుడు.

పుల్లయ్య రామయ్యల్ని అడిగి సూర్యుడు పాతవాడేనని నాయక్ నిర్ధారణ చేసికొన్న తర్వాత అందరికీ ఒక టెన్షన్ తగ్గింది.

నాయక్ భార్య ఇంట్లోంచి బైటకు రావటం లేదు. ఆమె చూపుల్లో మునుపటిలా మత్తు కన్పించడం

లేదు. ఒక దీనమైన వేడికోలు వుంది.

"మా కోసం కాకున్నా ఆమె కోసమూ, మా శివుని కోసమన్నా వాన కురిపించు తండ్రీ!" అని చాలాసార్లు దేవున్ని వేడుకొన్నాడు గుడ్డి రామిరెడ్డి.

సుద్ద బండలకు పసుపు కుంకుమ పూసి, దారాలు చుట్టి, గంగమ్మను చేసి, బోరు నీళ్ల కింద స్నానం చేయించి పూజలు చేశారు.

అందరూ కలిసి ఒక పూట వనభోజనం కూడా వెళ్లారు. కాశీనాయక్‌కు చెప్పవలసిన విషయాలు చెప్పి అతన్ని ఒప్పించి, గంపను పూజించి, నాయకి తలకు బోనమెత్తారు.

కప్పల్ని పట్టుకొచ్చి పెళ్లిళ్లు చేశారు.

సోమవారం ఉదయం సద్దన్నం తినే సమయాన కంచెకు అవతల గలగల శబ్దమైంది. ఎవరో గుంపు నుండి మాట్లాడుతోన్న సడి "ఓన్నా... ఓన్నా.." అని పిలుపులు.

దారిలోకి వెల్లి కంచె గేటుకేసి తలెత్తి చూశాడు నాయక్.

వెనుదిరిగి ఇంట్లో కెళ్లి విల్లంబులు చేతబట్టుకొని బైటకొచ్చాడు.

అమ్ముల పొదివి భుజానికి తగిలించుకొని, విల్లు చేత బట్టుకొని గేటు దగ్గరకు నడిచాడు.

అందరికీ ఆశ్చర్యంగా వుంది.

అతని వెనక వాళ్లూ నడిచారు.

కంచెకు అవతల ముసలీ ముతకా, పిల్లా జెల్లా అందరూ వందమంది దాకా వున్నారు. ఆడవాళ్ల తలల మీద ఎర్రమట్టితో పట్టెలు తీసిన కొత్త గంపలున్నాయి. అందులో బోనాలున్నాయి.

"వనభోజనం పోతాండం నాయినా! మునిసామి కాడికి పోవాల. అంత దూరం సుట్టూ తిరుక్కొని పోలేం... ముసిలోల్లం పిల్లోల్లం.. నడ్సలేకుండాము తండ్రి! నీ సొమ్మేమీ భంగం చెయ్యము. గెట్టు దిగి కూడా పోము... కంచె దెబ్బతినకుండా దాటుకొనిపోతాం... అదో... మీ పొలం అవతల్నే కోనవుంది సూన్నాయినా! అదో కనబడ్తా.... దగ్గిరే దేవుని కార్యం... దయజూపు అయ్యా!" ఓ పెద్దాయన ప్రాధేయపడ్డాడు.

కుదరదని ఖరాఖండీగా చెప్పాడు నాయక్.

వాళ్ల వేడికోళ్లను ఏ మాత్రం పట్టించుకోలేదు.

చేసేదేమీ లేక తలొంచుకొని కంచె పక్కగా వెళ్లేందుకు దారిబట్టారు. పల్లె జనం కిలోమీటరు దూరానితో పొయ్యేదానికి పది కిలోమీటర్లు నడిచేందుకు సిద్ధమయ్యారు.

శివునికి చురుక్కుమంది.

తరతరాలుగా నడిచే దారుల్ని అడ్డగించుకొని వీళ్లు దౌర్జన్యం చేస్తోంటే –

అంత జనం వుండీ వాళ్లంతా తలొంచుకొని పోవటం విచిత్రమే!

వాళ్ల దైన్యం పట్ల జాలి కలిగింది.

ఖూనీకోరును పొలానికి కాపలా పెట్టుకొన్న రాజారావు అంతరంగం కూడా అర్థమైంది.

నాయక్ కన్నుగప్పి కంచె వెంట చెట్ల చాటుగా రవరవ దూసుకెళ్లాడు.

## కేరళ వైద్యం చేయించు కుంటున్న నమిత...




**మొ**న్న మొన్నటి వరకూ లావు తగ్గను కాక తగ్గను అంటూ భీష్మించుకు కూర్చున్న నమిత ఇప్పుడు సన్నబడడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందట! ఇందులో భాగంగా కేరళ వెళ్లి ఆయుర్వేద వైద్యం చేయించుకుంటున్నట్టు సమాచారం. భారీ శరీరంతో అవకాశాలు కోల్పోవడంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తడంతో నమిత ఈ నిర్ణయానికి వచ్చిందట! చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా జరగవలసిన నష్టం అంతా జరిగిన తరువాత తీసుకున్న నిర్ణయం నమితకు ఎంత వరకూ లాభం చేకూరుస్తుందో చూడాల్సిందే!

రెండు వందల గజాలు దాటిం తర్వాత గుంపును అందుకొన్నాడు.

కంచెకు ఇవతల్నించే పలుకరించాడు.

"ఆయప్ప వద్దంటే మీరు తలొంచుకొని పోవడమేనా?" అన్నాడు

"ఏం జెయ్యాలన్నా? వాల్లు పెద్దోల్లు.."

"పూర్వం నించీ మునిసామి కాడికి దావ వుందా లేదా?"

"మీరు నడిచేదే దావ... బండ్లబాట... పూరు పుట్టుకముందు నుంచీ వుంది నాయినా!"

"మీ దావన మీరు పొయ్యేదానికేం?"

"పోనిచ్చే గదా!"

"వాల్లెవరు పోనీకి? మెడబట్టి దోసి పోండి. కంచె యిరగదొక్కుకొని పోండి.. ఎవరూ అడ్డం రారు... ఇంతమంది వుండీ బయపడాల్నా?" చెప్పాడు శివుడు.

"అంతేనంటావా అన్నా?"

"అంతే..."

"అబ్బయ్య! దేవుని పని గదా! యీ ఒక్కతూరే పోదాం రాండి..." అంటూ ఒకర్నొకరు పిల్చుకొంటూ వెనుదిరిగారు.

గేటు దగ్గరికొస్తూనే "నాయనా మునిసామీ! మమ్మల్ను సేదుకో తండ్రీ!" అంటూ గట్టిగా కేకలేస్తూ లోపలికి చొరబడ్డారు.

"మునిస్వామి గోవిందా..." అనగానే అందరూ గోవిందలు కొట్టారు.

"హరహర మహదేవ" అనగానే "శంభోశంకర" అన్నారు.

నాయక్ అడ్డు రాబోయాడు గాని అతన్నెవరూ లెక్కజేయలేదు. దైవనామ స్మరణ మానలేదు.

దేవుని కార్యంగా వెళుతూ వున్న వాళ్లను నాయక్ కూడా బలంగా అడ్డుకోలేక పోయాడు.

శివునికి చాలా ఆనందం కలిగింది.

ఏదో సాధించిన ఉత్సాహం ఒళ్లంతా ఉరకలు వేసింది.

సాయంత్రం వాళ్లు తిరిగి అదే దారిన వచ్చారు గోవిందలు కొట్టుకొంటూ.

అందరికీ ప్రసాదం పంచి వెళ్లారు.

ఓ కుర్రాడు బలుసుకాయల్ని శివుని దోసిట్లో పోసి వెళ్లాడు.

ముదిరి మంచి పాకంతో బంగారు రంగులో నిగనిగలాడుతున్నాయి అవి.

గోడకింద చిన్న గుంత తవ్వి, అడుగున తంగేడు ఆకు పరచి, బలుస కాయల తోటి కాయలంత సన్నని గులకరాళ్లు కలిపి గుంతలో పోసి, పైన తంగేడు ఆకు కప్పి, సుద్దబండ బరువెత్తాడు శివుడు.

ఆ తతంగాన్నంతా మిగతా యువకులు ముచ్చటగా చూశారు.

మరుసటి రోజు బండఎత్తి తంగేడు ఆకు తొలగించి చూస్తే చాలాకాయలు మాగి మట్టిరంగులోకి మారి వున్నాయి.

నోట వేసికొంటే మెత్తగా కరిగిపోతూ, ఎత్తుల్ని బయటకు పూస్తూ చాలా రుచికరంగా అన్పించాయి.

గ్రామస్థులు తన వ్యవసాయ క్షేత్రానికి అడ్డంగా దారిబెట్టారని తెలుసుకొని మండిపడ్డాడు రాజారావు.

దైవకార్యం కోసం అట్లా జరిగిందని అందరూ చెప్పటంతో సర్దుబాటయ్యాడు.

అతనిలోని అమానవీయత స్పష్టంగా బైటపడిన సంగతి అందరికీ అర్థమైంది.

తమ పొలాలు గుర్తొచ్చాయి శివునికి.

బరక పొలాలన్నీ కొంటున్నారుట. వాళ్లు కూడా కంచెలు బాతి దారులు మూసేస్తారు. ముందే మేలుకోవాలి. వాళ్లతో పోరాడాలి.

కొండకు వెళ్లే దారులకోసం... బర్రెలు మేసే బీడు నేల కోసం.. మేకలు కొరికేందుకు కంప చెట్లున్న నేల కోసం... గొర్రెగడ్డి కోసం... వాళ్లతో పోరాటం చేయక తప్పదు.

రాజారావు ఆక్రమించుకొన్న యీ పొలం నాయక్ పెళ్లాం లాంటిదయితే... ఆక్రమించుకోబోతున్న తమ వూరి వద్ద పొలం గౌరిలాంటిది...

ఒకదాన్ని విడిపించాలి.

మరొకదాన్ని చెరబట్టకూడా చూసుకోవాలి.

ఉన్నట్టుండి ఒకనాటి సాయంత్రం అందర్నీ దగ్గరకు పిల్చుకొని ఆకాశం కేసి చూపించాడు గుడ్డి రామిరెడ్డి. గగనంలో ఏదో తేడాను పసిగట్టి వేలెత్తి చూపుతూ చర్చకు పెట్టాడు.

ఆకాశంలో అక్కడక్కడా వున్న మేఘపు తునకలన్నీ పొద్దు పొడుపు దిశగా సాగిపోతున్నాయి. ఎక్కడో పడమటి అంచునించి పయనమై నెమ్మదిగా కదలుతూ వస్తున్నవి కాస్తా తూర్పుదిశకు వంగేసరికి వడుపు అందుకొంటున్నాయి. తూర్పుదిశన కొండల కావల సముద్రం లోంచి ఏదోశక్తి ఒకటి మేఘాల్ని తనకేసి బలంగా లాక్కొంటోంది.

"నాకు తెలిసీ వానాగాలి వస్తాది నాయినా!" రామిరెడ్డి అన్నాడు. "బంగాలాగాతంలో అదేదో తీసిందెని రేడియోలు సెబుతుంటాయి సూడు"

"అల్ప పీడనమా?"

"ఆ .. అదే... తుపానొస్తది..."

ఇంకా కొన్ని కొండ గుర్తులు చెప్పాడతను. కొన్ని రకాల పక్షుల అలజడి, జంతువుల కంగారు గురించి చెప్పాడు.

"వాన ఖాయంగా వస్తాదిరా అబ్బీ!" పుల్లయ్య కూడా వంత పలికాడు.

అందరికీ సంతోషంగా వుంది.

కంచెదాక వచ్చిన మేకల కాపర్లను అడిగితే వూర్లో టీవీలు తుఫాను గురించీ, అది రెండు రోజుల్లో నెల్లూరు దగ్గర తీరం దాటబోయే సంగతి గురించీ మొత్తుకుంటున్నాయని చెప్పారు.

నరసింహకు కబురందించాడు.

నాయకి చెవుల్లో విషయం వూదారు.

రాత్రి ఆమెను దయ్యం పూనింది.

సందేళనే ఏడ్చుకొంటూ వెళ్లి చింతచెట్టు ఎక్కింది.

ఆమె ఏడ్పులు తొమ్మిది గంటల దాకా విన్పించి తర్వాత పూర్తిగా ఆగిపోయాయి.

మరికొంతసేపటికి కంచె గేటువద్ద అగ్గిపుల్ల గీచిన వెలుతురు కన్పించింది.

నలుగురు యువకులు సద్దుగాకుండా మిద్దె దిగారు.



## ఇల్లరికం



**సుధాకర్:** *ఇల్లరికపు అల్లుడికి ఉండకూడని లక్షణం ఏమిటి?*

**రమేష్:** *ఆత్మాభిమానం.*

**సుధాకర్:** *మరి వుండవలసింది?*

**రమేష్:** *అత్తాభిమానం!*

అడ్డ పంచెలు ఎగగొట్టి నేరుగా గేటు వద్ద కెళ్లారు.

అక్కడ నరసింహ, నాయకి.

రెండు చేతులెత్తి దండం పెట్టింది ఆమె.

అందరూ కాలికొద్దీ నడిచారు.

అర్ధగంట లోపే మెయిన్ రోడ్డు చేరుకొన్నారు.

రెండు బస్సులు నిలబడకుండా వెళ్లాయి. బహుశా వీళ్లను చూసి దొంగలుగా భావించి వుంటాయి కాబోలు.

రోడ్డు వెంట నడిచి దగ్గరి పల్లె బస్టాప్ చేరుకొన్నారు.

అక్కడ బస్సాగింది.

జాగ్రత్తలు చెప్పి ఇద్దర్నీ బసెక్కించి వెనుదిరిగారు.

ఏమీ ఎరుగనట్లే వెళ్లి మిద్దెమీద పడుకొన్నారు.

మేఘాలు జోరందుకొన్నాయి. ఆకాశమంతా నల్లగా ఆక్రమించుకొంటున్నాయి. చందమామను చప్పరించాయి. చుక్కల్ని మింగు తున్నాయి.

అంతరాత్రి వేళ కూడా పక్షులేవో అదే పనిగా అరుస్తున్నాయి.

"అయ్యా సామీ!" మిద్దె లోపల మీంచి శబ్దం.

"రామయ్య సామీ!"

మెలకువ వచ్చి కళ్లు తెరిచాడు గుడ్డి రామిరెడ్డి.

"రొంత లెగుసామీ!"

కాశినాయక్ గొంతు విన్పించి లేచి కూచున్నాడు.

"ఏంభీ... యీ జాంకాడ వచ్చినవూ?" అన్నాడు.

"దాని ఏడుపు యినబడ్డం లేదయ్యా?"

"యేంది నాయినా?"

ఈ లోపు మరో ఇద్దరు లేచి కూచున్నారు.

"సగిర పొద్దు దాంకా చింతచెట్టు మీంచి మొత్తుకుంటూండేది... యీ రేత్రి ఎందుకో పండుకొనే యాలకే అరవడం సాలిచ్చుకొన్నెది సామీ! అప్పుడప్పుడన్నా ఏడ్సలేదు సామీ! దానికి ఏమైందో ఏమో..."

"నిద్ర బొయ్యింటాదిలే..." పుల్లయ్య అన్నాడు.

"దయ్యం బడితే నిద్ద రెందుకొస్తాది సామీ?"

"అయితే ఏమైవుంటాంది?"

"అదే నాకూ తెలీడంలే... రొంత తోడొస్తారా సామీ... సింతమాన్ల దాకా పోయొజ్జాం..."

"ఓ యమ్మో... సుగాలిదెయ్యం నాయనో! దాని జోలికి మేము రాము... నీకంటే తాయెత్తుంది. మాగతి ఎట్లా!" పిచ్చన్న చెప్పాడు.

మిగతా వాళ్లు కూడా అదే భయాన్ని వ్యక్తం చేశారు.

నాయక్ మెల్లిగా మిద్దె దిగి వెళ్లిపోయాడు.

తెల్లారి మళ్లీ గోడుగోడుమంటూ వచ్చాడు నాయక్.

"అయ్యా! నా పెండ్లాం కనబల్లేదు సామీ!"

అందరూ అతని వెంట నడిచారు.

మొద్దు చింతమాన్లు, పాడుబావి మొదలుకొని రెండొందల ఎకరాల్ని మూల మూలలా గాలించారు.

ఆమె ఎక్కడా కనిపించలేదు.

ఎవరితోనైనా వెళ్లిపోలేదు గదా!

ఎవరున్నారు ఇక్కడ? కూలీలు తప్ప.

ఒకసారి అందర్నీ పరిశీలించి చూశాడు.

ఐదుమంది పెద్దవాళ్లు. ఏడుమంది యువకులు... అందరూ ఇక్కడే వున్నారు. తనకొచ్చిన కష్టం పట్ల సానుభూతి తెలుపుతూ సద్ది కూడు కూడా తినకుండా తిరుగుతున్నారు.

బైటి వాళ్లెవరూ వచ్చేందుకు అవకాశం లేదు.

మరెక్కడికి వెళ్లినట్లు?

"మంత్రమో తంత్రమో జేసి దెయ్యాన్ని యిడిపించుకోక యిన్ని రోజులూ వూరకుండి నెత్తిమీదికి తెచ్చుకొంటివి గదబ్బీ! దెయ్యమే ఏదొకటి చేసింటాది నాయినా!" రామిరెడ్డి చెప్పాడు.

అదే అనుమానంగా వుంది నాయక్‌కు కూడా.

ఏదైనా బావిలోకి తోసేసిందేమో! కొండ ఎక్కించి కిందకు పడదొబ్బిందేమో దెయ్యం?

"నాకొక మాసి తోడుగా రాండి సామీ! సుట్టుపక్కల బీల్లు బోల్లు ఎతుకులాడుకుంటా" అభ్యర్థించాడు.

సద్ది కూడు తిన్న తర్వాత సీతారామున్ని తోడిచ్చి పంపారు.

ఇద్దరూ కలిసి చుట్టుపట్ల పాడుబావులన్నీ గాలించారు

ఏ బావిలోనూ నీళ్లు లేవు. కంపచెట్లు పెరిగి వున్నాయి.

బావుల వద్ద అడుగుల గుర్తులకోసం అతను పరిశీలించే తీరు సీతారామునికి ఎంతో ఆసక్తిరేపింది.

సాయంత్రం దాకా తిరిగారు.

మునిస్వామి కోననుంచి కొండ కొసకొప్పుల దాకా వెళ్లి వచ్చారు.

పొద్దుగుంకే సమయానికి గెస్టుహౌస్ చేరుకున్నారు ఇద్దరూ.

చాప పరచుకొని వెల్లకిలా పడిపోయాడు సీతారాముడు.

గోడకానుకొని గొంతుక్కూచున్నాడు కాశినాయక్.

*(ఇంకా వుంది)*



“బోను సరిగ్గా బిగించకపోతి, పిట్ట ఎగిరిపాయె” గొణుక్కొంటున్నాడు.

ఆకాశంలో మేఘాలు బలం పుంజుకొన్నాయి.

అప్పుడప్పుడూ తుంపర్లు రాలుతున్నాయి.

రాత్రికో రేప్పొద్దుటికో వాన బలపడేట్టుంది.

వానరావటం తప్పనిసరి అని అర్థమైనప్పటినుంచీ శివుడు అస్తిమితంగా తిరుగుతున్నాడు. ఏదేదో గొణుక్కొంటున్నాడు.

కూలీలందరికీ కొత్తలోకం ఒకటి దూరంగా కన్పించసాగింది.



రోజూ సంతోషాన్ని కలిగించే అక్కడి వాతావరణం మామూలుగా తోచింది. దాన్నించి బైటపడబోతున్న భావన ఒకటి మనస్సులో ప్రవేశించి ఆశగా ఎదురు చూడసాగారు.

మరుసటి దినం రాజారావు వచ్చాడు.

భోజనాల తర్వాత మాటల సందర్భంలో కూలిడబ్బులు అడిగాడు పుల్లయ్య.

“ఇప్పుడేమీ అవసరమొచ్చింది?” ప్రశ్నించాడు.

“వానొచ్చేట్టుందయ్యా” నెత్తి గీరుకొన్నాడు.

“వానొస్తే?” అర్థం కాలేదు ఆయనకు.

“వానొస్తే – మా వూరికి పోవాల..”

“ఊరికా!” ఆశ్చర్యంగా చూశాడు.

‘ఎటూ పన్జిరగదు కాబట్టి మల్లా వస్తారేమో!’ అనుకొన్నాడు.

“పదవయ్యే వాన కురేస్తే అందరితో బాటు దుక్కుల్దున్నుకోవాల. పైర్లు పెట్టుకోవాల....”

ఆయనకు విషయం అర్థమైంది.

శివునికేసి ఓరగంట చూశాడు.

తర్వాత మెల్లిగా గొంతు విప్పాడు.

“మీకో సంగతి చెప్పటం మరిచిపోయినా! కేసుబెట్టి యిన్ని రోజులయినా ఒక్కన్ని కూడా పట్టుకొని లోపలెయ్యలేదనీ, మీకాడ లెక్కదీసుకొని పోలీసులు నాటకాలాడ్తాండరనీ వీరారెడ్డి జిల్లా యస్పీకి రిపోర్టిచ్చిండు. యస్పీ నుంచి స్టేషన్ ఎస్సైకి దండింపులొచ్చినాయి. అతను నా వద్దకు జీపు పంపించి నిన్ననే పిలిపించుకొన్నెడు. మిమ్మల్ను సరండర్ చెయ్యమని అడిగినాడు. మీరెక్కడుండేది తెలీదని చెప్పినా. మీరు మీ వూరి దగ్గరుంటరానీ, మిమ్మల్ని అరెస్ట్ చేయమనీ వీరారెడ్డి పిటీషనిచ్చినాడంట... ఇయ్యాల్నో రేపో పోలీసులు మీ వూరికి పోతారు. మీ కోసం వెతుకుతారు.. జాగ్రత్తగా వుండాల... ఇంకా కొన్నిరోజులు ఆగి వూరికి పోదురుగాని.. తొందర పడగాకండి. మిమ్మల్ని తప్పించేందుకు నేనిన్ని రోజులూ పడిన శ్రమంతా ఏటగలిసి పోతది. నాకు తెలీకుండా మీరిక్కన్నుంచి కదలగాకండి... కూలిడబ్బులు కావాలంటే లక్షణంగా తీసికోండి” అంటూ జేబులో చేయి పెట్టాడు.

“అట్లనాయ్యా! అయితే యాడికీ పొయ్యేది లేదులే... కేసు వొగదెగే దాకా యాడనే వుంటాంలే..” సుబ్బారెడ్డి చెప్పాడు.

కూలి డబ్బుల్ని ఎవరూ వద్దనలేదు. “యీ అడివిలో మాకాడ ఎందుకులేయ్యా?” అనలేదు. లోలోపల నవ్వుకొంటున్నారు గాని ఎవరూ బైట పడలేదు.

నాయక్ వచ్చి రెండు చేతులూ ముకుళించాడు.

వలవల ఏడ్చాడు.

వంటకు ముందే సంగతంతా విని వున్నాడు రాజారావు.

“అమ్మగారింటికి పోయిందేమో సామీ! ఓబులం పోయెస్తా దొరా! ఎతుకులాడు కొస్పా...” అన్నాడు నాయక్ దీనంగా.

# ఒక్క వాన చాలు

15

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల



"నీకేం తలకాయుందా లేదా?" గద్దించాడు రాజారావు. "ఖూనీ కేసులో ఇరుక్కొని ఎట్లా పోతావురా? పోతే తిరిగొచ్చేదుండదు... కొండ జీవాన్ని తెచ్చి నవు... గుంజకు కట్టేసి నావు. ఇల్లు మరిగిందని యామారినవు.,... సందు దొరికింది. తప్పించుకొన్నెది... అదింక దొర కదులేరా!... తెలివి లేకుండా అక్కడికి పోతే నువ్వే దొరికిపోతావు... ఎక్కడికీ పోవద్దులే... యాన్నోచోట నీకు తగిన మనిషిని తెచ్చుకొందూలే..." చెప్పాడు.

"నేను మొదటే చెప్పినా... నీకు తగిన జోడీ కాదురా! నువ్వరిగించుకోలేవురా అని... విన్నావా?"

తలొంచుకొని కూచుండిపోయాడు కాశీనాయక్.

రాజారావు వెళ్లిపోయాడు.

తుఫాను ఛాయలు గంటగంటకూ బలపడుతున్నాయి.

ఆకాశపు రూపురేఖలు జాముజామకూ మారుతున్నాయి.

రాత్రికే వానొస్తుందనుకొన్నారు.

అయినా మిద్దెమీదే పడకేశారు.

వానలో తడవాలనుంది వాళ్లకు.

చినుకులకు ఒళ్లప్పగించాలని వుంది. ఒళ్లంతా తడిస్తే దుప్పటి కప్పుకొని, అది కూడా తడిస్తే బొంత కప్పుకొని, అది సైతం నాని మోసేంత బరువైనప్పుడు కిందికి దిగి రావాలని వుంది.

రాత్రంతా మిద్దె మీద ఒళ్లార బెట్టుకొన్నా వాళ్ల ఆశ తీరలేదు.

## జరిగిన కథ

**వ**ర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజు కూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్లల్లో శివుడు కూడా ఒకడు. మేఘాల కేసే ఆశగా చూస్తుంటాడు. అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తత్వం. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివుడు. రాజారావు ఇంట్లో తోటపనికి కుదిరాడు. ఇన్నాళ్లకు 'ప్రాణమున్న పని' చేశానంటూ మనసారా ఎంతో తృప్తి పడ్డాడు. యజమాని రాజారావు శివుడి పనితీరుకు ముచ్చటపడి తన 200 ఎకరాల తోటను గాడిలో పెట్టమని అడిగితే తిరస్కరిస్తాడు.

సరోజ ఇంట్లోకి జొరపడిన వీధిరౌడీ ఆటకట్టించారు శివుడు. వాడ్ని తప్పించుకునేందుకు రాజారావు తోటలో తలదాచుకున్నారంతా. అక్కడ పనిచేసుకుంటూ ప్రకృతిఒడిలో సేదదీరుతూ ఆనందంగా గడుపుతున్నారు. రౌడీ వీరారెడ్డి విషయంలో రాజారావు అబద్ధాలు చెప్పి తమను తోటకు రప్పించి పనులు చేయించుకుంటున్నాడనే విషయాన్ని, ఆ ప్రాంత ప్రజలకు చేస్తున్న అన్యాయాలను గ్రహిస్తాడు శివుడు. కాశీనాయక్ బలవంతంగా తీసుకువచ్చిన నాయిక,నరసింహలకు సాయం చేసి వారిని సురక్షితంగా మరోచోటకు పంపుతుంది శివుడి బృందం. **ఆ తర్వాత...**

ఉదయానికంతా సన్నని రాగి మూనలాంటి తుంపర మొదలైంది.

మధ్యాహ్నానికి పుల్లజినుకులూ, ఈదురుగా లులా వడుపందుకొన్నాయి.

సాయంత్రంగా కూలీలంతా మిద్దెపై కెక్కారు.

నల్లటి కాటుక పొగల్లాంటి మేఘాలు దేశవు బర్రెల మందల్లా తోసుకొస్తూ, తమ మీద వచ్చి పడ తాయేమోనన్నంత సందడి చేస్తున్నాయి.

లోకమంతా కమ్ముతూ వున్న కారు మొయిళ్ల కేసి దప్పికగా చూశారు వాళ్లు... తనవితీరా చూశారు.

ఉన్నట్టుండి 'ఉయ్ ఉయ్'మంటూ ఈలేశాడు చెన్నయ్య.

''రెప్ ప్ ఫ ఫ... రెప్ పపఫ... బుర్ర్ర్ర్ర్... ప్ర్..ప్ర్..ప్ర్..' అంటూ నోటితో వింతగా శబ్దం చేశాడు గురయ్య.

''సిర్రి సిర్రి సిర్రో.... సిరిసిరిసిర్రో... సిర్రో...'' అంటూ సిరిపట్టె ఆడుతోన్నట్లు కూస్తూ వొంగి అటు ఇటు వెంపర్లాడ సాగాడు పుల్లయ్య.

''కోలుకోలన్న కోలుకోలో నాయన్న..'' కోలన్న తొక్కటం మొదలెట్టాడు పిచ్చన్న.

గుడ్డి రామిరెడ్డి కూడా కోలాటంలో జొర బడ్డాడు.

వాళ్ల కేసి ముచ్చటగా చూస్తూ ఊగి ఊగి యీల లేస్తున్నారు కుర్రాళ్లు.

పూల వాన ఒంటికి సోకి అంతులేని ఉత్సాహం కలిగించటంతో ముసలాళ్లంతా పురివిప్పిన నెమళ్లయి కోలాటమాడ సాగారు.

తామెరుగని పాతకాలపు నృత్యాన్ని హృద్యంగా ఆస్వాదిస్తూ హుషారెక్కిస్తున్నారు యువకులు.

''నీలి తలగుడ్డ కట్టుకోనీ
నిల్వు సెత్రీ బట్టుకోనీ
నీలంపల్లీ గుట్ట మీందా
నిలిచి కోలన్నెయ్యరో... నిలిచి కోలన్నెయరో...''

ఊగిపోతున్నాడు చెన్నయ్య.

వాళ్లా ఆడి, పాడి, అలసిపోయి ఆగగానే యువకులు అందుకొన్నారు. ఏవేవో సినిమా పాటలు పాడుతూ అడ్డదిడ్డంగా స్టెప్పులేయ సాగారు.

వాళ్ల కూతలు గెంతులు చూసి చెన్నయ్యకు కోప మొచ్చింది.

వాళ్ల మధ్యగా జొరబడి, చేతులతో దూరంగా నెట్టి గోచి బిగించాడు. తలగుడ్డ తీసి నడుము చుట్టూ కట్టాడు. రెండు చేతులూ పైకెత్తి జోడించి ''శ్రీ రమారమణ గోవిందో...'' అనగానే వెంటనే కదలి ''హరీ!'' అంటూ అందుకొన్నారు ముసలాళ్లు నలుగురూ.

''తిరుక్కోండి తిరుక్కోండి...'' అన్నాడు చెన్నయ్య చేతులూపుతూ.

ముసలాళ్లు అతని చుట్టూ దూరంగా వలయమై నిల్చున్నారు.

ఎడమచేయి రొండికి చేర్చి, కుడిచేత భజన పలకలు వాయిస్తున్నట్లుగా అభినయిస్తూ ఆది అడుగుతో కులుకుడు భజన ప్రారంభించాడు చెన్నయ్య.

''నా మనోహర రామచంద్రా వాడు కోర్కెను దీర్చుమా
పర్ణశాలకు వచ్చెనూ బంగారు లేడిని జూడుమా''

అతను పాడుతూ వుంటే వాళ్లు పలుకుతున్నారు.

యువకులు కూడా వలయంలో భాగమయ్యారు.

''నా మనోహర రామచంద్రా'' అని చెన్నయ్య ఎత్తి విడువగానే ''నాదు కోర్కెను దీర్చుమా''

**ఆకాశంలో దట్టంగా మబ్బులు కమ్ముకుంటున్నాయి. చెరువులు, దరువులూ, చెట్లూ, పుట్టలూ ఆబగా నోరు తెరిచి ఎదురు చూస్తున్నాయి. ఈ వాన కోసం. శివుడి బృందం ఇక వర్షం కురవటం ఖాయం అని నిర్ధారించుకున్నారు. శివుడు ముందే కడవ బయలుదేరి సరోజమ్మ ఇంటికి వెళ్ళి గౌరిని పెళ్ళి చేసుకుంటానని అడిగాడు. ఆమె సరే అంది.**

అంటూ వాళ్లు పూరిస్తున్నారు.

ఆది అడుగు ఎగుల్లాయి పూర్తయిం తర్వాత రెండడుగుల వరసల మొదలెట్టాడు చెన్నయ్య.

''అదిగో చూడుము ప్రాణనాథం బెదరకా తానున్నదీ
పరుగులెత్తుచు పర్ణశాల చుట్టు దిరుగుచు నున్నదీ..''

ఆ వరస కూడా అయిపోగానే కుప్పడుగు వరస మొదలైంది.

''సుందరంబగు దాని కన్నులు చుక్కలాగను పోలునూ
నెనరు శృంగారమ్మూలా దాని కొమ్ములే విలనమ్ములూ''

కుప్పడుగూ చక్రపు అడుగుకూడా వేయగలుగుతున్నారు యువకులు. ఎగుల్లాయి పెట్టినప్పుడు మాత్రం తడబడుతున్నారు. ముసలాళ్లు వచ్చి వాళ్ల కాళ్లు తొక్కుతున్నారు.

ఇంట్లో మంచమ్మీద కూచుని దిగులు పడుతూ వున్న కాశీనాయక్ చాలాసేపు లోపలే ఉండలేక పోయాడు. మిద్దెమీది సందడి వింటూ.

మెల్లిగా లేచి బైటకొచ్చి తలెత్తి చూశాడు.

భార్య కోర్కెను తీర్చేందుకు రాముడు బంగారు జింకను వెంబడించాడు. అది అతనికి దొరక్కుండా ముప్పుతిప్పలు పెడుతోంది.

''చిక్కినట్లే దక్కినట్లే చెట్లయాకులు కొరికినట్లే''.

అర్జున అడుగుకు ప్రయత్నించాడు గాని ఎక్కడో తడబడుతోంది చెన్నయ్యకు. చివరి మెలిక వద్ద అడుగు తిరగటం లేదు.

ఇన్నేళ్ల తర్వాత కూడా యీ మాత్రం గుర్తుండటం గొప్ప సంగతే.

చక్రపు అడుగే మళ్లీ కొనసాగించాడు.

దాన్ని ఎగుల్లాయికి తిప్పాడు.

పాటలోని ''చిక్కినట్లే'' పాదం వింటోంటే కనిపించకుండా పోయిన తన పెళ్లాం గుర్తొస్తోంది నాయక్‌కు.

''ఏదిర తమ్ముడ ఏదిర లక్ష్మణ
లేడి గాదు బంగారు లేడిరా..''

మిద్దె దద్దరిల్లుతోంది.

నాయక్ మనస్సు తన లేడి మీదుంది.

''ఏదీ? తన బంగారు లేడి ఎక్కడ? ఏ చెట్టు చాటునుంది? ఏ గుట్టల మాటున దాగుంది? ఏదీ?''

భరించలేక పోయాడు.



## సీతమ్మ అరెస్ట్ తప్పదా?

**ఓ** సినిమా టైటిల్‌నే తన పేరుగా మార్చుకున్న ఘనత అంజలిది! హీరోయిన్‌గా ఎంత త్వరగా పాపులర్ అయిందో అంతే త్వరగా వివాదాల్లోనూ ఇరుక్కుంది. ఇంటి తగాదాలను పక్కన బెడితే తమిళ దర్శకుడితో కోర్టు వివాదంలో ఇరుక్కుంది. ఈ కేసుకు సంబంధించి కోర్టు అంజలికి ఎన్ని సమన్లు పంపినా వాటిని చెత్తబుట్టపాలు చేసి కోర్టుకు డుమ్మా కొట్టింది. దాంతో తమిళనాడులోని సైదాపేట కోర్టు అంజలి చర్యను తీవ్రంగా పరిగణించి, నవంబర్ 22వ తేదీన కోర్టుకు హాజరు కాకపోతే అరెస్ట్ తప్పదని హెచ్చరించింది. ఈ సారైనా కోర్టుకు హాజరవుతుందా? లేక డుమ్మా కొట్టి అరెస్ట్ అవుతుందా? అన్న టెన్షన్ అంజలి కుటుంబ సభ్యులకే కాదు ఆమె అభిమానులకు మొదలైందట! ఇంత మందిని టెన్షన్ పెట్టే బదులు ఒక్కసారి కోర్టుకు హాజరుకావచ్చుగా అని సినీ జనాలు ఉచిత సలహా ఇస్తున్నారు.

ఇంట్లోకెళ్లి తలుపేసుకొన్నాడు.

పుల్లజినుకుల్ని యీదురు గాలులు ఎగరగొట్టి తుంపర్లుగా మారుస్తున్నాయి.

వాన ఖాయమనే విషయం అందరికీ తెలుస్తూ వుంది.

మామూలు వానకాదు.. నాలుగేండ్ల కరువు దీరేంత వాన.

తమ సమస్యలన్నిట్నీ కరిగించి వరదెత్తే వాన.

చినుకులకన్నా ముందే తాము వూరు చేరుకోవాలి.

వాగులు పొంగే లోపలే వూరిగమిలి తొక్కాలి.

కిందకు దిగారు అందరూ.

తెల్లారక ముందే లేచి ప్రయాణం కావాలని తీర్మానించుకొన్నారు.

సామానుల్ని గోనె సంచుల్లో సర్దుకొన్నారు.

పొద్దుగుంకే సమయాన చొక్కా తొడిగి, తల దువ్వి, కాళ్లకు చెప్పులేసుకొని పయనమయ్యాడు శివుడు.

అతని వేషం కేసి ఎగాదిగా చూసి 'ఎక్కడి' కన్నట్లుగా తలెగరేశాడు సుబ్బారెడ్డి.

''కడపకు..''

''ఇంకా వాగులు వంకలు పొంగలేదోయ్! చెరువులు దొరువులు అలుగు లెత్తలే...''

''పొంగుతాయి బావా! ఖాయంగా అలుగులెత్తి పోతాయి''.

''అంటే... నువ్వు నిజంగానే సరోజమ్మ కూతురి కోసం...''

''ఆ...''

''ఒరె తిక్కనాయాల! రొవ్వొంత యోచన జెయ్యి. కాయకష్టం జేసే బతుకులు మనవి...'' అన్నాడు మందలిస్తున్నట్లుగా.

సమాధానం చెప్పలేదు శివుడు.

''అయినా నీ పిచ్చిగాని... ఆ యమ్మ నీకేడ పిల్ల నిస్తాది పో..''

ఆ మాటతో సుబ్బారెడ్డి కేసి దీనంగా చూశాడు.

''వాని పోకడ యేందీ నీ అపశకునపు మాటలేందిరా? నీకేం తెలివుందా లేదా?'' సుబ్బారెడ్డి మీద కేకలేశాడు గుడ్డి రామిరెడ్డి.

శివుని కేసి చూస్తూ ''పోయిరా నాయినా! క్షేమంగా పోయి ఆ పిల్లతో తిరిగిరా.. పచ్చి పసుపు కొమ్ములాంటి పిల్లరా అది. తెచ్చి వాకిలికి కట్టుకో. ఇండ్లంతా ఎలిగిపోద్ది'' అన్నాడు.

''ఒరే బావా! నువ్వన్నెట్టు పని కుదరకుంటే ఏ జామున్నా గానీ రేత్రికే తిరిగి వస్తా. కుదిరితే రాను... తెల్లారక ముందే దావబట్టి నువ్వురా... మన గోతాలు వీల్ల నెత్తిన బెట్టిరా..'' అంటూ అక్కణ్నించి కదిలాడు.

అతను కడప చేరేసరికి రాత్రి ఎనిమిది గంటలైంది.

సన్నని తుంపర్లు రాలుతూనే వున్నాయి.

నేరుగా సరోజమ్మ ఇంటికెళ్లాడు.

ఆ జామున అతని రాకను చూసి ఆశ్చర్యపోయింది ఆమె.

''లోపలికి రా శివన్నా! కూచో'' అంటూ కుర్చీ చూపించింది.

టీవి మీంచి చూపు మరల్చి అతనికేసి ఆసక్తిగా చూసింది గౌరి.

టివిలో తుఫాన్ గురించిన స్పెషల్ న్యూస్ ప్రసారమవుతున్నాయి. సముద్ర తీర ప్రాంత జనాల్ని హెచ్చరిస్తున్నారు. అధికారుల్ని అప్రమత్తం చేస్తున్నారు. తుఫాన్ తీవ్రతను అంచనావేసి వివరిస్తున్నారు. గత పాతికేళ్లలో ఇంత పెద్ద తుఫాను ఎప్పుడూ రాలేదని అంటున్నారు. దానికి ఏదో పేరు కూడా పెట్టారు.

''భోం చేద్దూర''మ్మంది ఆమె.

''తినొచ్చినా''నని చెప్పాడు.

అతని సహచరుల క్షేమ సమాచారాలు అడిగింది.

పొడిపొడిగా సమాధానం చెప్పాడు.

వీరారెడ్డిని గురించి ప్రశ్నించాడు.

''మల్లా అసలుకొచ్చిందిన్నా!'' చెబుతూ కన్నీళ్లు పెట్టుకొంది. ''మీరిక్కడ లేరు గదా! రెచ్చిపోతుండాడు. నువ్వొచ్చి పోయినప్పట్నించి మూడు సార్లొచ్చి ఇంటి మీద పడిండు. వాని తాకిడి తట్టుకోలేకుండాము... ఏదొకటి చెయ్యాల..'' చెప్పింది.

ఆ విషయాన్ని గురించి కొంతసేపు మాట్లాడుకొన్నారు.

''పెద్ద వాన వచ్చేట్టుందిక్కా!'' టీవీ న్యూస్ పైకి దృష్టి మరల్చుతూ.

''నిన్నట్నుంచి అదే చెప్పేది...'' అంది.

''రేపొద్దున్నే మా వూరికి మేం పోతుండాము''

''ఏమి శివన్నా!'' ప్రశ్నార్థకంగా చూసింది.

''వానొస్తాందిక్కా! పెద్ద వాన కురుస్తాది... పదనైతది... చెరువులు నిండుతాయి.. బూములున్నాల.. పైరు బెట్టాలగదక్కా!''

'నిజమేలా... రైతన్నేంక తప్పదు గదా!''

వానను గురించి చెబుతున్నాడు శివుడు. పెద్ద వానను గురించీ, పొలం దప్పిక గురించీ, చెరువు ఆకలి గురించీ, చెట్ల ఉపవాసం గురించీ, ముసలీ ముతకా పశువూ పక్షీ ఎదురు చూపుల గురించీ...

రంగస్వామి మాటలు గుర్తొచ్చాయి గౌరికి. తనకూ వానకూ ముడిబెట్టిన శివుని మాటల గురించిన జ్ఞాపకాలు...

వాన మాట విన్పించినప్పుడల్లా అవే గుర్తుకొచ్చే నవ్వొస్తుంది.

ఇప్పుడు కూడా...

వానను గురించి ఇంకా చెబుతున్నాడు అతను.

అమ్మ మొహంలో వాన ఫీలింగ్ కనబడేదాకా చెప్పేట్టున్నాడు.

అంతేనా?... లేక... తన కడుపులో మాట బైటపెట్టేందుకు వానను ఒక మాధ్యమంగా వాడుకొంటున్నాడా?

ఆ అనుమానం రావటంతో ఆమె పెదాల మీద సన్నని చిరునవ్వు పూసింది.

''మీరుంటే మాకు కొండంత అండగా వుండేది'' సరోజమ్మ అంది.

''యాడుంటావమక్కా! వానొచ్చింది గదా!'' అన్నాడు.

''మా వాల్లతో కలిసి అట్నించటే పోయేవాన్ని.... మీతో కలిసి మాట్లాడి పోదామని వచ్చినా...'' కొంతసేపు మౌనంగా వుండిపోయాడు.

అతనికేసి కన్నార్పకుండా చూస్తూ వుంది గౌరి.

''నాకు లోపలొకటి బైటొకటి పెట్టుకొని మాట్లాడ్డం రాదుక్కా! మేం యాడున్నెప్పుడే అనుకొన్నే... యిట్లా చెయ్యాలని. సమయం రాలే... సమయం కాదుగానీ వానరాలే... ఇప్పుడొస్తాంది గాబట్టి కడుపులో మాట బైట బెడ్తాండ... మీ కిష్టమైతేనే... ముఖ్యంగా గౌరికి..'' అంటూ గౌరికేసి చూశాడు.

చూపుల్ని వంచుకొంది గౌరి.

''మీరొప్పుకొంటే నేను గౌరిని పెండ్లి జేసుకొంటాక్కా! గౌరితో బాటు మా వూరికి పోతా...'' చెప్పాడు.

ఒక్కసారిగా అక్కడ నిశ్శబ్దం అలుముకొంది.

''మీరు మనస్ఫూర్తిగా ఇష్టపడితేనే..'' చెబుతూ

## డాక్టరా? ఇంజనీరా?



*ప్రియమణి పెళ్ళికి సిద్ధమైపోయింది. సంబంధాలు చూడమని ఇంట్లో చెప్పేసిందట! దాంతో ఇంట్లో వాళ్ళు ప్రియమణి వరుడి వేటలో పడ్డారు. పాపులర్ హీరోయిన్, జాతీయ అవార్డుగ్రహీతకు వరుడు దొరకడం అంత సులభం కాదు కదా? అందుకే తెలిసిన వాళ్ళందరికీ పెళ్ళి సంబంధం చూడమని చెబుతున్నారట ప్రియమణి కుటుంబీకులు. డాక్టరు కానీ, ఇంజనీరుకానీ అయితే మంచిదనీ, వీరిద్దరూ కాకపోతే బిజినెస్ మ్యాన్ అయినా ఫర్వాలేదని అంటున్నారు. తనకు కాబోయే భర్త డాక్టరా? ఇంజనీరా? ఎవరు కావాలి అన్న విషయంలో ప్రియమణి కొద్దిగా కన్‌ఫ్యూజన్‌లో వున్నట్టు సమాచారం!*

లేచాడు.

"ఆలోచించుకోండిక్కా! .. రోడ్డు దాకా పోయొస్తా.."

"తడుస్తావు తమ్ముడా! గొడుగు తీసుకపో..." సరోజమ్మ చెప్పింది. కూతురికేసి చూసి గొడుగు తెమ్మని చెప్పేలోపలే గౌరి గొడుగును అందించింది. ఆమె దాన్నందుకొని శివునికి ఇచ్చింది.

అతను బైటకు నడిచాడు.

అక్కడా ఇక్కడా తిరిగి ఓ గంట తర్వాత ఆ వీధి లోకి వచ్చాడు.

రంగస్వామి ఇంటి వద్దకెళ్లాడు.

శివున్ని చూస్తూనే ఇంట్లోంచి బైటకొచ్చాడు ఆయన.

ఇద్దరూ వరండాలో వాన చినుకుల ధారలకు దగ్గరగా నిల్చున్నారు.

"పెద్దవానొస్తే గాని రావనుకొంటినే. అప్పుడే వచ్చినావా?" రంగస్వామి అన్నాడు – అది వ్యంగ్యమో, నిజమో అర్థం కాని ధోరణిలో.

"ఇంట్లో ముడుక్కొని పండుకొంటే ఏం కనబ డ్తాది మీకు? వచ్చే.. పొద్దున్నో మాపిటేల్నో... వచ్చి దూకె... నీ హయాంలో ఎరగనంత పెద్దవాన..."

"ఊహూ... అట్లనా! అయితే పిల్లను లేపక పోదామనీ వొచ్చినావా?"

"లేచి రావాలగదయ్యా!"

"చెయ్యందించి లేపితే ఎందుకు రాదురా చిన్నోడా!"

"రెక్కపట్టుకొని లేపితే లేచేది ఏమొస్తాదిలే... సైగజేస్తే మెడేలు తొక్కుంటా రావాల.."

"సంసారుల పిల్ల నాయినా!"

"నేను పిల్చేది సంసారం చేసేందుకే..."

"సరే సరే... సిద్ధమయ్యే వొచ్చినావా? తాలి బొట్టు తెచ్చుకొన్నెవా?"

"తాలిబొట్టే కావాల్నా పెద్దయ్యా? పసుపు కొమ్ము సాల్దా!"

రెండు క్షణాల మౌనం తర్వాత రంగస్వామి అన్నాడు "నిజమేరా అబ్బీ! నువ్వన్నెట్టు మంచివానే వచ్చేట్టుంది..." అని.

"ఇప్పుడే సరోజమ్మ వొచ్చిపోయింది" చెప్పాడు. "నువ్వొచ్చిన సంగతీ, నువ్వడిగిన సంగతీ చెప్పింది. నీకు నిజం చెప్పకేమీ గానీ – కూతుర్ని పేడ తట్టల



## వ్యాయామం



**ప్రశ్న:** బరువు తగ్గడానికి చక్కని వ్యాయామం చెప్పండి.

**జవాబు:** ముందు మీ తలని కుడివై పునకు తిప్పండి. తర్వాత ఎడమ వైపునకు తిప్పండి. తినడానికి ఎవరేది ఇవ్వజూపినా ఇలా తిప్పుతూనే ఉండండి. త్వరలోనే మీరు బరువు తగ్గుతారు.

కిందికి పంపాలంటే తల్లి మనస్సు కష్టపెట్టుకొంటూ వుంది... అట్లనీ యాన్నే వుంచితే మట్టి పాలయిద్దే మోనని భయంతో సరేనంటాంది. కూతుర్నడిగితే 'నీ యిస్టమం'టాందిట... నేనే ఆమెకు ధైర్యం చెప్పినా. ఒక యేడాదో, రెండేండ్లో పల్లెలో వుండే, యీరారెడ్డి ఉడుకు తగ్గినాంక ఇక్కడికే రప్పించుకొందామని చెప్పినా, దాంతో సర్దుబాటయ్యింది".

ఆయనకేసి ప్రశ్నార్థకంగా చూశాడు శివుడు.

నొసలు ముడేసి చూశాడు.

"పల్లెటూల్లో వుండి ఏం పెరక్కతింటావురా నువ్వు? తరాల్నుంచి దున్నుకుంటా. దోక్కుంటానే తడుబ్బాతకు గతిలేదు. పొలాన్ని నమ్ముకొని నమ్ము కొని పుట్టగోచీ ల్లోనే మిగిలి పోయినం. పదెకరాల పొలం దున్నినాసరే.. ఒక్క బీడీ బంకు పెట్టుకొన్నా సరే.." చెబుతూ "పద మరి" అంటూ బైటకు అడు గేశాడు.

ఆయన వెంట మౌనంగా నడిచాడు శివుడు.

ఇద్దరికీ కుర్చీలు వేసింది సరోజమ్మ.

పళ్ల రసం యిచ్చింది.

గౌరి దొడ్డివాకిలి వద్ద వుంది వారికి దూరంగా.

"పెండ్లంటే లోకమంతా తెలిసేతంతు. ఇక్కడ మనకా రాత లేదు. దేవుడెట్లా రాసింటే అట్లా జరిగి పోవాల. మన సేతల్లో ఏముంది సెప్పండి... అబ్బీ శివుడూ! కూతుర్ని నీకిచ్చి పెండ్లి జెయ్యడానికి సరోజ మ్మకు యిష్టమే.. అంతేగదమ్మా!" అన్నాడు సరో జమ్మ కేసి తిరిగి.

ఆమె ఔననక ముందే శివుడు అన్నాడు "అక్క యిష్టపడ్డం కాదు. గౌరి యిష్టపడాల... నన్ను పెండ్లా డితే ఆమెకు ఎదురయ్యే అగచాట్లు తెలియాల. ఇప్ప టిదాంకా పనిలో వేలు బెట్టకుండా సుగంగాపెరి గింది గదా! ఇప్పుడట్లా కుదర్దు... మట్టి పూసు కోవాల... పేడ పూసు కోవాల.. పొలం పనుల్జె య్యాల... కష్టం జేసి బత కాల..."




సరోజమ్మ మనస్సు గిలగిల్లాడింది. ఆందోళన నంతా గుండెల్లోనో అదు ముకొని మౌనంగా చూస్తుండి పోయింది.

గౌరి ఓసారి తలెత్తి అతనికేసి చూసింది.

"నీ మాటల కేమిగాని... ఆ యమ్మ యేడ పన్జే స్తాదిలే చిన్నోడా!" రంగస్వామి అన్నాడు. "మొన్నటి దాంకా బడికి పోతాండె... పని మొగం చూడకుండా పెరిగె... ఇప్పుడేడ ఒల్లొంగుతాదిలే.."

"పన్జేయకంగా బతకలేం గద పెద్దయ్యా! రైతు లిండ్లలో ఆడమాసి పన్జెయ్య కుంటే సంసారం ముందుకు సాగుతదా?"

సరోజమ్మ కనుగుడ్ల మీద నీళ్లుబుకుతున్నాయి.

ఒకటికి రెండు సార్లు కొనగోటితో తుడుచు కొంది.

మాట్లాడేందుకు నోరు పెగల్లేదు ఆమెకు.

"ఏమ్మా?" రంగస్వామి హెచ్చరించాడు.

"పెద్దోనివి. నీకు తెలీందేముంది" అంది.

"నేన్జెప్పినాగదబ్బీ! ఆ పద్ధతిలో పో... సుకుమా రంగా పెరిగిన ఆడపిల్ల నాయినా! ఇంట్లో వున్నే కో... ఒకేడో రొండేండ్లో... యీ రౌడీగాని గొడవ పొయ్యే దాకా ఓపికబట్టు... మల్ల అంతా మంచే జరు గుతాదిలే.."

అప్పటి దాకా వాళ్ల సంభాషణల్లో పాలు పంచు కోకుండా దూరంగా వున్న గౌరి అప్పుడు గొంతె త్తింది.

"నేను పని చేస్తాను తాతా! పనిచేసే బతుకు తాను" చెప్పింది దృఢంగా.

మొదట ఆశ్చర్యపోవటం శివుని వంతయింది.

ఆమెకేసి నమ్మలేనట్టుగా చూశాడు రంగస్వామి.

సరోజమ్మ వింతగా చూస్తోంది.

ఎవరికీ నోట మాట రాలేదు.

ముందుగా తేరుకొన్న రంగస్వామి అన్నాడు. "సరే.. మంచిదేలే తల్లీ!" అని.

పెళ్లి విషయం చర్చించుకొన్నారు.

వీరారెడ్డి ఎప్పుడు వచ్చి గందరగోళం సృష్టిస్తాడో తెలీదు.

సన్నాహాలు చేసి సంప్రదాయాలు పాటించే సమయం కాదు.

అడ్డుకొనే వాళ్లు ఎవరూ లేరనే అలసత్వంతో ఉన్నాడు వీరారెడ్డి. విషయం తెలిస్తే తెగించి ఆ యింటిని చెరబట్టగలడు. అతను ఏమరుపాటున వుండగానే పని చక్కబెట్టుకోవాలి.

ముహూర్తాల సంగతి దేవుడెరుగు. దేవుని గుడిలో తాళి తంతు పూర్తయితే చాలు. అన్నీ ఆయనే చూసుకొంటాడు.

పక్కింటి వాళ్ల చెవుల బడక ముందే ఇద్దర్నీ వూరు దాటించటం మేలనుకొన్నారు రంగస్వామి సరోజమ్మలు.

కార్యాచరణ ప్రణాళిక తయారయ్యింది.

రేపు ఉదయం ఎవరెక్కడికి రావాల్సిందీ. ఏమేమీ చేయాల్సిందో నిర్ణయించు కొన్నారు.

రంగస్వామి తోటి కుర్చీలోంచి లేచాడు శివుడు.

"ఇప్పుడెక్కడికి తమ్ముడా! ఉండు.. ఇక్కడే పండుకో..." చెప్పింది.

***(ముగింపు వచ్చేవారమే)***

# ఒక్క వాన చాలు

16

- సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

''మా వూరి వాళ్లుండారు. వస్తానని చెప్పినా...''

''మా యింట్లో వుందూరాబ్బీ!'' రంగస్వామి పిల్చాడు.

సున్నితంగా తిరస్కరించాడు శివుడు.

అతనికేసి చూపులెత్తి దించుతోంది గౌరి. అతని సమాధానాల్లోని ఔచిత్యాన్ని విశ్లేషించుకొంటోంది.

ఇద్దరూ బైటకు నడుస్తోంటే మరోసారి తనే స్వయంగా గొడుగు అందించింది.

ఆమె చేతిలోంచి వస్తువును అందుకోవటం... తన మనిషిగా మార బోతోన్న ఒక భావన నించి తనేదో పొందుతూ వున్న ఒక వింత దనం... ఏదో బాధ్యత. మరేదో అభిమానం ఆమె చేతినుంచి గొడుగు ద్వారా తనలోకి ప్రసరిస్తూ, ఏదో భద్రతా భావం. మరేదో స్వంతదనం గొడుగు నుంచి ఆమె చేతిలోకి పాకుతూ...

అతని పెదాల మీద చిరునవ్వు పూసింది.

రాత్రి వేళ కూడా అది నక్షత్రంలా మెరిసింది.

ఆ వెలుగు ఆమె కళ్లల్లో, పెదాలమీద, బుగ్గలపైనా సాధికారికంగా ప్రతిఫలించింది.

ఉదయానికంతా సుబ్బారెడ్డి వచ్చి శివున్ని కలిశాడు.

మార్కెట్‌కు వెళ్లి రెడీమేడ్ డ్రెస్ కొన్నారు.

పెళ్లి తంతుకు కావలసిన వస్తువుల్ని తీసికొన్నారు.

బసెక్కి కడపకు దూరంగా ఏటి ఒడ్డున ఓ పల్లె వద్ద దిగారు.

ఏటి ఒడ్డున నడుచుకొంటూ కొంతదూరం వెళ్లిం తర్వాత ఓ చిన్నగుడి కన్పించింది. మాధవరాయని గుడి.

పూజారి ఒక్కడే వున్నాడు అక్కడ.

చిన్నకుటీరం నిర్మించుకొన్నాడు. గుడి చుట్టూ ఉన్న తావుకు కంచె బాతాడు. లోపల చెట్లు పెంచుతున్నాడు. రకరకాల పళ్ల చెట్లు పాతిక దాకా వుంటాయి.

''రోజు బాగుందా స్వామీ?'' అడిగాడు శివుడు.

''గుడిలోకొచ్చి రోజును గురించి ప్రశ్నించకూడదు నాయినా! దేవుని ముందు అన్ని రోజులూ ఒకేటే....'' చెప్పాడు.

''పెండ్లి జేసుకొనేందుకు పురోహితుడు దొరుకు

### జరిగిన కథ

వర్షాలు కురవకపోవడంతో రైతు వ్యవసాయం మానేశాడు. రోజుకూలీగా మారి పట్నం దారి పట్టాడు. అలాంటివాళ్లల్లో శివుడు కూడా ఒకడు. సున్నం పనికి వెళ్ళినా, అక్కడ కూడా మేఘాల కేసే ఆశగా చూస్తూ, మేస్త్రీతో గొడవపడి ఆ పని కూడా పోగొట్టుకున్నాడు. కళ్ళ ఎదురుగా జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని మనస్తతత్వం అతడిది. సరోజ కూతురుపై వీధిరౌడీ వీరంగం చూసి కుతకుతలాడిపోయాడు. కూలి పనిలేక, వర్షాలూ పడక అంతర్మథనంతో ఉడికిపోతున్నాడు శివుడు. రాజారావు శివుడి పనితీరుకు ముచ్చటపడి తన *200* ఎకరాల తోటను గాడిలో పెట్టమని అడిగితే శివుడు తిరస్కరిస్తాడు.

సరోజ ఇంట్లోకి జొరపడిన వీధిరౌడీ ఆటకట్టించారు శివుడు,మిగిలినవారంతా. దాంతో వాడు కేసు పెట్టాడు. తప్పించుకునేందుకు రాజారావు తోటలో తలదాచుకున్నారంతా. ఆక్కడ పనిచేసుకుంటూ ప్రకృతిఒడిలో సేదదీరుతా ఆనందంగా గడుపుతున్నారు. రౌడీ వీరారెడ్డి మిషతో రాజారావు తమను తోటకు రప్పించుకుని పనులు చేయించుకుంటున్నాడనీ ఆ ప్రాంత ప్రజలకు కూడా అన్యాయం చేస్తున్నాడనే విషయాన్ని గ్రహిస్తాడు శివుడు. కాశీనాయక్ బలవంతంగా తీసుకువచ్చిన నాయికను, నరసింహను సుఖంగా బతకమని సురక్షిత ప్రాంతానికి పంపుతుంది శివుడి బృందం. ఈ లోపు వర్షాలు ఖాయంగా పడే వాతావరణం రావడంతో సొంతూరుకు బయలుదేరతారు. శివుడు కడప వెళ్ళి గౌరితో పెళ్ళికి సరోజమ్మ అంగీకారం పొందుతాడు. ఆ తర్వాత..,



తాడా స్వామీ?'' సుబ్బారెడ్డి అడిగాడు.

''వధువు వరుడు... ఇద్దరుంటే చాల్నాయినా! ఏ పురోహితుడూ పన్లేదు. ఈ మాధవుడే పురోహితుడు. ఇంతకన్నా శాస్త్రం తెలిసినవాడూ, మంత్రాలు వల్లించే వాడూ ఎవడున్నాడు చెప్పు?''

''మీరు బాపనయ్యగారా స్వామీ?''

''కాదు నాయినా!''

''మరి ... పూజారితనం...?''

''కాశినాయన శిష్యులం నాయినా! నాయన జీర్ణో ద్ధారణ చేసిన గుడుల్లో కులమతాలకు తావుండదు. ఏ కులస్థుడయినా పూజారితనం చేయొచ్చు... దానికి యోగ్యత స్వామిసేవ... మంత్రాలు రాకున్నా పర్లేదు... స్వామిని సేవించటం వస్తే చాలు... పాడుబడిన దేవా లయాల్ని ఉద్ధరించడాన్ని నాయన ఎంత పవిత్రంగా భావిస్తాడో - దేవుని ముందు కులమత బేధాల్ని ప్రద ర్శించడం అంత అపవిత్రమని నమ్ముతాడు. చాలా గుడుల్లో మాల మాదిగ కులస్థుల్ని పూజారులుగా నియమించిండు తెలుసునా!''

గుడి పక్కనున్న కాశినాయన విగ్రహానికి చేతులెత్తి నమస్కరించారు ఇద్దరూ.

చెట్లపాదులు పూడిపోయి, కాలవలు చెడిపోయి అస్తవ్యస్తంగా కన్పించింది తోట. గుడి ముందు ఓ మూల బోరింగ్ వుందిగాని దాన్ని కొట్టి చెట్ల పాదులు తడపక చాలా రోజులయినట్టుంది.

''స్వామీ! పారలుండాయా?'' అడిగాడు శివుడు.

''ఉండాయి నాయినా! ఎందుకూ?''

''రెండీ సామీ!''

గుడిసెలోకి వెళ్లి రెండు సలికె పారలు తెచ్చి యిచ్చాడు సాధువు.

ఇంకో గంటగ్గానీ పెళ్లి బృందం రాదు.

ఇద్దరూ పనికి వంగారు.

వంచిన తలెత్తకుండా యంత్రంలా పని చేశారు.

ఒళ్లంతా చెమటలు కాలువలు కట్టాయి.

అర్ధగంటలో చెట్లచుట్టూ పాదులు సరిజేయటం, కాలువల పూడిక తీయటం పూర్తి చేశారు.

తర్వాత బోరింగ్ వద్దకెళ్లి ఒకరి మార్చి మరొకరు కొట్టటం ప్రారంభించారు.

వాళ్ల పని వేగం చూసి సాధువు విస్తుబోయాడు.

కనుగుడ్లు కనికెడులావు చేసికొని వాళ్లకేసి చూస్తూ మధ్యమధ్యన ''నాయనా! కాశినాయనా!'' అంటూ అటు ఇటు తిరుగుతున్నాడు.

చెట్లపాదుల్ని నీళ్లతో నింపేసరికి బాగా గస వచ్చింది ఇద్దరికీ.

చెరో స్థంభానికి ఆనుకొని కూచుని వూపిరులు చల్లార్చుకొంటోండగా వాళ్ల దగ్గరగా వచ్చాడు సాధువు.

''ఎవుర్నాయినా మీరు! శివభటులా? విష్ణు భటులా! నాకు శక్తుంటే మీరు కోరిన వరమిచ్చేవాణ్ని నాయినా!'' అన్నాడు.

''వరాలొద్దు ఏమొద్దు.. నాకిప్పుడు అర్జంటుగా పెండ్లి జెయ్యి స్వామీ!'' శివుడన్నాడు.

''పెళ్లి కూతురు ఎక్కడ నాయినా?''

''పది నిమిషాల్లో వస్తది సామీ!''


''అట్లయితే మరి... సాన్నం చేసి కొత్త బట్టలు కట్టు కొని రాపో...''

ఇద్దరూ లేచారు.

బక్కెట్లలో నీళ్లు పట్టుకొని గుడి వెనక్కి వెళ్లారు.

చెట్ల పాదు వద్ద వున్న బండమీద స్నానం చేయ సాగారు.

వాళ్లు చెప్పే పెళ్లి సంగతి నమ్మాలో లేదో సాధువు



సుబ్బారెడ్డి సాయంతో శివుడు, గౌరి మాధవరాయని గుడికి వెళ్ళి పెళ్ళి చేసుకున్నారు, సొంత వూరు వెళ్ళారు. బస్సు దిగి ఊళ్ళోకి నడక మొదలెట్టగానే గాలీ, వర్షం ఛాయలు మొదలయ్యాయి. ఇంటి తాళం తీసి లోపలికి వెళ్ళారు కొత్త దంపతులు. ఈలోపు గాలి, వాన ఉధృత మైంది. ఇంటి పై కప్పు ఎగిరిపోయే ప్రమాదాన్ని కని పెట్టాడు శివుడు. ఆ రాత్రంతా శివుడు నడుముకి మోకు కట్టుకుని ఇంటి పై కప్పు ఎగిరిపోకుండా వర్షంలో వేలా డాడు. మరి గౌరి ఏమైంది? చదవండి.

నిర్ణయించుకో లేకున్నారు. నిజమే అయితే – పెళ్లికి అర్ధ గంట ముందు మట్టి పూసుకొని యింతలావు శ్రమజేసిన మనిషిని తనెప్పుడూ చూడలేదు.

"పెద్దాయనకు చెప్పలేదంటరా శివా?" సుబ్బారెడ్డి అడిగాడు.

"రాజారావుకా? ఎందుకూ?"

"మంచిజేసిండో సెడ్డ జేసిండో సాహసం జేసినాం గదా!"

"అయినా ఆయనకు సెప్పేదిలేదు. ఆయనకు సెప్పకుండానే పెళ్లి జేసు కొన్నామనీ, సెప్పకుండానే సొంతూరికి పోయినామనీ ఆయనకు తెలియాల. ఆయన అబద్దమాడిన సంగతి మనకు తెలిసిందని అర్థం గావాల.." చెప్పాడు.

"ఆయప్ప మీద అంత కసి చూపించాల్నంటావా?"

"నమ్మకద్రోహం చేసిండుగదా! ఆయప్ప పెద్దరికం ఎందుకూ పనికి రాకుండా ఏట గలిసినందుకు కుల్లి కుల్లి చావాల".

సుబ్బారెడ్డి నవ్వాడు.

రాత్రి మిత్రుని గదికి వెళ్ళినప్పుడు ఆ యింటి ఓనర్ చెప్పిన విషయాలు గుర్తుకొచ్చాయి శివునికి. పొలం రాజారావు మీద కసి దీర్చుకొంటోందని తను భావించాడు. రాజారావు నిజంగానే నష్టపోతున్నాడని అనుకొన్నాడు కాని జరిగే సంగతి వేరట. పొలాన్ని చూపించి బ్యాంకుల నించి దండిగా వ్యవసాయ రుణాలు తీసికొంటారుట. పంట నష్టం రిపోర్ట్ రాయించి క్రాప్ ఇన్సూరెన్స్ పొందుతారుట. ఇంకొక కీలకమైన విషయం ఏమిటంటే – వ్యవసాయ నష్టాలు భారీగా చూపించి వాళ్లు సంపాదించుకొన్న సొమ్ముకు పన్ను లేకుండా చేసుకుంటారుట... ఇంకా ఏవేవో చెప్పాడుగాని తనకు అర్థం కాలేదు.

అవన్నీ వింటోంటే రాజారావు పట్ల జుగుప్స లాంటిదేదో కలిగింది.

అదే చెప్పాడు సుబ్బారెడ్డికి.

మరో గంటకి చిన్నపాటి ఆ దేవాలయంలో పెళ్లి తంతు ముగిసింది.

సాయంత్రం నాలుగ్గంటలకు అందరూ అక్కణ్నుంచి కదిలారు. రంగ స్వామి సరోజమ్మలు కడపకూ, సుబ్బారెడ్డి, శివుడు, గౌరి పల్లెకు.

కూతుర్ని వదిలిపెట్టేసరికి ఏటి ఒడ్డున మరో ఏరులా మారింది సరోజమ్మ.

***

రాత్రి ఏడు గంటలు దాటింది.

సన్నగా రాలే వానతుంపర్లను నేలమీద రాలకుండా ఎగుర గొడు తున్నాయి ఈదురు గాలులు.

సాయంత్రం ఆరుగంటల్నించి గాలి ఉధృతి పెరిగింది.

రానురాను ప్రచండమైన హోరుగాలిలా మారేట్టుంది.

ఊరికి మూడు కిలోమీటర్ల దూరంలో మట్టిబాట కలిసే చోట తార్రోడ్డు మీద బస్సాగింది.

బస్సులోంచి ముగ్గురు వ్యక్తులు కిందకు దిగారు.

అందులో ఇద్దరు ఇంకా పసుపుబట్టల్లోనే వున్న నవ వధూవరులు శివుడు, గౌరి. మరో వ్యక్తి సుబ్బారెడ్డి.

గౌరికి సంబంధించిన సూట్‌కేసును భుజానపెట్టుకొని సుబ్బారెడ్డి ముందు నడుస్తోండగా ఇద్దరూ అతన్ని అనుసరిస్తున్నారు.

చిమ్మచీకటి.

కళ్లు పొడుచుకొన్నా కానరాని గాండాధకారం.

గాలి హోరు అంతకంతకూ అధికమవుతోంది.

అలవాటైన దారి కాబట్టి వీలైనంత తొందరగా నడిచేందుకు ప్రయత్నిస్తున్నాడు సుబ్బారెడ్డి.

ఓ చేత్తో గౌరి చేయి పట్టుకొని శివుడు కూడా అతని వేగాన్ని అందుకొన్నాడు.

తాము లేచిపోతున్నామనే విషయం సరోజమ్మకూ, రంగస్వామికీ తప్ప వీధిలో ఎక్కడా పొక్కనీయలేదు.

లేచి పోవడమనేమాట మనసులో మెదలగానే శివుని పెదాల మీద సన్నని నవ్వు పూసింది.

అప్పుడప్పుడు వింటూండే వాడు ఆ పదాన్ని.

ఇప్పుడది తమ అనుభవానికి వచ్చింది.

"పెద్ద వానయ్యేట్టుంది. బెన్నేపోవాల... నడక స్పీడు పెంచండి" సుబ్బారెడ్డి హెచ్చరించాడు.

శివుని కాళ్లల్లో వేగం పెరిగింది.

మెడిమలు తొక్కొంటూ వస్తోంది ఆమె కూడా.

కొంతదూరం వెళ్లిం తర్వాత ఉన్నట్టుండి అతనికో అనుమానం వచ్చింది.

తన వెనక వచ్చేది టౌన్లో ఎలాంటి కష్టమూ తెలీకుండా సుఖంగా పెరిగిన అమ్మాయినీ, గుంటలు మిట్టలతో కూడి, పెరిగిన కంపకొమ్మలతో ఇబ్బందికరంగా వున్న మట్టిబాట వెంట సాధారణ నడకే కష్టంగా ఉంటుందనీ, అలాంటిది కాలికొద్దీ నడవటమంటే – ఆమె తమ వెంట పరుగెత్తకు రావటమేనని అర్థమయ్యే సరికి ఒక్కసారిగా నడక వేగం తగ్గించాడు.

తన మొరటుదనానికి తన్ను తాను తిట్టుకొంటూ ఆమెకేసి పశ్చాత్తాప భావంతో చూశాడు గాని, కారు చీకట్లలో ఆమె ముఖ కవళికలు కన్పించ లేదు. ఏదో సవ్వడి మాత్రం చెవుల సోకుతోంది. సన్నగా గసపెడుతోన్న సడి కాబోలు.

ఏదో మాట్లాడాలని వుంది ఆమెతో.

ఏం మాట్లాడాలో తోచలేదు.

తామెప్పుడూ చాలాసేపు మాట్లాడుకొన్నది లేదు. ఆమెతో సుదీర్ఘంగా మాట్లాడేంత చనువు అబ్బలేదు. చూపుల పరిచయం తప్ప.

మనస్సులు విప్పుకొనేంత సాన్నిహిత్యం లేదు. మాంగల్యంతో ముడి వడటం తప్ప.

చిన్నకాలువ ఒకటి అడ్డొచ్చింది.

సుబ్బారెడ్డి జాగ్రత్తలు చెప్పటంతో పెద్ద అంగతో దాన్ని దాటి వెనుదిరిగి చూశాడు శివుడు.

ఆమె కూడా కాలువను ఎగిరింది. ఆ వూపుతో ముందుకు దూసుకొచ్చి అతన్ని హత్తుకొని మరుక్షణం దూరంగా జరిగింది.

ఆమెను అలాగే పొదివి పట్టుకొని, సిగ్గుతెరలు వీడేలా బుగ్గల మీద చుంబించి వదలివుంటే బావుండేదేమో అనిపించింది అతనికి.

తమ మధ్య ఇంకా ఏవో అస్పష్టమైన హద్దులు కదలాడుతున్నాయి.

మట్టిబాట మీద బురదనీళ్లు తొక్కుతూ రవరవ నడుస్తున్నారు.

"ఒరే బావా! నిలబర్రా..." సుబ్బారెడ్డిని నిలిపాడు. "నీ మేలు మరిచి పోలేన్రా..." అన్నాడు.

"ఎందుకోయ్?"

"నా బరువంతా మోస్తాన్నెందుకు..."

"నా అంతే తంతా. ఈ సూట్‌కేస్ మా చెల్లెల్ది. అందుకే మోసేది..."

"అట్లనా... నాదనుకొని పాత చెప్పులు అందులో పెట్టినట్టు గుర్తురా.."

"సూట్‌కేసులో కాదు.. నీ మెడ కేసుకొని వుంటావు చూసుకో..." గట్టిగా అరిచి చెప్పాడు.

"ఒరే బావా! నా పెండ్లి నువ్వు జేస్తివి. నీ పెండ్లి నేనెప్పుడు జెయ్యాల్రా?" అన్నాడు.

"నీకు చెరువులు దొరువులు నిండే ఒక్క వాన చాలు.. నాకు నా చెల్లెల్ల పెండిండ్లు జేసే గడియ ఎదురైతే చాలు.." చెప్పాడు.

ఉన్నట్టుండి చినుకుల పరిమాణం పెరిగింది.

చినుకు శరీరాన్ని తాకినప్పుడంతా గులకరాళ్లతో కొట్టినట్లు చురుక్కు మంటోంది.

అసంకల్పితంగానే వాళ్ల నడక వేగం కూడా పెరిగింది.

నల్లని చీకట్లలో మరింత నల్లని ముద్దలా పాత చింత చెట్లతో కూడిన పూరి స్వరూపం దగ్గరబడింది.

చినుకులసందడి ఎక్కువై శరీరాల్ని పూర్తిగా తడిపె

## గతాన్ని మరచిన నయనతార!



**న**యనతారకి మతి మరుపు ఎక్కువే అంటున్నారు సినీ జనాలు. ప్రభుదేవాకి దగ్గరయిన తరువాత నయనతార మగవాళ్ల మీద ద్వేషం పెంచుకుని వారికి దూరంగా వుంటుందని అందరూ భావించారు. ప్రభుతో ఎఫైర్‌ని చాలా తేలికగా మరిచిపోయి ఆర్యకి దగ్గరైంది. ప్రేమ వ్యవహారం మరిచిపోయినట్లే, తను నటించిన పాత్రలు కూడా మరిచిపోతోంది నయన. ఇటీవల 'రాజారాణి' చిత్ర విజయోత్సవం కోలీవుడ్‌లో జరిగింది. ఈ సందర్భంగా నయన మాట్లాడుతూ, "ఇంత వరకూ నేను పవర్ ఫుల్ పాత్ర చేయలేదు. ఆ కొరత ఈ సినిమాతో తీరిపోయింది" అంది. మరి తెలుగులో 'రామరాజ్యం'లో పోషించిన సీత పాత్ర పవర్ ఫుల్ కాదా? లేక ఆ సినిమాని కూడా మరిచిపోయిందా? అని ఆమె మాటలు విన్న వాళ్ళు ఆశ్చర్యపోయారట!

లోపలే వూరిగమిలి తొక్కారు.

గమిల్లోనే కళ్లాల వైపున్న బోదకొట్టం ముందు ఆగాడు సుబ్బారెడ్డి.

సూట్‌కేస్ వాకిలి ముందుంచాడు.

తలుపు చిలుకు బిగించి తాళం వేసుంది.

"మనం రావడం లేటయ్యింది. మీ అమ్మ యీ వానాగాలికి భయపడి మీ అక్క యింటికి పోయిన ట్టుంది. రమ్మని చెప్పేనా?" అడిగాడు.

"వొద్దులే... ఎవరితో చెప్పగాకు.." శివుడన్నాడు.

చెబితే అదో గందరగోలపు సందడి అవుతుంది. ఎంత వానాగాలయినా కొత్తకోడల్ని 'సాంగెం' చేయ కుండా ఇంట్లోకి తీసుకురావటం అంత సులభం కాదు. ఆ యింటికీ యీ యిటికీ తిరిగి కొందరు ముత్తయిదు వల్నయినా తీసుకురావాలి. పసుపు సున్నం కలిపి ఎఱ్ర నీళ్లు తయారుచేయాలి. దిష్టి తీసి వాకిలికి ఆ పక్కా యీ పక్కా పోసి తమను లోపలికి ఆహ్వానించాలి. అప్పటిదాకా తాము వానలో తడుస్తూనే వుండాలి.

ఇప్పుడీ సాంప్రదాయాన్నంతా జరపాలనుకో వటం పెద్ద రసాభాసగా అవుతుంది. తడిసి నాని నాని మొలకెత్తినా ఆశ్చర్య పోనవసరం లేదు.

చూరుకింద గోడమీద వేళ్లతో తడివి తాళం చెవిని అందుకొని తాళం తీశాడు శివుడు.

సుబ్బారెడ్డి కదలి చీకట్లో కలిసిపోయాడు.

తలుపు తెరచి లోపలికి అడుగు పెట్టాడు శివుడు.

హోరుగాలికి విద్యుత్ సరఫరా ఎప్పుడో ఆగి పోయి వుంది.

అగ్గిపెట్టె తీసి, పుల్ల మండించి ఆరిపోకుండా జాగ్రత్త పడుతూ గూట్లోని కిరోసిన్ దీపము వెలిగించాడు.

ముందుగా కుడికాలు పెట్టి గడప దాటింది గౌరి.

గాలికి అల్లల్లాడుతోంది దీపం.

తలుపేసి గడియపెట్టాడు.

గాలి హోరు ఉధృతమైంది.

చినుకుల సవ్వడి కూడా పెరిగింది.

చెట్లకొమ్మల అగచాట్లు చెప్పనలవి కాకుండా వున్నాయి. ఇప్పుడో ఇంకాసేపట్లోనో విరిగి పడేట్లు న్నాయి.

గాలి తాకిడికి కొట్టం గజగజ వణుకుతోంది.

బోదగడ్డి కప్పు లేచిపోయేట్టుంది.

గాలి వేగం మరింత పెరిగింది. లక్షల పాములు ఒక్కసారిగా బుసకొడు తోన్నట్లు చెలరేగిపోతోంది. కొట్టం కప్పును లేవగొట్టే సందుకోసం వెదకు తోంది. ఆ శబ్దం స్పష్టంగా విన్పిస్తోంది.

గౌరికి కండువా అందించాడు శివుడు.

తడి బట్టలు వదిలేసి పొడి బట్టలు కడదామని అనుకొనేంతలో కొట్టం వెనుగాడిన సురసుర శబ్ద మైంది... బోదకప్పులో గాలి చొరబడే శబ్దం.

క్షణక్షణానికి ఆ సవ్వడి ఎక్కువవుతోంది.

శివునికి అనమానమొచ్చి ఒక్క అంగలో తలుపు తెరచి బైటకు దూకాడు.

గౌరి బెదురుతూ అతని వెనకే నడిచింది.

తలెత్తి చూసేసరికి మెరుపు వెలుగుల్లో కనిపించింది అతని అనుమానాన్ని నిజం చేస్తూ - తూర్పు వైపు కప్పు గాల్లోకి లేచే దృశ్యం.

గుండె లబలబలాడింది అతనికి.

ఆలస్యం చేస్తే కొట్టం దక్కదు.

నాలుగంగల్లో ఇంటి వెనక్కెళ్లాడు.

రెండు కొయ్యల్ని, చిన్న నిచ్చెనని మోసుకొచ్చాడు.

నిచ్చెనని కొట్టం చూరుకు నిలేశాడు.

రెండు కొయ్యల్ని భుజానేసుకొని నిచ్చెన పైకె క్కతూ వెనక్కి చూసి "నువ్వు లోపలికి పో గౌరీ! వాకి లేసుకో.. గాలి యింట్లేకి దూరితే కొట్టాన్ని పైకి లేపుద్ది... వాకిలేసుకో..." గట్టిగా అరచినట్లు చెప్పాడు.

చెత్తాచెదారాన్ని తెచ్చి మొహానికి కొడుతోంది గాలి.

చిలుకు పట్టుకొని బలంగా లాగి తలుపు బిగించింది గౌరి.

కొయ్యల్ని భుజానేసికొని నిచ్చెన దాటి కొట్టం పైకి ఎగబాకుతున్నాడు శివుడు.

అవే కొయ్యల్ని ఆధారంగా చేసికొని అతన్ని పడ గొట్టేందుకు విశ్వ ప్రయత్నం చేస్తోంది గాలి.

జాగ్రత్తగా కొట్టం పైకి ఎగబాకి, ఎనుగాడి సమీపించి, రెండు కొయ్యల్ని దాని మీద పడేశాడు.

అప్పటికే సందెడు బోదను అదరగొట్టి ఎగర గొట్టేందుకు సిద్ధపరచింది హోరుగాలి.

రెండు కొయ్యల బరువు దాని ప్రయత్నాన్ని కొంత మేర ఆపింది.

అంతకంతకూ ఉధృతమవుతోన్న గాలి దెబ్బకు ఎనుగాడి మీద కొయ్యలు నిలబడ లేకున్నాయి.

వాటిని బలంగా అదిమి పట్టుకొనేందుకు శివునికి పట్టు దొరకలేదు. అప్పటికే నిచ్చెనకు పైగా రెండు మూరలు ఎగబాకి వున్నాడు. ఏటవాలు కప్పు మీద కాలిబొటన వేళ్లను బోదగడ్డిలో గుచ్చి, పట్టుకోసం తెగ అవస్థ పడుతున్నాడు.

అతని అవస్థల్ని మెరుపుల వెలుగుల్లో కింద నుంచి చూస్తూ వుంది గౌరి.

ఆమె ఇంకా అక్కడే ఉండటం శివుని కంటబడింది.

"నువ్వింట్లోకి పో గౌరీ!" కేకేశాడు.

ఆమె కదల్లేదు.

ఊర్లో అక్కడక్కడా ఇలాంటి అగచాట్లకు సంబంధించిన కేకలే.

వానగాలి మరింత ఉధృతమైంది.

పెద్దగాలి తెర ఒకటి వచ్చి బోద కింద దూరి కొయ్యను పక్కకు నెట్టింది.

కొయ్య ఉత్తరం వైపు కప్పు మీదుగా కిందకు జారింది.

"కొయ్య... కొయ్య... పక్కకు పో.." బెదిరే గుండెలతో కేకేశాడు.

ప్రమాదాన్ని గుర్తించి వడుపుగా తప్పించుకొంది ఆమె.

కొట్టం మీంచి గబగబ కిందకు దిగాడు అతను.

ఇంట్లోకెళ్లి మోకుచుట్ట చంకకు తగిలించు కొచ్చాడు.

మరోమారు గౌరికి చెప్పి కొయ్య భుజానేసికొని పైకెక్కాడు.

ఎనుగాడి మీద కొయ్యలు అమర్చి వాటి మీద కూచున్నాడు.

తను దిగితే కొయ్యలు జారిపడేట్టున్నాయి.

చంకకు తగిలించుకొన్న మోకు ముడి విప్పాడు.

కొయ్యలమీదుగా మోకును కిందకు జార్చి ఇరు వైపులా చూరుకింది బెలుగులకో, వాసాలకో బిగించి కడితే గాని కప్పు నిలబడేట్టు లేదు.

అందుకు మరో మనిషి సహాయం కావాలి.

కొంత దూరంలోని ఇంటికేసి తలదిప్పి "కొండ మామా!... ఓ కొండ మామ!" అంటూ కేకేశాడు.

గాలివాన హోరులో ఆ పిలుపు కొండన్నను చేర లేదు కాబోలు మరో రెండుసార్లు కేకేసినా జవాబు రాలేదు.

కింద అలికిడి అయి అటుకేసి చూశాడు.

నిచ్చెన మోసుకెళ్లి ఉత్తరం వైపు చూరుకు నిలేస్తోంది గౌరి.

ఆమె కేసి వింతగా చూశాడు.

సగం మోకును ఆమె వైపు జారవిడుస్తూ "చూరు కింద కొయ్యకు గట్టిగా బిగించాల.." అంటూ అరచి చెప్పాడు.

ఆమె మోకును అందుకోగానే దక్షిణం వైపుగా చూరుదాకా కిందకు దిగజారాడు. బోదలో కాలి బొటనవేళ్లను గుచ్చి కాళ్లానుకొని మోకును లాగి చూశాడు.

బిగిసి వుంది అది. అప్పుడే కొయ్యకు ముడేసింది కాబోలు.

అతనికి ఆశ్చర్యం కలిగింది.

ఆమె వైపు పని పూర్తి చేసింది. తను కూడా తన వైపు చూరుకింద మోకును ముడేస్తే, ఎనుగాడి మీది కొయ్యలు గాలికి జారకుండా వుంటాయి.

మోకు కేసి చూస్తే - చూరుకు మూరెడు పైనుంది అది. మరో చేతెడు పొడవుంటే గాని కొయ్యకు

## సోనాక్షి ప్రేమలోపడిందా?



ఇప్పటి వరకూ ఇల్లు, సినిమా షూటింగ్ తప్ప మరో ప్రపంచం తెలియని సోనాక్షికి ప్రేమ అంటే ఏమిటో..అదెలా వుంటుందో చెబుతున్నాడు షాహిద్ కపూర్! వీరిద్దరూ కలిసి ఓ సినిమాలో నటిస్తున్నారు. షూటింగ్ సమయంలోనే సోనాక్షి షాహిద్‌తో ప్రేమలో పడిందని అంటున్నారు. ఇప్పటి వరకూ సోనాక్షి తాను చేసిన సినిమా హీరోలతో ఎవరితోనూ ఇంత చనువుగా వుండలేదనీ, ఒక్క షాహిద్‌తోనే వుంటోందని అంటున్నారు.

బంధించ వీలుపడదు.

మోకు కురచయ్యింది.

వదిలేసి మరోతాడు తెచ్చి యీ మోకుకు ఎదురేసి బిగిద్దామంటే – అంతసేపు గాలి ఓపిక పడుతుందనే గ్యారంటీ లేదు.

మళ్లీ మొదటి నుంచి పన్జేయాలి. గౌరిని కష్టపెట్టాలి.

తాడు పట్టుకొని వేలాడుతూ ఆలోచించసాగాడు.

ఆమెను కేకేసి పిల్చేందుకు మనస్కరించలేదు.

ఇప్పటికే చాలా అవస్థలు పడింది.

మరో మోకును తెమ్మంటే ఎక్కడని వెదుకుతుంది? గుర్తులు చెప్పినా అలవాటు లేని చీకటి పరిసరాలు కాబట్టి ఆమె కనుక్కోలేదు.

గాలివాన పోటీ పడ్తున్నాయి.

ఒకదాన్నొకటి లొంగదీసుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.


కాలి బొటన వేళ్లు జారుతున్నాయి శివునికి.

పట్టుదప్పుతోంది.

ఎంతసేపు అలా వేలాడాలో అర్థం కాలేదు.

మరో సాయం అందేట్టు లేదు.

చేతులు విడిస్తే కప్పును ఎగర గొట్టేట్టుంది గాలి.




అదే జరిగితే రేపట్నుంచి చెట్లకింద కాపురం ఉండాలి.

ఏదేమైనా కొట్టాన్ని రక్షించుకోక తప్పదు – ఆమె కోసమైనా, ఆమె చిరునవ్వుల కోసమైనా, గుడిసె కూడా లేని బికారిని పెళ్లాడాననే భావం ఆమెలో చొరబడకుండా ఉండేందుకయినా...

తాడుకు వేలాడి వేలాడి చేతులు మంట పుడుతున్నాయి.

పట్టుకోసం కాలిబొటన వేళ్లను బోదలో గుచ్చి గుచ్చి ముంగాళ్లు బెణికినంత నొప్పి పుట్టాయి.

ఇక వేలాడటం సాధ్యం కాదనుకొన్నాడు.

మోకును నడుముచుట్టూ బిగించి కట్టుకొని కప్ప మీద బోర్లా పడుకొన్నాడు.

ఇప్పుడు కుదురుగా వుంది

వర్షం అతని వీపు మీద మద్దెల వాయిస్తోంది.

ఎనుగాడి మీంచి చినుకులు వరదై అతనికి ఇరువైపులా ప్రవహిస్తోంది.

కుళ్లి విరిగిన బోదగడ్డి కసువంతా నీళ్లతో బాటు కొట్టుకొచ్చి అతని తల మీద మేట వేస్తోంది.

తలుపు గట్టిగా బిగించుకొని ఇంట్లో కూచుని వుంటుంది కాబోలు గౌరి. ఈ గాలి వాన లేకుంటే తను కూడా ఆమె సరసన కూచుని ఒకరి కౌగిట్లో మరొకరం చలికాచుకొంటూ–

దీపపు వెలుతుర్లో ఇల్లంతా చూసి వుంటుంది.

కర్దువ్వ పట్టిన నల్లని మచ్చు, దాని పైన్నించి బైటకు తొంగిచూసే వ్యవసాయ పనిముట్లు, వెదురు బుట్టలూ కడితి కొమ్మకు తగిలించి వున్న చిన్నచిన్న సంచులూ, సీసాలూ, ఇంకా ఆశ చావక ఎనుగాడికి వేలాడ గట్టి వున్న విత్తనాల మూటలూ... అన్నీ అనాగరీకంగా ఆమెను వెక్కిరిస్తుంటాయి కాబోలు.

ఇల్లు కూడా నచ్చి వుండదు.

ఇప్పటి పరిస్థితులు కూడా ఆమెను బేజారెత్తించి వుంటాయి.

కొత్త పెళ్లికూతురు... ఎన్నెన్నో ఆశల్ని వెంట బెట్టుకు వచ్చి వుంటుంది. అన్నిటినీ కనుగుడ్లల్లోంచి బిందువులు బిందువులుగా రాలుస్తుంటుంది బహుశా.

ఎంత దరిద్రమైన స్థితి తనది!

రెండిళ్ల అవతల చెట్టుకొమ్మ 'ఫెళఫెళ' విరిగిన చప్పుడు.

ఆ వెనకే 'దబ్' మంటూ వీధిలో కొమ్మరాలిన ధ్వని.

ఉలిక్కిపడ్డాడు అతను.

భయపడి వుంటుంది కాబోలు గౌరి.

ఎవరిదో కొట్టం కప్పులేచినట్టుంది. బోదగడ్డి సందెళ్లు సందెళ్లుగా ఎగిరి వచ్చి పడుతోంది.

మిద్దె దొనల్లోంచి దూకే నీరు హోరెత్తుతున్నాయి.

వీధులన్నీ వంకలవుతున్నాయి.

వాన బీభత్సం ఉధృతంగా వుంది.

ఏ మాత్రం తగ్గనంటోంది గాలి కూడా.

వర్షం వచ్చి సమస్యలన్నీ తీరుస్తుందనుకొంటే – తనకు కొత్త సమస్యగా మారేట్టుంది.

ఎవరిదో మేకల దడి లేచిపోయినట్లుంది.

మేకలన్నీ గోలగోలగా అరుస్తున్నాయి.

ఊరిపక్క కొండవాగు పొంగినట్లుంది. నీటి హోరు జోరుగా విన్పిస్తోంది.

తెల్లారే సరికి ఏ చెరువూ ఖాళీగా ఉండదు. కట్టలు తెంచుకొని కొన్నీ, అరుగులు పొంగి మరికొన్నీ విరుచుకు పడతాయి.

ఇంట్లో నులక మంచమ్మీద పడుకొని వుంటుంది గౌరి. చలికి వణికి పోతూ, తడిసిన గుడ్డల్ని కూడా వదల్చుకోలేనంత నిరాశమయ క్షణాలతో, వేదనామయ హృదయంతో, తనను తిట్టుకొంటూ, ఒంటరిగా...

అవును... ఒంటరిగా బిక్కుబిక్కుమంటూ – యీ వూరినీ, దారినీ, ఇంటినీ తననూ కలేసి తిట్టుకొంటూ....

అత్తగారింట్లో మొదటి రాత్రి మొగుడు తోడు లేకుండా ఒంటరిగా గడిపిన నికృష్టమైన అనుభవంతో కుమిలి కుమిలి ఏడుస్తూ...

పొద్దున్నే ఆమెకు తన మొహమెట్లా చూపించగలడు?

తనను క్షమిస్తుందా?

తనతో కలిసి యీ యింట్లో వుంటూ, వ్యవసాయ జీవితం గడపగలదా?

తన మీద కాస్తంత సదభిప్రాయం ఉన్నా – రాత్రంతా గాలి వానలో ఇంతటి అగచాట్లు పడుతోంటే, కనీసం పలకరింపుకైనా బైటకు వచ్చి వుండేది గదా!

తన మీద దిక్కుమాలిన కోపంగా వుంటుంది.

'ఎట్లా చేయాలిరా భగవంతుడా?'

కరువు దీరేట్లుగా ఒక్కవాన చాలంటినే గాని కన్నీళ్లొచ్చే వాన కురిపిస్తివి గదరా పరమాత్ముడా!

పిట్టను గూట్లోకి చేర్చే వాన కావాలంటిని గాని, గూడు పగలగొట్టి పిట్టను తరిమే వాన కురిపిస్తివి గదరా శివుడా!

ఆక్రోశిస్తూ అలాగే వేలాడసాగాడు.

మూడవ జాము దాటే సమయంలో గాలి ఉధృతి తగ్గి, వాన మాత్రమే కురవసాగింది.

మెల్లిగా లేచి శరీరమంతా స్వాధీనంలోకి తెచ్చుకొని, నడుముకున్న తాడు విప్పి, ఒళ్లంతా కదల్చుతూ కిందకు దూకాడు.

చేతిలో తాడు అక్కడే వదిలాడు.

అతన్ని ఆశ్చర్యపరుస్తూ తాడంతా సరసర ఉత్తరం వైపుకు దిగజారింది.

ఒక్క క్షణం ఏమీ అర్థం కాలేదు.

మోకును అటువైపు కొయ్యకు బిగించకుండా బరువు వేలాడగట్టిందేమో.

అతను ఆలోచిస్తోండగానే అటువైపు నించి 'దబ్' మనే శబ్దం.

తనకు తెలిసి బరువైన వస్తువేదీ తీసికొని కొట్టం ఎక్కలేదు ఆమె.

మరి... కిందపడిన వస్తువేమిటి?

ఏదో అనుమానమొచ్చింది అతనికి.

మోకును సగం చేసి తనవైపు ఎంత వేలాడేశాడో, అవతలివైపు కూడా అంతే వేలాడేశాడనే విషయం వెంటనే గుర్తొచ్చింది.

''అంటే... అంటే..''

ఒక్క ఉరుకులో కొట్టం చుట్టి అవతలివైపుకు వెళ్లాడు.

ఎదుటి దృశ్యాన్ని చూసి అదిరిపడ్డాడు.

మెల్లిగా నేల మీంచి లేస్తూ వుంది గౌరి.

లేచి నడుముకున్న తాడు విప్పుకొంటోంది.

చూరుకు వేసిన నిచ్చెన విసిరేసినట్లు దూరంగా పడి వుంది.

తన కళ్లను తనే నమ్మలేక పోయాడు శివుడు.

ఆమె దగ్గరగా వెళ్లాడు.

''నువ్వు... నువ్వు... రాత్రంతా...'' దుఃఖంలో గొంతు పూడుకు పోయింది.

మౌనంగా తలూపింది ఆమె.

ఇప్పటిదాకా ఆమెను అపార్థం చేసికొన్నాడు తను.

దుఃఖావేశం ముంచుకొచ్చింది.

ఆమెను రాత్రంతా కష్టపెట్టినందుకు కళ్లంట నీటి వూట ఉబికింది.

విసురుగా ఆమెను కౌగిట్లోకి తీసుకొన్నాడు.

తనువంతా కన్నీళ్లతో అభిషేకిస్తూ ముద్దులతో ముంచెత్తాడు.

ఆమెను పూల చెండులా చేతుల్లోకి ఎత్తుకొని ఇంట్లోకి తీసికెళ్లి మంచమ్మీద దించాడు.

మూడు జాములూ తడిసి నానిన శరీరాన్ని ఆ ఒక్కజాములో ఆర బెట్టేందుకు పవిత్ర హృదయంతో పవిత్రాగ్నిని రగిలించాడు.

**(అయిపోయింది)**